సాహితీ గత వారం ఆదివారం పై విశ్లేషణ

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విశాఖపట్నం : fb.com/vaartha

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

15-10-2024 మంగళవారం సంపుటి: 30 సంచిక: 257 పేజీలు: 14 వెల: 6.50

**ట్రంప్‌పై మరోసారి హత్యాయత్నం!** 5లో

**పూరీ జగన్నాథ్ ఆలయంలో ఉచితంగా ప్రసాదం**

# అమరావతిలో 'టాటా ఇన్నోవేషన్ హబ్'

## ఎంఎస్ఎంఇ, ఫుడ్ ప్రాసెసింగ్‌లో మహిళలకు అదనపు ప్రోత్సాహకాలు

## ఉపాధి కల్పనే ప్రభుత్వ లక్ష్యం

### కొత్త పాలసీలతో విభిన్న సంస్కరణలు: సమీక్షలో సిఎం చంద్రబాబు

**విజయవాడ అక్టోబరు 14 ప్రభాతవార్త ప్రతినిధి:** అమరావతిలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటు చేస్తామని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. ఉద్యోగ కల్పనే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. అందుకు అనుగుణంగా పారిశ్రామిక పాలసీలు ఉండాలని ఆయన అభిప్రాయ పడ్డారు. పారిశ్రామిక వేత్తలను పెట్టుబడుదారులను ఆకర్షించి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు మార్గం సుగమం చేసేలా నూతన పాలసీలు ఉండాలని చంద్రబాబు అన్నారు. సచివాయంలో ఇండస్ట్రియల్ డెవప్‌మెంట్, ఎంఎస్ఎంఇ ఫుడ్ ప్రాసెసింగ్, ప్రైవేటు ఇండస్ట్రీయల్‌పార్క్ డ్రాఫ్ట్ పాలసీలపై అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష జరిపారు. ప్రైవేట్ ఇండస్ట్రీయల్‌పార్క్ పాలసీపై మరికొంత కసరత్తు జరగాలని ముఖ్యమంత్రి సూచించారు. మిగిలిన మూడు పాలసీలను వచ్చేక్యాబినెట్ ముందుకు తీసుకు వచ్చేందుకు ఈ సందర్భంగా నిర్ణయించారు. నూతన పాలసీతో రాష్ట్రంలో పెద్దఎత్తున పెట్టుబడులు తెచ్చేందుకు ఆస్కారం ఏర్పడుతుందని సిఎం అన్నారు. దాదాపు 7-8 శాఖల్లో నూతన పాలసీలకు శ్రీకారం చుడుతున్న >>2



సోమవారం ముఖ్యమంత్రి నిర్వహించిన సమీక్షలో పాల్గొన్న మంత్రులు టిజి భరత్, కొండపల్లి శ్రీనివాస్



డారెన్ ఏస్‌మోగ్లు సిమోన్ జాన్సన్ జేమ్స్ ఎ.రాబిన్సన్

# అర్థశాస్త్రంలో ముగ్గురికి నోబెల్

## సంపద అసమానతలపై పరిశోధనలు చేసిన డారెన్, సిమోన్, రాబిన్సన్

**స్టాక్‌హోం, అక్టోబరు 14:** అర్థశాస్త్రంలో ప్రతిష్ఠాత్మక నోబెల్ పురస్కారాన్ని రాయల్ స్వీడిష్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ ప్రకటించింది. 2024 సంవత్సరానికి ముగ్గురికి అందించనుంది. దేశాల మధ్య సంపదలో అసమానతలపై పరిశోధనలకుగానూ డారెన్ ఏస్‌మోగ్లు, సిమోన్ జాన్సన్, జేమ్స్ ఎ.రాబిన్సన్ ప్రతిష్ఠాత్మక నోబెల్ పురస్కారాన్ని స్వీకరించనున్నారు. వైద్య విభాగంలో మొదలైన నోబెల్ బహుమతుల ప్రకటన సోమవారంతో ముగిసింది. గత సోమవారం వైద్యశాస్త్రంలో విజేతలను >>2

# అత్త, కోడలు గ్యాంగ్ రేప్‌పై ప్రత్యేక కోర్టు విచారణ

### నిందితులపై కఠిన చర్యలు తీసుకోవలన్న సిఎం చంద్రబాబు

**విజయవాడ,అక్టోబరు 14,ప్రభాతవార్త ప్రతినిధి:** మహిళలపై నేరాలు చేసిన వారిపై అత్యంత కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను సిఎం చంద్రబాబు ఆదేశించారు. మహిళలపై జరిగే నేరాల విషయంలో నిందితులకు ఖచ్చితంగా వేగంగా శిక్ష పడేలా ధర్యాప్తు సాగాలని సిఎం ఆదేశించారు. మహిళలపై నేరాలకు పాల్పడితే శిక్ష తప్పదనే భయం నేరగాళ్లలో రావాలని చంద్రబాబు అన్నారు. శ్రీ సత్యసాయి జిల్లాలో అత్తా కోడళ్లపై జరిగిన సామూహిక అత్యాచార ఘటనపై ముఖ్యమంత్రి డిజీపి ఇతర ఉన్నతాధికారులతో సమీక్ష చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో చర్చించారు. ఇందులో భాగంగా శ్రీ సత్యసాయి జిల్లా,చిలమత్తూరు మండలం,నరల్లబొమ్మనిపల్లిలో అత్తాకోడళ్లపై సామూహిక అత్యాచార ఘటనలో జరుగుతున్న విచారణపై సమీక్షించారు. ఈ ఘటనలో నిందితులకు తక్షణం శిక్షలు పడేలా చేయాల్సిన అవసరం ఉందన్న ముఖ్యమంత్రి ప్రత్యేకకోర్టు ఏర్పాటు చేసి కేసును విచారించాలన్నారు. దీని కోసం హైకోర్టుకు విన్నవించి ప్రత్యేక కోర్టు ఏర్పాటు చేద్దామని ఆయన అన్నారు. దీనితో పాటు గతంలో బాపట్ల జిల్లాలో మహిళపై సామూహిక అత్యాచారం, హత్య ఘటనపైనా ప్రత్యేక కోర్టుద్వారా విచారణ జరిపించి నిందితులకు వెంటనే శిక్ష పడేలా చేయాలని సిఎం అన్నారు. లైంగిక వేధింపులు,మహిళలపై దాడి వింటి అంశాలపై కఠినంగా వ్యవహరించి త్వరగా న్యాయం చేయాలన్నదే ప్రభుత్వ విధానం అని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. శ్రీ సత్యసాయి జిల్లా ఘటనకు సంబంధించి ఇప్పటికే పలు కీలక అంశాలను దర్యాప్తు బృందం రాబట్టిందన్నారు. అత్యాచారానికి పాల్పడ్డ నిందితులు దొంగతనాలకు పాల్పడుతుండటంతో పాటు అత్యాచారాలకు పాల్పడతారన్న అంశం విచారణలో తేలింది. నేరస్థులను వెంటనే గుర్తించే వ్యవస్థను బలోపేతం చేసేందుకు రాష్ట్ర వ్యాప్తంగా సిసిటివి కెమేరాల సంఖ్యను పెంచే యోచనలో ప్రభుత్వం ఉందని సిఎం అన్నారు. అదే విధంగా నేరాలను అరికట్టేందుకు ప్రజల సహకారం కూడ తీసుకోవాలని..ఎక్కడైనా లైంగిక వేధింపులు,ఘర్షణలు,వివాదాలు,అసాంఘిక కార్యకలాపాలు జరిగితే ఆ సమాచారాన్ని వాటికి తగ్గ ఆధారాలను పోలీసులతో పంచుకోవాలని సిఎం కోరారు.

పోలీసులకు సమాచారం పంపిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచుతామనే నమ్మకాన్ని కూడ పోలీసు శాఖ కల్పించాలని సిఎం అన్నారు. ఈ విషయంలో అపోహలు తొలగించి ప్రజల సహకారం తీసుకోవాలని సిఎం సూచించారు. ప్రజల ప్రాణాలకు,మహిళల భద్రత విషయంలో రాజీపడే ప్రసక్తి లేదని ప్రతి వ్యక్తికి, ప్రతి మహిళా స్వేచ్ఛగా తిరిగేలా రాష్ట్రంలో శాంతిభద్రతలు కల్పించేందుకు అవసరమైన ప్రతి చర్య తీసుకుంటా మని సిఎం చంద్రబాబు అన్నారు.

## • గ్రామాల సమగ్ర అభివృద్ధికి

# 'పల్లెపండుగ' పునాది

### రూ. 4,500 కోట్లతో రాష్ట్ర వ్యాప్తంగా 30వేల అభివృద్ధి పనులకు శ్రీకారం

### కంకిపాడు, పునాదిపాడు కార్యక్రమంలో డి.సిఎం పవన్

**విజయవాడ,అక్టోబరు14,ప్రభాతవార్తప్రతినిధి:** గ్రామాల అభివృద్ధికి పల్లె పండుగ పునాది రాయి వందని డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ అన్నారు. రాబోయే అయిదేళ్లలో రాష్ట్రంలోని గ్రామాలన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయాలనదే తమ సంకల్పమన్నారు. ఎపి ప్రభుత్వం గ్రామీణాభివృద్ధి లక్ష్యంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'పల్లెపండుగ' వారోత్సవాలను డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ సోమవారం ప్రారంభించారు. విజయవాడ సమీపంలోని కృష్ణాజిల్లా కంకిపాడులో పవన్ కల్యాణ్ ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ పలుఅభివృద్ధి పనులకు శంకస్థాపన, ప్రారంభోత్సవాలు చేసారు. రూ.95.15లక్షలతో రోడ్లు, మిని గోకులాలు, పునాదిపాడులో రూ.52లక్షలతో 2 అంతర్గత రహదారులు రూ.54లక్షలతో సామాజిక ఆరోగ్యకేంద్రం ప్రహరీ నిర్మాణానికి శిలాఫలకాలను ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన సభలో మాట్లాడుతూ తమ ఆకాంక్ష అంతా ఒక్కటనేనని, అది రాష్ట్రంలోని ప్రజలంతా బాగుండాలన్నారు. యువతకు ఉపాధి అవకాశాలు రావాలన్నారు.పల్లెల్లో వెలుగులు నిండాలన్నారు.ఇవన్ని జరగాలంటే వైఎస్సార్సీ ప్రభుత్వం దిగిపోవాలనే గత ఎన్నికల్లో గట్టిగా కృషి చేసామన్నారు.అనుకున్నట్లుగానే ప్రజా సహకారంతో విజయం సాధించామన్నారు. రాష్ట్ర శ్రేయస్సు కోసం బలీయంగా ఉన్నప్పుడే అనుకు న్నది సాధ్యమగుతుందన్నారు.ఒకే >>2



సోమవారం కంకిపాడులో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న డి.సిఎం పవన్

# జెత్వానీ కేసు సిఐడికి బదలీ

### డిజిపి ఆదేశాలు జారీ

**విజయవాడ అక్టోబరు 14 ప్రభాతవార్త ప్రతినిధి:** సంచలనం సృష్టించిన సీనీనటి కాదంబరీ జెత్వాని కేసు దర్యాప్తు బాధ్యతలను సిఐడీకి అప్పగిస్తూ డిజిపి ద్వారకా తిరుమలరావు ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటివరకు ఈ కేసును విజయవాడ పోలీసులు దర్యాప్తుచేశారు. అప్పటి సిఎం కార్యాలయంలో జెత్వానీ అక్రమ అరెస్ట్ కుట్రకు ప్రణాళిక రచించడం సీనియర్ ఐపిఎస్ అధికారుల ప్రమేయం ఉండడంతో దీని వెనుక సూత్రధారులను కనిపెట్టేందుకు లోతైన దర్యాప్తు అవసరమని ప్రభుత్వం భావించింది. దీంతో ఈ కేసులకు సంబంధించిన అన్ని దస్త్రాలను సీఐడీకి అప్పగించారని డీజీపీ ఆదేశాలు జారీ చేశారు.అప్పటి నిఘా విభాగం అదిపతి సీతారామాంజనేయులు ఆదేశాల మేరకు సినీనటి కాదంబరి జెత్వానీపై విజయవాడలో కేసు నమోదుచేశారు. వైఎస్సార్సీ నేతపై జెత్వానీ నమోదుచేసిన కేసు ఉపసంహరించుకునేలా ఒత్తిడి చేసేందుకే తప్పుడు కేసు పెట్టారు. నాటి విజయవాడ సిపి కాంతిరాణా, డిసిపి విశాల్ గున్నీలను సీఎంఓకు సీతారామాంజనేయులు పిలిపించి వైఎస్సార్సీనేత కుక్కల విద్యాసాగర్‌తో కలసి ప్రణాళిక రచించారు. విద్యాసాగర్ ఫిర్యాదు మేరకు ఇబ్రహీంపట్నం స్టేషన్‌లో కాదంబరి జెత్వానీతో పాటు ఆమె తల్లిఆశా జెత్వానీ తండ్రి నరేంద్రకుమార్ సోదరుడు అంబరీష్‌లపై ఈ ఏడాది ఫిబ్రవరి 2న >>2

## పారదర్శకంగా

# కొత్త మద్యం విధానం

### 349 శాతం పెరిగిన మద్యం ఆదాయం

### ముగిసిన దుకాణాల కేటాయింపు ప్రక్రియ

### లాటరీ విధానంలో 3396 షాపుల కేటాయింపు

**విజయవాడ అక్టోబరు 14 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో పారదర్శక విధానంలో నూతన మద్యం పాలసీని అమలు చేస్తున్నట్లు ఎపి ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. ఆయన మీడియాతో అబ్కారీ శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్‌కుమార్ మీనా, గనులశాఖ కమీషనర్ ప్రవీణ్‌కుమార్‌తో, అబ్కారీ శాఖ సంచాలకులు నిశాంత్‌కుమార్‌లతో కలిసి మాట్లాడారు. గత ప్రభుత్వం మద్యం విధానాన్ని భ్రష్టుపట్టించిందన్నారు.మద్యం తయారీ నుంచి విక్రయాల వరకు అన్ని ప్రభుత్వ ఆధీనంలోనే పెట్టుకున్నారన్నారు.సొంత బ్రాండ్లను ప్రమోట్ చేసుకొని దోపిడీ చేసారన్నారు.మద్యం విధానాలపై తమ ప్రభుత్వం ఏర్పాటు చేసిన మంత్రి వర్గ ఉపసంఘం అధ్యయనం చేసి,తక్కువ ధరకు నాణ్యమైన మద్యం ఇచ్చేలా విధానం రూపొందించిందని అన్నారు. అన్ని మద్యం బ్రాండ్లను ప్రమోట్ చేసుకోవాలన్నారు. ప్రభుత్వంపై నమ్మకం మద్యం దుకాణాలకు భారీగా దరఖాస్తులు వచ్చాయన్నారు.బడికి,గుడికి 100మీటర్ల దూరంలో దుకాణాలు ఉంటాయన్నారు. ఈ సాయంత్రానికి దుకాణాల కేటాయింపు ముగుస్తుందన్నారు.మంగళవారంనుంచే మద్యందుకాణాలు అందుబాటులోకి వస్తాయన్నారు.బెల్టుషాపులకు, ప్రత్యేక గదుల నిర్వహణకు అనుమతి లేదన్నారు.ఇక మద్యం దుకాణాలు సంఖ్య తగ్గించడంతో గణనీయంగా అప్లికేషన్లు పెరిగాయి,

2017-19 ఆర్థిక సంవత్సరంలోతో పోల్చితే 22%దుకాణాలు తగ్గిస్తే 18% అప్లికేషన్లు పెరిగాయి.నూతన మద్యం పాలసీతో కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన మార్పులు కారణంగా పెరిగిన ఆదాయం,2017-19లకు >>2





మద్యం దుకాణాలకు ఎన్టీఆర్ జిల్లాలో లాటరీ తీస్తున్న దృశ్యం

## మద్యం టెండర్లలో కిడ్నాప్ కలకలం

**పుట్టపర్తి టౌన్ అక్టోబరు 14 ప్రభాతవార్త:** శ్రీసత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తి పట్టణంలో చిలమత్తూరు వ్యక్తి కిడ్నాప్ కలకలం రేపింది.సోమవారం జిల్లా వ్యాప్తంగా మద్యం దుకాణాలకు టెండర్ ప్రక్రియలో భాగంగా పట్టణంలోని సాయిఆరామం అతిధి గృహంలో లాటరీ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్,జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్,డిఆర్ఓ కొండయ్య,ఆర్డీఓ సువర్ణ,ఎక్సైజ్ అధికారులతో కలసి ఈ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా నియోజకవర్గాల వారిగా లాటరీ నిర్వహించారు.హిందూపురం నియోజకవర్గం చిలమత్తూరు మండలం ఎగ్గిలి కొత్తపల్లి గ్రామానికి చెందిన రంగనాథ్ అనే వ్యక్తి లేపాక్షి మండలానికి సంబంధించిన షాప్ నెంబర్ 57కు దరఖాస్తు దాఖాలు చేశారు.లాటరీలో ఆయన పేరు రావడంతో ఇది జీర్ణించుకోలేని లేపాక్షి స్థానిక టిడిపి నాయకులు ఆయనను కిడ్నాప్ చేశారు.దీంతో ఆయన భార్య అశ్విని బంధువులతో కలిసి పుట్టపర్తి అర్బన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.ఉదయం నుంచి సాయంత్రం వరకు పోలీసులు చుట్టూ తిరిగిన తమకు న్యాయం జరగలేదని సాయిఆరామం గేటు వద్ద బైఠాయించి ఆయన బంధువులు ధర్నా నిర్వహించారు,రంగనాథ్ తండ్రి ఓబులేషు మాట్లాడుతూ కిడ్నాప్ చేసిన వ్యక్తులు తన కుమారుడు టెండర్ వదిలేయాలని 10 లక్షలు గుడ్ విల్ ఇస్తామని,ప్రతినెల 15 వేలు భరణం ఇస్తామని తెలిపారన్నారు.ధనికులకు ఒక న్యాయం పేదలకు ఒక న్యాయమా అంటూ ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా తమకు న్యాయం చేయాలని ఆయన కోరారు.భార్య అశ్విని మాట్లాడుతూ తమకు ఎలాంటి టెండర్ అవసరం లేదని తమ భర్తను వదిలేయాలని కోరుతున్నామన్నారు.



సోమవారం ఒంగోలులో కురుస్తున్న జోరు వాన

# వర్షాలపై హై అలర్ట్

### తాజా పరిస్థితిని సమీక్షించిన సిఎం చంద్రబాబు

### అల్పపీడనం ప్రభావంతో పలు జిల్లాల్లో భారీ వర్షాలు

**విజయవాడ అక్టోబరు 14 ప్రభాతవార్త ప్రతినిధి:** అల్పపీడన ప్రభావంతో రాష్ట్రంలో పలు జిల్లాల్లో భారీ వర్షాలపై వాతావరణ శాఖ హెచ్చరించింది. భారీ వర్షాలపై జిల్లా కలెక్టర్లు,మంత్రులు, అధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. భారీ వర్షాలు ఆయా ప్రాంతాల్లో అధికారులు, ప్రభుత్వ విభాగాల సన్నద్ధతపై సమీక్షలో సిఎం చర్చించారు. రాష్ట్రంలో ఈ సీజన్ లో 676 ఎంఎం సరాసరి వర్షపాతానికి గాను ఇప్పటివరకు 734 ఎంఎం వర్షపాతం నమోదైంది. 18 జిల్లాల్లో సాధారణం కంటే అధిక వర్షపాతం నమోదైంది. 18 జిల్లాల్లో సాధారణం కంటే అధిక వర్షపాతం నమోదైంది. టెలీకాన్ఫరెన్స్ లో ముఖ్యమంత్రి సూచనలు, ఆదేశాలు, రాష్ట్ర వ్యాప్తంగా 4 రోజులు పాటు భారీ వర్షాలు ఉంటాయని వాతావరణ శాఖ తెలిపింది. చెరువులు, కాలువలు, నీటి వనరుల వద్ద అప్రమత్తంగా ఉండాలి. ప్రజల మొబైల్ ఫోన్లకు భారీ వర్షాలపై మెసేజ్‌లు పంపి అలెర్ట్ చేయాలన్నారు. చెరువు కట్టల కాలువ కట్టల పరిరక్షణపై దృష్టిచెట్టాలన్నారు.

వాగులు, కాలువల వద్ద అవసరమైన హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. రెయిన్ ఫాల్ వివరాలను కూడా రియల్ టైంలో అందుబాటులో ఉండాలన్నాఉ. అప్రమత్తతో ప్రాణ, ఆస్థినష్టం లేకుండా చేయాలి. కంట్రోల్ రూంల ఏర్పాటుతో వినతులపై వేగంగా స్పందించాలన్నారు. సమర్థవంతమైన నీటి నిర్వహణ ద్వారా చెరువులు, రిజర్వాయర్లు నిండేలా ఇరిగేషన్ శాఖ చర్యలుతీసుకోవాలన్నారు. ప్రకాశం నెల్లూరు జిల్లాలతో పాటు ఉమ్మడి చిత్తూరు, కర్నూలు, కడప, అనంతపురం జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని అధికారులు తెలిపారు. ప్రస్తుతం నెల్లూరులో 30 ఎంఎం వర్ష >>2

## భారత్, కెనడా మధ్య మళ్లీ రగిలిన చిచ్చు 5లో

# దౌత్య సిబ్బందిని వెనక్కి పిలిచిన కేంద్రం

15-10pg2exHMNWJQE.qxd:15-10pg2exHMNWJQE.qxd 1/1/02 6:59 AM Page 1





సోమవారం న్యూఢిల్లీలో ప్రధాని మోడీతో భేటీ అయిన ఢిల్లీ కొత్త సిఎం అతిశి

# 'పల్లెపండుగ' పునాది

>> రోజు 13,326 గ్రామ,పంచాయతీల్లో గ్రామసభలు నిర్వహించామన్నారు.దేశంలో ఇలా జరగడం ఇదే మొదటిసారన్నారు.ఇప్పటికే పంచాయతీ తీర్మానాలు చేసిన పనులకు పరిపాలన, సాంకేతిక ఆమోదం ఇచ్చామన్నారు. రూ.4500 కోట్లు నిధులు విడుదల చేస్తున్నాం, పంచాయతీల్లో పనులపై డిస్‌ప్లే బోర్డులు ఉండాలన్నారు. దాపరికం లేకుండా అన్ని వివరాలు అందులో కన్పించాలన్నారు.మేం ఎంత పారదర్శకంగాఉన్నా, వ్యవస్థలో వ్యక్తులు కుడా బలీయంగా ఉండాలన్నారు. రాష్ట్రానికి నాలుగో దఫా ముఖ్యమంత్రిగాఉన్న చంద్రబాబు తనకు స్ఫూర్తి అన్నారు. ఆయన అపారమైన అనుభవం రాష్ట్రానికి బలం, నాయకుడి కష్టం, అనుభవం అన్నారు. రాష్ట్ర శ్రేయస్సుకు ఉపయోగించుకోకపోతే తప్పు చేసిన వాళ్ళ మవుతామన్నారు. తెలుగుదేశం పార్టీ, భారతీయ జనతా పార్టీ నేతల బలం కూటమి ప్రభుత్వానికి మేలు చేకూర్చుతాయన్నారు. కేబినేట్ సహా అధికారులతో జరిగే సమావేశాలలో చూస్తుంటానన్నారు.వివిధ అంశాలపై చంద్రబాబు చాలా బలీయంగా మాట్లాడుతుంటారు.శాఖల మధ్య సమన్వయం ఎలా ఉండాలనే దానిపై దిశా నిర్దేశం చేస్తుంటారు. కొన్ని అభివృద్ధి పనులు చేసేటప్పుడు పంచాయతీరాజ్ శాఖ చాలా శాఖలతో సమన్వయం చేసుకోవాలన్నారు. కాకినాడలో ఓ ఐఎఫ్‌ఎస్ అధికారి మా పేరుచెప్పి డబ్బులుఅడుగుతున్నట్లు ఫిర్యాదులు వచ్చాయి. దీనిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలన్నారు.అవసరమైతే సస్పెండ్ చేయాలని ఆదేశించారు.ఈ ప్రభుత్వంలో అలాంటి వ్యక్తులు ప్రమేయం ఉండొద్దని స్పష్టంగా చెప్పాను.లంచాల ప్రభుత్వం కాదిదన్నారు. ప్రజల కోసం నిలబడే ప్రభుత్వం అన్నారు..గుడివాడ నియోజకవర్గంలో 43 గ్రామాల్లో మంచినీటి సమస్యను అక్కడి ఎంఎల్ఏ రాము తన దృష్టికి తీసుకుని వచ్చారన్నారు. గత ప్రభుత్వంలో ఎమ్మెల్యేలు బూతులు, శాపనార్థాలు తప్ప ఈ నీటి సమస్య గురించి పట్టించుకోలేదని మండిపడ్డారు. వెంటనే గ్రామీణ నీటి సరఫరా అధికారులు ప్రతీ గ్రామానికి బృందాలను పంపి నీటినాణ్యత పరిశీలించి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు.సంవత్సరానికి రూ.10వేల కోట్లు ఉపాధి హామీ పథకం ద్వారా రాష్ట్రానికి నిధులు వస్తాయని, దీనిద్వారా నైపుణ్యం లేని వ్యక్తులకు ఉపాధి అందించే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. పని చేయడానికి సిద్ధంగా ఉన్నవారికి 15 రోజుల్లో పని కల్పించడం ప్రభుత్వం బాధ్యత అన్నారు. 15 రోజుల్లోగా పని కల్పించకపోతే నిరుద్యోగ భృతిని అందించడం కూడా ప్రభుత్వ బాధ్యతేనన్నారు. దానికి అనుగుణంగా ప్రతీఒక్కరికీ ఉపాధి కల్పించేలా పని చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, మచిలీపట్నం పార్లమెంటు సభ్యులు వల్లభనేని బాలశౌరి,కృష్ణా జిల్లాకు చెందిన శాసనసభ్యులు బోడే ప్రసాద్, వర్ల కుమార్ రాజా, కాగిత కృష్ణప్రసాద్, వెనిగండ్ల రాము, పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్యకార్యదర్శి శశిభూషణ్ కుమార్, డైరెక్టర్ కృష్ణతేజ, కలెక్టర్ డి.కె.బాలాజీ,కంకిపాడు, పునాదిపాడు గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

**రాష్ట్రమంతటా పల్లెపండుగలు**

రాష్ట్ర మంతటా పల్లె పండుగ కార్యక్రమాలు జరుగుతున్నాయి,రాష్ట్రంలోని 13,324 గ్రామాల్లో ఒకే సారి పల్లెపండుగ వారోత్సవాలను సోమవారం ప్రారంభించారు.వారం రోజుల పాటు ఈ కార్యక్రమాలు జరుగుతాయి. కృష్ణా జిల్లా కంకిపాడులో డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ పల్లెపండుగ కార్యక్రమాలను ప్రారంభించారు. రాష్ట్రమంత్రులు కొలుసు పార్థసారది, అచ్చెన్ననాయుడు, బాల వీరాంజనేయులు,సవిత. నారాలోకేష్.వంగలపూడి గీత,సత్యకుమార్ యాదవ్.కొల్లు రవీంద్ర తదితర మంత్రులు పల్లెపండుగను ప్రారంభించారు. పల్లెపండుగలో భాగంగా దాదాపు రూ.4500 కోట్లతో 30వేల పనులను రాష్ట్ర ప్రభుత్వం చేపట్టనుంది. మొత్తం 3వేల కిలోమీటర్ల మేర సిసిరోడ్లు, 500కిలో మీటర్లుతారురోడ్డు,వ్యవసాయ కుంటలు, పశువులశాలలు,ఇంకుడు గుంతలు నిర్మాణంవంటి పనుల్ని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టనుంది.

# 'టాటా ఇన్నోవేషన్ హబ్'

>> ప్రభుత్వం వీటి రూపకల్పనపై మూడు నెలలుగా కొత్త కసరత్తు చేస్తోంది. ముఖ్యమంత్రి సూచనలు పరిశ్రమ వర్గాల అభిప్రాయాలు ఉత్తమ ఫలితాలు ఇచ్చిన ఇతర రాష్ట్రాల విధానాల ఆధారంగా అధికారులు పాలసీలు రూపొందించి ముఖ్యమంత్రి ముందు ఉంచారు. వీటిపై సిఎం లోతుగా చర్చించారు. ప్రతి పాలసీ తయారీలో తన అనుభవాలపై ఆలోచనలు పంచుకున్నారు. ఈ సమీక్ష సమావేశంలో అధికారులు ఆయా పాలసీలపై ముఖ్యమంత్రికి ప్రజెంటేషన్ ఇచ్చారు. ఇండస్ట్రీయల్ డెవలప్మెంట్ పాలసీ అమల్లోకి వచ్చిన వెంటనే పెట్టుబడులు పెట్టేందుకు ప్రతిపాదించినట్లు తెలిపారు. కన్సెంట్ ఆఫ్ ఎస్టాబ్లిష్ మెంట్ డేట్ ఆఫ్ కమర్షియల్ ప్రొడక్షన్ ఇచ్చిన మొదటి 200 కంపెనీలకు అదనపు ప్రోత్సహకాలు ఇచ్చేలా డ్రాఫ్ట్ పాలసీలో ప్రతిపాదనలు చేశారు. ఎక్కువ ఉద్యోగాలు కల్పించే కంపెనీలకు అదనంగా 10 శాతం ప్రోత్సాహకం ఇచ్చేలా ఇండస్ట్రీయల్ పాలసీ విధానాలను రూపొందించారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా ఎస్క్రో అకౌంట్ ద్వారా పారిశ్రామిక ప్రోత్సాహకాలు ఇచ్చే అంశంలో ఆలోచనలు చేస్తున్నట్లు తెలిపారు. తద్వారా కంపెనీలకు జాప్యం లేకుండా ఎస్క్రో అకౌంట్ ద్వారా ఇన్సెంటివ్‌లు దక్కుతాయని ఇది పారిశ్రామిక ప్రగతికి, ఉద్యోగ కల్పనకు దోహదం చేస్తుందని సిఎం అభిప్రాయపడ్డారు. త్వరితగతిన ఉపాధి ఉద్యోగాల కల్పనకు ఇలాంటి కీలక నిర్ణయాలు దోహందం చేస్తాయని ఈ విషయంలో సాధ్యాసాధ్యాలను విదివిధానాలను సమగ్రంగా స్టడీ చేసి నివేదిక ఇవ్వాలని అధికారులకు ముఖ్యమంత్రి ఆదేశించారు. నూతన పాలసీతో రాష్ట్రంలో పెద్ద ఎత్తున పెట్టుబడులు తెచ్చేందుకు సిఎం చంద్రబాబు తాను ప్రయత్నాలు గురించి వివరించారు. ఎంప్లాయిమెంట్ ఫస్ట్ అనేదే ప్రభుత్వ విధానమన్నారు ముఖ్యమంత్రి చంద్రబాబు. పారిశ్రామిక వేత్తలను పెట్టుబడుదారులను ఆకర్షించి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు మార్గం సుగమం చేసేలా నూతన పాలసీలు, ప్రతీ పాలసీ తయారీలో తన అనుభవాలు, ఆలోచనలు పంచుకున్న ముఖ్యమంత్రి ఏ రాష్ట్రంలో పోల్చుకున్నా ఏపీ పారిశ్రామిక విధానం అత్యుత్తమంగా ఉండాలన్నారు. పారిశ్రామిక వేత్తలకు పెట్టుబడులు పెట్టే విషయంతో ఫ్రెండ్లీ గవర్నమెంట్‌గా నిలవాలన్న సిఎం, వచ్చే క్యాబినెట్ ముందుకు ఇండస్ట్రీయల్ డవలప్‌మెంట్ నూతన పాలసీ, ఎంఎస్ఎంఇ, ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీలు తెచ్చేందుకు, పాలసీ అమల్లోకి వచ్చిన వెంటనే పెట్టుబడులు పెట్టేందుకు వచ్చినవారికి అదనంగా పారిశ్రామిక ప్రోత్సాహకాలు ఇచ్చేందుకు నిర్ణయం తీసుకున్నారు. కన్సెంట్ ఆఫ్, ఎస్టాబ్లిష్‌మెంట్, డేట్ ఆఫ్ కమర్షియల్ ప్రొడక్షన్ ఇచ్చిన మొదటి 200 కంపెనీలకు అదనపు ప్రోత్సాహకాలు ఇచ్చేలా డ్రాఫ్ట పాలసీలో ప్రతిపాదనలు ఎక్కువ ఉద్యోగాలు కల్పించే కంపెనీలకు అడిషనల్‌గా 10 శాతం ప్రోత్సాహకం ఇచ్చేలా ఇండస్ట్రీయల్ పాలసీ దేశంలో ఎక్కడా లేని విధంగా ఎస్క్రో అకౌంట్ ద్వారా పారిశ్రామిక ప్రోత్సాహకాలు ఇచ్చే అంశంలో ఆలోచనలో చేస్తున్నట్లు కీలక వ్యాఖ్యలు చేసారు. తద్వారా ఆయా సంస్థలకు జాప్యం లేకుండా ఎస్క్రో అకౌంట్ ద్వారా ఇన్సెన్టివ్‌లు దక్కుతాయని ఇది పారిశ్రామిక ప్రగతికి ఉద్యోగ కల్పనకు దోహదం చేస్తుందన్నారు. త్వరిత గతిన ఉపాధి, ఉద్యోగాల కల్పనకు ఇలాంటి కీలక నిర్ణయాలు దోహదం చేస్తాయన్నారు. ఈ విషయంలో సాధ్యాసాధ్యాలను విధివిధానాలను సమగ్రంగా స్టడీ చేయాలని అధికారులకు ముఖ్యమంత్రి ఆదేశాలిచ్చారు. ఒక కుటుంబం ఒక పారిశ్రామిక వేత్త అనే కాన్సెప్ట్‌తో ఎంఎస్ఎంఇ పాలసీ ఉండాలన్నారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ పేరుతో పారిశ్రామిక రంగ అభివృద్ధికి ప్రత్యేక హబ్ తీసుకురావాలన్నారు. స్కిల్స్ డవలప్మెంట్ ఇన్నోవేషన్, స్టార్టప్స్, ఫెసిలిటేషన్ కేంద్రంగా అమరావతిలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ రాష్ట్రంలోని 5 ప్రాంతాల్లో హబ్‌కు అనుబంధంగా సెంటర్స్ ఏర్పాటు చేయాలన్నారు.

# ముగ్గురికి నోబెల్

>> ప్రకటించగా.. తర్వాత వరుసగా భౌతికశాస్త్రం, రసాయనశాస్త్రం, సాహిత్యం విభాగాల్లో పురస్కారాలను ప్రకటించారు. శుక్రవారం నాడు నోబెల్ శాంతి బహుమతిపై ప్రకటన చేయగా.. తాజాగా అర్థశాస్త్రంలో ముగ్గురు ఆర్థికవేత్తల పేర్లను వెల్లడించారు. డారెన్, సిమోన్.. అమెరికాలో కేంబ్రిడ్జ్‌లోలోని మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీకి చెందినవారు కాగా.. షికాగో యూనివర్సిటీలో రాబిన్‌సన్ పరిశోధనలు చేస్తున్నారు. స్వీడన్‌కు చెందిన శాస్త్రవేత్త, ఇంజినీర్, వ్యాపారవేత్త ఆల్‌ఫ్రెడ్ నోబెల్ పేరు మీదుగా ప్రపంచంలో వివిధ రంగాల్లో విశేష సేవలందించిన వారికి ఈ అవార్డును అందచేస్తున్న విషయం విదితమే. 1896లో ఆల్‌ఫ్రెడ్ నోబెల్ మరణించగా.. 1901 నుంచి ఆయన ట్రస్ట్ ద్వారా ఈ అవార్డులను యేటా ప్రదానం చేస్తున్నారు. అవార్డు గ్రహీతలకు 11 మిలియన్ల స్వీడిష్ క్రోనర్ నగదు అందుతుంది. డిసెంబరు 10న నిర్వహిచే కార్యక్రమంలో గ్రహీతలకు అవార్డులను అందజేస్తారు.

THE GOVERNMENT OF BODOLAND
Results of 14/10/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:16
1st Prize Rs.100000/- 382845
2nd Prize Rs.7000/- 24452
3rd Prize Rs.3500/-
20271 29938 32301 37354 47054
53806 57698 71302 72390 78288
4th Prize Rs.200/-
0040 0275 2226 3095 3717
4068 4275 4297 4750 8263
5th Prize Rs.100/-
0146 0459 1577 1670 4811
5117 7546 7553 9199 9547
6th Prize Rs.50/-
0152 1469 3662 6170 7112 8761
0266 1523 3745 6394 7168 8837
0284 1704 3760 6397 7169 8985
0438 1850 3835 6424 7204 9007
0476 1854 3909 6485 7332 9026
0490 2015 4338 6614 7550 9174
0587 2325 4480 6698 7714 9341
0595 2393 4549 6759 7734 9492
0874 2548 4564 6828 7925 9591
0883 2677 5042 6875 8079 9836
0942 2761 5053 6903 8340 9841
1003 2968 5127 6964 8350 9915
1007 3005 5322 6990 8365 9931
1099 3068 5388 7019 8476 9943
1141 3122 5408 7041 8546 9982
1161 3308 5805 7097 8612
1286 3552 5947 7103 8623

SINGAM SERIES Dr No:16
1st Prize Rs.100000/- 304546
2nd Prize Rs.7000/- 29049
3rd Prize Rs.3500/-
06719 08606 12877 33462 38579
42255 51503 83733 87236 89597
4th Prize Rs.200/-
1581 4354 4395 5097 5940
6096 8787 9119 9237 9635
5th Prize Rs.100/-
0721 1087 2072 5021 5042
6474 7596 7962 8161 8801
6th Prize Rs.50/-
0117 1698 3103 4608 6602 8088
0125 1727 3127 4737 6739 8178
0154 1782 3146 4749 6837 8321
0340 1855 3148 4904 6971 8422
0574 1884 3224 5111 6997 8682
0581 2044 3275 5410 7088 8754
0702 2318 3402 5909 7253 8840
1042 2385 3464 5960 7383 8925
1148 2443 3524 5967 7438 8980
1195 2466 3739 6079 7471 8988
1225 2703 3785 6166 7545 9024
1262 2736 3996 6317 7599 9027
1365 2766 4218 6351 7915 9444
1539 2801 4281 6515 7964 9613
1543 2980 4367 6550 7977 9763
1571 3010 4495 6553 8057
1640 3094 4506 6557 8084

KUIL SERIES Dr No:16
1st Prize Rs.100000/- 494930
2nd Prize Rs.7000/- 06886
3rd Prize Rs.3500/-
16112 16374 21981 83539 85906
86976 88707 94435 94448 96996
4th Prize Rs.200/-
0354 1541 2445 5860 6678
7642 7864 8669 9016 9718
5th Prize Rs.100/-
1414 1430 4661 5078 6228
6714 6955 7740 8285 8509
6th Prize Rs.50/-
0051 2056 3530 5516 6738 8515
0297 2102 3601 5517 6929 8685
0434 2319 3994 5547 7272 8941
0483 2643 4067 5605 7360 9044
0527 2697 4084 5656 7444 9060
0625 2773 4096 5658 7495 9084
0731 2949 4287 5831 7804 9256
0922 2979 4766 6003 7824 9339
0960 3034 4794 6061 7843 9399
1009 3037 4866 6199 7931 9450
1154 3044 4869 6236 7939 9507
1163 3123 4986 6394 8009 9577
1244 3139 5039 6422 8051 9706
1419 3151 5353 6435 8075 9792
1617 3169 5428 6548 8348 9997
1769 3450 5460 6615 8370
2027 3456 5506 6622 8421

ROSA SERIES Dr No:16
1st Prize Rs.100000/- 224537
2nd Prize Rs.7000/- 90099
3rd Prize Rs.3500/-
01044 35197 41858 56102 61024
68658 72603 77019 95192 95229
4th Prize Rs.200/-
0713 1131 1263 2188 2936
3457 3673 4314 5292 8815
5th Prize Rs.100/-
0073 0761 0764 1322 2155
2240 2446 3295 8185 9585
6th Prize Rs.50/-
0135 1811 3197 4585 6511 8068
0177 1925 3211 4687 6520 8137
0237 2022 3228 4945 6584 8170
0271 2114 3577 4992 6644 8263
0375 2276 3600 5019 6671 8282
0538 2291 3658 5178 6712 8682
0542 2333 3901 5260 6874 8710
0574 2401 3914 5343 6916 8716
0607 2402 4026 5353 7279 8826
0766 2429 4078 5520 7351 9027
1014 2451 4119 5578 7392 9449
1068 2767 4379 5696 7543 9662
1173 2794 4425 5849 7639 9805
1250 2820 4452 5907 7704 9905
1459 2859 4548 6042 7775 9924
1470 2898 4549 6424 7782
1621 3092 4563 6471 7947

THE GOVERNMENT OF BODOLAND
Results of 14/10/2024
M.R.P. ₹.2/-

KUMARAN SERIES Dr No:16
1st Prize Rs.100000/- 976250
2nd Prize Rs.7000/- 81248
3rd Prize Rs.3500/-
13562 20797 47460 53876 66339
79158 80489 82919 95245 97056
4th Prize Rs.200/-
1584 2841 4161 4262 4493
4911 5356 7765 9076 9195
5th Prize Rs.100/-
0192 2019 2358 2706 2975
5138 5295 6917 8581 9639
6th Prize Rs.50/-
0013 1758 3144 5047 6698 7936
0393 1832 3240 5175 6701 8245
0486 1872 3266 5201 6749 8255
0675 2014 3333 5279 6770 8608
0786 2040 3445 5300 6943 8631
0805 2043 3596 5327 7080 8808
0872 2069 3665 5410 7083 8824
0884 2083 3684 5441 7172 8932
0897 2203 3761 5731 7173 8946
0962 2322 4044 5786 7179 9148
1112 2357 4149 5791 7212 9714
1276 2370 4172 5867 7363 9813
1420 2425 4289 5894 7387 9819
1456 2480 4763 5985 7431 9861
1471 2568 4921 6209 7528 9927
1544 2710 4985 6234 7616
1668 3139 5024 6391 7659

VISHNU SERIES Dr No:16
1st Prize Rs.100000/- 653109
2nd Prize Rs.7000/- 15927
3rd Prize Rs.3500/-
05686 07169 13415 18857 28557
30236 50827 51154 53115 97124
4th Prize Rs.200/-
1661 1802 2351 4364 5833
7984 8404 8459 9642 9936
5th Prize Rs.100/-
0145 0189 1076 1203 3399
3775 4040 4904 8394 9011
6th Prize Rs.50/-
0030 2119 4478 5647 7318 8937
0283 2215 4568 5705 7345 8999
0297 2256 4750 5781 7427 9071
0302 2269 4831 5963 7437 9158
0346 2459 4895 6331 7608 9165
0742 2632 4909 6356 7866 9221
0856 2849 4964 6412 8159 9261
0923 3093 4986 6417 8258 9275
1122 3199 5030 6472 8363 9327
1210 3437 5117 6475 8477 9365
1249 3724 5141 6842 8490 9518
1418 3889 5149 6857 8568 9622
1683 3934 5306 6886 8710 9695
1866 3954 5362 6887 8781 9788
1999 4122 5412 6962 8790 9813
2006 4283 5511 7030 8904
2101 4423 5628 7031 8920

THE GOVERNMENT OF BODOLAND
Results of 14/10/2024
M.R.P. ₹.2/-

DEAR SERIES Dr No:16
1st Prize Rs.100000/- 751970
2nd Prize Rs.7000/- 93710
3rd Prize Rs.3500/-
10586 15357 17536 34092 56562
58118 64353 68760 84704 85081
4th Prize Rs.200/-
0619 1461 1737 3537 6499
6814 7287 8083 8241 8738
5th Prize Rs.100/-
0329 1108 1319 1383 4112
4608 7153 7192 7728 8461
6th Prize Rs.50/-
0278 2279 3853 4989 7009 8655
0593 2336 4033 5016 7127 9046
0938 2520 4102 5040 7173 9089
1010 2917 4189 5097 7309 9112
1069 2951 4192 5210 7320 9117
1148 2971 4290 5216 7373 9128
1266 2976 4313 5247 7417 9142
1364 3042 4369 5305 7686 9256
1481 3051 4384 5586 7802 9351
1625 3188 4400 5624 7878 9505
1891 3199 4403 5822 7979 9539
1956 3415 4445 5934 7982 9596
2037 3425 4486 5948 8025 9691
2077 3461 4523 6049 8218 9933
2098 3498 4854 6071 8433 9937
2150 3704 4979 6227 8481
2193 3841 4987 6243 8646

THANGAM SERIES Dr No:16
1st Prize Rs.100000/- 337418
2nd Prize Rs.7000/- 50618
3rd Prize Rs.3500/-
22097 25414 33727 45938 62251
65660 67358 70570 93520 96154
4th Prize Rs.200/-
0373 0449 1073 2563 4213
4289 4625 5604 6688 7892
5th Prize Rs.100/-
1096 1566 1999 2812 3197
3669 5271 7299 7440 7557
6th Prize Rs.50/-
0037 1270 2995 4822 6586 8544
0109 1295 3000 4861 6745 8549
0160 1312 3185 5029 6764 8648
0203 1351 3355 5219 6828 8767
0242 1358 3689 5262 6873 8965
0256 1499 3767 5403 6978 9037
0439 1509 3793 5427 7007 9361
0660 1518 3858 5449 7371 9487
0672 1551 3878 5508 7567 9604
0692 1725 4023 5593 7700 9694
0754 1830 4109 5641 7815 9734
0756 2030 4196 5793 7861 9778
0808 2343 4414 5922 7862 9796
0859 2438 4454 6046 8039 9826
1136 2451 4521 6387 8259 9871
1154 2656 4683 6392 8288
1169 2865 4706 6407 8436

ABBLE SERIES Dr No:16
1st Prize Rs.100000/- 579785
2nd Prize Rs.7000/- 82208
3rd Prize Rs.3500/-
08930 26821 27386 30368 44978
47277 52219 70127 74790 82913
4th Prize Rs.200/-
1416 4041 4295 4297 4959
6178 7552 7681 7932 9942
5th Prize Rs.100/-
0071 0555 1526 3482 4120
4375 6803 7166 7564 9847
6th Prize Rs.50/-
0054 1801 3206 4384 6238 7947
0174 1815 3277 4899 6239 8084
0233 1875 3332 4932 6604 8234
0259 2035 3441 5049 6613 8253
0433 2048 3492 5110 6641 8344
0447 2097 3696 5253 6900 8358
0575 2381 3743 5302 6962 8503
0655 2393 3752 5418 6964 8588
0659 2510 3817 5421 7103 8870
0898 2614 3818 5463 7265 8913
0949 2708 3853 5690 7276 9097
1222 2759 3875 5795 7333 9196
1248 2889 4067 5796 7538 9272
1439 2927 4148 6029 7733 9377
1450 3077 4151 6086 7850 9724
1507 3091 4192 6112 7852
1745 3177 4246 6162 7945

NALLANERAM SERIES Dr No:16
1st Prize Rs.100000/- 461824
2nd Prize Rs.7000/- 86377
3rd Prize Rs.3500/-
17451 18613 39088 46900 54772
77480 80473 81834 92852 98513
4th Prize Rs.200/-
0051 0668 1307 1548 3170
3265 4017 6283 6983 7762
5th Prize Rs.100/-
0221 0904 1108 1123 1458
1647 2392 5121 6230 6421
6th Prize Rs.50/-
0322 2808 3855 5255 6299 8261
0436 2971 3893 5364 6321 8505
0595 3029 4013 5403 6526 8621
0701 3054 4025 5468 6563 8659
0705 3124 4104 5518 6735 8663
0743 3152 4206 5522 6791 8866
0981 3186 4562 5722 7150 9024
1090 3231 4628 5781 7351 9059
1100 3269 4691 5823 7398 9104
1165 3336 4712 5827 7407 9108
1235 3496 4781 5844 7607 9238
1291 3526 4878 5866 7757 9322
1398 3608 4895 5924 7819 9441
1595 3638 5106 5951 8007 9671
1874 3659 5194 5977 8123 9748
2503 3726 5236 6128 8127
2682 3750 5252 6172 8140

SWARNALAXMI SERIES Dr No:16
1st Prize Rs.100000/- 657139
2nd Prize Rs.7000/- 35486
3rd Prize Rs.3500/-
13200 13856 35166 35877 46423
57857 68680 79602 81748 92604
4th Prize Rs.200/-
1047 1895 2183 2217 4645
5749 7030 8791 8950 9070
5th Prize Rs.100/-
0747 0952 3415 4142 4742
4981 5992 6160 7165 7890
6th Prize Rs.50/-
0133 1164 2882 4783 6980 8660
0169 1302 2909 4989 7046 8746
0285 1335 2980 5101 7106 8806
0321 1509 2990 5514 7154 8822
0322 1637 3000 5582 7325 8904
0324 1693 3146 5771 7349 8966
0412 2051 3274 5791 7384 8983
0572 2098 3661 5802 7442 9073
0590 2145 3717 6007 7511 9178
0683 2190 3801 6064 7590 9358
0711 2251 3874 6134 7961 9396
0775 2448 4083 6169 8005 9421
0927 2671 4185 6226 8340 9616
0980 2693 4265 6388 8384 9816
1060 2710 4560 6535 8421 9959
1136 2725 4607 6590 8557
1156 2764 4649 6758 8657

LION SERIES Dr No:16
1st Prize Rs.100000/- 389206
2nd Prize Rs.7000/- 67295
3rd Prize Rs.3500/-
12961 23508 34501 45681 56230
78273 78451 89379 91173 91394
4th Prize Rs.200/-
2212 2638 4030 5064 5203
5471 5870 8514 8658 8665
5th Prize Rs.100/-
2561 2655 3423 5791 5816
6171 7584 8096 8538 9076
6th Prize Rs.50/-
0034 1243 4134 5211 7194 8747
0502 1254 4135 5279 7261 8841
0503 1459 4141 5590 7410 8858
0508 1527 4314 5636 7503 9036
0592 1554 4369 5660 7619 9064
0645 1582 4392 5673 7657 9100
0763 1635 4611 5703 7707 9156
0797 1891 4612 5730 7750 9195
0845 2132 4640 5811 7883 9197
0913 2170 4681 6138 8136 9200
0916 2451 4698 6223 8154 9243
0984 2520 4808 6367 8155 9597
1039 2704 4839 6943 8224 9823
1086 2842 4971 6948 8244 9901
1166 3222 5006 6979 8463 9973
1189 3246 5052 7001 8649
1211 3476 5070 7170 8709



ఆస్ట్రేలియా రక్షణ మంత్రి గ్రగ్ మోరియార్టీ శనివారం న్యూఢిల్లీలో డిఫెన్స్ చీఫ్ అనిల్ చౌహాన్‌తో భేటీ అయిన దృశ్యం

# కొత్త మద్యం విధానం

>> రూ.1,4కోట్లు రెవెన్యూ ఉండగా 2024-26 సంవత్సరాలకు రూ.6,384 కోట్లు రెవెన్యూ నమోదయ్యింది. రెవెన్యూ గ్రోత్‌పరంగా రాష్ట్రానికి 349% ఉంది

**లాటరీ విధానంలో మద్యం దుకాణాలు కేటాయింపు**

ఆంధ్రప్రదేశ్ మద్యం దుకాణాల లైసెన్సుల జారీకి లాటరీ విధానం నిర్వహించారు. 26 జిల్లాల పరిధిలో ఉదయం 8 గంటల నుంచే కలెక్టర్ల ఆధ్వర్యంలో ఈ ప్రక్రియ ప్రారంభించారు. సాయంత్రానికి ముగించారు. జిల్లా గెజిట్‌లో ప్రచురించిన దుకాణాల క్రమసంఖ్య ప్రకారం లాటరీ తీసారు. ఈ ప్రక్రియంతా దరఖాస్తుదారుల సమక్షంలోనే నిర్వహించారు. సోమవారం సాయంత్రానికి దాదాపు 3,396వరకు మద్యం షాపులను కేటాయించారు. రాష్ట్రంలో అత్యల్పంగా అల్లూరి సీతారామరాజు జిల్లాలో 40, అత్యధికంగా తిరుపతి జిల్లాల్లో 227 దుకాణాన్ని నోటిపై చేశారు. దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ పూర్యయ్యేసరికి మొత్తం 3396 మద్యం దుకాణాలకు రాష్ట్రవ్యాప్తంగా 89882 దరఖాస్తులు వచ్చాయి. నాన్ రిఫండబుల్ రుసుముల రూపంలో ప్రభుత్వానికి రూ.1797.64 కోట్ల మేర ఆదాయం సమకూరింది. తిరుపతి, శ్రీసత్యసాయి,బాపట్ల అన్నమయ్య, ప్రకాశం, పల్నాడు వంటి జిల్లాల్లో దరఖాస్తులు తక్కువగా వచ్చాయి. ఆయాజిల్లాల్లోని కొన్ని నియోజకవర్గాల్లో ముఖ్యనేతలు దరఖాస్తులు వేయనివ్వకుండా అడ్డుకోవటం, కొన్నిచోట్ల మద్యం వ్యాపారులు సిండికేట్లుగా ఏర్పడడంతో ఈ పరిస్థితి తలెత్తింది. తాడిపత్రి, కమలాపురం వంటి నియోజకవర్గాల్లో ఒక్కో దుకాణానికి రెండు మూడేసి దరఖాస్తులే వచ్చాయి. రాష్ట్రంలోసగటున ఒక్కో మద్యం దుకాణానికి 26 దరఖాస్తులు దాఖలయ్యాయి. అత్యధికంగా ఎన్టీఆర్ జిల్లాలో సగటున ఒక్కో దుకాణానికి 51-52 దరఖాస్తులు పడ్డాయి. సగటున ఒక్కో దుకాణానికి ఏలూరు జిల్లాలో 38, తూర్పు గోదావరి గుంటూరు జిల్లాల్లో 35, విజయనగరం జిల్లాల్లో 34 , పశ్చిమ గోదావరిలో 32, కర్నూలు డా.బీఆర్. అంబేద్కర్ కోనసీమ, అల్లూరి సీతారామ రాజు జిల్లాల్లో 30 దరఖాస్తులు వచ్చాయి. సగటున ఒక్కో దుకాణానికి తిరుపతి శ్రీసత్యసాయి జిల్లాలో 17, చొప్పున బాపట్లజిల్లాల్లో 18 అన్నమయ్య జిల్లాల్లో 19, ప్రకాశం, పల్నాడు జిల్లాల్లో 20, నంద్యాల, నెల్లూరు. కాకినాడ, చిత్తూరు జిల్లాల్లో 21 చొప్పున దరఖాస్తులు వచ్చాయి. రాష్ట్రంలోని మిగతా ప్రాంతాలతో పోలిస్తే ఈ జిల్లాల్లో తక్కువ దరఖాస్తులు పడ్డాయి.

# జెత్వానీ కేసు సిఐడికి బదలీ

>> ఎఫ్ఐఆర్ నమెదుచేశారు. ఫిబ్రవరి 3న ముంబయిలో కాదంబరి ఆమె తల్లిదండ్రులను ఆరెస్టు చేసి విజయవాడ తెచ్చారు. ఆమె పెట్టిన కేసు విషయాన్ని పోలీసులు గోప్యంగా ఉంచారు. ఇది ఆగస్టు 26 న వెలుగుచూసింది. అనంతరం జెత్వానీ విజయవాడ వచ్చి సిపి రాజశేఖర్‌బాబును కలిశారు. ఈ వ్యవహారంపై ఎసిపి స్రవంతిరాయ్ విచారణలో పలు కీలక అంశాలు వెలుగు చూశాయి. కేసు నమోదుచేయక ముందే విశాల్ గున్నీ, పలువురు పోలీసు అధికారులు ముంబయి వెళ్లారు. తప్పుడు పత్రాలను సృష్టించి కోర్టునూ తప్పుదారి పట్టించారని తేలింది. దర్యాప్తు ఆధారంగా ఐపీఎస్‌లు సీతారామాంజనేయులు, కాంతిరాణా, విశాల్‌గున్నీ, ఏసీపీ హనుమంతరావు, సీఐ సత్యనారాయణలను సస్పెండ్ చేశారు. కాదంబరి ఫిర్యాదు ఆధారంగా గత నెల 14న ఇబ్రహీంపట్నం స్టేషన్‌లో వైకాపా నేత విద్యాసాగర్ ఐపీఎస్ అధికారులపై కేసు నమోదు చేశారు. ఇప్పుడు ఈ రెండు కేసులనూ సీఐడీకి బదిలీ చేశారు.గన్నవరంలో టీడీపీ కార్యాలయంపై వైకాంగ్రెస్ మాజీ ఎంఎల్ఏ వంశీ తదితరులపై నమోదైన కేసును సీఐడీకి బదిలీ చేసారు.

# వర్షాలపై హై అలర్ట్

>> పాతం నమోదు అయ్యిందని వివరించిన అధికారులు రేపటి నుంచి వర్షాలు ప్రభావం మరింత ఎక్కువగా ఉంటుందని తెలిపిన అధికారులు, నెల్లూరు తిరుపతి జిల్లాలో అవసరమైన ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ టీమ్స్ సిద్దంగా పెట్టినట్లు అధికారులు తెలిపారు.

**పలు జిల్లాల్లో భారీ వర్షాలు.!**

బంగాళాఖాతంలో అల్పపీడనం ప్రభావంతో ఎపిలోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. రాయలసీమ.కోస్తాంధ్ర జిల్లాలపై వర్షాల ప్రభావం తీవ్రంగానే ఉంది.ఉమ్మడి చిత్తూరు నెల్లూరు, ప్రకాశం, గుంటూరు, కృష్ణా, విశాఖ జిల్లాల తెల్లవారుజాము నుంచి వర్షం పడుతోంది. కొన్ని చోట్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. తిరుమలలో కురుస్తున్న భారీ వర్షంతో భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. నెల్లూరు, ప్రకాశం, బాపట్ల జిల్లాల్లో విద్యాసంస్థలకు సెలవు ప్రకటించారు. నెల్లూరు జిల్లా కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ ఆనంద్ తెలిపారు. ఇబ్బందికర పరిస్థితులు తెలిపారు. ఇబ్బందికర పరిస్థితులు తలెత్తితే 0861-2331261, 7995576699, 1077 నంబర్లకు కాల్ చేయాలని ప్రజలకు సూచించారు. డివిజన్, మండల కేంద్రాల్లోనూ కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేయాలని రెవెన్యూ, నీటిపారుదల అధికారులు పెన్నా నది గట్లు పరిశీలించాలని ఆదేశించారు. మరోవైపు జిల్లాల్లో ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలకు నేడు సెలవు ప్రకటించారు. ప్రకాశం జిల్లా ఒంగోలు, మద్దిపాడు, గిద్దలూరు, కొమరోలులోద ఎడతెరిపి లేని వర్షం కురుస్తోంది తెల్లవారుజాము నుంచి కురుస్తున్న భారీ వర్షంతో ఒంగోలులోని రోడ్లన్నీ జలమయమయ్యాయి. బాపట్ల, చీరాల, వేట పాలెం, చినగంజాం, కారంచేడు, పర్చూరు, మార్టూరు, ఇంకొల్లు, కొల్లూరు, వేమూరు, అద్దంకి, యద్దనపూడి జె.పంగులూరు బల్లికురవ, నిజాం పట్నం కర్తపాలెంలో వర్షం కురుస్తోంది, కృష్ణా జిల్లా మచిలీపట్నం, ఉయ్యూరు, అవనిగడ్డలో ఈదురుగాలులతో వర్షం పడుతోంది. విశాఖపట్నంలోని పలు ప్రాంతాల్లో కురిసిన వర్షానికి రహదారులు జలమయమయ్యాయి. అన్నమయ్య జిల్లాలోనూ వర్షం కురుస్తోంది. దీంతో ప్రభుత్వ , ప్రైవేటు విద్యాసంస్థలకు జిల్లా కలెక్టర్ శ్రీధర్ సెలవు ప్రకటించారు.

**తిరుమలలో జోరువాన**

బంగాళాఖాతంలో అల్పపీడనం ప్రభావంతో సోమవారం ఉదయం నుండి తిరుమలలో జోరు వర్షం కురుస్తోంది. గత రెండురోజులుగా ఆకాశం మేఘావృతమై చిరుజిల్లులు కురుస్తున్నా ఉదయం నుండి వాతావరణంలో మార్పుతో జోరువాన కురుస్తోంది. ఉదయం నుండి మొదలైన వాన రాత్రి కూడా కురుస్తోంది.భక్తులు ఎక్కడికక్కడే ఆగిపోయారు. తిరుమలలో కురిసిన వరదనీటికి ఆలయం పరిసరాలు,ఘాట్‌రోడ్లు జలమయంగా మారాయి. వర్షం కురుస్తుండటంతో బలమైన చలిగాలులు వీస్తున్నాయి. కొండను పూర్తిగా పొగ మంచు కప్పేసింది. మంచుతో తిరుమలను, ఘాట్‌రోడ్లను కప్పేయడంతో వాహనాలు, భక్తులు దగ్గరగా వస్తేగానీ కనిపించేపరిస్థితి లేదు. ఆలయం వెలుపలకు వచ్చిన భక్తులు వానలో తడుస్తూనే గదులకు చేరుకోవాల్సి వచ్చింది.

**ప్రకాశం జిల్లా వణుకుతోంది..**

ఆదివారం రాత్రి నుంచే ప్రకాశం జిల్లాలో వర్షాలు కురుస్తున్నాయి. పాఠశాలలకు జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా మంగళవారం కూడా సెలవు ప్రకటించారు. మరో వైపు 24 గంటలు పాటు కంట్రోల్ రూమ్‌లను కలెక్టర్ కార్యాలయంలో తెరిచి అధికారులు సిబ్బంది అందుబాటులో ఉండాలని ఆదేశించారు. అధికారులకు, సిబ్బందికి సెలవును రద్దు చేశారు. అత్యంత వేగంగా తుఫాన్ వస్తుందని భావిస్తున్నారు. గంటకు 120 కిలో మీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. తుఫాన్ తీరం దాటే సమయంలో విద్యుత్ సరఫరాను కూడా నిలిపివేయాలని అధికారులు ప్రాధమికంగా నిర్ధారించారు. తుఫాన్‌ను ఎదుర్కొనేందుకు పక్కా ప్రణాళికలను జిల్లా ఉన్నతాధికారులు ఏర్పాటు చేశారు.

## టిడిపి కార్యాలయంపై దాడి కేసు:

# లొంగిపోయిన ప్రధాన నిందితుడు

**విజయవాడ అక్టోబరు 14 ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి కేంద్ర కార్యాలయం పై దాడి కేసులో ప్రధాన నిందితుడు పానుగంటి చైతన్య మంగళగిరి కోర్టులో లొంగిపోయాడు. ఆయన వైఎస్సార్సీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్నాడు. గతంలో టిడిపి కార్యాలయంలపై దాడిలో ప్రత్యక్షంగా పాల్గొన్నాడు. కూటమి ప్రభుత్వం రాగానే అజ్ఞాతంలోకి వెళ్లిపోయాడు. చైతన్య వైఎస్సార్సీ ఎమ్మెల్యే లేళ్ల అప్పిరెడ్డికి ప్రధాన అనుచరుడు.వైఎస్సార్సీ అధికారంలో ఉండగా 2021 అక్టోబరు 19న ఆ పార్టీకి చెందిన మూకలు టిడిపి కార్యాలయంపై దాడికి పాల్పడ్డాయి. వైకాపా నేతలు దేవినేని అవినాష్, లేళ్ల అప్పిరెడ్డి , ఆళ్ల రామకృష్ణారెడ్డి అనుచరులు దాడి చేశారు. మరోవైపు ఈ కేసును వేగంగా విచారించేందుకు ఇటీవల సీఐడీకి అప్పగిస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేశారు. కొన్ని సాంకేతికకారణాలతో అప్పగిం చడంలో ఆలస్యం జరుగుతున్న నేపథ్యంలో మంగళగిరి పోలీసులు విచారణను కొనసాగిస్తున్నారు.

## వారం - వర్జ్యం

తేది : 15-10-2024, మంగళవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆశ్వయుజమాసం, దక్షిణాయనం,
శరదృతువు, శుక్లపక్షం,
త్రయోదశి రా.12.19
పూర్వాభాద్ర రా.10.08
వర్జ్యం : ఉ.6.26-7.51
దు.ఉ.8.29-9.16, 2) రా.10.38-11.25
శుభసమయం : ఉ.10.30-11.15
సా.4.50-5.30
రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం :** దీర్ఘకాలిక సమస్యల నుండి బయట పడతారు. కొత్త విద్యల పట్ల ఆసక్తి చూపుతారు.

**వృషభం :** కీలక నిర్ణయాలలో నిదానంగా వ్యవహరించడం మంచిది, తొందరపాటు తగదు.

**మిథునం:** అనుకున్న పనులలో ఆటంకాలు ఎదురైనా అధిగమించి ముందుకు సాగుతారు.

**కర్కాటకం:** ముఖ్యమైన వ్యవహారాలు ఆలోచించి చేపట్టడం అన్ని విధాల మంచిది. ఆరోగ్యం విషయాలలో నిర్లక్ష్యం తగదు.

**సింహం:** ఎంత శ్రమించినా ఫలితం అంతంత మాత్రంగా వుంటుంది. ఋణ వత్తిడులు ఎదురై చికాకులు పెడతాయి.

**కన్య :** దీర్ఘకాలిక సమస్యలు ఎదుర్కొవలసి వుంటుంది. అంతర్గత శత్రువులు అధికమై సమస్యలు సృష్టించవచ్చు.

**తుల :** సన్నిహితులు నుండి సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు. ముఖ్యమైన పనులు నిదానంగా పూర్తి చేస్తారు.

**వృశ్చికం:** అనుకోని అవకాశాలు లభిస్తాయి. వాటిని సద్వినియోగం చేసుకొంటారు. ఆరోగ్యంపట్ల మెలకువ అవసరం.

**ధనుస్సు:** దీర్ఘకాలిక సమస్యల నుండి బయటపడతారు. కాంట్రాక్టులు దక్కుతాయి. ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి.

**మకరం:** సభలు, సమావేశాలలో చురుకుగా పాల్గొంటారు. రెండు, మూడు విధాలుగా డబ్బు అందుతుంది.

**కుంభం:** ఆస్తి వివాదాలు తీరి లబ్ధి పొందుతారు. కోర్టుకేసుల నుండి బయట పడతారు. ధనలాభాలు.

**మీనం :** దీర్ఘకాలిక ఋణాలు తీరి ఊరట చెందుతారు. ఇంటా బయటా మీదే పై చేయిగా వుంటుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# నెల్లూరులో భారీ వర్షాలు, ముందస్తు చర్యలు: కలెక్టర్

**నెల్లూరు అర్బన్, అక్టోబరు14, ప్రభాతవార్త:** జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్నందున జన జీవనానికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని ముందస్తు చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ ఆనంద్ తెలిపారు. జిల్లాలో భారీ వర్షాల ప్రభావం, చేపట్టిన ముందస్తు చర్యలపై కలెక్టర్ మీడియాతో మాట్లాడారు. ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో జిల్లాలో ఓ మోస్తారు వర్షాలు కురుస్తున్నట్లు చెప్పారు. జిల్లా వ్యాప్తంగా రెవెన్యూ, పోలీసు అధికారులను అప్రమత్తం చేశామన్నారు. అంగన్‌వాడి కేంద్రా లకు, పాఠశాలలకు సోమవారం సెలవు ప్రకటించినట్లు కలెక్టర్ చెప్పారు. లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టామని చెప్పారు. 161 బోట్లు సముద్రంలో వేటకు వెళ్లగా అన్ని బోట్లను కూడా తిరిగి రప్పించి, 650 మంది మత్స్యకారులను సురక్షితంగా వెనక్కు రప్పించినట్లు కలెక్టర్ చెప్పారు. అల్పపీడనం తుపానుగా మారితే ప్రజలను సురక్షితంగా తరలించేందుకు 146 పునరావాస కేంద్రాలను పరిశీలించినట్లు చెప్పారు.



జిల్లా కలెక్టర్ ఆనంద్

ఒకటి, రెండు రోజుల్లో అవసరాన్ని బట్టి 9 మండలాల్లో 42 గ్రామాల్లో ఈ కేంద్రాల ఏర్పా టుకు అన్ని ముందస్తు చర్యలు చెపట్టామన్నారు. సోమశిల, కండలేరు జలశయాలకు ఎటువంటి ప్రమాదం లేదని చెప్పారు. సోమశిలకు వరద ప్రవాహం పెరిగితే ముంపునకు గురయ్యే 127 గ్రామాల్లోని ప్రజలను అప్రమత్తం చేశామని, ఎప్పటిప్పుడు పరిస్థితిని సమీక్షిస్తూ రెవెన్యూ అధికారులకు ఆదేశిలిస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతానికి ఎటువంటి ప్రమాదం లేదని కలెక్టర్ చెప్పారు. పెన్నా నది పరివాహాక ప్రాంతంలో పెన్నా రక్షణ గోడలను పరిశీలించాలని ఇరిగేషన్, రెవెన్యూ అధికారులకు ఆదేశాలిచ్చామని, ఏదైనా ప్రమాదం జరిగితే ఎదుర్కొనేందుకు ఇసుక బస్తాలు సిద్ధం చేసుకోవాలని సూచించినట్లు చెప్పారు. పూరిళ్లలో వున్న ప్రజలు అప్రమత్తంగా ఉంటూ సమీపంలోని సురక్షితమైన భవనాల్లోకి వెళ్లేందుకు సిద్ధంగా వుండాలని చెప్పారు. ఎటువంటి విపత్కర పరిస్థితినైనా ఎదుర్కొనేం దుకు వెంకటగిరిలో ఒక ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందం, నెల్లూరులో ఒక ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందం అందుబాటులో ఉన్నట్లు కలెక్టర్ చెప్పారు. జిల్లా ప్రజలెవ్వరు భయపడాల్సి న అవసరం లేదని మరో మూడు రోజులు మాత్రం అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

# రైలు మార్గాల పెట్రోలింగ్‌ను ముమ్మరం చేయండి: రైల్వే జిఎం అరుణ్‌కుమార్ జైన్

**గుంతకల్లు రైల్వే, అక్టోబరు 14 ప్రభాతవార్త:** భారతీయ రైల్వేలో ఇటీవల చోటు చేసుకున్న అవాంఛనీయ సంఘటనల దృష్ట్యా ఆర్‌పిఎఫ్, జిఆర్‌పి బృందాల సమన్వయంతో రైలు మార్గాల పెట్రోలింగ్ వ్యవస్థను ముమ్మరం చేయాలని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ ఆదేశించారు. సోమవారం రైల్ నిలయంలో భద్రతపై నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జోన్ వ్యాప్తంగా రైలు కార్యకలాపాల నిర్వహణలో భద్రతపై వివరణాత్మకంగా జరిగిన సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. అదనపు జీఎం నీరజ్ అగర్వాల్ తోపాటు వివిధ శాఖలకు చెందిన ప్రధానాధిపతులు సికింద్రాబాద్, హైదరాబాద్, విజయవాడ, గుంతకల్లు, గుంటూరు, నాందేడ్ డివిజన్ల డిఆర్‌ఎంలతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. సేఫ్టీ డ్రైవ్‌లు క్షేత్రస్థాయిలో తరచుగా తనిఖీలు నిర్వహించాలని, లోకోపైలెట్లు, సహాయ లోకో పైలెట్లు, గార్డులు, ముఖ్యంగా ట్రాక్‌మెన్‌లతో సహా భద్రతా సంబంధిత సిబ్బందికి సలహాలు ఇవ్వాలని, ట్రాక్‌ల వెంట పెట్రోలింగ్ చేసేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని, రైళ్లను సురక్షితంగా నడిపేందుకు సురక్షితమైన పని పద్ధతులను అనుసరించాలని ఆయన క్షేత్రస్థాయి సిబ్బందిని ఆదేశించారు. జోన్‌లో రైళ్లలో పొగను గుర్తించే పరికరాలు, అగ్నిమాపక పరికరాలు మొదలైన భద్రతా వస్తువుల లభ్యతను ఆయన సమీక్షించారు. ఎలాంటి అత్యవసరమైనా సరిపడా నిల్వలు ఉండేలా చూడాలని అధికా రులకు సూచించారు. ప్రయాణికుల ఫిర్యాదుల పరిష్కారానికి రిడ్రెసల్ సిస్టమ్ రైల్ మదద్ ని కూడా సమీక్షించారు. వీలైనంత త్వరగా ప్రయా ణికుల ఫిర్యాదులను పరిష్కరించాలని అధికా రులకు సూచించారు. రన్నింగ్ స్టాఫ్ పనివేళలపై సమీక్షిస్తూ సిబ్బందిపై అధిక పని వేళలను తగ్గిస్తు సురక్షితమైనపని పరిస్థితులు కల్పిం చేందుకు తగిన చర్యలు తీసుకుని వారి పనివే ళలపై ముందస్తు ప్రణాళికలను రూపొందిం చాలని ఆదేశించారు. లెవెల్ క్రాసింగ్ గేట్లను మూసివేసిన పరిస్థితుల్లో వాటిని అతిక్రమించ కుండా ప్రజలకు అవగాహన కల్పిస్తూ లెవల్ క్రాసింగ్ గేంట్ల వద్ద అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. జోన్ పరిధిలో లెవెల్ క్రాసింగ్ గేట్ల తొలగింపుపై పరిస్థితిని సమీక్షిస్తూ, వాటి తొలగింపుకై అవస రమైన చర్యలు తీసుకోవాలని ఆయా డివిజన్‌ల డిఆర్‌ఎంలను ఆదేశించారు. అరుణ్‌కుమార్ జైన్ పని ప్రదేశాలల భద్రతా విధి విధానాలను తప్పక పాటించాలని జోన్‌లోని





అన్ని డివిజన్‌లకు నొక్కి చెప్పారు. వివిధ పని ప్రదేశాలలో పని చేసేట ప్పుడు వ్యక్తిగత భద్రతకు సంబంధించి ఉద్యో గుల, కాంట్రాక్ట్ కార ఇమకులకు కూడా క్రమం తప్పకుండా కౌన్సిలింగ్ ఇవ్వాలని ఆయన సూచించారు. ఉద్యోగులు/కాంట్రాక్ట్ కార్మికులు పనులు చేస్తున్నప్పుడు భద్రతకు సంబంధించి చేతి తొడుగులు, హెల్మెట్లు, బెల్టులు మొదలగు భద్రతా పరికరాలను తప్పనిసరిగా ధరించాలని సూచించారు.

## మచిలీపట్నంలో ఇతర రాష్ట్రాల వారికి దక్కిన రెండు మద్యం దుకాణాలు

**విజయవాడ అక్టోబరు 14 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలో మద్యం దుకాణాలకు లాటరీ ప్రక్రియ కొనసాగుతోంది. కృష్ణా జిల్లా మచిలీపట్నంలో రెండు వైన్‌షాపులను ఇతర రాష్ట్రాలకు చెందిన వారు దక్కించుకున్నారు. పట్టణంలోని 1వ నంబర్ దుకాణం కర్ణాటకకు చెందిన మహేశ్ ఎ బాతే 2వ నంబర్ షాపు యూపీ వాసి లోకేశ్ చంద్‌కు దక్కాయి. లాటరీలో వారి పేర్లు రావడంతో ఆనందం వ్యక్తంచేశారు. మిగిలిన దుకాణాలకు జిల్లాఅధికారులు లాటరీ ప్రక్రియ నిర్వహిస్తున్నారు.సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు మద్యందుకాణాల లాటరీ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు ఎక్సైజ్‌శాఖ ముఖ్యకార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా తెలిపారు. కలెక్టర్ల ప్రత్యక్ష పర్యవేక్షణలో దీన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఎవరైనా బెదిరింపులకు పాల్పడితే నేరుగా జిల్లా కలెక్టర్‌కి ఫిర్యాదు చేయవచ్చని చెప్పారు. లాటరీ సమయంలో దరఖాస్తుదారు హాజరు తప్పనిసరి కాదన్నారు. దరఖాస్తుదారు లేనప్పటికీ వారికి లాటరీ తగిలితే అధికారులు సమాచారం అందజేస్తారని తెలిపారు.

# ఆరు నెలల బిడ్డకు కిడ్నీలో రాళ్లు

## లక్ష మందిలో పది మందికి ఇలాంటి సమస్య

## ఆంధ్రప్రదేశ్‌లో ఇలా జరగడం ఇదే తొలిసారి

## పెద్దపరిమాణంలో రాళ్లతో ఆగిపోయిన మూత్రం

## ఎండోస్కోపిక్ విధానంలో తొలగించిన కర్నూలు కిమ్స్ వైద్యులు

**కర్నూలు హాస్పిటల్, అక్టోబరు 14, ప్రభాతవార్త:** చిన్న పిల్లలకు అవయవాలు చాల చిన్నగా ఉంటాయి. అందులో ఆరు నెలల పిల్లలంటే అత్యంత సున్నితమైన అవయవాలు కలిగి ఉంటారు. కానీ ఆ సమయంలో కిడ్నిలో రాళ్లు ఏర్పడడం అంటే చాల ఇబ్బందికరమైన పరిస్థితి. అలాంటి రెండు కిడ్నిల్లో ను రెండేసి రాళ్లు అవి పెద్ద పరిమాణంలో ఏర్పడడం ఆ బాబుకు మూత్ర విసర్జన అగిపోయి పొట్ట ఉబ్బిపోయింది. ఇంత చిన్నవయసులో రెండు కిడ్నిల్లో రెండేసి రాళ్లు ఏర్పడడం ఏపీలో ఇదే తొలిసారి. లక్షమందిలో కేవలం పది మందికే ఇలాంటి సమస్య తలెత్తుతుంది. ఆ బాబుకు ఎండోస్కోపిక్ విధానంలో మొత్తం రాళ్ళను తొలగించి కర్నూలు కిమ్స్ ఆసుపత్రి వైద్యులు ఊరట కల్పించారు. వివరాలను ఆసుపత్రికి చెందిన సీనియర్ కన్సల్టెంట్ యూరాలజిస్టు ఆండ్రాలజిస్టు, లాప్రోస్కోపిక్, ట్రాన్స్‌ప్లాంట్ సర్జన్ డా.మనోజ్ కుమార్ తెలిపారు. ఆరునెలల బాబుకు మూత్రవిసర్జన కాకపోవడంతో బాబు తల్లి, మేనమామ కలిసి ఆసుపత్రికి తీసుకు వచ్చారు. బాబు తండ్రి సైన్యంలో పనిచేస్తుండడంతో వారిద్దరు వచ్చారు. బాబును పరీక్షించగా రెండు కిడ్నిల్లో రాళ్లు ఏర్పడి అప్పటికే దాదాపు కిడ్ని ఫెయిల్యూర్ పరిస్థితి ఏర్పడింది. దాంతో ముందుగా స్టెంట్‌లు అమర్చాం. దాని వల్ల కిడ్నీలు మళ్లీ మాములు స్థితికి చేరుకున్నాయి. ఎడమవైపు కిడ్నిలో 11 మిల్లీమీటర్ల 9 మిల్లీమీటర్ల, 7 మిల్లీమీటర్ల చొప్పున రాళ్లు ఉన్నాయి. నిజానికి ఇవి పెద్దవయసువారిలో ఏర్పడినా పెద్ద రాళ్ళనే చెప్పాలి. ముందుగా ఒకవైపు కిడ్నికి ఒకసారి, రెండోవైపు కిడ్నికి రెండోసారి ఎండోస్కోపిక్ పద్ధతిలో కుట్లు లేకుండా లేజర్ ద్వారా ముఖ్యమైన అవయవాలకు గాయాలు కాకుండా అత్యంత జాగ్రత్తగా రాళ్లు తొలగించాం. ఇప్పుడు స్టంట్‌లు కూడ తొలగించాం. పెద్దవయసు వారికంటే చిన్నపిల్లల కిడ్నిల్లో రాళ్లు మళ్లీ మళ్లీ ఏర్పడే అవకాశం ఉంటుంది. ఈపరీక్షలను బట్టి చూసి అవసరమైతే కొన్ని మందులు వాడాలి. ఇంత చిన్నవయసు పిల్లలకు రాళ్లు ఏర్పడడం చాల అరుదు. అందులో ఏడు నెలల వసులో రెండు కిడ్నిలకు శస్త్రచికిత్సలు చేసి రాళ్లు తొలగించడం కూడ అత్యంత అరుదు. కర్నూలు కిమ్స్ అసుపత్రిలో ఉన్న అత్యాధునిక సదుపాయాలు అనుభవజ్ఞులైన నిపుణుల కారణంగానే ఇలాంటివి కూడ చేయగలుగుతున్నామని డా.మనోజ్‌కుమార్ వివరించారు.





వివరాలు వెల్లడిస్తున్న డా.మనోజ్‌కుమార్



# తుంగభద్ర జలాశయానికి కొనసాగుతున్న వరద

**హొలహర్వి, అక్టోబరు 14, ప్రభాతవార్త:** ఆంధ్ర, కర్ణాటక రాష్ట్రాలకు తాగునీరు, సాగునీరు అందించే తుంగభద్ర జలాశయానికి నీటి ప్రవాహం కొనసాగుతోంది. సోమవారం 84,141 క్యూసెక్కుల నీరు వచ్చిందని డ్యాం అధికారులు తెలిపారు. ప్రస్తుతం జలాశయం 101.65 టీఎంసీల నీరు నిల్వ ఉందని వెల్లడించారు. జలాశయం నుంచి వివిధ కాలువలకు 88,148 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నట్లు డ్యాం అధికారులు తెలిపారు.

# తెలుగు రాష్ట్రాల మీదుగా వివిధ ప్రాంతాలకు ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, అక్టోబరు 14 ప్రభాతవార్త:** ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని రైల్వే శాఖ తెలుగు రాష్ట్రాల మీదుగా అలహాబాద్–బెంగుళూరు–అలహాబాద్, ముంబై– కరీంనగర్–ముంబై మధ్య ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. అలహాబాద్‌లో బెంగుళూరు వెళ్లే నెంబర్ 04131 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 13 నుంచి నవంబర్ 17 వరకు ప్రతి ఆదివారం అలహాబాద్ నుంచి బయల్దేరుతుంది. తిరుగు ప్రయాణంలో బెంగళూరు నుంచి అలహాబాద్ వెళ్లే నెంబర్ 04132 ప్రత్యేక ఎక్స్ ప్రెస్ ఈ నెల 16 నుంచి నవంబర్ 20 వరకు ప్రతి బుధవారం బయల్దేరుతుంది. ఈరైళ్లు మార్గమధ్యంలో మాణిక్‌పూర్, సత్నా, కత్ని, జాబల్‌పూర్, ఇటార్సీ, నాగ్‌పూర్, బల్హార్షా, సిర్పూర్ కాగజ్ నగర్, బెల్లంపల్లి, మంచిర్యాల, వరంగల్లు, ఖమ్మం, విజయవాడ, చీరాల, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, పెరంబూర్, కాట్పాడి, జోలార్ పేట్, క్రిష్ణరాజపురం స్టేషన్లలో నిలుస్తాయి. అలాగే ఎల్‌టిటి ముంబై నుంచి కరీంనగర్ వెళ్లే నెంబర్ 01067 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 29 నుంచి నవంబర్ 5వరకు ప్రతి మంగళవారాల్లో ఎల్‌టిటి ముంబై నుంచి బయల్దేరుతుంది. తిరుగు ప్రయాణంలో కరీం నగర్ నుంచి ఎల్‌టిటి ముంబై వెళ్లే నెంబర్ 01068 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 30 నుంచి నవంబర్ 6 వరకు ప్రతి బుధవారాల్లో కరీంనగర్ నుంచి బయల్దేరుతుంది. మార్గ మధ్యంలో ఈ రైళ్లు థానే, కళ్యాణ్, ఇగత్‌పూరి, నాసిక్, మన్మాడ్, నాగర్ సోల్, ఔరంగాబాద్, జాల్నా, పార్టూర్, సెలూ, పర్భనీ, పూర్ణా, నాందేడ్, ముద్ఖేడ్, ధర్మాబాద్, బాసరా, నిజామాబాద్, ఆర్మూర్, మెట్పల్లి, కొరాటాల స్టేషన్లలో నిలుస్తాయి.

టిడిపి కార్యాలయంపై దాడి కేసు

# విచారణకు హాజరైన వైఎస్సార్సీ నేతలు

**విజయవాడ, అక్టోబరు 14 ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంపై దాడి కేసులో వైకాంగ్రెస్ పార్టీనేతలు లేళ్ల అప్పిరెడ్డి తలశిల రఘురాం, దేవినేని అవినాష్ పోలీసుల విచారణకు హాజరయ్యారు. మంగళగిరి గ్రామీణ పోలీసు స్టేషన్‌లో ఈ ముగ్గురు వైకాంగ్రెస్‌పార్టీ నేతలను విచారిస్తున్నారు. దాడి రోజు ఉదయం వీరంతా ఎక్కడెక్కడ కలిశారు. ఏయే ప్రాంతాల్లో సమావేశమయ్యారు? తదితర వివరాలను పోలీసులు ఆరా తీస్తున్నారు. మరోవైపు ఈ కేసును వేగంగా విచారించేందుకు ఇటీవల సీఐడీకి అప్పగిస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేశారు. కానీ కొన్ని సాంకేతిక కారణాలతో అప్పగించడంలో ఆలస్యం జరుగుతున్న నేపథ్యంలో మంగళగిరి పోలీసులు విచారణను కొనసాగిస్తున్నారు. వైకాపా అధికారంలో ఉండగా 2021 అక్టోబరు 19న ఆపార్టీకి చెందిన మూకలు టిడిపి కార్యాలయంపై దాడికి పాల్పడ్డాయి. వైకాపా నేతలు దేవినేని అవినాష్, లేళ్ల అప్పిరెడ్డి, ఆళ్ల రామ కృష్ణారెడ్డి అనుచరులు దాడి చేశారు.

# యుఎ సర్టిఫికెట్ల జారీ లోప భూయిష్టం

## హైకోర్టులో కేసు వేస్తాం

### మా ఎపి అధ్యక్షుడు దిలీప్‌రాజా





సోమవారం మీడియాతో మాట్లాడుతున్న దిలీప్ రాజా

**తెనాలి, అక్టోబరు 14 ప్రభాతవార్త:** కేంద్ర సెన్సార్ బోర్డు ద్వారా ఏ సర్టిఫికెట్ స్థాయి చిత్రాలకు సైతం యుఎ సర్టిఫికేట్స్ జారీ అవుతున్నాయని ఇది పూర్తిగా లోపభూయిష్ట చర్య అని ఈ విధానంపై హైకోర్టులో కేసు వేస్తామని మా ఎపి అధ్యక్షులు దిలీప్‌రాజా పేర్కొన్నారు. సోమవారం సంస్థ కార్యాల యంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో ప్రస్తుతం విడుదలయ్యే కొన్ని చిత్రాలకు యుఎ సర్టిఫికేట్ల జారీ తీరును ఆక్షేపించారు. వాస్తవ పరిస్థితులను వివరించారు. ఏ సర్టిఫికేట్‌తో విడుదల అవుతున్న పెద్దలకు మాత్రమే మార్కు సినిమాలకు యుఎ సర్టిఫికేట్ పేరుతో తల్లిదండ్రుల పర్యవేక్షణలో పిల్లలు చూడవొచ్చని కేంద్ర ఫిలిం సెన్సార్ బోర్డ్ యుఎ సర్టిఫికెట్లను జారీ చేయ్యడం నేరపూరిత చర్యగా పేర్కొన్నారు. దీని ప్రభావం 18 సంవత్సరాల లోపు పిల్లల జీవితాలపై తీవ్రంగా ఉంటుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇదే అంశంపై గతంలో కాగ్ భారత సెన్సార్ బోర్డును తప్పు పట్టిందని ఆయన గుర్తు చేశారు. ఇప్పటికే అరచేతిలో సెల్‌ఫోన్ ద్వారా ఫోర్న్ సైట్లును పిల్లలు చుస్తూ తల్లిదండ్రులకు ప్రశ్నార్ధకంగా మారిపోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

యు సర్టిఫికేట్ సినిమాలను ఎవరైన చూడవొచ్చని, ఏ సర్టిఫికేట్ సినిమా పెద్దలకు మాత్రమేనని, ఎస్ సర్టిఫికేట్ సినిమా లకు కేవలం డాక్టర్లు, సైంటిస్టులకు మాత్రమే పరిమితి చేస్తూ సెన్సార్ నిబంధనలు ఉండగా యు ఎ పేరుతో పిల్లలను అనుమతించాన్ని తీవ్రంగా పరిగణిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. యుఎ పేరుతో పిల్లలను అనుమతించడాన్ని తీవ్రంగా పరిగణిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. యుఎ సర్టిఫికెట్ వల్ల 30శాతం వినోదపన్ను మినహాయింపు కోసం కొందరు ఇలాంటి సర్టిఫికెట్లు లంచాలు ఇచ్చి తెచ్చుకుంటున్నారని కాగ్ తెలియజేసిందన్నారు.

గతంలో అప్పటి సెన్సార్ బోర్డు సీఈవో రాకేష్‌కుమార్ లంచం తీసుకుంటూ అరెస్టు అయ్యారని దిలీప్‌రాజా వివరించారు. పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాది తాడిబోయిన శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజా ప్రయోజనాల చట్టం మేరకు సెన్సారు బోర్డుపై కేసును హైకోర్టులో వేస్తామని చెప్పారు. పిల్లలపై లైంగిక అత్యాచార నిరోధక చట్టం ప్రకారంగా ఎందుకు సెన్సార్ బోర్డుపై చట్టరీత్యా చర్యలు తీసుకోరాదని ఆయన ప్రశ్నించారు. మీడియా సమావేశంలో నటుడు మిలటరీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# 22,23 తేదీల్లో అమరావతి డ్రోన్ సదస్సు-2024

**విజయవాడ, అక్టోబరు14,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో రాజధాని ప్రాంతంలో అక్టోబరు22,23 తేదీల్లో జరగనున్న అమరావతి డ్రోన్ సదస్సు-2024 నిర్వహణకు ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.డ్రోన్ ఫెడరేషన్‌ఆఫ్ ఇండియాను ఈ జాతీయసెమినార్ నిర్వహణ భాగస్వామిగా నియమించినట్లు ప్రభుత్వం ఉత్తర్వుల్లో వెల్లడించింది. ఈసదస్సు నిర్వహణకు రూ.5.54 కోట్లు వ్యయమవుతుందని వివరించింది. మంగళగిరి సీకే కన్వెన్షన్‌లో రెండురోజులపాటు ఈ జాతీయ సదస్సును నిర్వహించనున్నారు. వ్యవసాయం, వైద్యారోగ్యం, అర్బన్ ప్లానింగ్, శాంతి భద్రతలు, వస్తు ఉత్పత్తి రంగాల్లో డ్రోన్లు వినియోగంపై ఈ సదస్సు ప్రధానంగా దృష్టి పెట్టనుంది. వాణిజ్య పరంగా డ్రోన్లు వినియోగాన్ని పెంచడమే లక్ష్యంగా ఈ సదస్సు నిర్వహిస్తున్నారు. డ్రోన్ సిటీ ఏర్పాటుకు సంబంధించిన రోడ్ మ్యాప్‌కు ఈ సమ్మిట్‌లో రూపకల్పన చేయనున్నారు.ఈ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు సహా కేంద్ర పౌరవిమానయానశాఖ కార్యదర్శి పుల్నమ్ హాజరు కానున్నారు.



# టిటిడికి వెయ్యిరగ్గులు వితరణ

**తిరుమల,అక్టోబరు 14ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలో మారిన వాతావరణ పరిస్థితులు, భక్తులకు గదుల్లో చలినుండి రక్షణకు అవసరమైన రగ్గులను రేమాండ్స్ అధినేత గౌతమ్‌సింఘానియా వితరణ చేశారు. టిటిడిలో రేమాం డ్స్‌సంస్థ కూడా తమవంతు దాతగా వుంది. ఈ నేపథ్యంలో గౌతమ్‌సిం ఘానియా సోమవారం ఉదయం తిరుమలకు చేరుకుని స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం ఆయన డిప్యూటీ ఇఒ భాస్కర్‌కు వెయ్యి రగ్గలను విరాళంగా అందజేశారు.

# తిరుమల సమాచారం

# బ్రహ్మోత్సవాల్లో భారీగా పెరిగిన వడ్డీకాసులవాని హుండీ ఆదాయం

## తొమ్మిదిరోజుల రాబడి రూ.28.72కోట్లు

### మూలవిరాట్టును దర్శించుకున్న 6.74లక్షలమంది భక్తులు

**తిరుమల,అక్టోబరు 14ప్రభాతవార్తప్రతినిధి:** ఏడు కొండలపై అత్యంత భక్తిభావంతో జరిగిన శ్రీవేంకటేశ్వరస్వామి సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాల్లో దాదాపు 29కోట్లు రూపాయలు కానుకల రూపంలో హుండీ ఆదాయం చేకూరింది. తొమ్మిది రోజులు పాటు జరిగిన స్వామివారి వాహనసేవల్లో పాల్గొని, అనంతరం ఆనందనిలయంలోని శ్రీనివాసుడి మూలవిరాట్టును దర్శించుకున్న భక్తులు కానుకలుగా హుండీలో సమర్పించారు తొమ్మిదిరోజులు వరుసగా 3.56కోట్లు రూపాయలు, 2.60కోట్లు, 2.54కోట్లు, 3.63 కోట్లు, 3.31కోట్లు, 4.10కోట్లు, 3.88కోట్లు, 2.72కోట్లు ,2.56కోట్లు రూపాయలు ఇలా వరుసగా దేవదేవునికి ఆదాయం లభించింది. ఇక భక్తుల సంఖ్య కూడా అనూహ్యంగా తిరుమలకు చేరుకుని రోజుకు రెండు వాహనసేవలు ఉదయం, రాత్రి వేళల్లో స్వామివారిని దర్శించుకున్న వారి సంఖ్య 6.74లక్షలమందికిపైగా ఉన్నారు. దేవదేవుని దర్శనానికి వచ్చిన భక్తుల సంఖ్యకంటే స్వామివారి వాహనసేవల వీక్షణకు 16లక్షల మంది భక్తులు రావడం విశేషం. ఈనెల 8వతేదీ జరిగిన ఒక్కగరుడసేవరోజునే దాదాపు





3.50లక్షలమంది భక్తులు తిరుమలకు చేరుకుని స్వామివారి వాహనసేవతో ముక్తులయ్యారు. ఈ భక్తులందరూ 30లక్షలు లడ్డూలు కొనుగోలు చేశారు. తిరుమలకు తొమ్మిదిరోజులు వచ్చిన ప్రముఖులేగాక సామాన్యభక్తులు కూడా సంతోషంగా తిరిగి వెళ్ళేలా టిటిడి ఇఒ జె.శ్యామల రావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి, జెఇఒలు గౌతమి, వీరబ్రహ్మాం, సివిఎస్ఒ శ్రీధర్, సిఇ సత్యనారాయణ, తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి సమన్వయంతో వ్యవహరించారు.

# భారీ వర్షాలతో రేపు విఐపి బ్రేక్ దర్శనాలు రద్దు

## నేడు సిఫార్సులేఖలు తేవద్దు

**తిరుమల,అక్టోబరు 14ప్రభాతవార్తప్రతినిధి:** బంగాళాఖాతంతో అల్పపీడనం ప్రభావంతో వాతావరణ శాఖ హెచ్చరికలతో తిరుమలకు భారీ వర్షం సూచనలున్నాయి. ఈ నేపథ్యంలో 16వ తేదీ బుధవారం తిరుమలకు ప్రముఖులు రావ ద్దని, ఆ రోజు విఐపి బ్రేక్ దర్శనాలు పూర్తిగా రద్దుచేస్తున్నట్లు టిటిడి తెలిపింది. అంతేగాక విఐపి బ్రేక్ దర్శనాలకు మంగళవారం ఎవరూ ఎలాంటి సిఫార్సులేఖలు తీసుకురావద్దని ఆ లేఖలు స్వీకరించడంలేదని తెలిపారు.ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రముఖులు, విఐపి భక్తులు టిటిడితోసహకరించాలని విజ్ఞప్తి చేసింది.



# కొండచరియలపై అప్రమతంగా ఉండాలి

## విపత్కర పరిస్థితులు ఎదుర్కొనేలా సిద్ధంకావాలి

## టిటిడి అదనపు ఇఒ వెంకయ్యచౌదరి


**తిరుమల,అక్టోబరు14ప్రభాతవార్తప్రతినిధి:** సప్తగిరులపై కొలువైన ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి నెలవైన శేషాచలంకొండల్లోని తిరుమల ఘాట్‌రోడ్లపై కొండచరియలు విరిగిపడకుండా అన్ని విభాగాలు మరింత అప్రమత్తంగా ఉండాలని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదని ఆదేశించారు. కీలకమైన అగ్నిమాపకశాఖ, ఆరోగ్యశాఖ, విజిలెన్స్‌విభాగం, పోలీసు,అటవీశాఖ కీలకమైన విభాగాలు తమ సిబ్బందితో డిజాస్టర్ మేనేజ్‌మెంట్ రెస్పాన్స్ ఫోర్స్ ఏర్పాటుచేయాలని నిర్ధేశించారు.కొండ చరియలపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలన్నారు. బంగాళాఖాతంలో అల్పపీడనం బలపడి వాయుగుండంగా మారితే బలమైన వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ హెచ్చరించిన నేపథ్యంలో తిరుమలలో, ఘాట్‌రోడ్లపై తీసుకోవాల్సి న జాగ్రత్తలు గురించి సోమవారం సాయంత్రం తిరుమలలోని గోకులం విశ్రాంతి భవనం నుండి అధికారులతో వర్చువల్‌గా సమావేశం నిర్వహించారు. తిరుపతికి భారీ వర్షాల హెచ్చరికల నేపథ్యంలో అధికారులం దరూ అప్రమత్తంగా ఉండాలని ఆయన హెచ్చరించారు. రాగల 48గంటల్లో తిరుపతిలో భారీ నుండి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అధికారులందరూ విపత్తును ఎదు ర్కొనేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. 2021లో భారీగా కొండచరియలు విరిగి పడిన ఘటనతో టిటిడి 700పేజీల విపత్తు నిర్వహణ ప్రణాళిక రూపొందించిందన్నారు. ఈ ప్రణాళిక బాగుందని, మరింత మెరుగుపరచాల్సి న అవ సరం ఉందని ఆయన సూచించారు. ఇఒ స్థాయి లో విపత్తుల నివారణ ఎగ్జిక్యూటివ్ కమిటీ, అదనపు ఇఒ ఆధ్వర్యంలో విపత్తు నిర్వహణ సమన్వయ కమిటీ ఉందన్నారు. ఘాట్‌రోడ్లపై కొండచరియలు విరిగిపడకుండా చూడాలన్నారు. ఎక్కడా ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని చౌదరి సూచించారు. విపత్కర పరిస్థితులను ఎదుర్కొనే నేపథ్యంలో వైద్యశాఖ అంబులెన్స్‌లను అందుబాటులో పెట్టుకోవాలన్నారు. ఇంజనీరింగ్ విభాగం తిరుమలలోని అన్ని జలాశయాల గేట్లను తనిఖీ చేయాలని, ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ,ఘాట్‌రోడ్లలో జెసిబిలు, ట్రక్కులు, ట్రాక్టర్లు తగినంతమంది సిబ్బందిని సిద్దంగా ఉంచుకుని సమాయత్తంగా ఉండాలని అదనపు ఇఒ తెలిపారు. ఏదైనా విపత్కర పరిస్థితి ఎదురైతే అగ్నిమాపక సిబ్బంది 24గంటలూ అప్రమత్తంగా ఉండాలన్నారు. అన్ని ఏర్పాట్లుచేసుకోవాలని సూచించారు.

ఈ సమా వేశంలో టిటిడి జెఇఒలు గౌతమి, వీరబ్రహ్మం, సివిఎస్ఒ శ్రీధర్, సిఇ సత్యనారాయణ,సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి తదితరులు పాల్గొన్నారు.

# వెంకన్న ఆశీస్సులతో అందరికి మంచిజరగాలి

## శ్రీవారిసేవలో హైకోర్టు జడ్జి వెంకటరమణ

**తిరుమల,అక్టోబరు 14ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలకు శుభాలు కలగాలని స్వామివారిని ప్రార్ధించినట్లు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ దుప్పాల వెంకటరమణ తెలిపారు. సోమవారం ఉదయం ఆయన తిరుమలకు చేరుకుని విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో వెంకన్నను దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



## 16, 17 తేదీల్లో దుర్గమ్మ ఆలయ హుండీల లెక్కింపు

**ఇంద్రకీలాద్రి, అక్టోబరు 14, ప్రభాతవార్త :** దసరా ఉత్సవాల్లో శ్రీ అమ్మవారి ఆలయానికి తరలి వస్తున్న భవానీల రద్దీ సోమవారం కొనసాగింది. ఈ సందర్భంగా భవానీలకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ఇఓ కెఎస్ రామారావు చర్యలు తీసుకున్నారు. ఈనెల 16, 17 తేదీల్లో హుండీలను లెక్కిం చనున్నామని ఇఓ కెఎస్ రామారావు తెలిపారు.

**దుర్గమ్మవారి సేవలో విఐపి:** దుర్గమ్మవారిని సోమవారం డిఆర్‌డిఓ మరియు కేంద్ర రక్షణ మంత్రి సాం కేతిక సలహాదారు సతీష్‌రెడ్డి దర్శించుకున్నారు. ఆయనకు దుర్గమ్మ వారిచిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రాలను ఇఓ కెఎస్ రామా రావు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.



సతీష్‌రెడ్డికి దుర్గమ్మవారి చిత్రపటం అందజేస్తున్న ఇఓ రామారావు

వార్త

పువ్వు ఎంత అందంగా ఉన్నా పరిమళం లేకపోతే అది వ్యర్థమే. అలాగే క్రియాశూన్యమైన మాటలు వినడానికి ఎంత సొంపుగా ఉన్నా నిష్ప్రయోజనమే.

-మెకాలే

# 'కిడ్నీవైద్యం' అందేనా?

ఆశయం జీవితానికి విలువ నేర్పుతుంది. ఆశ ఆటపట్టిస్తుంది. అదే ఆశ మరో అడుగు ముందుకు వేసి అత్యాశగా మారి దురాశగా రూపాంతరం చెందితే సమాజంపై తీవ్ర ప్రభావం పడుతుంది. కష్టపడకుండా తెల్లవారేసరికి లక్షీపుత్రులు కావాలనే దురాశతో కొందరు చేయరాని, చేయకూడని పనులు చేస్తున్నారు. ఈ డబ్బుసంపాదనలో మంచి,చెడు ఆలోచించడం లేదు. మానవ అవయవాల వ్యాపారం తెలంగాణలో అటు ఆంధ్రప్రదేశ్‌లోనూ వాపకింద నీరులా విస్తరిస్తున్నది. అప్పుడప్పుడు ఈ వ్యవహారం పోలీసుల దృష్టికి వచ్చినా నిర్లక్ష్యమైన చర్యలు తీసుకుని చరమగీతం పాడలేకపోతున్నారు. గుర్తుతెలియని మృతదేహాల నుండి అవయవాలను సేకరించి అమ్ముకునే ముఠా సంగతి గతంలో పోలీసు దృష్టికి వచ్చింది. మెడికల్ కాలేజీల్లో విద్యార్థుల ప్రాక్టికల్స్ కోసం సరఫరా చేస్తున్నట్లు ఆరోపణలు వచ్చాయి. ఎందరో అమాయకులు ముఖ్యంగా యువకులు బలైపోతున్నారు. శ్రీలంక రాజధాని కొలంబో కేంద్రంగా ఈ రాకెట్ కొనసాగుతున్న విషయం గతంలో బయటపడింది. విజయవాడ ప్రాంతంలో కూడా మరొక ముఠా పోలీసులు పట్టుకున్నారు. రోగికి అవసరమైన కిడ్నీ ఇచ్చే దాతలను రోగికి దగ్గర బంధువులు అంటూ నకిలీ పత్రాలు సృష్టించి సంబంధిత అధికారుల సంతకాలు ఫోర్జరీ చేసి కిడ్నీలు అమ్మే ఇద్దరు వ్యక్తులను గతంలో పోలీసులు పట్టుకున్నారు. తాజాగా వెలుగు చూసిన అంతర్జాతీయ కిడ్నీ రాకెట్ సూత్రధారి హైదరాబాద్‌కు చెందిన ఒక వైద్యుడుగా కేరళ పోలీసులు గుర్తించారు. కొచ్చి విమానాశ్రయంలో పట్టుబడిన సబిత్ నాసిర్ ఇచ్చిన వాంగ్మూలం ప్రకారం హైదరాబాద్‌కు చెందిన ముగ్గురు ముఠా ఈ కిడ్నీవ్యాపారంలో పాలుపంచుకొని అందులో ఒక వైద్యుడు ఉన్నట్లు దర్యాప్తులో వెలుగుచూసింది. అటు కర్నాటక ఇటు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని పేద యువకులను ఇరాన్‌కు తీసుకెళ్లి అక్కడ వారి కిడ్నీలను అమ్ముతున్నారు. ముఖ్యంగా డబ్బు అవసరం ఉన్న పేద యువకులను గుర్తించి వారికి డబ్బు ఆశచూపి, వారికి కావాల్సిన పాస్‌పోర్టు, వీసాలు దళారులే సమకూర్చి ఇరాన్‌కు తరలిస్తున్నారు. ఎవరి కిడ్నీ ఏ గ్రహీతకు సరిపోతుందో మెడికల్‌గా నిర్ధారించుకొన్న తరువాత ఈ మార్పిడి కార్యక్రమం చేయిస్తున్నారు. బాధిత యువకుడు ఒకరు ఇటీవల మరణించడంతో అతని కుటుంబసభ్యులు ఫిర్యాదు చేయడంతో పోలీసులు కూపీలాగుతున్నారు. అంతకు ముందు హైదరాబాద్‌లో ఇలాంటి సంఘటనే చోటు చేసుకున్నది. హైదరాబాద్‌కు చెందిన ఒక యువకుడు విశాఖపట్నం వెళుతున్నట్లు కుటుంబసభ్యులకు చెప్పి వెళ్లి శ్రీలంకలోని కొలంబోలో శవమై తేలాడు. కూపీ లాగడంతో కిడ్నీ మార్పిడి ఆపరేషన్ విఫలమై ప్రాణాలు కోల్పోయినట్లు వెలుగుచూసింది. కిడ్నీవ్యాధులు ప్రబలిపోతున్నాయి. మారిన ఆహార అలవాట్లతో కిడ్నీ వ్యాధి దేశవ్యాప్తంగా తెలుగు రాష్ట్రాల్లో బాగా పెరిగిపోయాయి. కొన్ని సందర్భాల్లో కిడ్నీ నలభై నుండి యాభై లక్షలు చెల్లించేవారు ఉన్నారు. వ్యవసాయరంగంలో పెరుగుతున్న క్రిమిసంహారక మందులు, రసాయనిక ఎరువులు, ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. దీనితోడు వాతావరణకాలుష్యం, జీవన విధానంలో మార్పులు కారణంగా మూత్రపిండాలు, కాలేయ వ్యాధులు విస్తరిస్తున్నాయి. దేశవ్యాప్తంగా కోటి మందికిపైగా మూత్రపిండాలకు సంబంధించిన దీర్ఘకాలిక ఆరోగ్యసమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారు. దాదాపు పది లక్షల వరకు మూత్రపిండాలు మార్పిడి చికిత్స చేయాల్సిన అవసరం ఉండటున్నారు. అవసరం మేరకు మూత్రపిండాలు ఇచ్చే దాతలు ముందుకు రావడం లేదు. ఒక్క తెలుగు రాష్ట్రాల్లోనే దాదాపు లక్షన్నర మందికిపైగా మూత్రపిండాలు పనిచేయక డయాల్సిస్‌తో జీవనం సాగిస్తున్నారు. వీరికి మార్పిడి చికిత్స ఒక్కటే పరిష్కారం. అయితే ఇందుకు నలభై, యాభై లక్షల రూపాయల వరకు వ్యయం చేయాల్సి ఉంటుంది. నిరుపేదలు అంతటి ఖర్చును పెట్టుకునే పరిస్థితిలో లేరు.. ప్రమాదంలో బ్రెయిన్‌డెడ్ అయి కోమాలో ఉన్న వ్యక్తుల నుంచి అవయవాలను సేకరించి 'జీవన్‌ధార్' పథకం కింద ముందుగా నమోదు చేసుకున్నవారికి సీనియార్టీ బట్టి మార్పిడి చికిత్స చేస్తున్నారు. అయితే దాత నుండి అవయవాలు వేరు చేసిన తర్వాత వీలైనంత త్వరగా రోగికి అమర్చాల్సి ఉంటుంది. హైదరాబాద్ వంటి నగరాల్లో తప్ప మిగిలిన ప్రాంతాల్లో ఈ మార్పిడి చికిత్స సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన డాక్టర్లు కానీ, పరికరాలు కానీ మౌలిక వసతులు కానీ లేవనే విషయం మొన్న కరోనా రక్కసి విజృంభణ సమయంలో బయటపడింది. సమయానికి ప్రాణవాయువు అందించలేక పోవడంతో ఎందరో కరోనా రోగులు ప్రాణాలు అనంత వాయువుల్లో కలిసిపోయాయి. ఇప్పటికీ పరిస్థితుల్లో మార్పు వచ్చినట్లు కన్పించడంలేదు. తెలంగాణలో, అటు ఆంధ్రప్రదేశ్‌లో డయాలసిస్ చేయించుకునే ఆర్థిక స్తోమత లేక మంచానికే పరిమితమై రోజురోజుకూ కృంగికృశించి అసువులు బాస్తున్నారు. వేలాది కుటుంబాలు వేదన వర్ణనాతీతంగా ఉంది. నరకయాతను అనుభవిస్తూ యమలోకానికి పయనం కడుతుంటే ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో ఉన్న కుటుంబ సభ్యులు పడుతున్న వేదన అంతాఇంతా కాదు. తెలంగాణలో గత ప్రభుత్వం ఈ డయాలసిస్ సెంటర్లు పెంచి పేదలకు ఉచితంగా చికిత్స అందించే ఏర్పాటు చేశారు. అది అవసరం మేరకు కిడ్నీ బాధితులందరికీ సరిపడే స్థాయిలో,అందుబాటులో లేవనే చెప్పవచ్చు. పాలకులు ఈ విషయంలో శ్రద్ధ తీసుకొని అటు కిడ్నీల వ్యాపారానికి ఫుల్‌స్టాప్ పెట్టించడమే కాక ఇటు ప్రభుత్వపరంగా చర్యలు తీసుకొని మార్పిడి చికిత్స సామాన్యులకు అందుబాటులోకి వచ్చేలా చేయాల్సిన అవసరం ఉంది.

ఇచ్చింది మర్చిపోవడం, పుచ్చుకున్నది జ్ఞాపకముంచుకోవడమే స్నేహం.



మహాత్మాగాంధీ

ఇతరులపై నీ ముందు నిందలు వేసేవాడు, పరుల వద్ద నీపై నిందలు వేయకుండా ఉండలేడు.



సోక్రటీస్

# సర్వేలు తప్పని తేల్చిన ఫలితాలు

**జమ్ముకాశ్మీర్ ఫలితాలు స్థూలంగా సమీక్షిస్తే 2014 ఎన్నికల ఫలితాలకు భిన్నంగా ఉన్నాయి. కాశ్మీర్ లోయప్రాంతాలలో ఇండియా బ్లాక్ ఈసారి పి.డి.పిని ప్రక్కకు నెట్టేసింది. జమ్మూలో మాత్రం బిజెపితన హవాను నిలుపుకొని హిందువులు గణనీయంగా ఉన్న ప్రాంతాలలో ఎక్కువ సీట్లు సాధించింది. దీనిని పరిగణనలోకి తీసుకుంటే మతపరంగా ప్రాంతాల ఓట్లుపడ్డాయా అని అనుకోవచ్చు. కానీ జమ్మూలో ఇండియా బ్లాక్ ఓటు షేర్ బాగానే సాధించింది. బిజెపి కాశ్మీర్‌లో ఓట్ల విషయంలో ఘోరంగా దెబ్బతిన్నది. రాష్ట్రాలలో ముందు జరగబోయే ఎన్నికలలో ముఖ్యంగా మహారాష్ట్ర, ఢిల్లీలలో ఈ రెండు జాతీయ పార్టీలు ఏవిధంగా సత్తా చాటుతాయో వేచిచూడక తప్పదు.**



రావులపాటి సీతారాంరావు

ఎన్నికల ఫలితాల జోస్యాలుచెప్పే వారి సంఖ్య ఈమధ్య ఇబ్బడిముబ్బడిగా పెరిగింది. ఆధునిక నామకరణంతో 'సర్వే' పేరిట ఈ జాతకాల రాయుళ్లు విజృంభిస్తున్నారు. 'చిక్కావురా మిడతం భొట్లు' మాదిరి ఈ సర్వే రాయుళ్ల ఊహాగానాలు అప్పుడప్పుడు నిజాలుగా మారుతుండటంతో మీడియాలో అనేక కారణాల వల్ల వీరి ప్రాముఖ్యత ఇటీవల కాలంలో పెరిగినమాట వాస్తవం. అంతమాత్రాన అందరి సర్వేలు అలాంటివే అని తప్పు పట్టడం, అందరినీ ఒకే గాట కట్టటం కూడా సమంజసంకాదు. శాస్త్రీయ దృక్పథంతో కొన్ని కొలబద్దలతో బలమైన ఆధారాలతో, జనం నాడిని పట్టేవారు ఇప్పటికీ ఉన్నారు. కానీ వారి లెక్కలు బహుళ ప్రచారాన్ని పొందటం కష్టం. రాజకీయ పార్టీలు ఎప్పుడైతే డబ్బులు ఇచ్చి సర్వేలు చేయించుకోవటంమొదలు పెట్టారో సర్వేల నాణ్యత తగ్గింది. ఓటర్ల నాడి పట్టడం అంత తేలిక కాదని ఎప్పుడూ బయటపడే వాస్తవాన్నే హర్యానా, జమ్మూకాశ్మీర్ ఎన్నికల ఫలితాలు మరొక్కసారి రుజువు చేశాయి. సర్వేల వారి అంచనాలకు భిన్నంగా ఈ రెండు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయి. ముఖ్యంగా హర్యానా విషయంలో దాదాపు అన్నిసర్వేలు తప్పు లెక్కలతో తలకిందులయ్యాయి. అందువల్లే సర్వేలముందస్తు ఫలితాలను హర్యానా వాస్తవ ఫలితాలు ఎగతాళి చేసినట్లయింది. హర్యానాలో బిజెపి మూడవసారి ముచ్చటగా అంచనాలను తారుమారు చేస్తూ మళ్లీ అధికారాన్ని చేపట్టింది. 40 నుంచి 48 సీట్లకు 36.5 శాతం నుంచి 39.9 శాతం వరకు ఈసారి పెంచుకోవటంతో జయభేరి గట్టిగానే మ్రోగించినట్లయింది. కాంగ్రెసు అధికారం చేజిక్కించుకోలేకపోయినా ఆరుసీట్లు ఎక్కువ సాధించి ఈసారి ఎన్నికలలో 37కు చేరుకుంది. 39.1 శాతం ఓట్లు పర్సెంటేజీ వారీగా పెంచుకున్నట్లు లెక్క. బిజెపి చాకచక్యంగా నాన్-జాట్ ఓ.బి.సి వారిని వారి నాయకులను దగ్గరకు తీసుకొని మచ్చిక చేసుకొని సీట్లను పెంచుకుంది. పట్టణ ప్రాంతాలలో కూడా ఓ.బి.సి నాన్ జాట్ ఓట్లు గణనీయంగానే పడటం చేతనే అంతటి విజయం సాధ్యమైంది. ఇది రాజకీయ పండితులు ఊహించలేదు. యాంటీ ఇన్‌కంబెన్సీ తోపాటు కాంగ్రెసుపార్టీ ఎగ్రసివ్ కాంపేయనింగ్ ఈసారి బిజెపిని గట్టిగానే దెబ్బతీస్తుందని అందరూ నమ్మి నానా లెక్కలు కట్టారు. కానీ ఓటర్ల లెక్క ఓటర్లదే. పైకి మాత్రం గుంభనగా ఉండ టంతో కాంగ్రెసు పార్టీముఖ్యంగా నాయకుడు రాహుల్‌గాంధీ ప్రచారసరళితో, ప్రియాంక గాంధీ రాక ఇందిరా గాంధీ రాకలా అనుపించటంతో ప్రజలు సభలకు ఎక్కువ సంఖ్యలో రావటంతో కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాలతోపాటు హర్యానాలో కూడా తాము అధికారంలోకి వస్తున్నట్లు ప్రగాఢంగా నమ్మారు. కానీ నమ్మకాలు వొమ్ముగా మారాయి. విజయం తమదే అనుకొని సంబరాలు చేసుకుంటున్నకాంగ్రె సు కార్యకర్తలు మధ్యంతరంగా ఆపేసి మాడు మొహాలు వేయాల్సి వచ్చింది. కాంగ్రెసుపార్టీ పాత అలవాట్లు మానుకొనే టైప్ కాదు. పొరపొచ్చాలు ఏ రాష్ట్రంలోనైనా (అధికారంలో ఉంటే) ఏర్పడక పోతే ఆశ్చర్యపడాలి. ఆర్నెళ్ల తర్వాత పితూరీపర్వం మొదలవుతుంది. కాంగ్రెసులోని 'ఇన్-బిల్ట్' లక్షణం చాలాసహజంగా వందేళ్ల నాటి నుంచీ ఉన్నది. పార్టీలోనే ప్రతిపక్షం, బయట ప్రతిపక్షాలకన్నా బాహాటంగా ఉన్న నాయకుడిని గద్దెదింపే ప్రయత్నంలో భాగంగా ఢిల్లీకి వంతులు వారీగా నాయకులు వెళ్లి కనపడ్డ చిన్నా, పెద్ద హైకమాండ్ పెద్దలను సామదాన భేద దండం ఉపాయా లతో వశపర్చుకొని మొత్తానికి లక్ష్యం నెరవేర్చుకోవటం! అధి కారంలోకి ఎన్నికల ముందు ప్రచారమప్పుడు రాబోతున్న సంకేతాలు కనపడితే, సి.యం సీటు కోసం ఎత్తులకు పై ఎత్తులు వేసి చివరకు తమను తామే ఓడించుకోవడం! అందుకనే కాంగ్రెసు ఓటమి ప్రజలనేమీ




ఆశ్చర్యపర్చలేదు. ఈ విజయంవల్ల బిజెపి 2024సార్వత్రిక ఎన్నికలలో వెనుకడుగు వేసినట్లు, అధినాయకత్వం ఆకర్షణ తగ్గుమొహం పట్టినట్లు కనిపించిన సంకేతాలు మబ్బుల్లా విడిపోయాయి. మళ్లీ మోడీ ప్రాభవం ముందుకొచ్చినట్లయింది. ఢిల్లీ, మహారాష్ట్ర రాష్ట్రాల ఎన్నికలముందు ఆయాచితంగా దేవుడు వర మిచ్చినట్లయింది. జమ్మూకాశ్మీర్ ఎన్నికలలో కాంగ్రెసుకూటమి గెలుపు కన్నులొట్టపోయినా చావు తప్పినట్లయింది. జమ్మూకాశ్మీర్ ఎన్నికల ఫలితాలు కొన్నివిషయాలను బహిర్గతపర్చాయి. జమ్మూలో బిజెపి ఓటు షేరు 45 శాతం పోయిన ఎన్నికలతో పోలిస్తే పెరిగింది. అంతేకాదు 29సీట్లు గెలిచి జమ్మూ-కాశ్మీర్‌లో బలమైన పార్టీగా ఏర్పడింది. నేషనల్ కాన్ఫరెన్స్ కాంగ్రెసు నాయకత్వంలోని కూటమి అంటే రిజర్వుడ్ 'ఇండియా బ్లాక్) షెడ్యూల్డ్ ట్రైబ్ సీట్లలో నాలుగు గెలిచింది. రెబెల్ కాండిడేట్లు కొన్ని సీట్లు గెలవకపోయినట్ల యితే ఇండియా బ్లాక్ 49 సీట్ల కంటే ఎక్కువగానే గెలిచేది. బిజెపి ఎత్తుగడలు అధికారం చేజిక్కించుకోవడానికి పనిచేయ లేదు. బలమైన ప్రతిపక్షం పాత్రనే ప్రజలు బిజెపికి కట్టబెట్టారు. జమ్మూకాశ్మీర్‌కు రాష్ట్రప్రతిపత్తి సాధించడానికి సి.యం డిజిగ్నేట్ ఉమర్ అబ్దుల్లాసర్వప్రయత్నాలు చేయకతప్పదు. పెద్ద మెజార్టీ సాధించిన కూటమి ప్రజల తోడ్పాటుతోశాంతిని నెలకొల్పే అవకాశం ఈవిధంగా కలిగినట్లయింది. కేంద్రంతో స్నేహం నెరపి కాశ్మీరు ప్రజల కోరికలను తీర్చే ప్రయత్నం కొత్త ప్రభుత్వం చేయకతప్పదు. కేంద్రం కూడా జమ్మూ-కాశ్మీర్ ప్రజల మాండేట్‌ను స్వీకరించి కొత్త ప్రభు త్వం నుంచి పాలన ఇచ్చే విధంగా వారు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చేందుకు సహకరించే బాధ్యతను గౌర వించకతప్పదు. బిజెపి,కాంగ్రెసు రెండు జాతీయ పార్టీలకూ ఈ ఎన్నికలు ఒక గుణపాఠం లాంటివి. రాబోయే రాష్ట్రాలఎన్నికలలో ఇప్పటినుంచే బలమైనవ్యూహాలను ఆయుధాలుగా మల్చుకుంటేనే గెలుపు గుర్రాలు ఎక్కే అవకాశం ఉంది. బిజెపి హర్యానాలో సర్వశక్తులు ఒడ్డి గెలుపునుసాధించింది. కాంగ్రెసు గెలవడానికి ఉన్న అన్ని అవకాశాలనూసద్వినియో గపర్చుకోలేకపోయింది. రాహుల్ గాంధీ దాదాపు కాంగ్రెసు పార్టీని రెండు గెలుపులు (కర్ణాటక తెలంగాణాల్లో)సాధించిన తర్వాత అటు తర్వాత వచ్చే ప్రతి ఎన్నికలలోనూ విజయా లను సాధించి కాంగ్రెసుపార్టీ వైభవాన్ని పున:ప్రతిష్టిస్తారని అందరూ అనుకున్నారు. కానీ రాజకీయాలలో ఎన్నికల ముందుపరిస్థితులు ఒక విధంగానూ ప్రచార సమయంలో ఇంకోవిధంగాను ఫలితాలలో మరొకవిధంగాను ఉండటం సర్వసాధారణం. తప్పక గెలుస్తామనుకున్న కాంగ్రెసు హర్యానాలో గణనీయమైన ఫలితాలు సాధించినా, పై మెట్టు దగ్గర బోల్తాపడింది. బిజెపి ఆచితూచి అడుగులువేస్తూ ఓడిపోతుందా అన్న అనుమానాలు కలిగిస్తూ చివరి మెట్టు వరకూ అన్నిప్రయత్నాలు చేస్తూ సులభంగానే పైమెట్టుఎక్కి విజయాన్ని ఖాతాలో వేసుకోగలిగింది. ఈ రెండు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు స్థూలంగా విశ్లేషిస్తే హర్యానాలో ఓటు షేరు రెండు పార్టీల మధ్య దాదాపు సమానంగానే ఉన్నట్లు అనిపించినా బిజెపి విజయానికి కారణం దక్షిణ, పడమర ప్రాంతాలలో బలంగా పనిచేసి ఓట్లు సాధించడంవల్ల అని అనుకోవచ్చు. కాంగ్రెసు రోహ్‌టక్‌తోపాటు దగ్గరగాఉన్ననియోజకవర్గాలు గెలిచినా బిజెపి ఇతర సీట్లను పెద్ద మెజార్టీలతో సునాయసంగా గెలిచింది. బిజెపి పట్టణాలతో పాటు టౌన్లలో అంటే గుర్‌గాం, ఫరీదాబాద్, పానిపట్, కర్నాల్‌లో మంచి ఫలితాలు సాధించింది. కాంగ్రెసు రాష్ట్రమంతటా చొచ్చుకొనిపోయినట్లు కనిపించినా పట్టణప్రాంతాలలో పేలవ ప్రదర్శన ఇచ్చింది. ముస్లింలు ఎక్కువగా నివసించే ప్రాంతాలలోమంచి ఫలితాలు సాధించినా అలాంటి ఫలితాలను ఇతర ప్రాంతాలలో చూపెట్టలేకపోవటంవల్ల గెలుపుగుర్రాన్ని సి.యంకుర్చీ దగ్గరకు తీసుకొని వెళ్లలేకపోయింది. జమ్మూకాశ్మీర్ ఫలితాలు స్థూలంగా సమీక్షిస్తే 2014 ఎన్నికల ఫలితాలకు భిన్నంగా ఉన్నాయి. కాశ్మీర్ లోయప్రాంతాలలో ఇండియా బ్లాక్ ఈసారి పి.డి.పిని ప్రక్కకు నెట్టేసింది. జమ్మూలో మాత్రం బిజెపితన హవాను నిలుపుకొని హిందువులు గణనీయంగా ఉన్న ప్రాంతాలలో ఎక్కువ సీట్లుసాధించింది. దీనిని పరిగణనలోకి తీసుకుంటే మతపరంగా ప్రాంతాల ఓట్లుపడ్డాయా అని అనుకోవచ్చు. కానీ జమ్మూలో ఇండియా బ్లాక్ ఓటు షేర్ బాగానే సాధించింది. బిజెపి కాశ్మీర్‌లో ఓట్ల విషయంలో ఘోరంగా దెబ్బతిన్నది. రాష్ట్రాలలో ముందు జరగబోయే ఎన్నికలలో ముఖ్యంగా మహారాష్ట్ర, ఢిల్లీలలో ఈరెండు జాతీయ పార్టీలు ఏవిధంగా సత్తా చాటుతాయో వేచిచూడక తప్పదు. ●

# ఉన్నత విద్యతోనే అవినీతిరహిత సమాజం సాధ్యం

బి.మధుపాళి

ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా, ఎన్ని సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టినా అవినీతి రహిత సమాజ స్థాపన దాదాపు అసాధ్యంగా కనపడుతున్నది నేటి ప్రజాస్వామ్యంలో. ఎందుకంటే ఉన్నత చదువులు చదువుకున్న సామాన్యులకు రాజకీయ అధికారం దాదాపు అందని ద్రాక్షగా మారిపోయింది. కేవలం అంగ,అర్థ బలంఉంటే చాలు మరే కనీస అర్హత లేకపోయినా అధిక శాతం అంటే మెజార్టీ వ్యక్తులు నేటి ప్రజాస్వామ్యంలో రాజకీయ పదవులు పొందుతుండటం, అందలం ఎక్కుతుండటం అత్యంత దురదృష్టకరం. దీంతో వారు ఆడింది ఆట పాడింది పాటగా తమ ఇష్టం వచ్చినట్లుగా అధికారం చెలాయిస్తూ కేవలం కోట్లాది రూపాయలు సంపాదించడమే పనిగా పెట్టుకున్నారు కేవలం తమ అధికారాన్ని ఆసరాగా చేసుకొని. అయితే ఇప్పటికీ రాజకీయాలలో కొద్దో గొప్పో ప్రజలకు మేలు చేసే నాయకులు ఉన్న అలాంటి వారిని మనం వేళ్లమీద లెక్కపెట్టవచ్చు. అంతే తప్ప సామాన్య ప్రజలకు ఒక స్ఫూర్తిదాయకమైన పాలనను అందించడంలో, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయడంలో మాత్రం ఇప్పటి నాయకులు దాదాపుగా వైఫల్యం చెందుతూనే ఉన్నారు అనే మాట అక్షర సత్యం. ఇలాంటి సంకట, క్లిష్ట పరిస్థితుల్లో సామాన్య ప్రజలు నాయకులు సమకూర్చే డబ్బుకు, మందుకు, విందులకు లొంగిపోకుండా అత్యంత వివేకంగా వ్యవహరిం చి తమ విలువైన ఓటు అనే వజ్రాయుధంతో ఉన్నత చదువులు చదువుకున్న సామాన్యులకు రాజకీయ అధికారం కట్టబెడితేనే అవినీతి రహిత సమాజం ఈ ప్రజాస్వామ్యంలో సాధ్యం అవుతుంది. పైగా ఇలాంటి సామాన్యులు రాజకీయంగా ఉన్నతస్థానం అధిరోహిస్తేనే ప్రజలు తమకు కావలసిన కనీస సౌకర్యాలు పొంది తమ జీవితాలను ఎలాంటి ఒడిదుడుకులు, ఆటుపోట్లు లేకుండా గడపగలుగుతారు. ఎందుకంటే ఉన్నత చదువులు చదివిన సామాన్యులకు ఎలాగో సామాన్య నిరుపేద ప్రజల దయనీయ పరిస్థితులు, గగన కుసుమంగా మారిన వారి బతుకుతెరువు వారికి ఎరుకనే కాబట్టి వారు సరైన న్యాయం సామాన్య ప్రజలకు చేయగలుగుతారు అనేది జగమెరిగిన సత్యం. ఇలా ఏ విధంగా చూసినా పూర్తిగా స్వార్థం, బంధుప్రీతి, అవినీతి వంటి అవలక్షణాలతో కుళ్లు పట్టిపోయిన నేటి రాజకీయ రంగాన్ని ప్రక్షాళన ఒక్క ఉన్నత చదువులు చదివిన సామాన్యులకే సాధ్యం అనే మాట సత్యదూరం కాదు. ఏదిఏమైనా ఇప్పటికైనా ప్రజలు, ఓటరు మహాశయులు తమ ఆలోచన విధానాన్ని మార్చుకోని, అత్యంత చైతన్యంతో, వివేకంతో వ్యవహరించి ఉన్నత చదువులు, చదువుకున్న సామాన్యులకు అధికారాన్ని కట్టబెడితే మనం కోరుకుంటున్న, కలలుకంటున్న రామరాజ్య స్థాపన, అత్యంత నీతివంతమైన, న్యాయబద్ధమైన పాలన మన కళ్లముందు సాక్షాత్కరిస్తుంది అనే మాట వాస్తవదూరం కాదు. పైగా ఇందులో ఎలాంటి సందేహానికి కూడా తావులేదు. ఏమైనా అలాంటి గొప్పరోజులు మన ప్రజానీకానికి రావాలని, మంచి స్ఫూర్తివంతమైన, నిస్వార్థమైన సుపరిపాలన అందించే నాయకులు పుట్టుకు రావాలని మనసా, వాచ,కర్మణా సహృదయపూర్వకంగా మనమంతా ముక్తసరిగా ఒకేమాట, ఒకేబాటగా కోరుకుందాం. చదువుకున్న యువతకు రాజకీయ అధికారం కట్టబెట్టడమే ప్రజలందరి ప్రధాన ఎజెండా కావాలి. ●

# పోషకాహార లోపాలను అధిగమించడమెలా?



మోటె చిరంజీవి

మ ప్పుడు ఎక్కడ చూసినాకూడా నాసిరకం పదార్థాలు, వస్తువులు కనిపిస్తున్నాయి. తినే పదార్థాలను కూడా కల్తీ చేస్తున్నారు. నాణ్యమైన, మేలు రకాలైనటువంటి పదార్థాలు కానీ, వంగడాలు కానీ మనకు బయ ట దొరకటం లేదు. పండించే పంట లలో కూడా దేశవాళి కంటే హైబ్రిడ్ రకాలను పండిస్తున్నారు. ఎక్కువ దిగుబడి కోసం అనేక పెస్టిసైడ్స్‌ను పిచికారి చేస్తున్నారు. వీటిని తీసుకోవటం ద్వారా కూడా పిల్లలనుండి మొదలుకొని పెద్దల వరకు అనేక పోషకాహార లోపాలు కనిపిస్తున్నాయి. మనం పండించే పంటలు, పదార్థాలను తీసుకోవటం తగ్గించిన మాట అటుఉంచితే ఫాస్ట్‌ఫుడ్ పదార్థాలకు,బయట హోటల్‌లు, బేకరీలు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లలో దొరికే పదార్థాలకు అలవాటు పడి ఎటువంటి పోషక విలువలు లేనటువంటి పదార్థాలను మనం రోజువారి జీవితంలో తింటున్నాం. మనం తినటమే గాక పిల్లలకు కూడా వాటినే అలవాటు చేస్తున్నాం. దీనిద్వారా అనేక వ్యాధులు వచ్చే అవకాశం ఉంది. పిల్లల పెరుగుదల అంతర్జాతీయంగా జనాభాలో పోషకాహారస్థితి,ఆరోగ్యానికి ముఖ్యమైన సూచికగా గుర్తించబడింది. తక్కువ ఎత్తు ఉన్న పిల్లల శాతం అనగా తక్కువ వయస్సుగల వారు పుట్టినప్పటి నుండి, పుట్టుకకు ముందు కూడా పోషకాహార లోపం, అంటువ్యాధుల సంచిత ప్రభావాలను ప్రతిబింబిస్తుంది. అందువల్ల ఈకొలత పేద పర్యావరణ పరిస్థితులకు సూచనగా లేదా పిల్లల ఎదుగుదల సంభావ్యత దీర్ఘకాలిక పరిమితిగా అర్థంచేసుకోవచ్చు. వయస్సుకు తగ్గ బరువులేని పిల్లల శాతం ఎక్కువగా వుంది. ఇది తీవ్రమైన బరువు తగ్గటం, కుంగిపోవటం వంటి వాటిని సూచిస్తుంది. అందువల్ల, తక్కువ బరువు అనేది ఒక మిశ్రమ సూచిక, దానిని అర్థం చేసుకోవటం కష్టం. తల్లిదండ్రులు తమ వంతుకృషి చేసినప్పటికీ, పిల్లలు ఒకటి లేదా అంతకంటే ఎక్కువ పోషకాహార లోపాలతో బాధపడుతున్నారు. చాలామంది మహిళలు రక్తహీనతతో బాధపడుతున్నారు. పేదవారిలో ఈ సమస్య మరింత తీవ్రంగా ఉంది. పోషకాహారం అందకపోవటమేనని నిపుణులు భావిస్తున్నారు. వలసలు ఈ సరిస్థితికి ఒక ముఖ్యకారణం అని అభిప్రాయపడుతున్నారు. పిల్లలలో పోష కాహార లోపం వారి మొత్తం అభివృద్ధి, ఎదుగుదలకు ఆటంకం కలిగిస్తుంది. ఆహారం నుండి అవసరమైన ప్రాథమిక పోషకాలను శరీరం గ్రహించలేనప్పుడు ఇవి సంభవి స్తాయి. ఇది శారీరక ఎదుగుదల, మానసిక అభివృద్ధిలో అసాధారణతలకు దారితీయవచ్చు. కొంతమంది పిల్లలు పోషకాహార లోపాలు వున్నాకూడా సాధారణంగా కనిపిస్తారు. తల్లిదండ్రులు వారిని గుర్తించటం కష్టం. లక్షణాల గురించి మనకు తెలియకపోతే పిల్లలకు పోషకాహార లోపాలున్నాయో లేదో నిర్ధారించటం సులభం కాదు. ప్రపంచ వ్యాప్తంగా అత్యంత సాధారణ, నిర్లక్ష్యం చేయబడిన వైద్య సమస్యలలో ఇది ఒకటి. శరీరంలో తగినంత అవసరమైన ఖనిజాలు, విటమిన్లు, ఇతర సేంద్రియ మూలకాలులేని కారణంగా ఇటువంటి వ్యాధులు సంభవిస్తాయి. అంతేకాకుండా, ఆరోగ్యకరమైన ఆహారం కొరత, ఆహార వినియో గంపై సరైన అవగాహన లేనప్పుడు శరీరంలోని కొన్ని భాగాలు కూడా లోపానికి గురికావచ్చు. విటమిన్ డి, విట మిన్ బి9, విటమిన్ బి12 లోపాలను కలిగి ఉన్నప్పుడు కొన్ని వ్యాధులు సంభవిస్తాయి. బలహీనమైన ఆహారం లేదా తక్కువ పోషకాహారం తీసుకోవటం గుండె సమస్యలకు దారి తీస్తుంది. అదనంగా, అధిక వినియోగం వాపును ప్రేరేపిస్తుంది. ఇది స్ట్రోక్ వంటి గుండె జబ్బులకు దారితీస్తుంది. పోషకాలు ప్రజల ఆరోగ్యాన్ని మెరుగుపరచటంలో, ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపటంలో సహాయపడతాయి. అనేక వ్యాధులతో సతమతమవుతున్న వేళ ఆరోగ్య బీమాను తీసుకుంటే మంచిది. ఇది వైద్యఖర్చులు, ఆరోగ్యసమస్యలు, ఇతర వైద్యఅత్యవసర పరిస్థితుల కారణంగా ఉత్పన్నమయ్యే ఖర్చులను కవర్ చేస్తుంది. కాబట్టి భారీఖర్చులను భరించాల్సిన అవసరం లేదు. పోషకాహారలోపం వల్ల హృదయ సంబంధ వ్యాధులు, ప్రధానంగా గుండె జబ్బులు, స్ట్రోక్, మధుమేహం, మస్క్యులో స్కెలిటల్ డిజార్డర్స్, ముఖ్యంగా ఆస్టియో ఆర్థరైటిస్, ఎండోమెట్రియం, రొమ్ము, పెద్దప్రేగు క్యాన్సర్. తక్కువబరువు ఉన్న పిల్లలలో మరణాల ప్రమాదం పెరుగుతుంది. తీవ్రమైన తక్కువ బరువు ఉన్న పిల్లలలో ప్రమాదం మరింత ఎక్కువగా ఉంటుంది. పోషకాహార లోపమును నివారించేందుకు పోషకాహారాన్ని మెరుగుపరచటం, ఆరోగ్య సంరక్షణను మెరుగు పరచటం, పోషకాహార విద్య, పునరుత్పత్తి వయసులోని మహిళలు, కౌమార బాలికల పౌష్టికతను మెరుగుపరచేందుకు అనేక పద్ధతులను అవలంబిస్తున్నారు. జబ్బుపడ్డప్పుడు కాని కోలుకున్నాక పిల్లలకు ఆహారమివ్వటం, చిన్న పిల్లలకు అనగా 2 సంవత్సరాల వయసున్న పిల్లలకు సూక్ష్మ పోషకాల పోషకాహార లోపము లోటును భర్తీ చేయాలి. వ్యక్తులు, సమాజం, ప్రభుత్వాల మద్దతు, చొరవ దీని నివారణకు అవసరము. పోషకాహార లోపమును నివారించేందుకు ప్రభుత్వం అన్ని స్థాయిలలో జాతీయ స్థాయి నుండి గ్రామస్థాయి వరకూ వివిధ పథకాల ప్రణాళికలు,అమలు దీనికి అవసరం. సాధారణ ఆహార పదార్థాల పోషకాహార నాణ్యత,ముఖ్యంగా స్థానికంగా లభించే తక్కువ ధర ఆహార పదార్థాలు. పిల్లలకు తల్లి పాలివ్వటం,అనుబంధ ఆహారాన్నివ్వటం ప్రాముఖ్యత, తీసుకునే మొత్తం ఆహారపు మాంసకృత్తుల విలువను పెంచేందుకుగాను సరియైన పరి మాణాల్లో పాలు, గుడ్లు, మాంసం,ధాన్యాలను కలపాల్సిన అవసరం ఉంటుంది. జబ్బు పడ్డప్పుడు పిల్లలకు, పెద్దలకు ఆహారాన్నిఇవ్వాల్సిన ప్రాముఖ్యతను తెలుసుకోవాలి. పోషకాహార లోపాన్ని అధిగమించేందుకు వివిధ ఆహారపదార్థాల ద్వారా క్యాలరీలు, మంసకృత్తులు, సూక్ష్మపోషకాలైన ఐరన్, విటమిన్ ఎ, జింకు మొదలైన వంటి వాటిని తీసుకోవటం ద్వారా లోటు భర్తీ చెయ్యవచ్చు. తద్వారా గర్భిణీ స్త్రీలు,శిశువులు, చిన్నపిల్లలను పోషకాహార లోపానికి గురయ్యే ప్రమాదం నుంచి కాపాడవచ్చు. అవసరమైన సూక్ష్మపోషకాలు ఆహార పదార్థాల ద్వారా లభించనట్లయితే వైద్యుల సలహామేరకు కొన్ని మందులు ఉపయోగించి ఆ లోటును భర్తీచెయ్యాలి. విటమిన్-ఎ లోపము ఉన్న ప్రదేశాలలో పెచ్చు మోతాదు విటమిన్-ఎ బిళ్లలను ప్రసవమైన వెంటనే, ప్రసవమైన ఎనిమిది వారాల లోపు తీసుకోవాలి. చనుబాలలోని విటమిన్-ఎసారం పెరుగుతుంది. తల్లీపిల్లలను వ్యాధిగ్రస్తులు కాకుండా సహాయపడుతుంది. జబ్బుపడ్డప్పుడు పిల్లలకు చాలినంత పోషకాహారం అందించాలి. కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు మహిళల సంక్షేమం, పిల్లల సంక్షేమం పిల్లలకు ప్రతిరోజు పాలు, గుడ్లతో పాటు మరిన్ని పోషకవిలువలతో కూడిన ఆహారాన్ని కూడా అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్నారు. అయినప్పటికి అక్కడక్కడ పోషకాహార లోపాలు మనకు కనిపిస్తున్నాయి. వాటిని కూడా అధిగమించటానికి ప్రయత్నం చేయాలి. ●

# ప్రజావాక్కు

### హామీలను నెరవేర్చాలి

ఆంధ్రప్రదేశ్‌లో మూడు పార్టీల కూటమి అధికారంలోకి వస్తే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామని హామీ ఇచ్చారు. అయితే ఆ రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడి చాలా రోజులు గడిచినా వారు ఇచ్చిన హామీ మాత్రం అమలుకు నోచుకోలేదు. మాట మార్చేస్తూ తప్పించుకునే ప్రయత్నంచేస్తున్నారు. తెలంగాణలోఅధికారంలోకి వచ్చిన నెలరోజులలోపు నుంచే మహిళలకు ఉచితబస్సు ప్రయాణం అందిస్తోంది కాంగ్రెస్ ప్రభుత్వం. ఈ మధ్యనే రైతు రుణమాఫీ పథకాన్ని అమలులోకి తెచ్చారు. కొందరి రైతుల రుణాలను మాఫీ చేశారు. దశలవారీగా రైతులందరి రుణాలు మాఫీ చేసి తీరుతామని అంటున్నారు. దీపం పథకాన్ని మాత్రం దీపావళికి అందిస్తామంటున్నారు. దీంటో సంవత్సరానికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇచ్చినట్లు అవుతుంది.

-కె.రాధాకృష్ణ, విశాఖపట్నం

### గ్రామీణ ఆర్థిక వ్యవస్థపై దృష్టిపెట్టాలి

భారత గ్రామీణ ఆర్థికవ్యవస్థ వైపునుండి భారత్ ప్రయాణం చేయాల్సిన అవసరం ఉంది. దానికి అనుసంధానం చేస్తూ ప్రభుత్వం ఇప్పుడు బడ్జెట్‌లో ప్రాధాన్యం ఇచ్చిన ప్రధాన మంత్రి పట్టణ ఆవాస్ యోజన ఒక మెలి మలుపుగా పరిగణించవచ్చు. ఎలాగైతే బ్రిటిష్ కాలంలో మధ్యతరగతి వర్గం వచ్చిందో అలాగే ఆహార భద్రత చట్టం తరువాత, ప్రధాన మంత్రి గరీబ్ కళ్యాణ్ యోజన లాంటి పథకాల తరువాత చాలామంది ప్రజలు ఆహారం కోసం తండ్లాట ముగిసి నిజ ఆదాయం కోసం ఉరుకులాట మొదలైంది.

-బి. అవినాష్, జనగామ

### పారిశుధ్యం నిర్వహణలో నిర్లక్ష్యం

కురుస్తున్న వర్షాలు, దానికితోడు పారిశుధ్య నిర్వహణలో లోపాలు వెరసి సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నాయి. రోడ్లపక్కన ఎక్కడ చూసినా చెత్త కుప్పలు పేరుకుపోయి కనిపిస్తున్నాయి. ఎక్కువ మంది ఇళ్లలోని తడి, పొడి చెత్తను తీసుకొచ్చి రోడ్లపై, మురుగు కాలువలలో పడేస్తున్నారు. పలు ప్రాంతాల్లో చెత్తను సేకరించే వాహనాలు నిత్యం రాకపోవడంతో వీధుల్లో చెత్త పేరుకుపోతుంది. వర్షాలు కురుస్తుండడంతో వ్యర్థాలు కుళ్లిదుర్వాసన వ్యాప్తి చెందడమే కాక, దోమలు పెరిగి జ్వరాలు వస్తున్నాయి.

-బి.రాజేష్, నల్గొండ జిల్లా

### మత్తులో యువత

నేటి సమాజంలో యువత ఎక్కువగా మత్తుపదార్థాలు, మద్యానికి బానిసలుగా మారుతూ భవిష్యత్తును అంధకారం చేసుకుంటున్నారు. మత్తు పదార్థాలకు బానిసలుగా మారి నేర ప్రవృత్తి వైపు ఆలోచనలు చేస్తూ అనేక నేరాలకు పాలుపడుతున్నారు. ఇటు కుటుంబం చిన్నాభిన్నం అవుతుంది. అటు వ్యవస్థను కలుషితం చేస్తున్నారు. చట్టాలు, వ్యవస్థలు యువతలో మంచి మార్పులు తీసుకురాలేకపోతున్నాయి. నేటి యువత ఆలోచనలకుఅనుగుణంగా చట్టాలలో మార్పులు చేయకపోవడం కూడా ఒక ప్రధాన కారణం. మార్పులను స్వీకరించి అమలు చేయకపోతే విద్యావ్యవస్థ పతనానికి దారితీస్తుంది. ప్రతి కాలేజీలో నెలకు ఒక్కసారి చెడు అలవాట్ల మీద, భవిష్యత్తు పట్ల ఉండాల్సిన బాధ్యతల పట్ల అవగాహనా సదస్సులు నిర్వహించాలి.

-ఎన్.నాగరాజు, హైదరాబాద్

### రైల్వేశాఖలో సిబ్బందిని నియమించాలి

భారతదేశంలో తరచుగా రైలు ప్రమాదాలు జరుగుతున్నాయి. నిత్యం ప్రమాదాలు చోటుచేసుకోవడం ప్రయాణికులతోపాటు రైలు కార్మికులను ఆందోళనకు గురిచేస్తోంది. ప్రమాదాల ఫలితంగా మరణాలు, తీవ్ర గాయాలు, ప్రజా ఆస్తులు విపరీతంగా నష్టపోతాయి. అసలు కారణాన్ని గుర్తించకముందే లోకో పైలట్లు, స్టేషన్ మాస్టర్లు, రైలు మేనేజర్లు సిగ్నలింగ్ సిబ్బంది మొదలైన వాటితో సహా రైల్వే కార్మికులను బలి చేస్తున్నారు. రైల్వే అధికారులు భద్రతా కేటగిరి కార్మికులపై తీవ్ర ఒత్తిడి రైల్వే ప్రమాదాలకు ప్రధాన కారణం అని తెలుస్తుంది. పని ఒత్తిడిని తగ్గించేందుకు రైల్వేలలో భద్రతా విభాగంలో ఖాళీగా ఉన్న అన్ని స్థానాలను భర్తీ చేయాలి.

-ఎ. వేణుమాధవ్, హైదరాబాద్

### ఆరోగ్య కేంద్రాలను విస్తరించాలి

కేంద్రప్రభుత్వ ఆరోగ్య పథకం మన రాష్ట్రంలో ఉన్న ఆరోగ్య కేంద్రాలు, ఉత్తరాంధ్ర ఐదు జిల్లాలకు ప్రస్తుతం రెండు మాత్రమే ఉన్నవి. యేటా రిటైర్ అయ్యే ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు విపరీతంగా ఉన్నారు. దీనిలో సర్వీస్‌లో ఉన్న ఉద్యోగులు కూడా భాగమే. సెంటర్లు అద్దె భవనాల్లో కనీస సదుపాయాలు, సామాగ్రితో లేక పేషంట్స్ ఇక్కట్లకు గురవుతున్నారు. కేంద్ర ఆరోగ్యశాఖకు పంపిన నివేదికలు రాష్ట్ర సహాయ కార్యదర్శి వారి కృషి, సంఘం ప్రతినిధుల జోక్యంతో మంజూరు అత్యవసరం. వైద్యుల నియామకాలను చేపట్టాలి.

-ఎమ్, రామకృష్ణ, విశాఖపట్నం

## ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

15-10Pg5.qxd:15-10Pg5.qxd 1/1/02 6:35 AM Page 1



# ట్రంప్‌పై మరోసారి హత్యాయత్నం!

## ర్యాలీ సమీపంలో ఓ వ్యక్తి గన్‌లతో సంచారం!



**వాషింగ్టన్, అక్టోబరు 14:** అమెరికా మాజీ అధ్యక్షుడు, రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్‌పై మరోసారి హత్యాయత్నానికి ప్రయత్నించడం తీవ్ర కలకలం రేపింది. ఇటీవల కాలిఫోర్నియాలోని కోచెల్లాలో నిర్వహించిన ట్రంప్ ర్యాలీ నిర్వహిస్తున్న సమయంలో ఓ వ్యక్తి రెండు గన్‌లతో సంచరిస్తున్నట్లుగా తమకు సమాచరం అందిందని సీక్రెట్ సర్వీసెస్ పేర్కొన్నాయి. నిందితుడిని అదుపులోకి తీసుకున్నామని, అతడిని లాస్‌వెగాస్‌కు చెందిన వేం మిల్లర్‌గా గుర్తించామని పోలీసులు పేర్కొన్నారు. అయితే ట్రంప్‌కు గాని, ర్యాలీకి హాజరైనవారికి గానీ ఎలాంటి ముప్పు వాటిల్లలేదని వెల్లడించారు. నిందితుడు నకిలీ ప్రెస్‌కార్డు, ఎంట్రీపాస్‌తో ర్యాలీ వేదికకు సమీపంలో లోడ్ చేసిన షాట్‌గన్, హ్యాండ్‌గన్, హైకెపాసిటీ గల మ్యాగజైన్‌తో తిరుగుతుండగా, అతడిని అదుపులోకి తీసుకున్నామని పోలీసులు తెలిపారు. అంతేకాకుండా నిందితుడు ప్రభుత్వానికి వ్యతిరేకంగా పనిచేసే మితవాద సంస్థలో సభ్యుడిగా ఉన్నట్లు గుర్తించామన్నారు. సీక్రెట్ సర్వీసెస్ సహాయంతో ట్రంప్‌పై జరగబోయే మరో హత్యాయత్నాన్ని ఆపగలిగామని అన్నారు. రివర్‌సైడ్ కౌంటీ షరీఫ్ డిపార్ట్‌మెంట్ వెల్లడించిన వివరాల ప్రకారం నిందితుడు శనివారమే జైలు నుంచి బెయిల్‌పై విడుదలయ్యాడని, అతడి వాహనానికి కూడా రిజిస్ట్రేషన్ లేదని పేర్కొన్నారు. కారులో మందుగుండు సామగ్రి, తుపాకులు లభించాయన్నారు. నకిలీ పాస్‌పోర్ట్, డ్రైవింగ్‌లైసెన్స్ సైతం ఉండటంతో హత్య అనంతరం విదేశాలకు పారిపోవడానికి ఏరాట్లు చేసుకున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. అయితే విచారణలో భాగంగా నిందితుడు మాట్లాడుతూ తనపై వస్తున్న ఆరోపణలను కొట్టి పడేశాడు.

తాను ట్రంప్‌కు మద్దతుదారుడినని పేర్కొన్నాడు. తన వద్ద ఉన్న ఆయుధాలను 2022లో వ్యక్తిగత రక్షణ కోసం కొనుగోలు చేసినట్లు వెల్లడించాడు. వాటిని తీసుకుని బట్లర్ ప్రాంతం మీదుగా వెళుతున్న సమయంలో పోలీసులు దాడిచేసి బలవంతాన తన వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారని నిందితుడు ఆరోపించాడు. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేస్తున్న అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై దుండగులు పలుమార్లు హత్యాయత్నానికి పాల్పడ్డారు. గత జులైలో అమెరికా మాజీ అధ్యక్షుడు ట్రంప్ పెన్సిల్వేనియాలోని బట్లర్‌లో ప్రచార సభ నిర్వహించారు. ఆ సమయంలో థామస్ మాథ్యూ క్రూక్స్ అనే యువకుడు ట్రంప్‌పై కాల్పులు జరిపాడు. ఆ కాల్పుల్లో ట్రంప్ కుడి చెవి పైభాగం నుంచి తూటా దూసుకెళ్లింది.

వేగంగా స్పందించిన అమెరికా సీక్రెట్ సర్వీస్ సిబ్బంది ఆయన్ను కాపాడారు. మరోసారి ఫ్లోరిడాలోని వెస్ట్ పామ్‌బీచ్‌లో ట్రంప్ గోల్ఫ్ ఆడుతుండగా ట్రంప్‌పై హత్యాయత్నం చోటు చేసుకుంది. ఫెన్సింగ్‌నుంచి నిందితుడు తుపాకీతో రావడాన్ని గమనించి భద్రతా బలగాలు కాల్పులు జరిపారు. ఆ వెంటనే నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు.



నడియాలో దసరా వేడుకల ముగింపు సందర్భంగా దుర్గాదేవి విగ్రహాలను నిమజ్జనం చేస్తున్న దృశ్యం

## మహారాష్ట్రలో పెరుగుతున్న అండర్ వరల్డ్ డాన్‌ల ప్రభావం

### శివసేన నేత సంజయ్ రౌత్



**ముంబయి, అక్టోబరు14:** ఎన్సీపి సీనియర్ నేత, సల్మాన్‌ఖాన్ స్నేహితుడు బాబా సిద్ధిఖీ హత్య నేపథ్యంలో శివసేన నేత సంజయ్ రౌత్ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుత మహాయుతి ప్రభుత్వ పాలనలో రాష్ట్రంలో గ్యాంగ్‌వార్‌లు, అండర్ వరల్డ్ డాన్‌ల ప్రభావం పెరుగుతోందని దుయ్యబట్టారు. ఈకుట్రలు గుజరాత్‌లో జరుగుతున్నాయని అన్నారు. ఇటీవల గుజరాత్‌లో రూ,5,000కోట్ల విలువైన డ్రగ్స్ లభ్యమైన విషయం గురించి ప్రస్తావిస్తూ అంత పెద్ద మొత్తంలో డ్రగ్స్ పట్టుబడ్డాయంటే ఇంకా దేశంలో ఏ స్థాయిలో డ్రగ్స్ పంపిణీ అయ్యుంటాయో అని అనుమానం వ్యక్తం చేశారు. మహారాష్ట్ర ప్రభుత్వానికి గుజరాత్‌కు చెందిన అండర్‌వరల్డ్ డాన్‌ల మద్దతు ఉందని సంజయ్‌రౌత్ ఆరోపించారు. నిజంగా వారితో ఎటువంటి సంబంధాలు లేకపోతే సిద్ధిఖీ హత్యకు కుట్ర పన్నిన వారికి శిక్ష విధించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండేకు సవాలు విసిరారు. బద్లాపూర్ లైంగిక వేధింపుల కేసులో చర్య తీసుకున్న తర్వాత షిండే తనను తాను సింహమని ప్రకటించుకున్నారు. అదే నిజమైతే, ఆయనకు ధైర్యముంటే సిద్ధిఖీ హత్యకు కుట్రపన్నిన వారిని వెంటనే ఎన్‌కౌంటర్ చేయాలి అని రౌత్ అన్నారు. ఎన్సీపి నేత బాబా సిద్ధిఖీ తన కుమారుడి కార్యాలయం ముందు టపాసులు కాలుస్తున్న సమయంలో హర్యానాకు చెందిన గుర్మయిల్ బల్జీత్‌సింగ్, యుపికి చెందిన ధర్మరాజ్‌రాజేష్ కశ్యప్ అనే యువకులు కాల్పులు జరిపారు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన ఆయన ఆసుపత్రిలో కన్నుమూశారు.

ఈ కేసులో అరెస్టయిన హర్యానాకు చెందిన కర్నైల్‌సింగ్, ఉత్తరప్రదేశ్‌కు చెందిన ధర్మరాజ్ కశ్యప్ అనే ఇద్దరు నిందితులు తాము లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్‌కు చెందినవారమని పేర్కొన్నారు. అనంతరం సిద్ధిఖీని హత్య చేసింది తామే అని బిష్ణోయ్ గ్యాంగ్ ప్రకటించింది. ఈ హత్య నేపథ్యంలో రాష్ట్రంలో పెరుగుతున్న ఉద్రిక్తతలపై సిఎం ఏక్‌నాథ్‌షిండే స్పందించారు. హత్యకు పాల్పడింది బిష్ణోయ్ గ్యాంగ్ అయినా, మరే ఇతర అండర్ వరల్డ్ సంస్థ అయినా తమ నుంచి తప్పించుకోలేరని హెచ్చరించారు.

## చంద్రయాన్-3తో ఐఎఎఫ్ వరల్డ్ స్పేస్ అవార్డు అందుకున్న సోమనాథ్

**శ్రీహరికోట (తడ), అక్టోబరు 14 ప్రభాతవార్త:** అంతరిక్ష పరిశోధనలో అత్యుత్తమ సేవలలో ఒకటైన ఐఎఎఫ్ వరల్డ్ స్పేస్ అవార్డును భారత అంతరిక్ష పరిశోధన సంస్థ అధ్యక్షుడు, డిఓఎస్ సెక్రటరి డాక్టర్ ఎస్.సోమనాథ్ సోమవారం అందుకున్నారు. ఈ ప్రిస్టేజియస్ అవార్డుకు ఆయన చంద్రయాన్-3 సాధించిన విజయంతో ఎంపికయ్యారు. ఈ సందర్భంగా అవార్డు తీసుకున్న సోమనాథ్ ఇక తన పూర్తి దృష్టి చంద్రయాన్-4పైనే ఉందని పేర్కొన్నారు. చంద్రయాన్-1 నుంచి మూడు ప్రాజెక్టులకు ఎంతోమంది ఇస్రో శాస్త్రవేత్తలతో పాటు ఇతర సంస్థల వారుకూడా కృషి చేశారని కొనియాడారు. ఈ సందర్భంగా ఛైర్మన్‌ను దేశంలోని వివిధ అంతరిక్ష పరిశోధన సంస్థల శాస్త్రవేత్తలు, సీనియర్ ఇస్రో అధికారులు శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ స్పేస్ సెంటర్ ఉద్యోగులు అభినందించారు.

## ఇజ్రాయెల్ స్థావరంపై హెజ్‌బొల్లా భీకర దాడులు

### ఐడిఎఫ్ చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ హెర్జిహాలేవి మృతి!



**జెరూసలేం, అక్టోబరు 14:** ఇజ్రాయెల్‌లోని బిన్యమిన ప్రాంతంలోని సైనిక స్థావరమే లక్ష్యంగా హెజ్‌బొల్లా మానవరహిత విమానాలు దాడిచేశాయి. ఈఘటనలో నలుగురు ఇజ్రాయెల్ సైనికులు మృతి చెందగా.. దాదాపు 67 మందికిపైగా గాయపడినట్లు తెలుస్తోంది. ఈ దాడిలో ఐడిఎఫ్ చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ హెర్జిహాలేవి మృత్యువాత పడినట్లు తొలుత ఇంటర్నెట్‌లో ప్రచారం మొదలైంది. అమెరికా కామెంటేటర్ జాక్సన్ హింక్లె కూడా దీనిని ప్రస్తావించడంతో ఈ ప్రచారం తీవ్రమైంది. వెరిఫైడ్ ఎక్స్ ఖాతాల్లో ఈ విషయాన్ని ప్రచారం చేశారు. కొద్దిసేపటి తర్వాత ఈ ప్రచారం తప్పంటూ జెరూసలేం పోస్టు ఓ కథనం ప్రచురించింది. దాడి జరిగిన ప్రదేశం ఐడిఎఫ్ గోలాన్ బ్రిగేడ్‌కు చెందిన శిక్షణ శిబిరంలోని మెస్‌గా తెలుస్తోంది. డ్రోన్ల దండు ఏకకాలంలో విరుచుపడటంతో ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలు నిర్వీర్యమైపోయినట్లు సమాచారం. దీనిపై ఐడిఎఫ్ ప్రతినిధి హగారీ స్పందిస్తూ.. తమకు ఈ యుద్ధంపై పూర్తిగా పట్టు ఉందని ప్రకటించారు. దాడి చేసిన మానవరహిత విమానం తమ ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థను ఎలా తప్పించుకుందో దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు. ఇజ్రాయెల్‌పై జరిగిన అతిపెద్ద దాడుల్లో ఇది కూడా ఒకటి. హెజ్‌బొల్లా అమ్ములపొదిలోని మిర్సాద్-1 రకం డ్రోన్లుగా వెల్లడించారు.

ఈ డ్రోన్ 120 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలపై గంటకు 370 కిలోమీటర్ల వేగంతో దాడి చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. దీనిలో దాదాపు 40 కిలోల పేలుడు పదార్థాలను అమర్చవచ్చని తెలిపారు. ఇది దాదాపు 3,000 మీటర్ల ఎత్తు వరకు ఎగరగలదు. ఇది ఇరాన్‌కు చెందిన సూసైడ్ డ్రోన్ మొహాజిర్-2 శ్రేణికి చెందినది. హెజ్‌బొల్లా ప్రధాన డ్రోన్ కూడా ఇదే. దీనిని 2002 నుంచి హెజ్‌బొల్లా వినియోగిస్తోంది. హెజ్‌బొల్లా భారీ సంఖ్యలో రాకెట్లతో కలిపి ఈ డ్రోన్లను ప్రయోగించడంతో ఇజ్రాయెల్ అడ్డుకోలేకపోయిందని నిపుణులు చెబుతున్నారు. తమ ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలను ఇది తప్పించుకోవడం ఇదే తొలిసారి అని టెల్అవీవ్ సైనిక నిపుణులు వెల్లడించారు.

## భారత్, కెనడా మధ్య మళ్లీ రగిలిన చిచ్చు

### దౌత్య సిబ్బందిని వెనక్కి పిలిచిన కేంద్రం

**హైదరాబాద్, అక్టోబరు 14, ప్రభాతవార్త:** భారత్, కెనడాల మధ్య విభేదాలు మరోసారి భగ్గుమన్నాయి. కెనడాలో గత ఏడాది జరిగిన ఖలిస్తాన్ ఉగ్రవాది నిజ్జర్ హత్య కేసుకు సంబంధించిన అనుమానితుల జాబితాలో భారత దౌత్యవేత్తతో పాటు ఇతర దౌత్యవేత్తల పేర్లను కెనడా చేర్చడంపై న్యూఢిల్లీ తీవ్ర నిరసన వ్యక్తం చేసింది. దీనికి నిరసరగా కెనడాలో భారత రాయబారి సంజయ్ కుమార్ వర్మతో పాటు ఇతర దౌత్య సిబ్బందిని వెంటనే వెనక్కు రావాలని కేంద్రం సోమవారం రాత్రి ఆదేశించింది. కెనడా సర్కారు వైఖరిని తీవ్రంగా ఖండించడంతో పాటు ఆ దేశంలో వున్న తమ రాయబారులను వెనక్కు పిలిపిస్తున్న లేఖను ఢిల్లీలోని కెనడా రాయబార కార్యాల యానికి అందించింది.

కెనడాలో ఏడాది క్రితం జరిగిన ఖలిస్తానీ ఉగ్రవాది నిజ్జర్ హత్య ఉదంతాన్ని అక్కడి ట్రూడో సర్కారు తనకు అనుకూలంగా సొమ్ము చేసుకునేందుకు చేస్తున్న ప్రయత్నాలు మరింత పెంచింది. ఈ హత్య కేసులో భారత అనుకూల శక్తుల ప్రమేయం వుందని మొదటి నుంచి ఆరోపించిన కెనడా తాజాగా మరో అడుగు ముందుకు వేసి ఇందులో భారత హైకమిషనర్ సంజయ్ కుమార్ వర్మ సహా పలువురు దౌత్యవేత్తలను దర్యాప్తులో భాగంగా పర్సన్ ఇంట్రెస్ట్‌లుగా పేర్కొంది. ఈ మేరకు కెనడా సర్కారు ఆ దేశంలోని భారత విదేశాంగ శాఖ కార్యాలయానికి సమాచారం పంపింది. భారత కాలమానం ప్రకారం సోమవారం సాయంత్రం ఈ ఘటన వెలుగు చూడగా దీనిపై న్యూఢిల్లీలోని భారత విదేశాంగ శాఖ తీవ్రంగా స్పందించింది. ఇది పూర్తి అసంబద్ధమైనదని పేర్కొంది. ఓటు బ్యాంకు రాజకీయాలతో నడిచే జస్టిన్ ట్రూడో సర్కారు అజెండాకు ఇది అనుకూలంగా వుందని మండి పడింది. కెనడా చర్యతో ఖలిస్తానీ ఉగ్రవాది నిజ్జర్ హత్య కేసులో భారత హైకమిషనర్ సంజయ్ కుమార్ వర్మ సహా ఇతక దౌత్యవేత్తల పేరును అనుమానితుల జాబితాలో చేర్చినట్లయ్యిందని, ఇది ఎంత మాత్రం సరైంది కాదని కేంద్రం మండి పడింది. నిజ్జర్ హత్య తరువాత 2023లో ట్రూడో సర్కారు ఈ ఆరోపణలు చేయగా దీనిని భారత్ వెంటనే ఖండించింది. దీనికి సంబంధించిన ఆధా రాలు ఇవ్వాలని భారత్ కోరగా ట్రూడో సర్కారు వీటిని ఇవ్వడంలో విఫలమయ్యింది. తాజాగా కెనడా మరోసారి ఇదేఅంశంపై వివాదాస్పద వ్యాఖ్యలు చేయడంతో పాటు భారత దౌత్య ప్రధానఅధికారి, ఇతర సిబ్బందిని అనుమానితుగా పేర్కొనడంతో భారత్ కెనడా సంబంధాలు మరోసారి ముదిరాయని చెప్పాలి. కెనడా తాజాగాతీసుకున్న నిర్ణయంతో ఆదేశంలో వున్న భారత రాయబార అధికారి సంజయ్ కుమార్‌వర్మ సహా ఇతర సిబ్బందిని వెంటనే కెనడా వదిలి వెనక్కు రావాలని ఆదేశించింది. కేంద్రంఆదేశాలతో వారంతా హుటా హుటిన ఢిల్లీకి బయలుదేరారని సమాచారం.

## ముంబయిలో ప్రవేశించే లైట్‌మోటార్ వాహనాలకు ఇకపై 'నో' టోల్‌ఫీజ్..



**ముంబయి, అక్టోబర్ 14:** మహారాష్ట్రలో అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఆ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ముంబయి నగరంలోకి ప్రవేశించే టోల్‌ప్లాజాలవద్ద లైట్ మోటార్ వాహనాలకు ఇకపై టోల్‌ఫీజు వసూలుచేయబోమని ప్రకటించింది. కార్లు, ఎస్‌యువిలకు మాత్రమే ఈ నిర్ణయం వర్తిస్తుంది. సోమవారం అర్ధరాత్రి నుంచి ఇది అమల్లోకి రానుంది. మహారాష్ట్రలో త్వరలో అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానున్న నేపథ్యంలో ఈ ప్రకటన ప్రాధాన్యం సంతరించుకుంది. సోమవారం ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలో జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. థానే నుంచి శాసనసభకు ప్రాతినిథ్యం వహిస్తున్న షిండే గతంలో చాలాసార్లు టోల్ వసూళ్లకు వ్యతిరేకంగా ఆందోళనలు చేపట్టారు. ఇప్పుడు వాటిని ఎత్తివేస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఏక్‌నాథ్‌షిండే ప్రభుత్వానికి ఇదే చివరి మంత్రివర్గ సమావేశం. ఇక మహారాష్ట్రస్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీ పేరు మార్చుతూ ఈ మంత్రివర్గ భేటీలో నిర్ణయం తీసుకున్నారు. ఇటీవల కన్నుమూసిన రతన్‌టాటా గౌరవార్థం ఈ యూనివర్సిటీకి ఆయన పేరును పెట్టారు. 'రతన్ టాటా స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీ'గా దీనిని మార్చారు. తాజా నిర్ణయంతో వాహదారులకు అయిదు టోల్‌ప్లాజాల వద్ద టోల్ రుసుముల నుంచి విముక్తి లభించనుంది. దహిసర్, ములుంద్, వాషి, ఐరోలి, తిన్హంత్ నాకాల్లో కార్లు, ఎస్‌యువిలు ఎలాంటిరుసుములు చెల్లించాల్సిన అవసరం ఉండదు. ఇక్కడ ప్రస్తుతం టోల్‌ఫీజుగా రూ. 45 వసూలు చేస్తున్నారు. ముంబయి నగరంలోకి చిన్న వాహనాలతో ప్రవేశించే రోజువారీ ప్రయాణికులకు ఇది ఊరట కలిగించే నిర్ణయమని పలువురు పేర్కొంటున్నారు. మరోవైపు ఏక్‌నాథ్ షిండే ప్రభుత్వం టోల్ రుసుములు తొలగిస్తూ తీసుకున్న నిర్ణయంపై విపక్షాలు మండిపడ్డాయి. ఎన్నిలకు ముందు ఇది పొలిటికల్ స్టంట్ అంటూ విమర్శించాయి.

మహారాష్ట్రలో ఎన్సీపినేత బాబా సిద్ధిఖీ హత్య ఘటన నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని శివసేన నేత ప్రియాంక చతుర్వేది ఆరోపించారు. మహారాష్ట్ర, ఝార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల తేదీలను కేంద్ర ఎన్నికల సంఘంఈ వారం ప్రకటించే అవకాశం ఉందని అధికారిక వర్గాలు చెబుతున్నాయి.

నవంబర్ రెండులేదా మూడో వారంలో ఎన్నికలు నిర్వహించేందుకు ఇసి సిద్ధమైనట్లు తెలుస్తోంది. వీటితోపాటు వివిధ రాష్ట్రాల్లోని 45 అసెంబ్లీ, రెండు పార్లమెంట్ నియోజవర్గాల్లో ఉప ఎన్నికలు సైతం జరపనున్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఇందులో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ రాజీనామా చేసిన కేరళలోని వయనాడ్ నియోజకవర్గం కూడా ఉంది.

## హిట్ లిస్ట్‌లో సిద్ధిఖీ కుమారుడు!



**ముంబయి, అక్టోబరు 14:** ఎన్సీపి కీలక నేత, బాలీవుడ్ మిత్రుడు, మాజీ మంత్రి బాబా సిద్ధిఖీ హత్యతో ముంబయి నగరం ఉలిక్కిపడింది. ఆ కేసును విచారిస్తోన్న పోలీసులకు మరో కీలక విషయం తెలిసినట్లుసమాచారం. ఆయన కుమారుడు, ఎమ్మెల్యే జిషన్ సిద్ధిఖీ కూడా బిష్ణోయ్ గ్యాంగ్ హిట్‌లిస్ట్‌లో ఉన్నట్లు తెలుస్తోంది. తండ్రీ కుమారులను చంపేందుకు కాంట్రాక్టు ఇచ్చినట్లు షూటర్లు విచారణలో పేర్కొన్నట్లు పోలీసు వర్గాలు వెల్లడించాయి. హత్య జరిగిన ప్రాంతంలోనే సిద్ధిఖీ, ఆయన కుమారుడు ఉంటారని తమకు ఆదేశాలు ఇచ్చిన వ్యక్తులు చెప్పారని షూటర్స్ వెల్లడించారు. ఇద్దరిపైనా దాడి చేసే వీలులేకపోతే ఎవరు దొరికితే వారిని హత్య చేయా లని చెప్పినట్లు దర్యాప్తులో వెల్లడించారు. జీషన్ సిద్ధిఖీ కాంగ్రెస్ టికెట్‌పై వంద్రే ఈస్ట్ నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. లెజిస్లేటివ్ కౌన్సిల్ ఎన్నికలో క్రాస్ ఓటింగ్‌కు పాల్పడ్డాడన్న ఆరోపణలతో పార్టీ ఆయన్ను బహిష్కరించింది. ముగ్గురు దుండగులు ఆరు రౌండ్లు కాల్పులు జరపడంతో బాబా సిద్ధిఖీ ప్రాణాలు కోల్పోయారు. దుండగులు ఆయనపై కాల్పులు జరుపుతున్న సమయంలో నవరాత్రి ఊరేగింపులో బాణసంచా కాలుస్తుండటంతో కాల్పుల శబ్దం బయటకు వినిపించలేదు. ఇది ఒక కిరాయి హత్యని, వ్యాపారలావాదేవీల్లోగానీ, మురికివాడ అభివృద్ధి ప్రాజెక్టులో విభేదాల వల్ల గానీ జరిగి ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. సిద్ధిఖీని తామే చంపామని లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ ప్రకటించింది. వచ్చే నెలలో ఎన్నికలు జరిగే అవకాశమున్న మహారాష్ట్రలో చోటుచేసుకున్న ఈ హత్య కలకలం రేపుతోంది.

## పాకిస్థాన్ ప్రధాని విందుకు భారత్ విదేశాంగ మంత్రి!

**న్యూఢిల్లీ, అక్టోబరు 14:** భారత విదేశాంగ మంత్రి ఎస్‌జైశంకర్ పాకిస్థాన్ పర్యటనకు సిద్ధమయ్యారు. రెండురోజుల పాటు జరగనున్న షాంఘై సహకార సంఘం వార్షిక సమావేశంలో ఆయన పాల్గొననున్నారు. ఈ క్రమంలో పాక్ ప్రధాని ఇచ్చే డిన్నర్‌లో జైశంకర్ పాల్గొనే అవకాశాలున్నట్లు తెలిసింది. ఇరుదేశాల మధ్య సంబంధాలు తీవ్రంగా దెబ్బతిన్న తరుణంలో విదేశాంగ మంత్రి పాక్ పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది. ఎస్‌సిఓ సదస్సులో పాల్గొనేందుకు విదేశాంగ మంత్రి జైశంకర్ మంగళవారం ఇస్లామాబాద్‌కు వెళ్లనున్నారు. అనంతరం సభ్యదేశాల ప్రతినిధులకు పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ఇచ్చే విందులో జైశంకర్ పాల్గొనే అవకాశాలున్నట్లు విశ్వసీన వర్గాలు వెల్లడించాయి. మొత్తంగా ఆయన పాకిస్థాన్‌లో



24 గంటల కంటే తక్కువ సమయమే ఉండనున్నట్లు సమాచారం. మరోవైపు ఈ సమావేశానికి చైనా, రష్యా ప్రధానులు కూడా హాజరుకానున్నారు. ఇందుకోసం చైనా ప్రధాని ఇప్పటికే ఇస్లామాబాద్ చేరుకున్నారు. సభ్య దేశాల నుంచి ముఖ్యులు రానున్న నేపథ్యంలో ఇస్లామాబాద్ మొత్తం భద్రతావలయంలో ఉంది. ఈ యేడాది ఎస్‌సిఓ సదస్సుకు పాకిస్థాన్ ఆతిథ్యమిస్తోంది.

ఇందులో భాగంగా భారత్‌కు ఆహ్వానం అందించింది. ఈ విషయాన్ని భారత ప్రభుత్వం రెండు నెలల కిందటే ధృవీకరించింది. అయినప్పటికీ పాకిస్థాన్‌తో ఎటువంటి ద్వైపాక్షిక చర్చలు ఉండవని స్పష్టం చేసింది. అటు పాకిస్థాన్ కూడా ద్వైపాక్షిక చర్చలపై ఇలాగే స్పందించింది. తొమ్మిదేళ్ల తర్వాత భారత విదేశాంగ మంత్రి పాకిస్తాన్‌లో పర్యటించడం ఇదే తొలిసారి. 2015 డిసెంబర్‌లో నాటి విదేశాంగ మంత్రి సుష్మాస్వరాజ్ అఫ్గాన్‌పై ఏర్పాటు చేసిన ఓ సదస్సులు భాగంగా పాక్‌కు వెళ్లారు.

## మహారాష్ట్ర మాజీ సిఎం ఉద్ధవ్‌థాకరేకు అస్వస్థత

**ముంబై, అక్టోబరు 14:** మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, శివసేన (యుబిటి) చీఫ్ ఉద్ధవ్ థాకరే సోమవారం అస్వస్థతకు గురయ్యారు. దీంతో ఆయనను ముంబైలోని రిలయెన్స్ ఆస్పత్రిలో చేర్చారు. ఆయనకు యాంజియోప్లాస్టీ నిర్వహించే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం వైద్యులు ఆరోగ్య పరీక్షలు చేస్తున్నారు. గతంలోనూ గుండె సంబంధిత సమస్యలు తలెత్తడంతో 2012లో ఆయనకు యాంజియోప్లాస్టీ నిర్వహించారు.

అయితే ఆ తర్వాత నుంచి ఆయన ఆరోగ్య పరిస్థితిపై ఎలాంటి సమాచారం లేదు. కాగా, ఉద్ధవ్ థాకరే రొటీన్ ఆరోగ్య పరీక్షల కోసం సోమవారం ఉదయం ఆస్పత్రిలో చేరాని, సాయంత్రానికల్లా ఆయన డిశ్చార్జి అయ్యే అవకాశాలున్నాయని పార్టీ వర్గాలు తెలిపాయి. అయితే, థాకరే మరోరోజు ఆస్పత్రిలో ఉండవచ్చని, మంగళ వారం ఉదయం లేదా సాయంత్రం డిశ్చార్జి కావచ్చని ఆస్పత్రి వర్గాలు చెప్పాయి.

**పూర్తి ఆరోగ్యంతో ఉన్నారు: ఆదిత్య థాకరే**

కాగా, ముందస్తుగా అనుకున్నట్లుగానే ఆరోగ్య పరీక్షల కోసం ఉద్ధవ్ థాకరే ఆస్పత్రిలో సోమవారం ఉదయం చేరానని, అందరి ఆశీస్సులతో అంతా సవ్యంగానే ఉందని, ప్రజాసేవ చేసేందుకు పూర్తి సన్నద్ధతతో ఆయన



ఉన్నారని థాకరే కుమారుడు, శివసేన (యుబిటి) నేత ఆదిత్య థాకరే ఒక ట్వీట్‌లో తెలిపారు.

## పూరీ జగన్నాథ్ ఆలయంలో భక్తులకు ఉచితంగా ప్రసాదం



**భువనేశ్వర్, అక్టోబరు 14:** పవిత్ర ఒడియా కార్తీక మాసం తరువాత ఈ కార్యక్రమం అమలులోకి వచ్చే అవకాశం ఉందని ఒడిశా న్యాయమంత్రి పృథ్వీరాజ్ హారిచందన్ తెలిపారు. దీంతో ప్రభుత్వంపై ఏటా రూ.14 నుంచి 15 కోట్ల అదనపు భారం పడనుందని చెప్పారు. ఆర్థికంగా ఉన్న కొంతమందిభక్తులను ఈ పథకంలో చేర్చేందుకు కృషి చేస్తున్నామన్నారు. పూరీ జగన్నాథ ఆలయంలోని మహాప్రసాదాన్ని భక్తులకు ఉచితంగా పంపిణీ చేయాలని ఒడిశా ప్రభుత్వం యోచిస్తోంది. ఈ మేరకు ఆ రాష్ట్ర మంత్రి ఒకరు వెల్లడించారు. పవిత్ర ఒడియా కార్తీక మాసం తరువాత ఈ కార్యక్రమం అమలులోకి వచ్చే అవకాశం ఉందని ఒడిశా న్యాయమంత్రి పృధ్వీరాజ్ హారిచందన్ తెలిపారు. జగన్నాథుని ఆలయంలో దర్శనం అనంతరం భక్తులు ఇంటికి తిరిగి వెళ్లేప్పుడు వారి కుటుంబసభ్యులు, ఇరుగుపొరుగు వారు మహాప్రసాదం కోసం ఆసక్తిగా ఎదురుచూస్తారనే వాస్తవాన్ని దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రారంభించాలని నిర్ణయించినట్లుగా వివరించారు. ప్రభుత్వంపై భారాన్ని తగ్గించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వానికి సహాయం చేయడానికి ముందుకు రావాలని ప్రజలను కోరారు. ఇది మీకు మీ కుటుంబ సభ్యులకు ఆ జగన్నాథుడు ఆశ్వీదానుగ్రహం కలిగిస్తుందని సూచించారు.

15-10Pg6exHMNWJQE.qxd:15-10Pg6exHMNWJQE.qxd 1/1/02 7:14 AM Page 1





సోమవారం క్వాలిటీ వాక్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

## విజయవాడలో ఘనంగా ప్రమాణాల దినోత్సవం

**విజయవాడ, అక్టోబరు 14, ప్రభాతవార్త :** వినియోగదారులకు అత్యుత్తమ నాణ్యత ప్రమాణాలు గల వస్తువులను అందుబాటులోకి తీసుకురావడమే భారతీయ ప్రమాణాల బ్యూరో ఉద్దేశమని భారతీయ ప్రమాణాల విజయవాడ కార్యాలయం హెడ్ సీనియర్ డైరెక్టర్ అండ్ సైంటిస్ట్ ఎంఏజె వినోద్ తెలిపారు. ప్రపంచ ప్రమాణాల దినోత్సవం సందర్భంగా బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ విజయవాడ ఆధ్వర్యంలో సోమవారం విజయవాడలో హయత్ హోటల్లో నిర్వహించిన ప్రపంచ ప్రమాణాల దినోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రతి వస్తువు కొనుగోలులో బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ ప్రకారం నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా వున్నాయా లేదా అన్న విషయం వినియోగదారులు సరిచూసుకోవాలన్నారు. బిస్ కేర్ యాప్ ని విధిగా డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు. నాణ్యతా లోపాలు కనిపిస్తే ఆయా వస్తువులపై ఫిర్యాదుచేయాలని, ఫిర్యాదు చేసిన వినియోగదారులకు తగు నష్టపరిహారం పొందడమే కాక నాణ్యతలేని వస్తువులు విక్రయాలను నిరోధించవచ్చునన్నారు. వినియోగదారుల భద్రత కోసం నాణ్యమైన మెరుగైన జీవన ప్రమాణాలకోసం తాము నిరంతరం కృషి చేస్తున్నామనాౖరు. బిఐఎస్ రాష్ట్ర డిప్యూటి డైరెక్టర్ డి వివేక్ వర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ దేశంలో ప్రతి పౌరుడు తాను కొనుగోలు చేసిన వస్తు నాణ్యత తెలుసుకోడానికి బిఐఎస్ యొక్క కేర్ యాప్ ద్వారా తెలుసుకోవచ్చున్నారు. అక్టోబర్ 20న బందర్‌రోడ్డులోని ఇందిరాగాంధి మున్సిపల్ స్టేడియం వద్ద ప్రపంచ ప్రమాణాల దినోత్సవాన్ని పురస్కరించుకుని క్వాలిటి వాక్ అనే నినాదంతో ఉదయం 6 గంటలకు నిర్వహిస్తున్నట్లు ప్రజలందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ఉత్తమ నాణ్యత ప్రమాణాలు పాటించిన తయారీదారులు అనేక మందిని ఈ సందర్భంగా సన్మానించి బహుమతులందించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా శర్మ సిలిండర్ అండ్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ చైర్మన్ జివిఎస్ శర్మ, ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రికల్ లైసెన్సింగ్ బోర్డ్ , డైరెక్టరేట్ ఆఫ్ ఎలక్ట్రికల్ సేఫ్టి వై ప్రసాద్, ప్రొఫెసర్ అండ్ హెడ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్ ఆఫ్‌సివిల్ ఇంజనీరింగ్ పివిపి సిద్దార్ధ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి, విజయవాడ డా జగదీష్ వెంగళ, బిఐఎస్ డిప్యూటి డైరెక్టర్ విజయవాడ వివేక్ వర్ధన్‌రెడ్డి, ఇతర అధికారులు, సాయికౌశిక్, డి అఖిల్, ఎస్‌వి ఎస్ భవన్‌నారాయణ, ఎస్ పద్మలత, కృష్ణవీర్, పలువురు పారిశ్రామిక వేత్తలు, ఇతర వినియోగదారుల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## విద్యుత్తు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

### విద్యుత్తు పునరుద్ధరణకు అవసరమైన సామాగ్రిని సిద్ధంగా ఉంచుకోండి: విజయానంద్

**విజయవాడ, అక్టోబరు14,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఆ దృష్ట్యా విద్యుత్తు పునరుద్దరణకు అవసరమైన సామాగ్రిని సిద్దంగా ఉంచుకోవాలని ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ఆదేశించారు.భారీ వర్షాల తాకిగి అధికంగా ఉంటుందని వాతావరణ శాఖ హెచ్చరికలకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రకాశం, నెల్లూరు జిల్లాలతో పాటు ఉమ్మడి చిత్తూరు, కర్నూలు, కడప భారీ వర్షాలు కురుస్తాయన్నారు. కోస్తాంధ్ర, రాయలసీమలో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రకటించిన నేపధ్యంలో సోమవారం ఎపీజెన్కో ఎండీ కెవిఎన్ చక్రధర్‌బాబు, ఏపీ ట్రాన్స్కో జెఎండీ, చేకూరి డిస్కంలు,సీఎండీలు, రవి పట్టన్ శెట్టి. పృధ్వి,తేజ్., ఇమ్మడి కె.సంతోష రావు, ట్రాన్స్కో డైరెక్టర్ ఏకేవీ భాస్కర్



తదితరులత టెలికాన్ఫరెన్స్ ద్వారా విజయానంద్ సమీక్షించారు.లైన్మెన్ నుంచి చైర్మన్ వరకు ప్రతి ఒక్కరు 24గంటలు అందుబాటులో ఉండాలన్నారు. ఎవ్వరికి సెలవులు ఉండకూడదన్నారు. ఎక్కడిక్కడి విద్యుత్తు సరఫరాకు అంతరాయంగా చెట్లు పడిపోతే వాటిని తొలిగించాలన్నారు.ఏప ఇబ్బందులు ఇటీవల చవిచూసామో వాటిని ముందుగానే ఎదుర్కోవాలన్నారు.

## పొన్నవోలు సుధాకర్ రెడ్డికి హైకోర్టులో షాక్

**విజయవాడ,అక్టోబరు14,ప్రభాతవార్తప్రతినిధి:** సీనియర్ న్యాయవాది,ఆంధ్రప్రదేశ్ మాజీ అడిషినల్ అడ్వొకేట్ జనరల్(ఏఏజీ) పొన్నవోలు సుధాకర్ రెడ్డికి ఏపీ హైకోర్టులో చుక్కెదురైంది.

తనకు భద్రత కల్పించాలని కోరుతూ వేసిన పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది.సుదీర్ఘ వాదనల తరువాత తీర్పును ఇటీవల హైకోర్టు రిజర్వు చేసింది.ఇక ఇప్పుడు తీర్పును వెలువరించింది. పోన్నవోలుకు భద్రత కల్పించాల్సిన అవసరం లేదని తీర్పులో హైకోర్టు అభిప్రాయపడింది. అంతేకాకుండా పిటిషన్‌ను డిస్మిస్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

## డివైడర్‌ను ఢీకొట్టిన కారు: వ్యక్తి మృతి

**దగదర్తి, (నెల్లూరు) అక్టోబరు 14 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రం నుండి తిరుపతికి వెళ్తున్న కారు దగదర్తి మండలం సున్నపుబట్టి వద్ద కుక్క అడ్డురావడంతో అదుపుతప్పి రోడ్డు పక్కన వున్న డివైడర్‌ని సోమవారం ఢీకొట్టింది. ఈ కారులో ప్రయాణిస్తున్న కె.సారయ్య (70) అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు తెలంగాణా రాష్ట్రం లోని ఉప్పల గ్రామానికి చెందిన వ్యక్తి. ఈ కారు లో ఆయనతో పాటు ప్రయాణిస్తున్న కుమారుడు, కోడలు, చిన్నపిల్లలు స్వల్ప



గాయాలతో బయ టపడ్డారు. దగదర్తి ఎస్ఐ జంపన్‌కుమార్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# శ్రీకాళహస్తి డివిజన్లలో అధికారులు అప్రమత్తం

### పునరావస కేంద్రాలు ఏర్పాటు
### కాలనీ వాసుల తరలింపు
### ఆర్‌డిఓ భానుప్రకాష్ రెడ్డి ప్రత్యేక పర్యవేక్షణ

**శ్రీకాళహస్తి,అక్టోబరు 14 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లాలోని శ్రీకాళహస్తి డివిజన్లో తుఫాను, రుతు పవనాల ద్వారా అత్యధిక వర్షపాతం నమోదౌతుందన్న వాతావరణ కేంద్ర హెచ్చరికలతో వివిధ శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళుతున్నామని ఆర్‌డిఓ భాను ప్రకాష్‌రెడ్డి వివరించారు. సోమవారం ఉదయం నుంచి ఆయన పలు గ్రామాల్లోనూ, పట్టణంలో పర్యవేక్షించారు. సోమవారం వేకువ జాము 4గంటల నుంచి శ్రీకాళహస్తి పరిసరాల్లో వర్షం కురుస్తుంది.రోడ్లు కాలనీలు జలమయమయ్యాయి. ఆర్‌డిఓ భానుప్రకాష్‌రెడ్డి ఇటు మున్సిపల్ కమిషనర్ బి.యస్.గిరి,తహాశీల్దార్ లక్ష్మీనారాయణ, శ్రీకాళహస్తి ఎంపిడిఓ రఫీఖాన్, వ్యవసాయాధికారి రమేష్‌రెడ్డి,పోలీసు అధికారులతో సమన్వయం


సోమవారం వేడాం గ్రామంలో పరిశీలిస్తున్న ఆర్‌డిఓ భానుప్రకాష్‌రెడ్డి

చేసుకకుంటూ పర్యవేక్షించారు. ముఖ్యంగా గ్రామాల్లో పర్యటించి పరిశీలిస్తున్నారు. ఉదయం 8గంటల వరకు రెవెన్యూ కార్యాలయం వద్ద నమోదైన వర్షపాత వివరాలను పరిశీలిస్తే 36 మి.మీల వర్షపాతం నమోదైంది.

**15 పునరావస కేంద్రాలు ఏర్పాటు:** శ్రీకాళహస్తి రెవెన్యూ డివిజన్‌లో ప్రభుత్వ ఆదేశాల మేరకు ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నట్లు ఆర్‌డిఓ భాను ప్రకాష్‌రెడ్డి తెలిపారు. శ్రీకాళహస్తి రూరల్, పట్టణం, తొట్టంబేడు మండలాల్లో 15 పునరావస కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వివరించారు.ఒక వేళ వర్షాలు అధికమైతే పునరావస కేంద్రాల్లో భోజన వసతి కల్పిస్తున్నట్లు వివరించారు. ఎక్కడా సిబ్బంది నిర్లక్ష్యం చేయకుండా అప్రమత్తంగా ఉండాలని సచివాలయ సిబ్బందికి సూచించామన్నారు. అలాగే శ్రీకాళహస్తి మున్సిపాలిటిలో చెంచులక్ష్మీకాలనీ, కుమారస్వామి తిప్ప, సన్నిధివీది,వీరముష్టిపాళెం ప్రాంతాల్లో ఏర్పాటు చేసామన్నారు.ఎక్కడైనా ఇబ్బంది అయితే టోల్ ఫ్రి నెంబర్ ఏర్పాటు చేసామన్నారు.శ్రీకాళహస్తి మండలం వేడాం,రామాపురం,అబ్బాబట్ల పల్లిలో దళిత, గిరిజనులు అధిక సంఖ్యంలో ఉన్నారని వేడాం లో పర్యటించి పరిస్థితి పరిశీలించారు. ఇక్కడ వేడాం పాఠశాలలో పునరావస కేంద్రం ఏర్పాటు చేసామన్నారు.శ్రీకాళహస్తిడివిజన్లో 10 కంట్రోల్ రూంలు ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఎటువంటి సమస్యలున్నా కంట్రోల్ రూంకు తెలియజేయాలన్నారు. అధికారులు సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటారని వివరించారు. కాగా శ్రీకాళహస్తి మండలంలో వేడాం,భైరవకోన, తొట్టంబేడు మండలంలోని చిట్టత్తూరు, కొత్త కండ్రిగ, ఈదులగుంట, కంచనపల్లిలో పునరావస కేంద్రాలను ఏర్పాటు చేసామన్నారు.

**కమిషనర్ పరిశీలన**

శ్రీకాళహస్తి పట్టణంలో సోమవారం ఉదయం 4 గంటల నుంచి వర్షం కురుస్తుంది. ఉదయం నుంచి మున్సిపల్ కమి షనర్ బి.యస్ గిరి పట్టణంలోని నాలుగుమాడావీధుల్లోనూ, లోతట్టు ప్రాంతాలలో పర్యటిస్తూ శానిటేషన్‌ను పర్యవేక్షించారు. అలాగే రోడ్ల మీద నీళ్ళు నిలవకుండా సిబ్బందికి సూచించారు. కాగా ఇటీవల సిల్టు తీసిన ఓటేరు కాల్వను పరిశీలించారు. మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక సిబ్బందిని నియమించారు.

## పైడిమాంబకు మొక్కు చెల్లించుకున్న హోంమంత్రి అనిత

### సిరిమానోత్సవ భద్రతా ఏర్పాట్లపై సమీక్ష

**విజయనగరం, అక్టోబరు 14 ప్రభాతవార్త ప్రతినిధి :** విజయనగరం ఇలవేల్పు శ్రీపైడితల్లి అమ్మవారిని రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత సోమవారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. అమ్మవారికి ఘటాన్ని సమర్పించి మొక్కు చెల్లించుకున్నారు. ఆమెకు ఆలయ పూజారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆశీర్వచనం అనంతరం అమ్మవారి చిత్రపటాన్ని ప్రసాదాన్ని అందజేశారు. అనంతరం హోం మంత్రి అనిత పైడితల్లి అమ్మవారి ఆలయం ఎదురుగా ఉన్న కంట్రోల్ రూమ్‌ను సందర్శించారు. సిరిమానోత్సవం సందర్బంగా చేసిన పద్దతి ఏర్పాట్లును సమీక్షించారు.సిసి కెమేరాలను పరిశీలించారు. భక్తులు ఎటువంటి ఇబ్బంది పడకుండా అన్ని రకాల ముందు జాగ్రత్త చర్యలునుతీసుకోవాలని పోలీస్ అధికారులను మంత్రి ఆదేశించారు.ఈ సందర్బంగా ఆమె మీడియాతో మాట్లాడారు. పైడితల్లి అమ్మవారు ఉత్తరాంధ్ర ఇలవేల్పుగా పేర్కొన్నారు ఉత్తరాంధ్ర ప్రజలకు పైడితల్లి



అమ్మవారి జాతర శుభాకాంక్షలు తెలిపారు. పండుగలో ప్రజలకుఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. అధికారులంతా సమన్వయంతో పనిచేస్తున్నారని అన్నారు. గత సంవత్సరం కన్నా ఈ ఏడాది భక్తులు సంఖ్య పెరిగే అవకాశం ఉందని అన్నారు. సిరిమానోత్సవాన్ని మద్యాహ్నం 3 గంటలకే ప్రారంభించేందుకు చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు.ప్రతి సంవత్సరం పైడితల్లి అమ్మవారిని దర్శించుకోవడం తనకు అలవాటుగా మారిందని చెప్పారు.గత సంవత్సంర అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చినపుడు తనను ఇబ్బంది పెట్టారని అన్నారు. ఇప్పుడు ప్రోటోకాల్‌తో అమ్మవారికి దర్శించుకునే అవకాశాన్ని అమ్మవారు కల్పించారని అన్నారు. ఎన్‌డిఏ ప్రభుత్వంలో ప్రజలంతా సంతోషంగా ఉండాలని పైడిమాంబను కోరుకున్నానని మంత్రి తెలిపారు. హోం మంత్రితో పాటు ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎంఎల్ఏ పూసపాటి అధితి విజయలక్ష్మి గజ పతిరాజు, టిడిపి జిల్లా అధ్యక్షుడు కిమిడి నాగా ర్జున దేవాదాయ శాఖ అదనపు కమీషనర్ రామచంద్ర మోహన్,సిఎఫ్ఓ త్రినాదరావు తదితరులు ఉన్నారు.

## తల్లి కుమార్తె అదృశ్యం

### ఆచూకీ కోసం గాలిస్తున్న బంధువులు

**వెంకటగిరి, అక్టోబరు 14, ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా వెంకటగిరి మండలంలోని తిమ్మాయిగుంట గ్రామంలో తల్లి కూతురు అదృశ్య సంఘటనతో


గుణశ్రీ


స్వప్న (ఫైల్)

కుటుంబ సభ్యులు దు:ఖిస్తున్నారు. ఇంటిలో కుటుంబ సభ్యులతో కలిసి నిద్రిస్తున్న తల్లి కూతుర్లు ఒక్కసారిగా అర్ధరాత్రి దాటిన తర్వాత కనిపించకపోవడంతో ఆవేదనతో కలత చెందుతున్నారు. ఏడు నెలలుగా తమ భార్య స్వప్న, కూతురు గుణశ్రీ కనిపించకపోవడంతో ఆచూకి కోసం తిమ్మాయిగుంట హరిజనవాడకు చెందిన బాపన అంకయ్య వారి కుటుంబ సభ్యులు ఆందోళన చెందారు. ఏప్రిల్ 7వ తేది పొదుపు డబ్బుల విషయమై భార్యభర్తల మధ్య జరిగిన గొడవలో స్వప్న తమ భర్త అంకయ్యపై పోలీసులకు ఫిర్యాదు చేసిందని స్వప్న తల్లిదండ్రులతోపాటు భర్త అంకయ్య తెలిపారు. అదే రోజు విచారించిన పోలీసులు భార్య భర్తలకు కౌన్సిలింగ్ ఇచ్చి సర్ది చెప్పారని వారు తెలియ జేశారు. అయినా ముభావంగా ఉన్న స్వప్న ఏప్రిల్ 8వ తేదీ తెల్లవారు జామున ఉగాది రోజున తన 8సంవత్సరాల వయస్సు గల కూతురు గుణశ్రీతో కలిసి ఇంటి నుంచి వెళ్లిపోయిన దాన్ని తెలిపారు. వారి ఆచూకీ నేటికి తెలియలేదని వారు ఆవేదన చెందుతున్నారు. ఏప్రిల్ 15 - 2024న వెంకటగిరి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వారు మిస్సింగ్ కేసు నమోదు చేశారని పేర్కొన్నారు. 7 నెలలుగా పోలీస్ ఫిర్యాదులో ఎలాంటి పురోగతి లేదని వారు ఆవేదన చెందుతున్నారు. ఇక నైనా ఉన్నతాధికారులు స్పందించి అదృశ్యమైన వారి ఆచూకీ తెలియ జేయాలని వారు ప్రాధేయపడుతున్నారు.

## ప్రాధాన్యతా క్రమంలో ప్రాజెక్టులకు మరమ్మతులు: సిఎం చంద్రబాబు

**విజయవాడ,అక్టోబరు 14,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆకస్మికంగా వచ్చే వరదల కారణంగా వైల్వే లైన్‌లు,సమీపంలోని ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, వాగులు,చెరువలపై దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. ఆంధ్రప్రదేశ్‌లో భారీ వర్ష సూచన నేపథ్యంలో నీటిపారుదల శాఖపై మంత్రి రామానాయుడితో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులతో సమీక్ష నిర్వహించారు. తుంగభద్ర,శ్రీశైలం, సోమశిల ప్రాజెక్టులపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. నెల్లూరు, ప్రకాశం, సత్యసాయి, అనంతపురం,చిత్తూరు సహా వివిధ జిల్లాల్లో వాగులు,కాలువల క్యాచ్‌మెంట్ ఏరియాల్లో వరద నీటిని అంచనరా వేసి అందుకనుగ/ణంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. వరద నీటి నిర్వహణ వ్యవస్థను పటిష్టం చేయాలన్నారు. సమీక్ష అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి రామానాయుడు మాట్లాడుతూ భారీ వర్షాల నేపథ్యంలో తీసుకోవల్సిన ముందస్తు


సోమవారం మంత్రి నిమ్మల రామానాయుడు, ఇరిగేషన్ అధికారులతో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు

జాగ్రత్తలపై జిల్లా కలెక్టర్లను అప్రమత్తం చేశామని, ఇంకా కొన్ని జిల్లాల్లో రిజర్వాయర్లు నింపాల్సి ఉందన్నారు. గత ఐదేళ్ళలో చాలా ప్రాజెక్టులను సరిగా నిర్వహించలేకపోయారన్నారు. కనీసం రూ.30 లక్షల నుండి రూ.40 లక్షలు కూడ జగన్ ప్రభుత్వం కేటాయించలేక పోయిందన్నారు. నవంబర్ నెల నుండి ప్రాధాన్యతా క్రమంలో ప్రాజెక్టుల మరమ్మత్తులు ఇతర పనులు చేపడతామని,పోలవరం పనులపై వర్క్ క్యాలెండర్ రూపొందిస్తున్నామన్నారు. డయాఫ్రం వాల్ పనులు కూడ నవంబర్ నెల నుంచే ప్రారంభమవుతాయని, ఎర్త్ కం రాక్‌ఫిల్ డ్యాం కూడ వీలైనంత త్వరగా పూర్తి చేయాలనే ఆలోచనలో ఉన్నామని మంత్రి స్పష్టం చేశారు.

## కొరియోగ్రాఫర్ జానీకి బెయిల్ నిరాకరణ

**హైదరాబాద్ (నాంపల్లి), అక్టోబరు 14, ప్రభాతవార్త :** లైంగిక వేధింపుల కేసులో నిందితుడు, కొరియోగ్రాఫర్, జనసేన నాయకుడు జానీ బెయిల్ పిటిషన్‌ను కోర్టు కొట్టివేయడంతో మరో బిగ్‌షాక్ తగిలింది. సదరు కేసులో జానీకి బెయిల్ ఇచ్చేందుకు రంగారెడ్డి జిల్లా పాక్సో కోర్టు నిరాకరించి తనకు బెయిల్ ఇవ్వాలంటూ దాఖలు చేసిన పిటిషన్‌ను తోసిపుచ్చింది. కాగా అసిస్టెంట్ మహిళా కొరియోగ్రాఫర్‌పై లైంగిక వేధింపుల కేసులో జానీ అరెస్టయి ప్రస్తుతం జ్యుడీషియల్ రిమాండ్‌లో భాగంగా జైలులో ఉన్న జానీకి ఇటీవల రంగారెడ్డి జిల్లా కోర్టు మధ్యంతర బెయిల్ ఇచ్చింది. ఢిల్లీలో జరిగే బెస్ట్ కొరియోగ్రాఫర్‌గా నేషనల్ అవార్డు అందుకోవాలని, అందుకు బెయిల్ ఇవ్వాలని జానీ పిటిషన్ దాఖలు చేశారు. జానీ విజ్ఞప్తిమేరకు అవార్డు కార్యక్రమానికి హాజరయ్యేందుకు న్యాయస్థానం 5రోజుల మధ్యంతర బెయిల్ ఇచ్చింది.

లైంగిక వేధింపుల కేసులో అరెస్టు కావడంతో జానీ నేషనల్ అవార్డును కమిటీ రద్దుచేసింది. దీంతో తిరిగి జానీ జైలుకు వెళ్లాడు. జైల్లో ఉన్న జానీ మరోసారి రంగారెడ్డి జిల్లా పోక్సో కోర్టులో బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై ఈరోజు (అక్టోబరు 14 సోమవారం) విచారణ చేపట్టిన న్యాయస్థానం జానీకి బెయిల్ నిరాకరించింది.

కేసు విచారణ కీలకదశలో ఉన్న ఈ సమయంలో బెయిల్‌పై వెళితే సాక్షులను ప్రభావితం చేసే అవకాశం ఉందని నార్సింగ్ పోలీసులు న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లారు. పోలీసుల విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకున్న కోర్టు జానీ బెయిల్ పిటిషన్‌ను డిస్మిస్ చేసింది. జానీకి మరోసారి నిరాశే ఎదురైంది.

## మంత్రి కొండా సురేఖపై కెటిఆర్ పరువునష్టం కేసు

**హైదరాబాద్, అక్టోబరు 14, ప్రభాతవార్త:** టాలీవుడ్ హీరో నాగార్జున కుటుం బంతో ముడిపెడుతూ తనపై మంత్రి కొండా సురేఖ చేసిన అనుచిత వ్యాఖ్య లపై మాజీమంత్రి కెటిఆర్ దాఖలు చేసిన పరువునష్టం కేసుకు సంబంధించి నాంపల్లి స్పెషల్ మెజిస్ట్రేట్ కోర్టులో సోమవారం విచారణ మొదలయింది. ఈ కేసులో పిటిషనర్ కెటిఆర్‌తోపాటు సాక్షులుగా ఉన్న బాల్క సుమన్, సత్యవతిరాథోడ్, తుల ఉమా, దాసోజు శ్రవణ్ వాంగ్మూలాన్ని ఈ నెల 18న నమోదు చేస్తామనిన్యాయమూర్తి తెలిపారు. దీనిపై తదుపరి విచారణను 18వ తేదీకి వాయిదా వేశారు.

## ఆచరణ సాధ్యం కాని నిబంధనలతో భక్తులకు సంకటం

### ఇరకాటంలో అధికార పార్టీ నాయకులు

**శ్రీకాళహస్తి,అక్టోబరు 14 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఇటీవల చేపడుతున్న కొన్ని ఆచరణ సాధ్యం కాని నిబంధనలతో తీవ్ర నిరసన వ్యక్తమవుతోంది.దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ముందస్తు సమాచారం లేక ఇక్కట్లు పడుతుంటే స్థానిక భక్తులు దర్శనానికి కిలో మీటర్ దూరంలోని పిఆర్‌ఓ కార్యాలయంకు వెళ్ళి స్లిప్ తీసుకోవాలన్న నిబంధన ఒక్కసారిగా స్థానిక భక్తుల తిరుగుబాటుకు తెరతీసింది. సోమవారం దర్శనానికి వచ్చిన మహిళా భక్తులను ఆధార్ కార్డు చూపి పిఆర్‌ఓ కార్యాలయం నుంచి అనుమతి పొందాలని నిలపటంతో కంచుగడప వద్ద ఉన్న సిబ్బందిపై మహిళలు తిరగబడ్డారు.ఆలయంలో ఆచరణ కాని నిబంధనల అమలుతో ప్రభావం స్థానిక ఎంఎల్ఏ మీద పడుతుంది. ఇందుకేనా గెలిపించింది?అని బహిరంగంగానే విమర్శి స్తున్నారు.

**కొత్త నిబంధనలతో ఇక్కట్లు:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో పని చేస్తున్న ఇఓ (తిరుపతి ఆర్‌జెసి)ని సాధారణ బదిలీల్లో బదిలి చేసారు. ఇక్కడకు నెల్లూరు లోని నుడా కార్యాలయం వైస్ చైర్మెన్ బాపిరెడ్డిని నియమించాలని శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి దేవాదాయశాఖ మంత్రిని ఆనం రామనారాయణరెడ్డి కోరినట్లు తెలిసింది. అయితే శ్రీకాళహస్తీశ్వరాలయంకు సంబంధించి అవగాహన


ఆలయం కంచుగడప వద్ద ఘర్షణ పడుతున్న మహిళ

ఉన్న మంత్రి కూడా బాపిరెడ్డి పనితీరుపై అవగాహనతో గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.కానీ ఈ ఉత్తర్వులు అమలు జరగలేదు. దాంతో తిరుపతి ఆర్‌జెసిగా నియమించిన ఎస్ ఎస్ చంద్రశేఖర్ ఆజాద్‌ను శ్రీకాళహస్తీ శ్వరాలయం పరిపాలనా బాధ్యతను పర్యవేక్షించాలని దేవాదాయశాఖ కమిషనర్ ఆదేశించారు. దాంతో ఇఓ గా చంద్రశేఖర్ ఆజాద్ గత నెల 22న బాధ్యతలు స్వీకరించారు.20 రోజులుగా ఆలయంలో సంస్కరణలు చేపడుతున్నారు.గాడి తప్పిన పాలనను దారికి తీసుకురావటానికి పరిపాలనా పరంగా తీసుకునే నిర్ణయాలు హర్షణీయమే. కానీ భక్తులను, స్థానిక మహిళా భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా నిర్ణయాలు వ్యవస్థపై స్థానిక ప్రజాప్రతినిధి పై తిరుగుబాటుకు కారణమౌతుంది. ముఖ్యంగా ఆలయంలో సిబ్బందితో పాటు భక్తులకు డ్రెస్‌కోడ్‌ను అమలు చేయటం మంచిదే. కానీ సుమారు 30 సంవత్సరాలుగా రాహుకేతుపూజ నివారణ పూజలకు ఎలాంటి డ్రెస్ కోడ్‌లేదు. అభిషేకాలు, అంతరాలయ దర్శనంకు మాత్రం సంప్రదాయ దుస్తులు ధరించాలని నిర్ణయించటం అందరికి ఆమోదయోగ్యమైంది. కానీ కొత్తగాబాధ్యతలు స్వీకరించిన ఇఓ వడివడిగా హడావిడిగా ముందస్తు సమాచారం లేకుండా 'రాహుకేతుపూజ నివారణ పూజలకు డ్రెస్ కోడ్ 'విధించటంతో గతంలో వచ్చిన భక్తులు ప్రస్తుత భక్తులు ఇదేమి చోద్యమంటూ ముక్కున వేలేసుకుంటున్నారు. కొందరు భక్తులు పూజారులతో ఘర్షణ పడుతున్నారు. దూషిస్తున్నారు.

**స్థానికులపై ఆంక్షలతో తిరగబడుతున్న మహిళలు:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి నాలుగు గేట్లు ఉన్నాయి. బిక్షాల గాలిగోపురం(1వ గేటు), శివయ్య గోపురం(2వ గేటు)ల నుంచి స్థానిక భక్తులు దర్శనాలకు వస్తుంటారు. పిఆర్‌ఓ కార్యాలయం నాల్గవ గేటు లోపల ఉంది. అంటే సుమారు ఒక కిలోమీటర్ తిరుక్కొని చేరాలి. స్థానికంగా ఉదయం సాయంత్రం ఆలయానికి మహిళా భక్తులే అధికంగా వస్తుంటారు. వారికి ఉదయం, సాయంత్రం సమయం ఒకటిన్నర గంట పాటు కేటాయించారు. దానిని గురించి ఎవ్వరూ పట్టించుకోలేదు. అయితే ఆధార్ కార్డులను తీసుకు రావాలని నాల్గవగేట్ వద్ద పిఆర్‌ఓ కార్యాలయం నుంచి స్లిప్ తీసుకు రావాలని నిబంధన విధించారు.అంటే దేవాలయం చుట్టుకొని వెళ్ళాలి, దర్శనం తరువాత మళ్ళీ పాదరక్షల కోసం తిరుక్కొని రావాల్సి ఉంటుంది. అంటే ఒక సారి ఆలయానికి దర్శనానికి రావాలంటే కనీసం మూడు గంటల సమయంకేటాయించుకొని రావాల్సి ఉంటుంది. నిబంధనల పేర ఆంక్షలు విధించటం ఇబ్బంది కల్గిస్తుందనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది.ఇక ప్రతి రోజూ చుట్టుపక్కల గ్రామాల నుంచి మహిళా భక్తులు వస్తుంటారు. మరి వారు ఎంత సమయం కేటాయించాలి? అనే విషయం చర్చనీయాంశంగా మారింది.

## తెలంగాణలో వక్క సాగుకు ప్రోత్సాహం

### ఎపిలో తోటలను పరిశీలించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**హైదరాబాద్, అక్టోబరు 14, ప్రభాతవార్త:** తెలంగాణలో వక్క సాగును ప్రోత్సహించేలా చర్యలు తీసుకుంటామని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు అన్నారు. ఈ మేరకు ఆయన సోమవారం ఆంధ్రప్రదేశ్‌లోని వక్క తోటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో వక్క సాగును చేపట్టిన రైతులు లక్షల రూపాయల్లో మంచి ఆదాయాన్ని పొందుతున్నారన్నారు. ఆ రాష్ట్రంలోని ఏలూరు జిల్లా కామవరపుకోటలో వాణిజ్య పంట వక్క తోటల సాగు చేస్తున్న విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. అలాగే వక్క సాగు చేపట్టిన రైతులతో నేరుగా చర్చించారు. రైతులు అవలంబిస్తున్న సాగు పద్దతులు, మేలైన విధానాలు, వాటి ద్వారా వచ్చే దిగుబడి, తెగుళ్లు, ఎరువులు, మార్కెటింగ్, ఆదాయం, పెట్టుబడుల వివరాలను గూర్చి ఆరాతీశారు. అంతేకాకుండా తెలంగాణ భూముల పరిస్థితి, వాతావరణం, సాగుకు అనుకూల విధానాలు తదితర అంశాలు, సాగుకు ఉన్న అవకాశాలపై చర్చించారు. ఈ పంట సాగుపై వ్యవసాయ నిపుణుల అభిప్రాయాలను కూడా తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లోని పలువురు రైతులు కొబ్బరి, పామాయిల్ తోటలలో అంతర పంటగా వక్కను సాగు చేస్తూ అధిక లాభాలు ఆర్జిస్తున్నట్లు తెలిపారు. అన్నదాతలు ఆధునిక సాగు వైపు అడుగులు వేయాని, అధిక ఆదాయం పొందేందుకు ఈ పంటలు ఉపయోగకరంగా ఉన్నాయని చెప్పారు. వక్క సాగు చేస్తున్న అనేక మంది రైతుల నుండి అనూహ్య స్పందన లభించిందని పేర్కొన్నారు. వక్క సాగు చాలా ఆశాజనకంగా ఉందని అక్కడి రైతులు సంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలియచేశారు. తెలంగాణలోని రైతాంగాన్ని రాజును చేయాలనే లక్ష్యంతో తమ ప్రభుత్వం కృషి చేస్తోందని స్పష్టం చేశారు.



## బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం

### మోస్తరు నుంచి భారీ వర్షాలు



11లో

## ఏకాదశి సందర్భంగా సింహాద్రిప్పన్న తిరువీధి మహోత్సవం



11లో

# లక్కీ లాటరీ..

**రిటైల్ మద్యం దుకాణాల వేలానికి భారీ స్పందన**
**మేమూ తక్కువకాదు అంటూ మహిళలు... మహిళలకు 31 మద్యం షాపుల లైసెన్సులు -ఒక్కో దుకాణానికి 26 నుంచి 30 వరకు దరఖాస్తులందాయి -వుడా చిల్డన్ థియేటర్‌లో లాటరీ ప్రక్రియ -అల్లూరి జిల్లాలో 60 దుకాణాలకు దరఖాస్తులు క్షువిశాఖలో ఓ వ్యక్తి 155 షాపులకు దరఖాస్తు చేయడం విశేషం -155 దుకాణాలకు గాను 4129 దరఖాస్తులు**

విశాఖపట్నం, అక్టోబర్ 14 ప్రభాతవార్త

ఎన్నో ఎళ్ళుగా మద్యం వ్యాపారం చేస్తూ గత ఐదేళ్ళుగా ఈ వ్యాపారానికి దూరమైన వ్యాపారస్తులు తోపాటు కొత్త వారు కూడా తాము పాల్గొంటామంటూ మద్యం లాటరీకి దరఖాస్తూలు చేసుకున్నారు. విశాఖ పరిధిలో 155 మద్యం దుకాణాలకు సంబంధించి సోమవారం జిల్లా జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, ఎక్సైజ్ డీసీ శ్రీరామూర్తి, ఎక్సైజ్ ఈ ఎస్ఆర్ ప్రసాద్ ఆధ్వర్యంలో వుడా చిల్డన్ థియేటర్‌లో లాటరీ తీశారు. అయితే గతంలో మద్యం వ్యాపారం చేసేవాళ్ళుతోపాటు కొత్తవాళ్ళుకూడా కనిపించారు. అయితే వీరితో పాటు మహిళలు కూడా తాము ఏమి మిగతా 11లో



## సీసీ రోడ్ల పనులకు
# భూమి పూజ చేసిన సీఎం రమేష్



11లో

# గ్రామీణ అభివృద్ధికి పెద్దపీట

**రూ.16.73కోట్లతో పనులు -పల్లె పండుగలో ఎమ్మెల్యే గంటా**



11లో

## విశాఖలో మరిన్ని ఐటి కంపెనీల స్థాపనకు
# మరింత ప్రోత్సాహం

**ఉద్యోగ కల్పనే ప్రాధాన్యంగా రానున్న రోజుల్లో మరిన్ని ఐటీ కంపెనీలు తీసుకువస్తాం -మారికవలసలో టెక్‌సొల్యూషన్స్ కొత్త ఆఫీస్ ప్రారంభం : ఎంపీ శ్రీభరత్**





11లో

## ఏటికొప్పాక పంచాయితీలో
# ఘనంగా పల్లె పండుగ



8లో

## విజయవాడలో ఏపీ భారతీయ ప్రమాణాల బ్యూరో ఆధ్వర్యంలో
# ఘనంగా ప్రమాణాల దినోత్సవ వేడుకలు









11లో

# ఏపీఈపీడీసీఎల్ కంట్రోల్ రూమ్ నెంబర్లు



విశాఖపట్నం, అక్టోబర్ 14, ప్రభాతవార్త

భారీ వర్షాల నేపథ్యంలో ఎలాంటి పరిస్థితులు తలెత్తినా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని ఏపీఈపీడీసీఎల్ సీఎండీ పృధ్వీతేజ్ ఇమ్మడి సంస్థ పరిధిలోని 11జిల్లాల అధికారుల ను అప్రమత్తం చేశారు. ఉత్తరాంధ్రలోని శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, విశాఖపట్నం అనకాపల్లి, అల్లూరి సీతారామ రాజు జిల్లాలతో పాటు కోనసీమ కాకినాడ, ఏలూరు, మిగతా 11లో

# స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోస్టు కార్డు ఉద్యమం



విశాఖపట్నం, అక్టోబర్ 14, ప్రభాతవార్త

విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతి రేకంగా పోస్టుకార్డు ఉద్యమాన్ని ప్రారంబించ నున్నట్లు ఉత్తరాంధ్ర ప్రజా సంస్థ కన్వీనర్ రైటర్స్ అకాడమీ అధ్యక్షులు వీవీ రమణ మూర్తి తెలిపారు. ఉత్తరాంధ్ర ప్రజా సంస్థ భాగస్వామ్య సంఘాల మిత్రుల ఆధ్వర్యం లో సోమవారం జీవీఎంసీ ఎదురుగా ఉన్న గాంధీ విగ్రహం వద్ద వివిధ సంఘాల ప్రతినిధులతో కలిసి ఆయనో సమావేశం నిర్వహించారు. వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఉత్తరాంధ్ర ర్జా సంస్థ తరపున జనవరి 27న 2025న లక్షమందితో నిర్వహించే కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు దశలవారీ చేపట్టాల్సిన కార్యాచరణ రమణమూర్తి అందరరికీ వివరించారు. ఈసందర్భంగా ప్రతి ఇంటి నుంచి కేంద్రానికి పోస్ట్ కోర్డు పంపించి తమ నిరసన గళాన్ని వినిపించనున్నామని, అంతేకాకుండా విశాఖను ఉక్కును కేంద్రప్రభుత్వం ఎందుకు ప్రైవేటీకరణ చేస్తుందో ఇంటింటికి వెళ్లి ఉత్తరాంధ్ర ప్రజల మద్దతుతో తమ ఉద్యమాన్ని మిగతా 11లో

**ఢిల్లీ వెళ్లిన చంద్రబాబు ఏం తీపి కబురు చెప్పారు..? -ఉత్తరాంధ్ర ప్రజల్ని కేంద్రం బానిసలుగా వాడుకుంటోంది -జనవరి 27న లక్షమందితో ప్రైవేటీకరణకు నిరసనగా ఉద్యమం : ఉత్తరాంధ్ర ప్రజా సంస్థ కన్వీనర్ వీవీ రమణమూర్తి**

## జనవాణి సమస్యలను
# శాఖల వారీగా సిద్ధం చేశాం



**బోడపాటి శివదత్తు**

నక్కపల్లి, అక్టోబర్ 14, ప్రభాతవార్త

పాయకరావుపేట నియోజకవర్గస్థాయిలో మొట్ట మొదటిసారిగా నక్కపల్లి పార్టీ కార్యాలయం వద్ద జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జనవాణి కార్యక్రమం 25రోజులపాటు విజయ వంతంగా కొనసాగిందని సివిల్ సప్లై కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివదత్తు చెప్పారు. పాయకరావుపేట నియోజకవర్గంలో వివిధ ప్రాంతాలకు సంబంధిం చిన ప్రజలు అనేకమైన సమస్యలపై జనసేన పార్టీ కార్యాలయం కొచ్చి మొరపెట్టుకున్నారని ఈ సమస్యల పరిష్కారానికి కృషి చేసే కార్యక్రమంలో భాగంగా పార్టీ నాయకత్వ శాఖల వారీగా విభ జించడం జరిగిందని చెప్పారు. నక్కపల్లిలో స్థానిక విలేకరులతో ఆయన సోమవారం మాట్లాడుతూ ఇప్పటికే కొన్ని సమస్యలు ఆయా శాఖల వారీగా పంపించడం జరిగిందని కొన్ని సమస్యలు రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత దృష్టి కూడా తీసుకెళ్లడం జరిగిందని చెప్పారు. రాష్ట్రస్థాయిలో ఉన్న సమస్యలను పార్టీ కార్యాలయం ద్వారా పంపించడం జరిగిందని చెప్పారు. శాఖల వారీగా ఏ సమస్యలు పరి ష్కారం అయ్యాయి. ఇంకా పరిష్కారం కాలేదు. అనేది 15రోజలకు ఒకసారి నేరుగా సమస్యలు తెలియజేసిన వారికే ఫోన్ ద్వారాపార్టీ బాద్యులు అడిగి తెలుసుకోవడం జరుగు తుందని శివదత్తు చెప్పారు. భవిష్యత్తు కార్యా చరణలో భాగంగా నియోజకవర్గంలో పార్టీ నాయకత్వం ఆధ్వర్యంలో అనేకమైన ప్రజా సంక్షేమ కార్యక్రమాలను చేపట్టనున్నామని ఆయన చెప్పారు. ఉపముఖ్య మంత్రి పవన్‌కళ్యాణ్ నాయకత్వంలో జనసేన పార్టీని పెద్ద ఎత్తున బలోపేతం చేసేందుకు కృషి చేయడం జరుగుతుందని అందుకోసం గ్రామాల వారీగా శ్రీకారం చూడు తున్నామని చెప్పారు. పార్టీ జిల్లా కార్యదర్శి ఆకేటీ గోవిందరావు సహాయ కార్యదర్శి కురందాసు అప్పలరాజు, అప్పాక గ్రామ అధ్యక్షులు పాము గణేశ్వరరావు యలమంచిలి చంద్రరావు నక్కపల్లి రాజు పాల్గొన్నారు.

# బ్యాంక్ ఆఫ్ బరోడా సింధియా జంక్షన్ బ్రాంచి ప్రారంభం





11లో

## ఏటికొప్పాక పంచాయతీలో ఘనంగా మొదలైన పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలు

### 17 లక్షల రూపాయల వ్యయంతో సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్..

ఎలమంచిలి అక్టోబర్ 14,ప్రభాతవార్త



నియోజకవర్గంలోని మేజర్ పంచాయితీ అయిన ఏటికొప్పాక గ్రామంలో పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలను ప్రారంభించిన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ఈ సందర్భంగా ఏటికొప్పాక పంచాయతీ పరిధిలో 17 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు పనులకు కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే సందర్భంగా విజయకుమార్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందర్ విజయకుమార్ మాట్లాడుతూ పల్లె పండుగ పేరుతో 14వ తారీకు నుండి 20వ తారీకు వరకు పల్లె వారోత్సవాలు ఘనంగా జరపాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆశీస్సులతో వారం రోజులు ప్రతి పల్లెలో పండుగ వాతావరణం కనబడుతుందని అన్నారు గ్రామీణ ఉపాధి హామీ పథకం మ్యాచింగ్ గ్రాంట్స్ తో 4,500 కోట్లతో ప్రతి నియోజకవర్గానికి 25 కోట్ల రూపాయలు పల్లె పండుగ కార్యక్రమానికి ఇస్తున్నట్లు ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రిలకు ధన్యవాదాలు తెలిపారు ఎలమంచి నియోజకవర్గం లోని మండలంలో 54 గ్రామాల్లో 80 పనులుగాను నాలుగు కోట్ల 46 లక్షల రూపాయలతో ఈ ఏడు రోజుల్లో శంకుస్థాపన కార్యక్రమాలు ఉంటాయని ఎలమంచిలి నియోజకవర్గంలోని ఏటికొప్పాక గ్రామంలో పంచాయతీలో ప్రారంభించారు మొదటి రోజు 8 గ్రామాల్లో శంకుస్థాపన కార్యక్రమాలు చేపట్టారు ఈ కార్యక్రమంలోని కూటమి నాయకులు, పార్టీలకు అతీతంగా నాయకులు, సర్పంచులు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కల్వర్టు నిర్మించి మూడు గ్రామాల ప్రజలను ఆదుకోండి

ఎలమంచిలి, అక్టోబర్ 14, ప్రభాతవార్త



ఎలమంచిలి పట్టణం నుండి రామరాయుడుపాలెం, తురంగలపాలెం, జంపపాలెం, వెల్లే గ్రామాలకు ప్రధాన రహదారిగా ఉంది ఇక్కడ కలవర్టు గతంలో కురిసిన వర్షాలకు కొట్టుకుపోవడంతో తాత్కాలికంగా తోరలు వేసి గ్రావెల్‌తో రోడ్డు నిర్మాణం చేశారు కానీ వర్షాలు పడినప్పుడల్లా వర్షపు నీరుతో రోడ్డు గ్రావలు కొట్టుకపోవడంతో ఆ కల్వర్ ప్రమాదకరంగా మారింది ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుకుంటున్నారు గతంలో కురిసిన వర్షాలకు ఈ కల్వర్టు దగ్గర ఒకరు చనిపోయారు. ప్రస్తుతం ఆదివారం రాత్రి కురిసిన వర్షం కి సోమవారం ఉదయం సైకిల్ మీద వెళుతూ పడుకోవడంతో ఆ వ్యక్తికి తలకి గాయమై సుమారు పది కుట్లు పడ్డాయి ఇలా తరచూ ప్రమాదాలు జరుగుతున్న అధికారులు మాత్రం తమ పరిధికాదు అని తప్పించుకోవడం తప్ప శాశ్వత పరిష్కారం చూపించడం లేదు ఇప్పటికైనా అధికారులు స్పందించి కల్వర్టు నిర్మాణం చేయాలని కోరుతున్నారు. సుమారు మూడు గ్రామాల ప్రజలు నిత్యం రాకపోకలు సాగిస్తున్న ఈ రోడ్డు కల్వర్టును తక్షణ నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు

## భారతీయులు మరవలేని భరతమాత ముద్దు బిడ్డ కలాంజీ

### నేడు మన భారతరత్న ఎపిజె అబ్దుల్ కలాం 93వ జయంతి

వి.ఆర్.పురం, అక్టోబర్ 14,ప్రభాతవార్త



భావి భారతదేశం కోసం,తన మేదస్సుకు పదును పెట్టి త్రిశూల్, పృథ్వి, నాగ్, అగ్ని లాంటి క్షిపణుల రూపకల్పన చేసి, దేశానికి అందించిన, భారతీయులు మరవలేని భరతమాత ముద్దు బిడ్డ, మన మాజీ రాష్ట్రపతి అమరజీవి ఎపిజె అబ్దుల్ కలాం. అబ్దుల్ కలాం అసలు పేరు అవుల్ ఫకీర్ జైనులాబ్దిన్. తమిళనాడు రాష్ట్రంలోని రామేశ్వరం అనే గ్రామంలో 1931 అక్టోబర్ 15.న ఆసియా జైనులాబ్దిన్ అనే పేద దంపతులకు కలాం జన్మించారు. కలాం ఆ సంతానంలో అందరికంటే చిన్నవారు. కలాంకు ముగ్గురు అన్నలు, ఒక అక్క.

**ప్రాథమిక విద్య స్వగ్రామం రామేశ్వరంలో చదివిన కలాం..**

కుటుంభంలో అందరికంటే చిన్నవారైన కలాం ప్రాథమిక విద్య స్వగ్రామం రామేశ్వరంలో చదివారు. 5.వ తరగతి చదువుతూనే కలాం పడవ నడపటం కోసం సహాయకుడిగా వెళ్లేవారు. పేపర్ బాయ్ గాను పనిచేశారు. ఆ తరువాత ఉన్నత చదువులు మద్రాసులో చదివారు. ఇంజనీరింగ్ పూర్తి అయిన తరువాత 1958. డిఫెన్స్ శాఖలో సీనియర్ సైంటిఫిక్ అసిస్టెంట్ గా చేరి,పలు క్షిపణులను రూపకల్పన చేసి విజయవంతంగా ప్రయోగించారు. వీరి కృషికి గాను పలు విశ్వవిద్యాలయాలు కలాంను డాక్టరేట్ గా బిరుదు ప్రధానం చేశాయి. 1998.లో రాజస్థాన్ లోని పోఖ్రాన్ వద్ద జరిపిన అణు పరీక్షలు సైతం కలాం నేతృత్వం విజయవంతంగా జరిగాయి.1997.లో కలాంకు భారతరత్న బిరుదు వరించింది.

**రాష్ట్రపతిగా నిరాడంబరమైన జీవితం గడిపిన అబ్దుల్ కలాం..**

భారతదేశ 12వ రాష్ట్రపతిగా 2002 జూలై 25న పదవి చేపట్టిన శాస్త్రవేత్త అబ్దుల్ కలాం, 2007.జూలై 25.వరకు ఆ పదవిలో కొనసాగారు. శాస్త్రవేత్తగా, రాష్ట్రపతిగా భారతదేశానికి విశేషసేవలు అందించిన కలాం బ్రహ్మచారిగా నిరాడంబరమైన జీవితాన్ని గడిపారు. మిస్సైల్‌గా కోట్ల మంది భారతీయుల హృదయాలను గెలుచుకున్న కలాం, 2015 జూలై 15.న 83.ఏళ్ల వయస్సులో మేఘాలయ రాజధాని, శిలాంగ్‌లో ఐఐఎంలో విద్యార్థులకు ఉపన్యాసం ఇస్తు గుండెపోటుకు గురై కుప్పకూలి ఈ లోకాన్ని వీడారు. కలలు కనండి - వాటిని సాకారం చేసుకోండని యువతకు పిలుపు నిచ్చిన కలాం, ఎందరికో మార్గదర్శి అయ్యారు. తన చివరి శ్వాస వరకు మచ్చలేని మహనీయునిగా దేశం కోసం పరితపించిన అబ్దుల్ కలాం,భారతీయుడిగా పుట్టటం అదృష్టమని గర్వకారణం.

## దాతల ప్రోత్సాహంతో ఉన్నత బడిలో దట్టమైన పిచ్చివనాలు తొలగింపు

రాజవొమ్మంగి, అక్టోబర్ 14, ప్రభాతవార్త



అడవి కాదండీ..ఉన్నత బడి అంటూ ఈ నెల 6 తేదీన వార్తలో వచ్చిన కదనంపై ప్రజాప్రతినిధులు, పెద్దలు, పూర్వ విద్యార్థులు స్పందించారు. ఐదు దశాబ్దాల చరిత్ర గల జడ్డంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో దట్టంగా పిచ్చిమొక్కలు అడవిలా తయారు అయ్యిందని, భావితరాలకు స్ఫూర్తి కోసం దాతలు ఏర్పాటు చేసిన మహాత్ముల విగ్రహాలు కనిపించకుండా ఉన్నట్లు వార్తలో వివరంగా తెలియజేయడం జరిగింది. ఆరో తరగతి నుండి పదో తరగతి వరకు 150 మంది విద్యార్థినీ, విద్యార్థులు విద్యాభ్యాసాన్ని చేస్తున్నారు. 14 మంది దాతలు రూ.15 వేల విరాళాలను ఇవ్వగా ఖర్చు రూ.25 వేలు అయ్యిందని చైర్మన్ అడపా మల్లేశ్వరరావు వెల్లడించారు. విరాళ దాతలు మద్దిపాటి రాజ్ కుమార్, వడగుల జ్యోతి, జడ్పీటీసీ, మార్పిడి సూరి వీరబాబు, దాసరి నాగేశ్వరరావు, చెరుకుంపాలెం సర్పంచ్, 2010..2011 పూర్వ విద్యార్థుల గజాల తాతారావ్ మాజీ సొసైటీ ప్రెసిడెంట్, జడ్డంగి సర్పంచ్ కొంగర మురళీకృష్ణ జడ్డంగి, సర్పంచ్, అడపా బి.జె.ఎస్.కామేశ్వరరావు, సింగిరెడ్డి రవి, గురుజు ప్రతాప్, అనపోజు రాజు, వాసంశెట్టి గంగాధర్, తోట వీరబాబు పిప్పల అనూషలు విద్యాభివృద్ధి ముందుకు వచ్చి తోడ్పాటును అందించడంపై చైర్మన్ అడపా మల్లేశ్వరరావు, విద్యాకమిటీ సభ్యులు, హెచ్.ఎం. రాజు, ఉపాధ్యాయులు అభినందనలను తెలిపారు.

## చెరుకుంపాలెంలో ఫ్యామిలీ డాక్టరు కార్యక్రమం

రాజవొమ్మంగి, అక్టోబరు 14, ప్రభాతవార్త



చెరుకుంపాలెంలో సోమవారం ఫ్యామిలీ డాక్టరు కార్యక్రమాన్ని నిర్వహించారు. జడ్డంగి పి.హెచ్.సి డా॥యామిని ప్రియ 44 మంది రోగులను వైద్యపరీక్షలను చేసి మందులను ఇచ్చారు. ప్రతీ ఒక్కరూ కాచి చల్లార్చిన నీరుని త్రాగాలని వైద్యాధికారిణి అవగాహనను కల్పించారు. ఈ కార్యక్రమంలో హెచ్.వి.చిన్నమ్మయ్య, ఏ.ఎన్.ఎం. కొప్పు శేషారత్నం, హెల్త్ అసిస్టెంట్ సింగిరెడ్డి పద్మరాజు, 104 డి.ఇ.ఓ శ్రీనివాస్, పైలట్ శివకనకరాజు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## 17న మండల మహిళా సమైఖ్య సమావేశం

రాజవొమ్మంగి, అక్టోబరు 14, ప్రభాతవార్త

17 తేదీన ఉదయం రాజవొమ్మంగి మండల మహిళా సమైఖ్య సమావేశం కార్యాలయంలో అధ్యక్షురాలు పప్పుల బాలమ్మ అధ్యక్షతన జరుగుతుందని ఏ.పి.యం రామాంజనేయులు తెలిపారు. సీసీ లు, వి ఓ లీడర్లు తప్పనిసరిగా హాజరు కావాలని రామాంజనేయులు కోరుతున్నారు.

## ముగిసిన భవానీ దీక్షలు

నక్కపల్లి అక్టోబరు 14, ప్రభాతవార్త



ఏడది శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా జై భవాని దుర్గా భవానీ, మండల, అర్థమండల ,నవరాత్రి దీక్షలు సోమవారంతో పూర్తయ్యాయని స్థానిక గురు భవానీ దవలసింగి రాంబాబు చెప్పారు.గడచిన మూడు రోజులుగా దీక్షా విరమణ లకు అనేకమంది భవానీలు తరలి వెళ్లారని చెప్పారు.. దీక్ష పూర్తి చేసుకున్న వారంతా అమ్మవారి బంధాలను (ఇరుముడులను) గురు భవానీల సమక్షంలో ధరించి, ఇంద్రకీలాద్రి జగన్మాత దర్శనానికి వెళ్లి దీక్షలు విరమించారని చెప్పారు. సోమవారం నాటితో దీక్షలు ముగిశాయన్నారు. నవంబర్ నెల రెండోవారం నుంచి అమ్మవారి చండీ దీక్షలు ప్రారంభమవుతాయని గురు భవానీ రాంబాబు చెప్పారు.

## రోగులకు అందుబాటులో ఉండని వైద్యులు ఎందుకు : ఎంపిపి

వి.ఆర్.పురం,అక్టోబర్ 14, ప్రభాతవార్త



మండల కేంద్రం రేఖపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పని చేస్తున్న వైద్య అధికారులు, రోగులకు అందుబాటులో ఉండటం లేదని ఎంపిపి కారం లక్ష్మి, స్థానిక సర్పంచ్ పూనెం సరోజిని లు ఆరోపించారు. సోమవారం ఎంపిపి లక్ష్మి, సర్పంచ్ సరోజినిలు రేఖపల్లి ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించారు. ఆ సమయంలో చికిత్స కోసం వచ్చిన రోగులు, తాము చికిత్స కోసం వచ్చామని వైద్యులు ఎవరు లేరని, ఎంపిపి,సర్పంచ్ లకు చెప్పి వాపోయారు. దీనిపై స్పందించిన ఎంపిపి,సర్పంచ్ రోగులకు అందుబాటులో ఉండని వైద్యులు ఎందుకని ప్రశ్నించారు. సోమవారం సంత కావటంతో, మారుమూల ప్రాంతాలకు చెందిన గిరిజనులు ప్రభుత్వ ఆసుపత్రికి పెద్ద సంఖ్యలో వస్తారు. అలాంటి సమయంలో ఇద్దరు వైద్యాధికారులు లేకపోవటంతో, రోగులు ప్రవేటు ఆసుపత్రులకు వెళ్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వైద్యుల పనితీరు పై అసహం వ్యక్తం చేశారు. ఇదిలా ఉంటే రేఖపల్లి పి.హెచ్.సి లో ఇద్దరు వైద్యాధికారులు పనిచేస్తుండగా, డాక్టర్ అనిల్ సెలవులో ఉన్నట్లు తెలిసింది. మరో వైద్యాధికారి డాక్టర్ ధనలక్ష్మి విధినిర్వహణలో భాగంగా, చొప్పల్లి గ్రామంలో మెడికల్ క్యాంపు కోసం వెళ్ళినట్లు సిబ్బంది ప్రభాతవార్తకు తెలిపారు. ఆసుపత్రిని పరిశీలించిన వారిలో శ్రీరామగిరి సర్పంచ్ పులి.సంతోష్ కుమార్, ఎంపిటిసి పూనెం.ప్రదీప్ కుమార్, సిపిఎం జిల్లా నాయకులు పూనెం.సత్యనారాయణ, ఆ పార్టీ మండల కార్యాదర్శి సోయం.చిన్నబాబు, నాయకులు పంకు.సత్తిబాబు, కమ్మచ్చిచ్చు.సత్యనారాయణ, సిహెచ్ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలుకేంద్రాలు లేక దళారులదే రాజ్యం..!

### వైస్ ఎంపీపీ అంబటి నూకాలమ్మ, పీసా కమిటీ నేతలు

కొయ్యూరు అక్టోబర్ 14 ప్రభాతవార్త



ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో ప్రతి ఏడాది దళారులదే రాజ్యం అవుతుందని, ఈ ఏడాదైనా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని వైసిపి వైస్ ఎంపీపీ అంబటి నూకాలమ్మ, మండల పీసా కమిటీ అధ్యక్ష కార్యదర్శులు గోకిరి చిన్నారావు, కాకర స్వామి నాయుడు డిమాండ్ చేశారు. స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా ధాన్యం కొను గోలు కేంద్రాలు లేక, దళారులు రైతుల నుండి ధాన్యాన్ని అతి తక్కువ ధర చొప్పున సేకరించుకొని, వారు స్టాక్ పెట్టుకొని ఎక్కువ ధరకు విక్రయించుకుంటున్నారని, దీనివలన ఎంతో ఆర్థిక శారీరక, శ్రమ వెచ్చించిన రైతులు మోసపోతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇక రేపో మాపో ధాన్యం నూర్పులు జరగనున్నందున మండలంలో కొయ్యూరు, శరభన్నపాలెం, డౌనూరు, బాలారం కేంద్రాలుగా మద్దతు ధరతో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు.

**నిబంధనల మేర మద్యం షాపులు ఏర్పాటు చేయాలి..**

మండల కేంద్రంలో ప్రభుత్వ నియమ నిబంధనలను అనుసరించి మద్యం షాపును గుడికి, బడికి నిర్ణీత దూరంలో ఏర్పాటు చేయాలని మండల పీసా కమిటీ అధ్యక్ష కార్యదర్శులు గోకిరి చిన్నారావు, కాకర స్వామి నాయుడు డిమాండ్ చేశారు. నిబంధనలను అతిక్రమించి మద్యం షాపు ఏర్పాటు చేస్తే పీసా కమిటీ ద్వారా ప్రజలు అడ్డుకుంటారని వారు హెచ్చరించారు.

## ఘనంగా మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ జన్మదిన వేడుకలు

### పాడేరు మోదకొండమ్మ తల్లికి ప్రత్యేక పూజలు -వృద్ధులకు చీరలు పంపిణీ

పాడేరు,అక్టోబర్14, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు మండల కేంద్రంలో మాజీ మంత్రి,టీడీపీ అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్ జన్మదిన వేడుకలు టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ నిండు నూరేళ్ళ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని శ్రీ మోదకొండమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేసి కేక్ కట్ అందరికీ పంచిపెట్టారు.అనంతరం వృద్దులకు చీరలు పంపిణీ చేసారు. ఈ సందర్బంగా బాకూరు సర్పంచ్ బాకూరు వెంకటరమణ రాజు మాట్లాడుతూ మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ ప్రజల మన్ననలు పొందిన నాయకుడని భవిష్యత్తులో ఉన్నతమైన శిఖరాలు అధిరోహించాలని ఇలాంటి జన్మదిన వేడుకలు ఎన్నో జరుపుకోవాలని అయన ఆకాక్షించారు.ఈ కార్యక్రమంలో బాకూరు సర్పంచ్ బాకూరు వెంకటరమణ రాజు, దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి,అండీభ సర్పంచ్ తామర్ల సత్య నారాయణ, శోభకోట సర్పంచ్ పలసీ శశి భూషణం నాయుడు, హుకుంపేట ఎంపీటీసీ కొమ్మ రమ, రాష్ట్ర ఆర్గనైజషన్ సెక్రటరీ అడికటియ తిరుపతిరావు టీడీపీ సీనియర్ నాయకులు భవాని రాము,అరకు అసెంబ్లీ తెలుగు యువత ఆర్గనైజషన్ సెక్రటరీ కర్జ అచ్చిబాబు,టీడీపీ పెదబయలు మండల మహిళా నాయకురాలు కిముడు మహేశ్వరీ, డుంబ్రిగుడ క్లస్టర్ ఇంచార్జి రూడి త్రినాధ్, టీడీపీ నాయకులు జంపరంగి తిరుపతిరావు,భాస్కర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీకి రూ. 50 లక్షల పనులకు శంకుస్థాపనలు

### మండలంలో ప్రారంభమైన పల్లె పండుగ

కొయ్యూరు అక్టోబర్ 14 ప్రభాతవార్త



పల్లె పండుగ సందర్భంగా మండలంలో పంచాయతీకి రూ. 50 లక్షల చొప్పున అభివృద్ధి పనులకు సోమవారం శంకుస్థాపనలు చేశారు. షెడ్యూల్ ప్రకారం సోమవారం మండలంలోని చింతలపూడి పంచాయతీ, గింజర్తి గ్రామంలో పల్లె పండుగ కార్యక్రమం ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు గొలిసింగి సత్యనారాయణ పాల్గొని ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా ల్యాండ్ లెవెలింగ్ వర్క్ కు శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామపంచాయతీలో రూ.50 లక్షలు చొప్పున అభివృద్ధి కార్యక్రమాలకు సిసి రోడ్లు, డ్రైనేజీలు, మెటల్ రోడ్లు తదితర వర్కులకు కూటమి ప్రభుత్వం నిధులు కేటాయించడం జరిగిందన్నారు. అదేవిధంగా ఈ ఆరు రోజులు ప్రతి పంచాయతీలో ఏదో ఒక అభివృద్ధి కార్యక్రమానికి శంకుస్థాపన చేయాలని కూటమి ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి కొర్రు రామమూర్తి, తెలుగునాడు విద్యార్థి విభాగం అధ్యక్షులు పొటుకూరి సన్యాసిరావు, మాజీ ఎంపిటిసి కిలే బాలరాజు, శ్యామల వరలక్ష్మి కాకూరి బాలయ్య, మేడ సత్తిబాబు, బూత్ కన్వీనర్ పొట్టు కూరు ప్రసాద్, జనసేన కార్యకర్త సంజీవరావు, సిన్నాలుదొర, మేడ దొరబాబు మేడ సత్యనారాయణ, ఫీల్డ్ అసిస్టెంట్ బోడెష్ అలాగే కూటమి కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా పల్లె పండుగ కార్యక్రమం

### కాడేలు, వర్తనాపల్లి, లగిసపల్లి గ్రామాల్లో నిర్మాణ పనులకు శంఖుస్థాపన

పాడేరు,అక్టోబర్14, ప్రభాతవార్త



పాడేరు మండలం కిండంగి పంచాయతీ కాడేలి పంచాయితీ వర్తనాపల్లి గ్రామంలో లగిసపల్లి పంచాయతీ లగిసపల్లి గ్రామంలో ఆయా సర్పంచుల ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ప్రభుత్వం చేపట్టిన పల్లె పండుగ కార్యక్రమం మూడు పంచాయతీల్లో సోమవారం ఘనంగా నిర్వహించారు.ఇందులో భాగంగా ఒకేసారి 13 326 గ్రామ పంచాయతీలకు ఒకేసారి గ్రామ సభలు తీర్మానాలు చేసి గ్రామసభలో తీర్మానించారు. మూడు పంచాయతీల పరిధిలో పనులను యుద్ధ ప్రాతి పదికన పనులు ప్రారంభించారు. 30 వేల పనులను 4500 కోట్లు రూపాయలు విలువ చేసి 300 కిలోమీటర్ల సిసి రోడ్లు రోడ్లను అలాగే 500 కిలోమీటర్ల బీటీ రోడ్డు చేయుటకు గాను ఎనిమిది లక్షల కుటుంబాలకు వంద రోజులు పని కల్పించుటకు గాను మరియు గోశాలలు నిర్మించుకొనుటకు ప్రభుత్వం గ్రాంట్ రిలీజ్ చేయడం జరిగిందనీ మంజూరైన పనులకు శంకుస్థాపన చేసినట్టు టిడిపి రాత్రబ్యార్యదర్శి బొర్రా నాగరాజు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి టిడిపి రాష్ట్ర కార్యదర్శి బుర్ర నాగరాజు ,పాడేరు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు దప్పోడి వెంకటరమణ బుజ్జి నియోజకవర్గఎస్టీ సెల్ అధ్యక్షులు బుక్క జగదీష్ జనసేన వీర మహిళలు కిట్లంగి పద్మ, బొంకుల దివ్య లత, పాడేరు మండల తెలుగు యువత అధ్యక్షులు డుంబేరి విశ్వనాథం,స్థానిక సర్పంచులు మరియు గ్రామస్తులు హాజరయ్యారు.

## కిషోర వికాసంపై ఐసిడిఎస్ శిక్షణ కార్యక్రమం

కొయ్యూరు అక్టోబర్ 14 ప్రభాతవార్త



కిషోర వికాసం అనే కొత్త పథకం పై అంగన్వాడీ కార్యకర్తలకు సోమవారం సిడిపిఓ విజయ కుమారి, సూపర్వైజర్లు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ప్రతి గ్రామములో 15 సం.ల నుండి 18 సం.ల లోపు కిషోర బాలికలు( డ్రాప్ ఔట్ )చదువు మధ్యలో ఆపివేసిన పిల్లలతో ఒక గ్రూప్ తయారు చేసి వారికి విద్య,ఆరోగ్య విషయాలు మరియు కౌన్సిలింగ్ చేయటం వారికి ఆత్మవిశ్వాసం బలపడేలా చేయటం తదితర అంశాలపై త్వరలోనే వారికి శిక్షణ తరగతులు కూడా మొదలు పెట్టటం జరుగుతుందని ఈ సందర్భంగా సిడిపిఓ విజయ కుమారి వివరించారు. ప్రతి గ్రామము లో ఉండే చదువు మానివేసిన 18 సం.ల లోపు బాలికలు తప్పక అంగన్వాడీ కేంద్రాల్లో వారి పేరు నమోదు అయ్యేలా చూసుకోవాలని సిడిపిఓ కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు ఐసిడిఎస్ సూపర్వైజర్లు, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## పల్లెల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుంది : జడ్.పి.టి.సి

వి.ఆర్.పురం, అక్టోబర్ 14, ప్రభాతవార్త



రాష్ట్రంలోని పల్లెల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, ఇన్నాళ్లుగా అభివృద్ధికి నోచుకోని పల్లెలు, పల్లె ప్రగతి కార్యక్రమంతో అభివృద్ధి చెందనున్నాయని జడ్.పి.టి.సి సభ్యులు వాళ్ళ రంగారెడ్డి స్పష్టం చేశారు. సోమవారం రాజుపేట గ్రామంలో పల్లె ప్రగతి కార్యక్రమంలో భాగంగా, మహాత్మా గాంధీ గ్రామీణ జాతీయ ఉపాధి పనులతో, మంజూరైన చెరువు నిర్మాణ పనులకు జడ్.పి.టి.సి టెంకాయ కొట్టి పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ వడ్డాణపు. శారద, వైస్ఎంపిపి వడ్డాణపు భాగ్యలక్ష్మి, ఎంపిడిఓ ఫణీంద్ర కుమార్, ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ ఎపిఓ చిరంజీవి, వివిధ శాఖల అధికారులు,సిబ్బంది, మాజీ జడ్.పిటిసి ముత్యాల రామారావు, జనసేన మండల అధ్యక్షులు ములకాల సాయికృష్ణ, టిడిపి, జనసేన నాయకులు,కార్యకర్తలు, ఉపాది కూలీలు పాల్గొన్నారు.

## గుజరాత్‌లో జరిగిన ప్రేరణ ఉత్సవ్‌లో పాల్గొన్న వైష్ణవిని అభినందించిన ఉపాధ్యాయులు

ఎలమంచిలి, అక్టోబర్ 14, ప్రభాతవార్త



పట్టణంలో జిల్లా పరిషత్ బాలిక ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న దిగుమర్తి వైష్ణవి గుజరాత్‌లో నిర్వహించిన ప్రేరణ ఉత్సవ్ పాల్గొనడం పట్ల స్కూలు ఉపాధ్యాయ సిబ్బంది సహచర విద్యార్థులు అభినందనలు తెలియజేశారు ఈ ప్రేరణ ఉత్సవ్‌లో అనుభవాత్మక అభ్యాసన కార్యక్రమం నిర్వహించారు దీనిలో భాగంగా వికసిత్ భారత్ లక్ష్యంగా చేసుకుని భారతదేశ చరిత్ర, నాగరికత, క్రమశిక్షణ, సాహసం ఆవిష్కరణ కరుణ, దయ, వంటి 9 విలువలను గురించి తెలియజేసి విద్యార్థులకు సాంకేతిక విద్య 3%ు% ప్రింటింగ్, త్రెడ్ ఆర్ట్, క్రీడలు, యోగా వంటి ఎన్నో జీవితాన్ని మలుపు తిప్పే విద్యలు నేర్పించారు ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా నుండి బ్యాచ్ 30లో జిల్లా పరిషత్ గర్ల్ స్కూల్ కి చెందిన దిగుమర్తి వైష్ణవి నర్సీపట్నం జిల్లా పరిషత్ హైస్కూల్‌కి చెందిన హర్షవర్ధన్ పాల్గొన్నారు. విద్యార్థులకు సహాయకులుగా ఉపాధ్యాయిని ఏ సునీత పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పల్లె పండగ చేపట్టడం జరిగింది

డుంబ్రిగుడ, రూరల్, అక్టోబర్ 14ప్రభాతవార్త



మండలం కొర్రాయి పంచాయతీ తోట వలస గ్రామం పశువుల షెడ్డు ప్రారంభించడం జరిగింది రాష్ట్రం మొత్తం ఎన్నడూ కనివిరేగాని పల్లె వారోత్సవాలు పంచాయతీరాజ్ శాఖ పవన్ కళ్యాణ్ దీప్తికి సీఎం రాష్ట్రం మొత్తం ఆదేశాలు ఆ దేశంలో జారీ చేశారు. అధికారులు నాయకులు కూటమి నాయకులు మొత్తం పల్లె పండగ చేసుకోవాలని కుర్రాయి పంచాయతీలో తోటవలస గ్రామం గోసాల ప్రారంభించడం జరిగింది అధికారులు మండల ఎంపీడీవో ప్రేమ్ సాగర్ మండల ఏపీఓ మండల పంచాయతీ పంచాయితీ ఎనర్జీ రిఆర్పి కిలో ప్రకాష్ అధికారులు జనసేన పార్టీ ఉమ్మడి విశాఖ జిల్లా రూలర్ సంయుక్త కార్యదర్శి కొన్నేటి లక్ష్మణరావు కుర్ర పంచాయతీ సర్పంచ్ పూజారి కొమ్ములు మిగతా కూటమి నాయకులు పాలు కూడా జరిగింది.

## వంతెనలు నిర్మించాలి నిర్మించాలి : సిపిఎం మండల కార్యదర్శి పోతురాజు

డుంబ్రిగుడ, రూరల్, అక్టోబర్14 ప్రభాతవార్త



మండలం లోని పోతంగి పంచాయతీ శీలం గొంది రోడ్డు చంపపట్టి కాజ్ వేను, పెదపాడు గ్రామానికి రవాణా సౌకర్యం కొరకు చాపరాయి జలపాతం గడ్డ వద్ద వంతెనను నిర్మించాలని సిపిఎం మండల ప్రధాన కార్యదర్శి ఎస్ బి పోతురాజు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని గిరిజన సంఘం కార్యాలయంలో సోమవారం మండల కేంద్రం శాఖ సమావేశం జరిగింది ఈ సందర్భంగా సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీతారాం ఏచూరి లేకపోవడం ప్రజాస్వామ్య దేశానికి తీవ్రమైన నోట్లు అని చెప్పారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని కోరారు. గత 2014లో కురిసిన హుదూద్ తుఫాన్ కారణంగా చంప పట్టి గడ్డ వద్ద నిర్మించిన కాజువే కొట్టుకుపోయింది అన్నారు అప్పటినుంచి ఇప్పటివరకు కాజ్వేను పునర్నిర్మించకపోవడంతో చంపబట్టి శీలం గొంది ప్రాంత గిరిజనులు రవాణా సౌకర్యానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. మండల కేంద్రానికి సుమారు రెండు కిలోమీటర్లు దూరంలో ఉన్న పివిటిజి గ్రామం పెదపాడు గ్రామానికి రోడ్డు సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, చాపరాయి గెడ్డ వద్ద వంతెన నిర్మించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆ గ్రామస్తులతో కలిసి ఆందోళన చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు ఎస్ గుర్మీసింగ్, స్వామి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సుద్దగూడెం రహదారి నిర్మాణ పనులకు ఎంపిపి శంకుస్థాపన

వి.ఆర్.పురం, అక్టోబర్ 14, ప్రభాతవార్త



పల్లె ప్రగతి కార్యక్రమంలో భాగంగా, మహాత్మా గాంధీ గ్రామీణ జాతీయ ఉపాధి పనులతో, సుద్దగూడెం గ్రామానికి మంజూరైన రహదారి నిర్మాణ పనులకు సోమవారం ఎంపిపి కారం లక్ష్మి, స్థానిక సర్పంచ్ పూనెం సరోజినిలు టెంకాయలు కొట్టి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిపి లక్ష్మి మాట్లాడారు. 2024- 25 సంవత్సరాలకు గాను, పల్లె ప్రగతికి 3,23 కోట్ల రూపాయలు మంజూరైయ్యాయని తెలిపారు. 646.మందికి ఈ నిధుల ద్వారా ఉపాది చేకూరనుందన్నారు. కార్యక్రమంలో శ్రీరామగిరి సర్పంచ్ పులి.సంతోష్ కుమార్, పెద్దమట్టపల్లి ఎంపిటిసి పూనెం ప్రదీప్ కుమార్, ఎంపిడిఓ ఫణీంద్ర కుమార్, ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ ఎపిఓ చిరంజీవి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, సిపిఎం నాయకులు నాళ్ళారపు ప్రకాష్ రావు, పంకు. సత్తిబాబు, చీరపు తాతబాబు తదితర నాయకులు, కార్యకర్తలు, ఉపాది కూలీలు పాల్గొన్నారు.

## తహశీల్దార్ నరసింహమూర్తికి సత్కారం

నక్కపల్లి, అక్టోబర్ 14, ప్రభాతవార్త



నక్కపల్లి తహశీల్దార్‌గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన ఆర్.నరసింహమూర్తిని టిడిపి నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు. ఆయనను కలసిన వారిలో ఉప్మాక దేవస్థానం మాజీ చైర్మన్ కొప్పిశెట్టి బుజ్జి, పెద్దతీనర్ల ఎంపిటిసి నాగేశ్వరరావు, చిన్నదొడ్డిగళ్ళు మాజీ సర్పంచ్ వెలగ శ్రీనివాసరావు, అమలాపురం సర్పంచ్ శంకర్రావు, టిడిపి నాయకులు సూరకాసుల పెద్ద గోవిందు, తోలేటి శ్రీను తదితరులు ఉన్నారు.



## విద్యార్థుల, తల్లిదండ్రుల అభిప్రాయాలు

### ఎంబిబిఎస్ అడ్మిషన్ పొందిన కె.భావన, గుంటూరు

పాడేరు,అక్టోబర్14,ప్రభాతవార్త

నీట్‌లో 594వ ర్యాంకు పొందానని, పాడేరులో ప్రవేశం పొందటానికి వెనుకడుగు వేశానని, ఐతే, కళాశాల ప్రిన్సిపాల్, ఇతర విభాగాల అధిపతులు నన్ను ప్రోత్సహించారని తెలిపారు. ఇక్కడి వాతావరణం, తరగతి గది, ల్యాబ్, మ్యూజియం, వసతి పరిశీలించాక చాలా బాగుందని, ఇతర కళాశాలల కంటే మెరుగైన సౌఖర్యాలు కల్పించారని గుంటూరు ఎంబిబిఎస్ అడ్మిషన్ పొందిన కె.భావన తెలిపారు. పాడేరు ప్రభుత్వ వైద్య కళాశాల ఫౌండేషన్ కోర్సు ప్రారంభోత్సవం సందర్భంగా పాడేరులో అడ్మిషన్ పొందిన విద్యారుల అభిప్రాయాలను కలెక్టర్ అడిగితెలుసు కున్నారు. ఎంబిబిఎస్ అడ్మిషన్ పొందిన ధాత్రి, రాజమండ్రి తనకి గతంలో అపెండిసైటిస్ వచ్చి సుమారు పది రోజులు ఆసుపత్రిలో ఉన్నానని, అప్పుడు డాక్టర్లు తగు చికిత్స చేసి ఆరోగ్యం కాపాడారని, అప్పుడే నేను కూడా వైద్య వృత్తి చేయాలని నిర్ణయించుకున్నానని, దాని ప్రభావమే నన్ను ఎంబిబిఎస్ సీటు సాధించడానికి కారణమని చెప్పారు. ఎంబిబిఎస్ అడ్మిషన్ పొందిన విద్యార్థి తండ్రి భాషా ఒంగోలు లోని ఒక ఊరిలో బంగారు నగల వ్యాపారం చేస్తున్న భాషా తన ఇద్దరు పిల్లలని డాక్టర్లుగా చూడాలని ఆశ పది మొదటి అమ్మాయిని ఒంగోలు మెడికల్ కళాశాలలో జాయిన్ చేసారు. ప్రస్తుతం ఆమె మూడవ సంవత్సరం చదువుతున్నారు. రెండవ అమ్మాయికి పాడేరు కళాశాలలో రావటంతో వద్దనుకున్నప్పటికీ కళాశాల యాజమాన్యం విద్యార్థుల తల్లిదండ్రులతో గ్రూప్ ఏర్పాటు చేసి మోటివేట్ చేసారని చెప్పారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ దినేష్ కుమార్,జేసి అభిషేక్ గౌడ్,కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ హేమలత దేవి,మెడికల్ సూపర్ వైజర్ ప్రొఫైస్ దా.విశ్రామిత్ర ,మెడికల్ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా నిర్వహించిన అమ్మవారి పూజా కార్యక్రమం..

నక్కపల్లి,అక్టోబర్14,ప్రభాతవార్త



దుర్గమ్మ వారి నవరాత్రి ఉత్సవాలు ముగింపు సందర్భంగా టీచర్స్ కాలనీలో ప్రసాద్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. నవరాత్రి ఉత్సవాలలో పలు పూజా కార్యక్రమాలు హెూమం నిర్వహించిన శ్రీపాద ప్రసాదు ఉత్సవాలు ముగింపు సందర్భంగా ప్రత్యేక హెూ మాన్ని వేద పండితుల సమక్షంలో నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలకు పట్టణంలోని భక్తులు అమ్మవారిని దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు.

## వైద్య విద్యకు అనువైన ప్రాంతం పాడేరు

### సురక్షిత జిల్లా - భయాందోళనలు వద్దు : జిల్లా కలెకర్ ఎఎస్ దినేష్ కుమార్

పాడేరు,అక్టోబర్14, ప్రభాతవార్త



పాడేరు ఒక సురక్షిత ప్రాంతమని, భయాందోళనలు లేకుండా మెడికల్ విద్యార్ధులు విద్యనభ్యసించి ఉత్తమ ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ మెడికల్ విద్యార్థులకు సూచించారు. సోమవారం నుండి ఎంబిబిఎస్ తరగతుల ప్రారంభం సందర్భంగా మెడికల్ కళాశాలను జిల్లా కలెక్టర్ లాంచనంగా ప్రారంభించి హాజరైన విధ్యార్థులతో సమావేశమయ్యారు. ఈ ఏడాది నుండే పాడేరు వైద్య కళాశాలలో తరగతులు ప్రారంభించాలని 50 మందికి ఎంబిబిఎస్ మొదటి సంవత్సరం ప్రవేశాలు కల్పించడం జరిగింది. కాగా 42 మంది విద్యార్థులు ప్రవేశం పొంది కళాశాలకు హాజరయ్యారు. వారితో పాటు వారి తల్లిదండ్రులను కూడా కళాశాలకు ఆహ్వానించిన కళాశాల యాజమాన్యం వారందరితో సమావేశం ఏర్పాటు చేసి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కలెక్టర్ దినేష్ కుమార్ మాట్లాడుతూ ఈ ఏడాది నుండి మెడికల్ తరగతులు నిర్వహించాలన్న పట్టుదలతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాలను పురస్కరించుకుని గత నెల రోజులుగా ఇంజినీరింగ్ అధికారులు అత్యంత కృషి చేసి మెడికల్ కళాశాలతో పాటు అనాటమీ, ఫిజియాలజి, బయో–కెమిస్ట్రీ ల్యాబులు, తదితరాలు పూర్తి చేసి అందివ్వడం గొప్ప విషయమని కొనియాడారు. అదేవిధంగా కొంత మంది తల్లిదండ్రులు పాడేరు అంటే వెనుకడుగు వేస్తున్నారని, ఎటువంటి సమస్యలు లేని ప్రశాంతమైన వాతావరణంలో వైద్య విద్యకు అనువైన ప్రాంతం పాడేరు అని కలెక్టర్ పేర్కొన్నారు. 15 ఏళ్ళ క్రితం తీవ్రవాద ప్రభావం ఉండేదని, ప్రస్తుతం తీవ్రవాదుల నుండి ఎటువంటి చర్యలు లేవని తెలిపారు. చాలా మంది దీనిని రిమోట్ ఏరియా అనుకుంటారని, కానీ రెండు గంటలలో విశాఖపట్నం చేరుకొని ఎక్కడికైనా వెళ్ళగలమని అయన వివరించారు. జిల్లాలో సుమారు 1100 గ్రామాలకు రహదారి సౌకర్యం కల్పించే పనులు జరుగుతున్నాయని, త్వరలో అవి పూర్తీ చేస్తామని చెప్పారు. అత్యంత ఆహ్లాదకర, ప్రశాంత వాతావరణంలో విద్యార్ధులు ఎటువంటి భయాందోళనలు గురికాకుండా వైద్య విద్యను అభ్యసించాలని కోరారు. అన్ని రకాలుగా రక్షణ కల్పించడం జరుగుతుందన్నారు. మరో రెండు మూడు నెలలలో అన్ని సౌఖర్యాలు పూర్తి స్థాయిలో కల్పించడం జరుగుతుందని, ఆటస్థలం కూడా ఏర్పాటు చేస్తామని కలెక్టర్ దినేష్ కుమార్ హామీ ఇచ్చారు. ఇక్కడ చదువుకున్న వారికి అవుట్ పేషంట్లు, ఇన్ పేషంట్లు అందుబాటులో ఉంటారని, ఇక్కడ వాతావరణ పరిస్థితుల దృష్ట్యా సికిల్సెల్ అనీమియా, మలేరియా లాంటి వ్యాధులతో పాటు ఇతర వ్యాధులు కూడా వస్తాయని, వాటిపై అధ్యయనం చేయడానికి మెడికల్ విద్యార్ధులకు అవకాశాలు ఉంటాయని, అదే విధంగా గిరిజన రోగులకు సేవలందించే అవకాశం కలగటం అదృష్టంగా భావించాలని కలెక్టర్ తెలిపారు. కళాశాలలో ఆయా శాఖల విభాగాధిపతులు, ప్రొఫెసర్లు, సహాయ ప్రొఫెసర్లు విద్యార్ధులను స్వంతంగా భావించి వారి అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. గిరిజనులు కూడా వారి వారి సంప్రదాయాలతో పాటు ఉన్నత విద్యలను అభ్యసిస్తున్నారని, గిరిజనులు గౌరవప్రదంగా, మంచిగా ఉంటారని కలెక్టర్ తెలిపారు. సంయుక్త కలెక్టర్ డా.ఎంజే అభిషేక్ గౌడ్ మాట్లాడుతూ 2010లో వైద్య విద్యను అభ్యసించానని తెలుపుతూ ఆనాటి అనుభవాలను వివరించారు. అన్ని వృత్తులలోకి వైద్య విద్యకు ప్రాధాన్యత ఉందని, డాక్టర్ అంటే ప్రాణాలు రక్షించేవాడని, అంతటి ప్రాధాన్యత ఉన్న విద్యను అభ్యసించడం గర్వంగా భావించాలన్నారు. పాడేరు కళాశాలలో ప్రారంభమైన మొదటి బ్యాచ్ రానున్న బ్యాచ్ లకు ఆదర్శంగా, నమూనాగా నిలవాలని ఆకాంక్షించారు. వారి తల్లిదండ్రులు గర్వ పడేలా విద్యను పూర్తీ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రో.హేమలత దేవి, మెడికల్ సూపర్ వైజర్ ప్రో. విశ్వమిత్ర, నాగార్జున కన్స్ట్రక్షన్ కంపెనీ వైస్ ప్రెసిడెంట్ ఎంఎస్ఎన్ బి శ్రీనివాస్, ఎపిఎంఎస్ఐడిసి కార్యనిర్వాహక ఇంజినీర్ డి. అత్చుం నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## 'పల్లె వెలుగు'తో గ్రామాల్లో అభివృద్ధి 'వెలుగు'

### రామాపురంలో కొయ్యూరు ఎంపీడీవో మేరీ రోజ్

కొయ్యూరు అక్టోబర్ 14 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ' పల్లె వెలుగుతో గ్రామాల్లో అభివృద్ధి వెలుగులు వస్తాయని కొయ్యూరు ఎంపీడీవో మేరీ రోజ్ ఆశాభావం వ్యక్తం చేశారు. సోమవారం మండలంలోని మూలపేట పంచాయతీ, రామాపురంలో సర్పంచ్ రావుల వెంకటలక్ష్మి అధ్యక్షతన పల్లె వెలుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ – పంచాయతీల్లో కావాల్సిన అభివృద్ధి పనులను గుర్తించి, ఆ పనులు చేపట్టడానికి నిధులు కేటాయించడం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఒక్కో పంచాయతీకి రూ. 50 లక్షలు నిధులు కేటాయించనున్నట్టు, ఈ నిధులతో పల్లె వెలుగులో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నట్టు ఎంపీడీవో వివరించారు. అలాగే ఎస్ఎంసి ట్రెంచ్‌లు కూడా ప్రారంభించారు. పంచాయతీ ఉప సర్పంచ్, వార్డు మెంబర్లు, పంచాయతీ కార్యదర్శి, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన మద్యం దుకాణాలు కేటాయింపు

### పారదర్శకంగా నిర్వహించిన లాటరీ ప్రక్రియ : జిల్లా కలెక్టరు విజయ క్రిష్ణన్

అనకాపల్లి, అక్టోబరు 14, ప్రభాత వార్త



జిల్లాలో మద్యం దుకాణాలు కేటాయింపు ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టరు విజయ క్రిష్ణన్ తెలిపారు. సోమవారం అనకాపల్లి లో గల సత్యలక్ష్మి గ్రాండ్ ఫంక్షన్ హాల్ నందు మద్యం దుకాణాల కేటాయింపు ప్రక్రియ నిర్వహించారు. జిల్లాలో 136 ప్రభుత్వ మద్యం దుకాణాలకుగాను వచ్చిన 3291 దరఖాస్తుదారుల సమక్షంలో జిల్లా కలెక్టరు విజయ క్రిష్ణన్ పర్యవేక్షణలో జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి వి.సుధాకర్ లాటరీ ప్రక్రియ చేపట్టారు. దుకాణాల వారీగా లాటరీ నిర్వహించి, ఎంపికైన ధరఖాస్తుదారులకు దుకాణాలు కేటాయించారు. లాటరీ ప్రక్రియ ఉదయం 8 గంటలకు మొదలు పెట్టి మధ్యాహ్నం 12 గంటల 30 నిమషాలు వరకు కొనసాగినట్లు జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి వి.సుధాకర్ తెలిపారు. అనకాపల్లి జిల్లాలో గల 08 ఎక్సైజ్ స్టేషనుల పరిధిలో గొలుగుండ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఎక్కువగాను, సబ్బవరం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో తక్కువగా ధరఖాస్తులు వచ్చాయన్నారు. ఈనెల 16 నుంచి 136 మద్యం దుకాణాలు లాటరీ లో వచ్చిన విజేతలు ద్వారా నడుస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి రెవిన్యూ డివిజినల్ అధికారి షేక్ ఆయిషా, ఎ.ఇ.ఎస్.టి. రాజశేఖర్, జిల్లాలో గల ఎక్సైజ్ సి.ఐ.లు, సిబ్బంది పాల్గొన్నారు.



## విస్తత తనిఖీలు

డుంబ్రిగుడ, రూరల్, అక్టోబర్14ప్రభాతవార్త

ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణలో భాగంగా మండలంలోని ప్రధాన కూడలిల్లో విస్తత తనిఖీలు చేపడుతున్నామని స్థానిక ఎస్పై పాపినాయుడు తెలిపారు. మండలంలో అవాంచనీయ సంఘటనలు జరగకుండా ప్రధాన రహదారుల్లోని కల్వర్టులు, వంతెనల్లో బీడీ టీమ్, డాగ్ స్క్వాడ్లతో విస్తత తనిఖీలు చేపడుతున్నామన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంతోపాటు ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణకు తోడ్పాటునిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ప్రత్యేక బలగాలు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ మంత్రి జన్మదిన వేడుకలు

డుంబ్రిగుడ, రూరల్,అక్టోబర్ 14ప్రభాత వార్త



మండల కేంద్రం డుంబ్రిగుడలో తెదేపా మండల అధ్యక్షుడు తుడుము సుబ్బారావు నేతృత్యాన మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఆ పార్టీ శ్రేణులతో కేకును కట్ చేసి జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. పిన్న వయసులోనే రాష్ట్ర మంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టి కూటమి అధినేత చంద్రబాబు మన్నలు పొందారన్నారు. తెదేపా పూర్వ వైభవానికి ఆయన చేస్తున్న కృషితో భాగస్వాములుగా నిలుస్తామని ఆయన అన్నారు. అరకు పార్లమెంట్ కోశాధికారి, టీఎన్టీయూసీ ప్రధాన కార్యదర్శి నాగేశ్వరరావు, స్వామి, పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు భాస్కరరావు, నాయకులు చినగెన్ను, సింహాద్రి, బొంజుబాబు, బీమరాజు, చంటి, రాజు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీ పరిష్కార వేదికకు 26 ఫిర్యాదులు : జిల్లా ఎస్పీ దీపిక

అనకాపల్లి, అక్టోబర్ 14, ప్రభాత వార్త



ప్రజా సమస్యలను చట్టపరిధిలో సత్వరమే పరిష్కరించ వలసిందిగా సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడి సత్వర న్యాయం చేయవలసిందిగా జిల్లా ఎస్పీ ఎం.దీపిక ఆదేశాలు జారీ చేశారు. జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు వచ్చిన 26 ఫిర్యాదులలో ఆస్తి తగాదాలు, కుటుంబ కలహాలు చీటింగ్ తదితర ఫిర్యాదులు అందాయని తెలిపారు. ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ, అదనపు ఎస్పీ నేరుగా ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి, ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని, వారి సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని జిల్లా ఎస్పీ దీపిక హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎం.దేవ ప్రసాద్ పాల్గొన్నారు.

## లింగ నిర్ధారణ చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలి : జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్

అనకాపల్లి, అక్టోబరు 14, ప్రభాత వార్త



గర్భస్థ పిండ లింగ నిర్ధారణ చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ అధికారులను ఆదేశించారు. గర్భస్థ పిండ లింగ నిర్ధారణ చట్టంపై జిల్లా స్థాయి కమిటి సమావేశం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టరు అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గర్భస్థ పిండ లింగ నిర్ధారణ చట్టం 1994 చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని తెలిపారు. జిల్లా లో ప్రస్తుతం లింగనిష్పత్తి 1000మంది బాలురు, 978 బాలికలుగా ఉందని, లింగ నిష్పత్తి సమానంగా ఉండాలన్నారు. బాలికలను కాపాడుకోవాలని, వారిపై వివక్ష చూపకూడదని తెలిపారు. గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు నేరమన్నారు. చట్టం క్రింద గర్భం ధరించడానికి ముందుగాని తర్వాత గాని లింగ ఎంపికను నేరంగా పరిగణించడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఏ లేబరేటరీగాని, స్కానింగ్ కేంద్రం గాని గర్భస్థ పిండం లింగాన్ని తెలిపే ఉద్దేశ్యంతో చేయరాదని ఆమె స్పష్టం చేశారు. చట్టాన్ని ఉల్లంఘించిన వారికి మూడు సంవత్సరాల జైలు శిక్ష, పదివేల రూపాయిల జరిమానా విధించడం జరుగుతుందని జిల్లా కలెక్టరు తెలిపారు. లింగ నిర్ధారణ పరీక్షల ద్వారా ఆడశిశువు అని తెలిసి గర్భస్రావాలు చేయించడం వంటి సమాచారం తెలిస్తే 102, 104 టోల్ ఫ్రీ నంబరుకు లేదా ఆన్లైన్ గ్రీవియన్స్ ద్వారా తెలియజేయవచ్చని చెప్పారు. లింగ నిర్ధారణ పరీక్షలకు ఎవరూ వెళ్లవద్దని ఆడపిల్లలను మగ పిల్లలతో సమానంగా చూడాలని ఆమె కోరారు. ఆడపిల్ల విలువ అపారమని, మనమంతా కలిసికట్టుగా లింగ వివక్షతకు చరమగీతం పాడుదామని, ఆడపిల్ల రక్షణ బాధ్యత మనదే అని అన్నారు. ఎఎన్ఎమ్, ఆశాలు గృహ సందర్శనాలు, తదితర విధాలుగా ఆడపిల్లల సంరక్షణ ప్రాముఖ్యతను తెలియజేయాలని సూచించారు. నూతన వధూవరులకు, గర్భవతికి, అత్త మామలకు దీనిపై అవగాహన కల్పించాలని ఆమె సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా ఎం ఎస్ వి కె బాలాజీ మాట్లాడుతూ జిల్లాలో 73స్కానింగ్ కేంద్రాలు ఉన్నాయన్నారు. కొత్తగా 11 కేంద్రాలు గుర్తింపు కొరకు ధరఖాస్తులు వచ్చాయన్నారు. స్కానింగు కేంద్రాలను మూడు నెలలకు ఒకసారి తనిఖీలు చేస్తున్నట్లు చెప్పారు. బాలికలు సంరక్షణపై ప్రచారం చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జూనియర్ సివిల్ జడ్జి రమేష్, కమిటీ సభ్యులు హాజరయ్యారు.

## అర్జీల పరిష్కారంలో అలసత్వం వహిస్తే చర్యలు : జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్

అనకాపల్లి, అక్టోబరు 14, ప్రభాత వార్త



ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజలు అందజేసే అర్జీల పరిష్కారంలో అలసత్వం వహిస్తే చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టరు విజయ క్రిష్ణన్ తెలిపారు. అర్జీల వివరాలను జిల్లా కలెక్టరు అధికారులను అడిగి తెలుసుకున్నారు. వినతులను క్రింది స్థాయి అధికారులకు అప్పగించకుండా స్వయంగా పరిశీలించాలని, సమస్యలపై స్వయంగా అవగాహన కలిగిఉండాలన్నారు. అర్జీలను సకాలంలో పరిష్కరించాలని, అర్జీదారులకు సంతృప్తికరమైన పరిష్కారం చూపాలన్నారు. సోమవారం జిల్లా కలెక్టరు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి బి. దయానిధి, ఎస్డిసి రమామణి, సుబ్బలక్ష్మీ, హౌసింగు పిడి శ్రీనివాస్ ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఈ రోజు ప్రజలు వ్యక్తిగత, సామాజిక అంశాలపై 151 అర్జీలు అందజేసారు. రెవిన్యూశాఖకు సంబంధించి 99, పంచాయతీ రాజ్ శాఖకు 11, ఇతర శాఖలకు 41 వినతులు వచ్చాయి. జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో ముగిసిన భవానీ దీక్షలు - పెద్ద ఎత్తున కుంకుమ పూజలు

నక్కపల్లి, అక్టోబరు 14, ప్రభాత వార్త



శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా జై భవాని దుర్గా భవానీ, మండల, అర్ధమండల ,నవరాత్రి దీక్షలు భక్తిశ్రద్ధలతో సోమవారంతో ముగిసాయి. స్థానిక గురు భవానీ దవరసింగి రాంబాబు ఆధ్వర్యంలో గడచిన మూడు రోజులుగా దీక్షా విరమణ లకు అనేకమంది భవానీ లు తరలి వెళ్లారు ముందుగా పెద్ద ఎత్తున కుంకుమ పూజలు నిర్వహించారు. నవంబర్ నెల రెండోవారం నుంచి అమ్మవారి చండీ దీక్షలు ప్రారంభమవుతాయని గురు భవానీ రాంబాబు చెప్పారు.

## ముగిసిన మద్యం షాపుల లాటరీ

### అత్యంత పారదర్శకంగా లాటరి నిర్వహణ : జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్

పాడేరు,అక్టోబర్14, ప్రభాతవార్త




జిల్లాలో 40 మద్యం షాపుల నిర్వహణకు సోమవారం జరిగిన లాటరి ప్రక్రియ అత్యంత పారదర్శకంగా జరిగిందని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ పేర్కొన్నారు. పాడేరులో పది, అరుకులో ఆరు, చింతపల్లిలో ఆరు, రంపచోదవారంలో పది, చింతూరు లో ఎనిమిది మొత్తం 40 మద్యం షాపులకు గాను 1205 దరఖాస్తులు వచ్చాయ న్నారు. సోమవారం ఉదయ నుంచే స్థానిక విఆర్ ఫంక్షన్ హాలులో నిర్వహించిన లాటరిలో గెలుపొందిన వారికి షాపులు కేటాయించడం జరిగిందని, కాగా గెలుపొందిన వారు సకాలంలో డబ్బులు చెల్లించకపోతే తదుపరి గెలుపొందిన వారికి షాపు కేటాయించడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేసారు. జిల్లాలో అన్ రిజర్వ్డ్ కేటగిరీ లెకపొయినప్పటకీ పాడేరుకు సంబంధించి ఒక షాపుకు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకున్న ఒక గిరిజనేతరునికి లాటరి లో రావడంతో తదుపరి వ్యక్తికి షాపు కేటాయించడం జరిగిందని కలెక్టర్ వెల్లడించారు. ఈ లాటరీలో సంయుక్త కలెక్టర్ డా. ఎంజే అభిషేక్ గౌడ్, ఎక్సైజ్ సహాయ కమిషనర్ వి. మహేశ్వర్, రంపచోడవరం సహాయ ఎక్సైజ్ పర్యవేక్షకులు నాగ రాహుల్, తదితరులు పాల్గొన్నారు.

**జాతరగా పాడేరు వి ఆర్ ఫంక్షన్ హాలు...**

సోమవారం ఉదయం 7 గంటల నుంచి జిల్లా లో ఉన్న మద్యం షాపులకు లాటరీ పద్ధతిపై దరఖాస్తు చేసిన వ్యాపారులకు వైన్ షాపులు కేటాయించే ప్రక్రియ ప్రారంభించడంతో అల్లూరి జిల్లా వ్యాప్తంగా మద్యం షాపులకు దరఖాస్తు చేసు కున్న వ్యాపారులు పాడేరు వి ఆర్ ఫంక్షన్ హాలుకు చేరుకోవటంతో జాతరగా మారింది.ఎక్కడా పార్కింగ్ సమస్యలు రాకుండా,అలాగే వివాదాలకు తావులేకుండా ఎక్సైజ్,పోలీస్ అధికారులు ఏర్పాట్లు చేశారు. షాపులు నంబర్ల ప్రకారం దరఖాస్తు చేసిన వ్యాపారులను కోర్చోబెడుతో వారి సమక్షంలో లాటరీ కలెక్టర్ తీయగా లాటరిలో పేరు వచ్చిన వారికి నిబంధనలు ప్రకారం లైసెన్సులు జారీ ప్రక్రియను అధికారులు చేపట్టారు.లాటరీ పద్ధతిలో మద్యం షాపులు కేటాయించడంతో లాటరీ తగిన వారు సంతోషం వ్యక్తం చేయగా మిగిలిన వారు డీలా పడుతూ రెండు లక్షలు పోయాయంటూ ఆందోళనలో కనిపించారు.ఏదిఏమైనా మద్యం షాపు ల లాటరీ ద్వారా కేటాయింపు ప్రక్రియ పాడేరులో ప్రశాంతంగా ముగిసింది.మద్యం షాపులకు ఎక్కడి నుంచైనా దరఖాస్తు చేసుకోవచ్చని నిబంధనలు ఉండటంతో స్థానికంగా ఉన్న వ్యాపారులకు మద్యం దుకాణాలు లభ్యం కాకుండా వే రే ప్రాంతాల్లో ఉన్న వ్యాపారులకు లాటరీలో షాపులు తగలటంతో స్థానికులు తీవ్ర నిరాశ చెందారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యకి మృతి..

ఎటపాక, అక్టోబర్ 14, ప్రభాతవార్త



మండల పరిధిలోని గన్నవరం గ్రామ రహదారిపై రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. స్థానిక పోలీస్‌లు తెలిపిన వివరాల ప్రకారం.. భద్రాచలం నుంచి కూనవరం వైపు వెళుతున్న హెచ్.పీ గ్యాస్ లారీ ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని డీ కొట్టింది. దీంతో ద్విచక్ర వాహన దారుడు అక్కడికక్కడే మృతి (27) చెందాడు. మృతుడు ఏలూరు జిల్లా వేలేరు పాడు మండలం రుద్రం కోట గ్రామానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు. మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పార్థసారథి తెలిపారు.

## సచివాలయ ఎఎంఎంల సమస్యలను పరిష్కరించండి

### - యునైటెడ్ విలేజ్ వార్డ్ హెల్త్ సెక్రటరీస్ యూనియన్

పాడేరు,అక్టోబర్14, ప్రభాతవార్త



రాష్ట్రవ్యాప్తంగా విలేజ్ హెల్త్ సెక్రటరీస్ యూనియన్ పిలుపు మేరకు అన్ని జిల్లా కలెక్టర్ల కు సమస్యలతో కూడిన వినతి పత్రాలు సమర్పిస్తున్న సందర్భంగా సోమవారం అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు జిల్లా కలెక్టర్‌ని జిల్లా సచివాలయ హెల్త్ సెక్రటరీలు సంగం కలసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సచివాలయంలో పనిచేస్తున్న హెల్త్ సెక్రటరీస్ లందరూ మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్మెంట్లో పని చేస్తూ, మండల అభివృద్ధి అధికారి ఆధ్వర్యంలో జీతాలు తీసుకుంటున్నామని దీని మూలంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నందున మమల్ని అందరిని మెడికల్ డిపార్ట్మెంట్ పరిధిలోకి మార్చాలని, ఫేషియల్ ఏగ్నెన్సీ సచివాలయంలోనే వెయ్యాలని నిబంధన తొలగిస్తూ ఏ గ్రామంలో విధులకు వెళ్తే ఆ గ్రామంలోని వేసేలాగా అవకాశం కల్పించాలని, సీనియారిటీ లిస్టును తయారుచేసి గ్రేడ్ 3 నుండి గ్రేడ్ 2 కు పదోన్నతి కల్పించాలని, ప్రసూతి సెలవులను డెలివరీ కి ఒక నెల ముందునుండే అవకాశం కల్పించాలని, ఆర్ సి హెచ్ రాకింగ్ నగదును, యూనిఫామ్ ఎలమనుషులను మంజూరు చేయాలని, పెన్షన్ పంపిణీ కార్యక్రమం విధుల నిర్వహణ లేకుండా చేయాలని జిల్లా కలెక్టర్‌ని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు సుందర్ రావు సచివాలయ హెల్త్ సెక్రటరీ లు సుశీల , బేబీ రాణి, కుమారి భవాని , శెట్టి సుశీల, పూర్ణ, బుల్లమ్మ, పద్మ, చంద మహేశ్వరి మిగతా సిబ్బంది అందరూ పాల్గొనడం జరిగింది.



## పల్లె పండగగా.. అభివృద్ధి కార్యక్రమాలు

### పండగలా జరిగిన సిసి రోడ్ల శంకుస్థాపనలు

గొలుగొండ అక్టోబర్ 14, ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం పల్లె పండుగగా.. గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు శ్రీకారం చుట్టింది. మండలంలో కూటమి ప్రభుత్వ నాయకులను మూడు టీములుగా విభజించి ఈనెల 14 నుంచి 20 వరకు గ్రామాల్లో చేపట్టబోయే అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసే కార్యక్రమం చేపట్టింది. ఈ కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు మూడు టీముల పరిధిలో పప్పిశెట్టిపాలెం పంచాయతీ నర్సింగపల్లి, జానకిరాంపురం, పాత మల్లంపేట పంచాయతీ, కొమిర, ఏటి గైరంపేట, కొంగ సింగి పంచాయతీల్లో పది లక్షలు చొప్పున నిర్మించే సిసి రోడ్లకు కూటమి నాయకులు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా టిడిపి సీనియర్ నాయకులు చిటికెల సాంబమూర్తి, మాజీ జెడ్పిటిసి చిటికెల తారక వేణుగోపాల్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ కొల్లు సత్యనారాయణ వ్యవహరిస్తున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా అభివృద్ధి కుంటి పడిందన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గ్రామాలకు మంచి రోజులు వచ్చాయని స్వచ్ఛమైన గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు ఓటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఇప్పటికే ప్రతి పంచాయతీకి పది లక్షలు, అంతకంటే ఎక్కువ నిధులతో సిసి రోడ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టిందన్నారు. ఈ పనులను త్వరగా పూర్తిచేస్తే మరిన్ని నిధులు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ గజ్జలపు మణికుమారి, సర్పంచులు ఎలమంచిలి నూక రత్నం, వరహాలు బాబు, ఆదపరెడ్డి గోపాలకృష్ణ, కొల్లు రాంబాబు, మామిడి ఆదిలక్ష్మి, గిరిజన రామకృష్ణ, మాజీ సర్పంచులు సుర్ల బాబ్జి, పారేపల్లి నాగేశ్వరరావు, మజ్జి చిట్టిబాబు, మండల యూత్ అధ్యక్షుడు కర్రినాయుడు, ఉపాధ్యక్షుడు గెడ్డం ఆనంద్, బెల్లపు కొండలరావు, లగుడు లచ్చన్న నాయుడు, గుడ్డేటి రాజు, నర్సిపల్లి మోహన్, నిద్ర మధు, అడిగర్ల ప్రదీప్, అడిగేర్ల నారాయణ, రాయపురెడ్డి భగవాన్లు, నానిబాబులు, కొరుప్రోలు శ్రీరామమూర్తి, దివాకర్ బీమిరెడ్డి రమణబాబు, పంచాయతీ కార్యదర్శులు శ్యామ్ కుమారి, ఎనర్జీ ఎస్ ఈ సి రాధిక, ఆర్డబ్ల్యూఎస్ జేఈ అరుణ్ కుమారితో పాటు ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## రహదారి భద్రతపై.. మహిళా సంఘాలకు అవగాహన

గొలుగొండ అక్టోబర్ 14, ప్రభాతవార్త



రోడ్లపై ప్రయాణం చేసేటప్పుడు భద్రతపై అవగాహన ఉండాలని ఏపీఎం కరుణానిధి అన్నారు. మండల సమైక్య సమావేశ మందిరంలో రహదారి భద్రత పై డిఆర్ డిఏ మరియు షెర్ప్ ద్వారా ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో భద్రత గురించి వివరించారు. ప్రయాణంలో తప్పనిసరిగా హెల్మెట్,సీట్ బెల్ట్ వినియోగించాలని అన్నారు. ప్రయాణ గమనాన్ని బట్టి బద్ధతను పాటించి వేగాన్ని అదుపు చేసుకుంటూ ముందుకు సాగాలన్నారు. మద్యం సేవించి, సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపవద్దని సూచించారు ప్రతి ప్రయాణంలో తనకంటూ ఒక కుటుంబం ఉందని గుర్తు చేసుకుంటే నియంత్రణలో ప్రయాణం చేయవచ్చు అన్నారు. అనంతరం ప్లకార్డులతో ర్యాలీ నిర్వహించి నినాదాలు చేశారు. కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది, బ్లాక్ కోఆర్డినేటర్ కిరణ్ కుమార్, వెలుగు సీసీలు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## బొండం గుడలో పశువుల షెడ్ నిర్మాణానికి శంకుస్థాపన

అరకులోయ, అక్టోబర్ 14, ప్రభాతవార్త



అరకులోయ మండలంలోని పద్మాపురం మేజర్ పంచాయతీ పరిధిలోకి వచ్చే బొండం గుడ గ్రామంలో సోమవారం పశువుల షెడ్ నిర్మాణ పనులకు పంచాయతీ సర్పంచ్ పెట్టెలి సుష్మిత శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పల్లె పండగ కార్యక్రమంలో భాగంగా ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో బొండం గుడ గ్రామంలో పశువుల షెడ్ ను నిర్మిస్తున్నట్లు చెప్పారు. దీనిలో భాగంగా షెడ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసినట్లు చెప్పారు. పద్మాపురం మేజర్ పంచాయితీ అభివృద్దే తన లక్ష్యమని ఈ సందర్భంగా సర్పంచ్ సుస్మిత తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ఉపసర్పంచ్ జె భగత్ రాం, పంచాయతీ కార్యదర్శి పాత్రుడు, జె ఈ సిహెచ్ జగదీష్, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సారా వలన కుటుంబాలు అస్తవ్యస్తం : సిఐ సన్యాసినాయుడు

రాజవొమ్మంగి, అక్టోబరు 14, ప్రభాతవార్త



సారాకు బానిస కావడం వలన కుటుంబాలు అస్తవ్యస్తం అవుతాయని రాజవొమ్మంగి సి.ఐ సన్యాసినాయుడు అన్నారు. సోమవారం గడుఒకుర్తి పంచాయితీ గొబ్బిలమడుగు గ్రామంలో జడ్డంగి ఎస్.ఐ చిన్నబాబు అధ్యక్షతన పోలీసు జనమైత్రి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా సి.ఐ సన్యాసినాయుడు మాట్లాడుతూ సారాకు స్వస్తి చెప్పాలని తెలిపారు. సారా వలన చాలా కాలం జీవించాల్సిన వారు చనిపోవడం చాలా బాధాకరమని అన్నారు. సారా పూర్తిగా నివారణకు అందరూ ఐక్యంగా కృషి చేయాలన్నారు. గంజాయి సాగు, రవాణా, అమ్మడం చేయడం నేరమని అన్నారు. పొలాల్లో విద్యుత్ కంచెతో వన్యప్రాణులను వేటాడవద్దని సూచించారు. దానివల్ల జరిగేనష్టాన్ని వివరించారు. సి.ఐ. సన్యాసినాయుడు, ఎస్.ఐ. చిన్నబాబు, కానిస్టేబుల్ ప్రసాద్ రెడ్డి, మాజీ సర్పంచ్ చలుమర్తి నాగేశ్వరరావు, స్థానికులు పాల్గొన్నారు.

## ఘనంగా పల్లె పండుగ కార్యక్రమం- అభివృద్ధి పనులకు శంకుస్థాపన

మాకవరపాలెం సెప్టెంబర్ 14 ప్రభాతవార్త



మాకవరపాలెం మండలంలో పలు గ్రామాల్లో పల్లె పండుగ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు సోమవారం మండలంలోని బూరుగుపాలెం కె. తూటిపాల తూటిపాల తాడపాల గ్రామాల్లో పలు అభివృద్ధి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల టిడిపి అధ్యక్షులు ఆర్ వై పాత్రుడు టిడిపి సీనియర్ నాయకులు అల్లు రాము నాయుడు మాట్లాడుతూ పల్లె పండుగ కార్యక్రమాన్ని మండలంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టడం జరిగిందన్నారు. దీనిలో భాగంగా తొలిరోజు మండలంలో తూటిపాల తాడపాల బూరుగుపాలెం గ్రామాల్లో అభివృద్ధి పనులు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. సెప్టెంబర్ 14వ తేదీ నుంచి జరిగే కార్యక్రమంలో ప్రతిరోజు నాలుగు గ్రామాల్లో పల్లి పండుగ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ స్థానిక శాసనసభ్యులు చింతకాయల పాత్రుడు ఆదేశాల మేరకు పల్లె పండుగ కార్యక్రమంలో అభివృద్ధి పనులు ప్రారంభించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు కార్యక్రమం ప్రతిష్టాత్మకంగా తీసుకోవడం జరిగిందన్నారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారిని సీతామహాలక్ష్మి టిడిపి నాయకులు రుత్తల నందకిషోర్ సీరంరెడ్డి వెంకటరమణ రావాడ నాయుడు నూకరాజు గనిశెట్టి శంకర్రావు స్వామి కేతిరెడ్డి చిరంజీవి రుత్తల రమణమ్మ ఉపాధి పథకం ఏపీవో వరలక్ష్మి అధిక సంఖ్యలో టిడిపి శ్రేణులు ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## జనవాణి సమస్యలను శాఖల వారీగా సిద్ధం చేశాం : "బోడపాటి"

నక్కపల్లి సెప్టెంబర్14 ప్రభాతవార్త



పాయకరావుపేట నియోజకవర్గస్థాయిలో మొట్టమొదటిసారి గా నక్కపల్లి పార్టీ కార్యాలయం వద్ద జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జనవాణి కార్యక్రమం 25 రోజులు పాటు విజయవంతంగా కొనసాగిం దని సివిల్ సప్లై కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్, ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివదత్తు చెప్పారు. పాయకరావుపేట నియోజకవర్గంలో వివిధ ప్రాంతాలకు సంబంధించిన ప్రజలు అనేకమైన సమస్యలపై జనసేన పార్టీ కార్యాలయం కొచ్చి మొరపెట్టుకున్నారని, ఆ సమస్యల పరిష్కారానికి కృషి చేసే కార్యక్రమంలో భాగంగా పార్టీ నాయకత్వం శాఖల వారీగా విభజించడం జరిగిందని చెప్పారు. నక్కపల్లి లో స్థానిక విలేకరులతో ఆయన సోమవారం మాట్లాడుతూ ఇప్పటికే కొన్ని సమస్యలు ఆయా శాఖల వారీగా పంపించడం జరిగిందని కొన్ని సమస్యలు రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత దృష్టి కూడా తీసుకెళ్లడం జరిగిందని చెప్పారు. రాష్ట్రస్థాయిలో ఉన్న సమస్యలను పార్టీ కార్యాలయం ద్వారా పంపించడం జరిగిందని చెప్పారు. శాఖల వారీగా ఏ సమస్యలు పరిష్కారం అయ్యాయి.. ఇంకా పరిష్కారం కాలేదు.. అనేది 15 రోజులకు ఒకసారి నేరుగా సమస్యలు తెలియజేసిన వారికే ఫోన్ ద్వారా పార్టీ బాధ్యులు అడిగి తెలుసుకోవడం జరుగుతుందని శివ దత్తు చెప్పారు. భవిష్యత్తు కార్యాచరణలో భాగంగా నియోజకవర్గంలో పార్టీ నాయకత్వం ఆధ్వర్యంలో అనేకమైన ప్రజా సంక్షేమ కార్యక్రమాలను చేపట్టనున్నామని ఆయన చెప్పారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో జనసేన పార్టీని పెద్ద ఎత్తున బలోపేతం చేసేందుకు కృషి చేయడం జరుగుతుందని అందుకోసం గ్రామాల వారీగా శ్రీకారం చుడుతున్నామని చెప్పారు. ఆయనతోపాటు ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి ఆకేటి గోవిందరావు, సహాయ కార్యదర్శి కురందాసు అప్పలరాజు, ఉప్మాక గ్రామ అధ్యక్షులు పాము గణేశ్వరరావు, యలమంచిలి చంద్రరావు, నక్కపల్లి రాజు తదితరులు ఉన్నారు.



## డ్రోన్ ద్వారా గంజాయి సాగుపై తనిఖీలు

పాడేరు,అక్టోబర్14, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా ఎస్పీ ఆదేశాలు మేరకు డ్రోన్ సహాయంతో పాడేరు మండలంలోని సంగోడి, సందిగెడ్డ, సప్పపుట్టు, కించురు, వల్లాయి, బడమెల, గొండేరు గ్రామాల పరిసర ప్రాంతాలలో, వాగులలో గంజాయి సాగుపై డ్రోన్ తో తనిఖీలు నిర్వహించినట్టు పాడేరు పోలీస్ ఇన్ స్పెక్టర్ దీనబంధు పేర్కొన్నారు.గంజాయి సాగు ఎవరైనా అయినా చేస్తున్నారా వాటిని కనుగొనేందుకు డ్రోన్ తనిఖీ చేపట్టినట్టు దీనభందు అన్నారు. అదేవిధంగా గంజాయి రవాణాపై కూడా డ్రోన్ సహాయంతో నిఘా పెత్తామన్నారు. ఎవరు అయినా అక్రమంగా గంజాయి పండించిన, అమ్మినా, కొనుగోలు చేసిన, రవాణా చేసినా కఠిన చర్యలు తీసుకుంటామనీ పాడేరు పోలీస్ ఇన్‌స్పెక్టర్ దీనబంధు హెచ్చరించారు.

## అసమానతలుమాని అందరూ ఒకటిగా ఉండాలని పోరాటం చేసిన మహానుభావుడు అంబేద్కర్

### -గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు

అగనంపూడి, అక్టోబర్ 14, ప్రభాతవార్త



జీవీఎంసీ 85వ వార్డు అగనంపూడి పునరావాసకోలనీ కొండయ్యవలస డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కాలనీలో మహాత్మ జ్యోతిరావు పూలే అంబేద్కర్ సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో ముఖ్య అతిధిగా గాజవాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు చేతు లమీదుగా సుమారు 7అడుగుల భారతరత్న అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు అనంతరం ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాలకు సమానత్వంగా మహిళలకు కార్మికులకు ఎస్ టి ఎస్సీ బీసీ మైనార్టీ వర్గాలు సంక్షేమానికి వారి జీవనే విదానానికి రక్షగా రాజ్యాంగం లో రూపొందించిన మహానుభావుడు అంబేద్కర్ సమాజంలో ప్రతి ఒక్కరూ రాజ్యాంగం మీద అవగాహన చేసుకొని తమ హక్కుల్ని కాపాడవుకోవాలని కోరారు. ఎస్టిఎస్సఇలా సంక్షేమానికి అభివృద్ధికి ప్రభుత్వం కేటాయించిన సబ్ ప్లాన్ నిధులుతో ఈ ప్రాంతం అభివృద్ధి చేస్తానని ఇళ్ల పట్టాలు రానివారికి వారికి ఇండ్ల పట్టాలు ఇప్పిస్తానని జనవరి ఒకటి నుంచి అర్హులైన వారు తెల్లరేషన్ కార్డులు పెన్షన్స్‌కు దరఖాస్తు చేసుకోవాల్సిందిగా కోరారు. త్యాగాలతో సాధించుకున్న విశాఖ ఉక్కు కర్మాగారం పరిరక్షణకు కట్టుబడి ఉన్నామని అన్నారు. కాలనీ సమస్యలపై సంఘం ఎమ్మెల్యేకి వింత పత్రం ఇవ్వడం జరిగింది. సంఘ నాయకులు కే పరంధామయ్య సభ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కార్పొరేటర్ ఇల్లపు వరలక్ష్మీ ప్రసాద్ బొండా జగన్ ఉక్కు అఖిలపక్ష నాయకులు డి ఆదినారాయణ మంత్రి రాజశేఖర్ ఎన్ రామారావు విల్లా రామ్మోహన్‌కుమార్ రాష్ట్ర దళిత నాయకులు, పాల్తేటి పెంటారావు, భూసు వెంకటరరావు ఏడీసీ చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ సంఘం ప్రతినిధులు పట్టా పైడిరత్నం ఎర్ర హరిబాబు, గిడ్డి చైతన్య కుమార్, గిడుతూరి నూకరాజు ఆకుల నాగేశ్వరరావు కప్పరాడ గంగరాజు, జెట్టి వరలక్ష్మీ, జెట్టి మాణిక్యం భోగాది కృష్ణ కూటమి నాయకులు కర్రీ దశెంద్ర బండారు చందు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అలరించిన 'కళ్యాణి మధుర స్వరరాగాలు'

జగదాంబ,అక్టోబర్ 14, ప్రభాతవార్త



అల్లూరి విజ్ఞానకేంద్రం ఆడిటోరియంలో ఎంవిఆర్ ఈవెంట్స్ నిర్వహణలో భళ్ళమూడి కళ్యాణి గాయనీ మూడుగంటల నిర్విరామ సినీసంగీత కార్యక్రమంను సోమేష్ వాద్య బృందం సహకారంతో కార్యక్రమం ఆద్యంతం అందరిని అలరించింది. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ అరుణ్‌కుమార్ కళ్యాణి దంపతులను సన్మానించారు. స్వర విపంచి బిరుదు రోశయ్య చేతుల మీదుగా అందిన కళ్యాణి హైదరాబాద్‌లో మూడుసార్లు కళ్యాణి రాగాల పేరిట పాటలు పాడి అనేక రికార్డులు సాధించిన గనత ఆమె దక్కిందిని, వైజాగ్‌లో కల్యాణి రాగాలు-4 పేరిట స్తానిక గాయకులు రాజేంద్రప్రసాద్ కాంతారావు, ఫణి సత్యానందం బూపతిరావు, కృష్ణంరాజు, ఆంజనేయరెడ్డి, ఎండిఖాన్, భయ్యాశ్రీనివాస్ కదలి విజులతో యుగళ గీతాలు ఆలపించారు. సరి సరి వగలు తెలిపర గడసరి, కోరికలే గుర్రాలైతే పాటలు శ్రోతలను అలరించాయి. ఈ కార్యక్రమానికి రూపవాణి వ్యాఖ్యాతగా వ్యవహరించారు. డా.రెహ మ్మాతుల్లా ఫణిస్వామి కళ్యాణి మంచి గాయనీ అని కొనియాడారు.

## వివేకానంద సంస్థలో డాక్టర్ జహీర్ అహ్మద్ జన్మదిన వేడుకలు

### -పారిశుధ్యకార్మికులకు చీరలు పంపిణి

జగదాంబ,అక్టోబర్ 14, ప్రభాతవార్త



శ్రీస్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థ గౌరవ అధ్యక్షులు డాక్టర్ సిఎంఎ జహీర్ అహ్మద్ 75వ పుట్టినరోజు వేడుకలను శ్రీస్వామి వివేకానంద సంస్థ ఘనంగా నిర్వహించింది. ముందుగా కేక్‌ను కట్‌చేయించి డాక్టర్ జహీర్ అహ్మద్‌ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా కుటుంబ సభ్యుల జన్మదిన వేడుకలు వివేకానంద సంస్థ ఆశ్రమవాసుల మధ్య జరుపుకోవడం మాకు ఎంతో ఆనందంగా ఉంటుందన్నారు. అలాగే నావంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడు సంస్థకు ఉంటాయని హామి ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పిల్లల వైద్యనిపుణులు డాక్టర్ ముస్తాక్ అహ్మద్, ఉమ్మడి రాష్ట్రాల రౌండ్ టేబుల్ సంస్థ చైర్మన్ మక్సుద్ అహ్మద్, సిఎంఎ జలీల్ అహ్మద్,ఎండి సాహుల్ మసూద్‌ఖాన్,వివేకానంద సంస్థ అధ్యక్షులు సూరాడ అప్పారావు,సంస్థ సభ్యులు, ట్యూషన్ విద్యార్థులు పాల్గొన్నారు.

## మల్టీ పర్పస్ వెసెల్ సమర్తక్ ప్రారంభం

విశాఖపట్నం, అక్టోబర్ 14 ప్రభాతవార్త

భారతనావికాదళం కోసం ఎల్ అండ్ టీ ,షిప్‌యార్డు సంయుక్తంగా నిర్మిస్తున్న రెండు మల్టీ పర్పస్ వెసెల్ ప్రాజెక్టులో మొట్టమొదటి షిప్ సోమవారం కట్టుపల్లిలో ప్రారంభించారు. ఈ నౌకను ఎన్‌డబ్ల్యుడబ్ల్యుఏ అధ్యక్షురాలు శశిత్రిపాఠి ప్రారంభించారు. నేవల్ స్టాఫ్ ఛీఫ్ అడ్మిరల్ దినేష్ కె.త్రిపాఠి అధ్యక్షత వహించారు. ఓడకు సమర్తక్ అని పేరును నామకరణం చేసారు. 2022 మార్చి 25 రక్షణ మంత్రిత్వశాఖ ఎల్ అండ్ టీ షిప్‌యార్డు మధ్య రెండు మల్టీ పర్పస్ వెసెల్ ల నిర్మాణానికి ఒప్పందం కుదిరింది, ఈ మల్టీ మర్పస్ వెస్సెల్స్ నౌకలను లాగడం, లాంచ్ చేయడం వివిధ లక్ష్యాలను ఛేదించడం, గరిష్టంగా 15 నాట్ల వేగాన్ని సాధించగలవు, 106 మీటర్లు పొడవు 16.8 వెడల్పు కలిగి ఉంటాయి. భారతనౌకాదళం స్వదేశీ నౌకానిర్మాణం లో రోజురోజకు అభివృద్ధి పథంలో నడుస్తుంది.

## ఫోన్‌పే బాణాసంచా ప్రమాదాల కోసం కొత్త బీమా కవరేజీని ప్రారంభించింది

విశాఖపట్నం అక్టోబర్ 14, ప్రభాతవార్త

ఫోన్‌పే కొత్త బీమా ప్లాన్‌ను ప్రారంభించినట్లు ప్రకటించింది. ఇది బాణాసంచా సంబంధిత ప్రమాదాల నుంచి సమగ్ర రక్షణను అందిస్తుంది. ఫోన్‌పే వినియోగదారులకు పండుగ కాలంలో 10రోజుల పాటు పటాకుల సంబంధిత ప్రమాదాల నుంచి రక్షించడానికి 25వేల వకు సమగ్ర కవరేజీని అందిస్తుంది. పండుగసీజన్‌లో పటాకులు సంబంధిత గాయాల కారణంగా అటువంటి ఊహించని సంఘటనల నుంచి ఏదైనా సంభావ్య ఆర్థిక భారాన్ని ఎదుర్కొవడానికి ఫోన్‌పే ప్రవేశపెట్టింది. ఫైర్‌క్రాకర్ ఇన్సూరెన్స ప్లాన్ 2024 అక్టోబర్ 25 నుంచి 10రోజుల కవరేజీని కేవలం 9 సరసమైన ధరకు అందస్తుంది. ఫోన్‌పే యాప్‌లో నిమిషంలోపు కొనుగోలు చేయగల ప్లాన్ వినియోగదారు వారి జీవిత భాగస్వామి 2మంది పిల్లలతో సహాగరిష్టంగా 4మంది కుటుంబ సభ్యులకు బీమా చేయడం ద్వారా సమగ్ర కుటుంబ కవరేజీని కూడా అందిస్తుంది. వినియోగదారులకు సరసమైన సమయానుకూల రక్షణకు అందిస్తుంది ఫోన్‌పే ఇన్సూరెన్స బ్రోకింగ్ సర్వీసెస్ సీఈఓ విశాల్ గుప్తా లాంచ్ గురించి వ్యాఖ్యానిస్తూ పండుగ సీజన్‌లో ఫోన్‌పే ఫైర్‌క్రాకర్ ఇన్సూరెన్స్‌ను పరిచయం చేయడానికి మేము సంతోషిస్తున్నాము.

## మలబార్ 2024




విశాఖపట్నం, అక్టోబర్ 14 ప్రభాతవార్త

సముద్రంలో మలబార్2024 వ్యాయామాలు జరుగుతున్నాయి. భాగస్వామ్య దేశాల షిప్‌లు మెరుగైన ఇంటర్ ఆపరేబిలిటీ, సినర్జీని ప్రదర్శిస్తూ తమ ఉనికిని చాటుకుంటున్నా దేశాల నేవీ అధికారులు.



## ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం చేస్తే చర్యలే

### విశాఖ సిటీ పోలీస్ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక"కు 58 ఫిర్యాదులు : నగర పోలీస్ కమిషనర్ శంఖబత్ర బాగ్చి

(విశాఖ క్రైమ్ - ప్రభాత వార్త)



విశాఖ నగర పోలీస్ కమిషనరేట్ లో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కు 58 ఫిర్యాదులు వచ్చాయని నగర పోలీస్ కమిషనర్ శంఖబత్ర బాగ్చి తెలిపారు. కాన్ఫరెన్స్ హాల్లో సీపీ ఆధ్వర్యంలో నగర సబ్-డివిజన్ ఏ.సి.పిలు, పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్‌లు, ఎస్సైలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో పాల్గొని 58 మంది నుండి ఫిర్యాదులు స్వీకరించారు. ప్రతీ ఫిర్యాదును సీపీ స్వయంగా పరిశీలించి సంబంధిత పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి, బాధితుల సమస్యలను తక్షణం పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం చేస్తే తగు చర్యలు తీసుకోవడతాయని అధికారులకు స్పష్టమైన ఆదేశాలను జారీ చేసారు. వచ్చిన ఫిర్యాదులలో కుటుంబ కలహాలు, భూ వివాదాలు, భార్య భర్తల గొడవలు, మోసానికి సంబంధించినవి, సివిల్ కేసుల విషయం సంబంధించిన ఫిర్యాదులు ఉన్నాయి.

## కాలుష్య రహిత నగరంగా విశాఖను తీర్చిదిద్దుదాం

### - నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి

(విశాఖపట్నం - ప్రభాత వార్త)



కాలుష్య రహిత నగరంగా విశాఖను తీర్చి దిద్దేందుకు నగర ప్రజలు సహకరించాలని నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి విజ్ఞప్తి చేశారు. సోమవారం ఆమె తమ క్యాంపు కార్యాలయం నుండి ప్రజా రవాణా వ్యవస్థ అయిన ఏపీఎస్ఆర్టీసీ బస్సులో జివిఎంసి ప్రధాన కార్యాలయానికి చేరుకొని అందరికీ ఆమె స్ఫూర్తి నిచ్చారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ నగరంలో కాలుష్యం విపరీతంగా పెరుగుతున్న దృష్ట్యా కాలుష్య నియంత్రణకు జివిఎంసి యంత్రాంగం వారంలో ఒకరోజు ప్రజా రవాణాలను ఉపయోగించాలనే నిర్ణయం మేరకు జివిఎంసి అధికారులు, ఉద్యోగులు ప్రజా రవాణాలను ఉపయోగిస్తున్నారన్నారు. ఎకో-వైజాగ్ అభివృద్ధి నేపద్యంలో ఎకో-జీరో పొల్యూషన్ కార్యక్రమాలలో భాగంగా విశాఖ నగర పర్యావరణ పరిరక్షణకు, కాలుష్య నియంత్రణకు జివిఎంసి అనేక అవగాహనా పరమైన కార్యక్రమాలు నిత్యం చేపట్టడం జరుగుతోందన్నారు. నగరంలో కాలుష్య నియంత్రణకు ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పరిశ్రమల యాజమాన్యాలు, స్వచ్ఛంద సంస్థలు, నగర ప్రజలు సహకరించి వారంలో ఒక్కరోజు ప్రజా రవాణా వ్యవస్థను లేదా సైకిళ్లను ఉపయోగించడం వలన విశాఖ నగరంలో కాలుష్యాన్ని పూర్తిగా నియంత్రించవచ్చునని అందుకు అందరూ సహకరించాలని నగర మేయర్ విజ్ఞప్తి చేశారు.

## జివిఎంసి "ప్రజా సమస్యల పరిష్కార వేదిక"లో 65 వినతులు

### నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి

(విశాఖపట్నం - ప్రభాత వార్త)



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పిజిఆర్ఎస్) కు 65 వినతులు వచ్చాయని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. సోమవారం జివిఎంసి ప్రధాన కార్యాలయం లోని పాత సమావేశ మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జివిఎంసి అదనపు కమీషనరు డి.వి.రమణ మూర్తితో కలిసి ఆమె నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి జివిఎంసికి సంబంధించి 65 అర్జీలు/ఫిర్యాదులు స్వీకరించడం జరిగిందని తెలిపారు. అందులో ముఖ్యంగా 1వ జోన్‌కు 01, 2వ జోన్‌కు 08, 3వ జోన్‌కు 10, 4వ జోన్‌కు 08, 5వ జోన్‌కు 09, 6వ జోనుకు 09, 7వ జోన్‌కు 01, 8వ జోన్‌కు 06, జివిఎంసి ప్రధాన కార్యాలయానికి 13 ఫిర్యాదులు అందాయని తెలిపారు. అలాగే జివిఎంసి అడ్మినిస్ట్రేషన్, అకౌంట్సు విభాగమునకు 01, రెవెన్యూ విభాగమునకు 06, ప్రజారోగ్య విభాగమునకు 08, పట్టణ ప్రణాళిక విభాగమునకు 35, ఇంజినీరింగు విభాగమునకు 11, ఉద్యాన వనం విభాగమునకు 03, యు.సి.డి విభాగానికి 01 కలిపి మొత్తంగా 65 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు.అనంతరం జీవీఎంసీ అదనపు కమిషనరు డి.వి.రమణమూర్తి మాట్లాడుతూ ఈ ఫిర్యాదులకు సంబంధించిన విభాగాధిపతులు ప్రజలు పెట్టుకున్న అర్జీలను/ ఫిర్యాదులను నిర్ణీత సమయంలో పరిష్కరించాలని వచ్చిన అర్జీలపై అధికారులు వెంటనే స్పందించి కార్యాచరణ చేపట్టాలని జివిఎంసి అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనరు ఆర్.సోమన్నారాయణ, ప్రధాన ఇంజనీర్ శివప్రసాద రాజు, డిసి(రెవెన్యూ) శ్రీనివాసరావు, డిడిహెచ్ ఎం.దామోదరరావు, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ ఇ.వాసుదేవరెడ్డి, ఎఫ్.ఎ, ఎ.ఓ మల్లికాంబ, పర్యవేక్షక ఇంజినీర్లు గోవిందరావు, శాంసన్ రాజు, రామమోహనరావు, కె.వి.ఎన్.రవి, సిటీ ప్లానరు మీనా కుమారి, డిపిఓలు చంద్రిక, కె.కనక మహాలక్ష్మి, యుసిడి పి.ఓ డి.లక్ష్మి, సిటీ వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ ఎన్.కిషోర్, స్పోర్ట్స్ డైరెక్టర్ రాజు, బయోలజిస్ట్ సాంబమూర్తి, ఆర్.ఎఫ్.ఓ హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

## "యువతే భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దుతుంది"




### సత్య విద్యా సంస్థల డైరెక్టర్ డా.మజ్జి శశిభూషణ్ రావు

విశాఖపట్నం,అక్టోబర్11, ప్రభాతవార్త

సీతం ఇంజనీరింగ్ కళాశాల పరిధిలో జరుగుతున్న కంబైండ్ యాన్యువల్ ట్రైనింగ్ క్యాంప్‌లో సత్య విద్యా సంస్థల డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశిభూషణ్ రావు గఎన్‌సిసి క్యాడెట్లతో నిర్వహించిన ఇంట్రాక్టివ్ సెషన్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా, ఎన్‌సిసి క్యాడెట్లను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రతి వ్యక్తి దేశ అభివృద్ధిలో తన పాత్రను ఎలా గుర్తించాలో, అలాగే ఎన్‌సిసి క్యాడెట్లు దేశసేవలో కీలకమైన పాత్రను పోషించవలసిన బాధ్యతను వివరించారు. భారత దేశ అభివృద్ధికి యువత అంతా కృషి చేయాలని క్రమశిక్షణతో, ఐకమత్యంతో మరియు సమయపాలనతో ఇది సాధ్యపడుతుందని అన్నారు. రతన్ టాటా జీవిత చరిత్రను వివరిస్తూ మనందరం కూడా ఆయన లాగా ఒక ప్రత్యేకతను సంతరించుకోవాలని కోరారు. అనుభవాలను పంచుకోవడంతో పాటు, నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ, దేశసేవలో ఎన్‌సిసి పాత్ర వంటి ముఖ్యాంశాలను చర్చించారు. క్యాడెట్స్‌కి ఉత్తేజాన్ని అందిస్తూ, భవిష్యత్తులో దేశసేవకు సిద్ధంగా ఉండాలని ఆయన సూచించారు. ఎన్‌సిసి క్రమశిక్షణ, నాయకత్వం, సామాజిక బాధ్యతలను ప్రాథమికంగా నేర్పడంతో పాటు, దేశ భవిష్యత్తు నిర్మాణంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని ఆయన పేర్కొన్నారు. అందరము సమిష్టిగా కృషి చేస్తే మనము పెట్టుకున్న గమ్యం 2047 నాటికి భారతదేశాన్ని ప్రపంచంలో మొదటి స్థానంలో ఉంచి అభివృద్ధి చెందిన దేశంగా గుర్తింపు పొందవచ్చు అని నొక్కి వక్కాణించారు. సీతం ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డివి రామ్మూర్తి, క్యాంప్ కమాండెంట్ తపస్ మండల్, డిప్యూటీ కమాండెంట్ పల్లవి వర్మ, సుబేదార్ మేజర్ అనిల్, అసోసియేట్ ఎన్‌సిసి అధికారులు మేజర్ శ్రీనివాసరావు, కెప్టెన్ సత్యవేణి, లెఫ్టినెంట్ కృష్ణ కిషోర్, లెఫ్టినెంట్ దినేష్, లెఫ్టినెంట్ లక్ష్మి, లెఫ్టినెంట్ ప్రశాంత్, సతీష్, సి ఎస్ ఓ కె. సత్యనారాయణ, పిడి మహేశ్వరరావు, 500 మంది ఎన్‌సిసి క్యాడెట్స్ పాల్గొన్నారు.

## కులపతి ఐ.వి.యల్. శాస్త్రి పేరిట పోస్టల్ స్టాంప్ విడుదల

మాధవధార, అక్టోబర్ 14, ప్రభాతవార్త



సంగీత జనకులం వ్యవస్థాపకులైన కులపతి ఐ.వి.యల్. శాస్త్రి పేరిట రూ.5 స్టాంపును ఇండియన్ పోస్టల్ డిపార్ట్మెంట్ ముద్రించడం ముదావహమని ఇన్కమ్ టాక్స్ ఆఫీసర్ వి.నాగ సూర్యారావు అన్నారు. విజయదశమి పర్వదిన సందర్భంగా సంగీత జనకులం విశాఖపట్టణం సీతమ్మధారలో శనివారం నిర్వహించిన సంగీత సభలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. సభలో కులపతి బుక్ ట్రస్ట్ కార్యదర్శి చింతలపాటి సత్యదేవ్ ప్రసంగిస్తూ శాస్త్రీయ సంగీతం ద్వారా ఇరవై వేలమందికి పైగా ఉచితంగా శిక్షణ మిచ్చిన సంగీత ఋషి పుంగవులు ఐ.వి.యల్. శాస్త్రిని అని ఆయన కొనియాడారు. మహాత్ముల ప్రణాళిక ఒక యజ్ఞంగా నిర్వహించ పడుతుందని ఆయన చెప్పారు. సంగీత జనకులం అధ్యక్షుడు ఇంద్రగంటి కాళీప్రసాద్ మాట్లాడుతూ తమ తండ్రి చూపిన మార్గంలో సంగీత జనకులం కృషి చేస్తుందన్నారు. గత 75 సంవత్సరాల నుండి విజయదశమి నాడు సరస్వతీ పూజ పేరిట సంగీత సభ నిరంతరాయంగా జరుగుతుందన్నారు. డాక్టర్ బి. విజయ ప్రసాద్, సి.హెచ్. గిరిధర్, సంగీత గురువులు ఐ.రమణీ ప్రసాద్, యస్.లక్ష్మి, ప్రసంగించారు. శైలేష్ సంగీత దంపతులు కార్యక్షమ నిర్వహణకు సహకరించారు. సంగీత జనకులం అధ్యాపకులు, ఉపాధ్యాయినులు, విద్యార్థులు చేసిన సంగీత కచేరి హృద్యంగా సాగింది.



## 17, 18లలో శిక్షణ తరగతులు

కొయ్యూరు అక్టోబర్ 14 ప్రభాతవార్త

ఈ నెల 17, 18 తేదీలలో అన్ని పంచాయతీల ఉప సర్పంచ్‌లకు, వార్డ్ మెంబర్లకు రెండు రోజుల శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్టు ఎంపీడీవో మేరీ రోజ్ తెలిపారు. ఈ శిక్షణా తరగతులు ఎంపిడిఓ కార్యాలయంలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జరుగుతాయని, మధ్యాహ్నం భోజన సదుపాయం ఏర్పాటు చేస్తున్నామని ఎంపీడీవో వివరించారు. ఈ శిక్షణా తరగతులను అన్ని పంచాయతీల ఉప సర్పంచులు, వార్డు మెంబర్లు సద్వినియోగపరుచుకోవాలని ఎంపీడీవో కోరారు.

## 23,24న వైజాగ్ జూనియర్ లిటరేచర్ ఫెస్ట్




విశాఖపట్నం, అక్టోబర్ 14, ప్రభాతవార్త

లాంటర్న్ కల్చర్ అండ్ లిటరేచర్ వెల్ఫేర్ సొసైటీ ద్వారా వైజాగ్ జూనియర్ లిటరేచర్ ఫెస్ట్ బీచ్ రోడ్‌లోని హవా మహల్‌లో నవంబర్ 23,24 తేదీల్లో నిర్వహిస్తున్నామని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఓ ప్రైవేటు వాటిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ లాభాపేక్ష లేని సంస్థ. 2018లో అత్యంత ప్రశంసలు పొందిన, ప్రారంభ సమయం నుండి, సొసైటీ నవంబర్ 2018, నవంబర్ 2019, జనవరి 2023, నవంబర్ 2023లో సాహిత్యం, నాటక రంగానికి సంబంధించిన నాలుగు ఈవెంట్లను నిర్వహించిందన్నారు. ప్రతి ఈవెంట్‌కు 3000 కంటే ఎక్కువ మంది విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు హాజరయ్యారు. ఇంట్లో, ఇప్పుడు పాఠశాలల్లో కూడా తెరల ఆధిపత్యం ఎక్కువగా ఉన్న సమాజంలో యువ తరానికి పుస్తకాల యొక్క అనేక కోణాలను బహిర్గతం చేయడం, చదవడం, సాహిత్యం, భాష యొక్క ఆనందాన్ని వారికి పరి చయం చేయడం మా లక్ష్యం. మంచి భాషకు గురికావడం వల్ల మానసిక పరిధులు విస్తృతం అవుతాయని, మంచి విలువ వ్యవస్థను పెంపొందించవచ్చని మేము నమ్ముతున్నాము. రూపా పాయ్, కపిల్ పాండే, జీవా రఘునాథ్, అశోక్ రాజగోపాలన్, అధ్యాపకులు వంటి ప్రఖ్యాత వ్యక్తులు, బాల సాహిత్యం, విద్య, కథలు చెప్పే రంగంలో ఇతరులలో ఉన్నారు. పూణేకు చెందిన స్వతంత్ర థియేటర్ గ్రూప్, ప్రసిద్ధ పంచతంత్ర కథలు, విక్రమ్, బేతాల్ వంటి భారతీయ జానపద కథల పాత్రలను వేదికపైకి తీసుకురానుంది. సృజనాత్మక రచన "ప్యానెల్ చర్చలు "కథలు కథనాన్ని ఉపయోగించి డ్రామాటైజ్డ్ రీడింగ్ రచయిత రీడింగ్లను ఉపయోగించి ఉపాధ్యాయ శిక్షణ, ప్రదర్శన, విక్రయం కోసం భారతీయ ప్రచురణకర్తల పుస్తక ప్రదర్శన వంటి మూడు నిర్దిష్ట వయోవర్గాల కోసం సెషన్లు నిర్వహించబడతాయాన్నారు.

## రాష్ట్రంలో ప్రజా పరిపాలన కొనసాగుతోంది : తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్



విశాఖపట్నం, అక్టోబర్ 14, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం.. ప్రజలకు అనుకూలమైన నిర్ణయాలు తీసుకొని ముందుకు వెళుతున్నదని తెలు గు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ అన్నారు. ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణ శారదా పీఠానికి అధిపతి అని చెప్పుకుంటున్న ఎస్.ఎన్.పాల్ (స్వరూపానందేంద్ర సరస్వతి) హిందూయిజం ముసుగుతో గత అరాచక వైసిపి ప్రభుత్వం నుంచి కారు చౌకగా భూములను కొట్టేసిన అంశంపై.. దృష్టి సారించాలని తాము విజ్ఞప్తి చేసిన వెంటనే స్పందించిన కూటమి ప్రభుత్వం వివరాలు సేకరించిందన్నారు. ఇదే అంశమై భీమి లి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రామ్ మాట్లాడుతూ.. కమర్షియల్ గా ఎకరా 15 నుంచి 20 కోట్ల రూపాయలు విలువ చేసే15 ఎకరాల భూములను కేవలం లక్ష రూపాయలు చొప్పున ఎస్.ఎన్.పాల్ (స్వరూపానందేంద్ర సరస్వతి) చేజిక్కించు కున్నారన్నారు. ఈ క్రమంలోనే తెలుగు శక్తి ఉద్యమస్ఫూర్తితో పీఠం అక్రమాలపై గళం ఎత్తడం, జిల్లా కలెక్టర్‌కు, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు చివరకు ప్రధానమంత్రి, రాష్ట్రపతికి ఫిర్యాదులు చేసా మన్నారు. ప్రభుత్వం ఎస్.ఎన్.పాల్ (స్వరూపానందేంద్ విఆదేశించిందన్నారు. ఆదేశాలకు అనుగుణం గానే సంబంధిత అధికారులు భూముల వాస్తవ విలువ, ఎస్.ఎన్.పాల్ చెల్లించిన ధర విలువ వివరాలను ప్రభుత్వానికి నివేదించారన్నారు. తెలుగు శక్తి విజ్ఞప్తికి స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు బి.వి.రామ్ ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు.

### రాజధాని పేరుతో ఇన్సైడ్ ట్రేడింగ్


విశాఖకు రాజధాని పేరుతో వైసిపి నాయకులు విశాఖలో భారీ ఎత్తున ముఖ్యంగా భీమిలిలో ఇన్సైడ్ ట్రేడింగ్ కు పాల్పడ్డారని బి.వి.రామ్ ఆరోపించారు. పెద్ద ఎత్తున స్థలాలను అక్రమించుకోవడం, లేదా అతి తక్కువ ధరను స్థలం యజమానులకు చెల్లించి దక్కించుకోవడం చేశారన్నారు. ఈ అక్రమాలపై కూడా ప్రభుత్వం తక్షణమే దృష్టి సారించి బాధ్యతలకు న్యాయం చేయాలన్నారు. విలేకరుల సమావేశంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు, విశాఖ జిల్లా కార్యదర్శి బోడెపూడి దొరబాబు, డాక్టర్ పపూర్ నికుంజ్, జి.పోలరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు ఉచిత డీఎస్సీ శిక్షణకు ఆన్లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ

పాడేరు,అక్టోబర్14,ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, సాంఘిక సంక్షేమ శాఖ, గిరిజన సంక్షేమ శాఖ అమరావతి వారి ఉత్తర్వుల మేరకు, రాష్ట్రములో షెడ్యూల్డ్ కులముల, షెడ్యూల్డ్ తెగల అభ్యర్థులకు డి.ఎస్.సి పరీక్ష కొరకు ఉచిత భోజన మరియు వసతి సౌకర్యములతో కూడిన మూడు నెలల పాటు శిక్షణ పొందుటకు ఆన్లైన్ పోర్టల్స్‌లో ఎదో ఒక దానిలో అభ్యర్థులు దరఖాస్తు నమోదు చేసుకోవాలి. దరఖాస్తు నమోదు చేసుకొనుటకు పైన తెలిపిన ఆన్లైన్ పోర్టల్స్‌లో ఈ నెల 11 వ తేదీ నుండి :21 వ తేదీ వరకు అవకాశం ఉందని అల్లూరి సీతారామరాజు జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ జిల్లా ఎస్సీ సంక్షేమ ,సాధికారత అధికారి జి.జనార్ధన్ రావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎస్.జి.టి లకు ఇంటర్మీడియట్ తో పాటు డైట్ సెట్, టెట్, స్కూల్ అసిస్టెంట్స్ కు డిగ్రీ మరియు బి.ఈడి, టెట్ విద్యార్హతలు కలిగిన వారు అర్హులు. అభ్యర్థుల కుటుంబ వార్షికాదాయం రూ.2,50,000ల లోపు కలిగిన విద్యార్థులు అందరూ అర్హులు. ఆన్లైన్ పరీక్ష ద్వారా ఎంపిక చేయబడును. కావున ప్రభుత్వం కల్పిస్తున్న ఈ సదుపాయమును సద్వినియోగం చేసుకొనవలిసిందిగా జిల్లా ఎస్సీ సంక్షేమ, సాధికారత అధికారి, సాంఘిక సంక్షేమ శాఖ కోరారు. ఆన్లైన్ దరఖాస్తు నమోదు గడువు 11 నుండి 21వ తేదీ వరకు హాల్ టికెట్స్ డౌన్ లోడింగ్, 22నుండి 25 వరకూ ఆన్లైన్ పరీక్ష ఈ నెల 27 తేదీన 27న మెరిట్ లిస్ట్ ప్రకటణ, 28న జిల్లాల వారీగా ఎంపికైన వారి లిస్టు ప్రకటణ, 30నకోచింగ్ సెంటర్ వారీగా అభ్యర్థుల ఎంపిక వచ్చే నెల 3న కోచింగ్ 6వ తేదీ నుంచి పూర్తి వివరాల కోసం ఆన్లైన్ పోర్టల్స్‌లో చూడాలనీ అయన కోరారు.

## ఏటి గైరంపేట గ్రామంలో మందు గుండు సామగ్రి నిల్వలపై దాడులు నిర్వహించిన సీఐ రేవతమ్మ



నర్సీపట్నం, అక్టోబర్ 14,ప్రభాతవార్త

ఏటిగైరంపేట గ్రామంలో దాడులు నిర్వహించి కేతవరపు జగదీష్ వయస్సు 46 సంవత్సరాలు వారీగా వైశ్యులు, తన కిరాణా షాప్‌లో లక్ష రూపాయలు విలువచేసే మందు గుండు సామాగ్రిని అనుమతులు లేకుండా నిల్వ ఉంచడంపై నర్సీపట్నం రూరల్ సీఐ రేవతమ్మ తమ పోలీసు సిబ్బంది దాడులు చేసి సరకు నుస్వాధీనం చేసుకున్నారు.రెవిన్యూ అధికారులు పోలీసు అధికారులు మందుగుండు సామగ్రి ను ఒక గదిలో భద్రపరిచి సిజ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ అనుమతులు లేకుండా మందు గుండు సామాగ్రి నిల్వచేసిన అమ్మకాలు చేపట్టిన వారిపై కేసులు నమోదు చేసి చట్టపరంగా చర్యలు తీసుకుంటామని అన్నారు.

## దుర్గాదేవి శరన్నవరాత్రి వేడుకల్లో ఎమ్మెల్యే వంశీకృష్ణ



ఆరిలోవ, అక్టోబర్ 14, ప్రభాతవార్త

స్థానిక 12వ వార్డు పరిధిలోగల పెదగదిలి ప్రాంతంలో గత 20 సంవత్సరాలు ధూళి బ్రదర్స్ ఆధ్వర్యంలో దుర్గాదేవి శరన్నవరాత్రులు నిర్వహిస్తున్నారు. ఈ వేడుకలకు జనసేన పార్టీ దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే, నగర జనసేన అధ్యక్షులు సి.హెచ్. వంశీకృష్ణ శ్రీనివాస్ హాజరయ్యారు. వంశీకృష్ణను శ్రీ కృష్ణ యువజన సేవ సంఘం సభ్యులు పూలమాలలతో ఘనస్వాగతం శాలువతో సత్కరించారు. అనంతరం ఆయన ప్రత్యేక పూజల్లో పాల్గొని భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, జనసేన నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అమెజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్‌లో ఇల్లు, కిచెన్ అవుట్ డోర్స్ విస్తృత శ్రేణి

విశాఖపట్నం, అక్టోబర్ 14, ప్రభాతవార్త

పండుగ సీజన్ ఆరంభమవడంలో అమెజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ 2024 సమయంలో అందుబాటులో ఉన్న హోమ్, కిచెన్ అవుట్ డోర్స్‌లో విస్తృత శ్రేణి ఉత్పత్తులతో మీ ఇంటిని మెరుగు పరచండి ఆగారో ప్రెస్టీజ్,ప్రెస్టీజ్ సెల్లో కోహ్లర్ నీలకమల్ క్యాబో గోద్రేజ్ బాష్ ఇంకా ఎన్నో ప్రముఖ బ్రాండ్స్ పై ఉత్తేజభరితమైన డీల్స్ అందుబాటులోకి తీసుకువచ్చింది. అమెజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ సమయంలో విక్రేతల నుంచి గొప్ప డీల్స్ తో ఇక్కడ కొన్ని ప్రసిద్ధి చెందిన హోమ్, కిచెన్ అవుట్‌డోర్స్ ఉత్పత్తులు అందుబాటులో ఉన్నాయి.ఉపకరణాలపై ఉత్తేజభరితమైన ఆఫర్లు ఇంటి కోసం ఆగారో రెజెన్సీ ఎయిర్ ఫ్రైయర్ 12లీ ఆగారో రెజెన్సీ ఎయిర్ ఫ్రైయర్ తెలివిగా వేయించండి పోవర్ హీటింగ్ రక్షణ, ఎల్ఇడి స్క్రీ ఆటోమేటిక్‌షాట్ ఆఫ్ ఇంకా ఎన్నో ఆధునిక ఫీచర్లతో ఇది లభిస్తోంది. రూ.82998 దీనిని అమెజాన్ డాట్ ఇన్‌పై పొందవచ్చు దీంతోపాటు హోమ్‌ కిచెన్ అవుట్ డోర్‌కి సంబంధించిన అనేక ఉత్పత్తులుఅందుబాటులో ఉన్నాయి.

## లక్కీ లాటరీ..

7వ పేజీ తరువాయి..

తక్కువ కాదని లాటరీ లో పాల్గొన్నారు. కొంతమంది ఒక్కో దుకాణానికి అవకాశం ఉన్నంత వరకూ 25,50,100 దరఖాస్తులు కూడా చేసుకున్నట్లు తెలుస్తూంది. పోతే దరఖాస్తు సొమ్ము రూ.2 లక్షలే పోతుందని, వస్తే లాటరీ కొట్టేసినట్లేనంటూ నేతలు తమ వారిని ప్రోత్సహించారు. కొన్ని చోట్ల అనుమానం రాకుండా మహిళలచే దరఖాస్తులు వేయించారు. దీంతో మహిళామణులంతా తమ అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు హాజరయ్యారు. విశాఖ జిల్లా వ్యాప్తంగా 155 దుకాణాలకు మొత్తం 4129 దరఖాస్తులొచ్చాయి. ఒక్కో దుకాణానికి 26 నుంచి 30 వరకు దరఖాస్తులందాయి. తక్కువ దరఖాస్తులు వచ్చాయని ప్రభుత్వం దరఖాస్తు గడువు పెంచినప్పటికీ ఏపీలో చాలా చోట్ల దసరా సెలవులతో బ్యాంకు సెలవులు రావడం కూడా కొంత ఇబ్బంది పడ్డారు. సోమవారం సాయంత్రానికి లాటరీ ప్రక్రియ ముగిసి లాటరీ గెలుపొందిన అభ్యర్థులకు ప్రత్యేక గుర్తింపు నంబర్ కేటాయిస్తామని వారు అక్కడి చూపించినపోతే జాబితాలోని ఆ తర్వాతి రెండు నంబర్లకు రిజర్వు పేరిట మరో వ్యక్తికి దుకాణం కేటాయిస్తామని అధికారులు తెలిపారు. విశాఖ సిటీ పోలీస్ కమిషనర్ డాక్టర్ శంకబ్రత బగ్చి ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు. వారంతా మంగళవారం మద్యం స్టాక్‌ను విడిపించుకొని బుధవారం నుంచి దుకాణాల్లో అమ్మకాలు మొదలుపెట్టుకో వచ్చంటూ అధికారులు ప్రకటించారు. ఈ మేరకు తొలి విడత ప్రభుత్వానికి చెల్లించాల్సిన సొమ్మును కూడా బ్యాంకుల్లో జమ చేయాల్సి ఉంటుంది. ఇలా విశాఖ జిల్లాలో 4129 దరఖాస్తులు, అల్లూరిజిల్లాలో 1205, అనకాపల్లి జిల్లాలో 3289 దరఖాస్తులందినట్లు ఎక్సైజ్ డీసీ కార్యాలయ వర్గాలు తెలిపాయి.

### విశాఖలో ఓ వ్యక్తి అతితెలివి ...155 షాపులకు దరఖాస్తు చేశారు..

విశాఖలో ఓ వ్యక్తి తన అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు అతి తెలివితో 155 మద్యం షాపులకు గాను 155 షాపులకు దరఖాస్తు చేశారు. అంటే ఒక్కో షాపైనా తనకు రాకపోదా అని అను కున్నారో ఏమో గాని అధికారులు లాటరీ తీసే సమయంలో ఆయన పేరు ప్రతిసారి వచ్చింది. అంటే ఒక్కోషాపు కు రూ 2 లక్షల ప్రకారం మొత్తం రూ.3 కోట్ల 10 లక్షలతో దరఖాస్తు చేశారు.

## విక్రమ్‌దేవ్ వర్మ సంస్థానంలో ఘనంగా దసరా ఉత్సవాలు



జగదాంబ,అక్టోబర్ 14, ప్రభాతవార్త

కళాప్రపూర్ణ జైపూర్ మహారాజు స్వర్గీయ విక్రమ్‌దేవ్‌వర్మ సంస్థానంలో దసరా ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిరు పేదలకు వస్త్రాల పంపిణీ, అన్నసంతర్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కోరాపుట్, నౌరంగాపూర్ పరిసర ప్రాంతాల నుంచి ఆదివాసీలు పెద్దఎత్తున తరలివచ్చి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. మహారాణి సారికాదేవి నేతృత్వంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. జూపైర్ ఎమ్మెల్యే తార ప్రసాద్ భానువతి, జూపూర్ కలెక్టర్ వి.కీర్తివాసం, సన్యాసిరెడ్డి, డిఐజి నితిశేఖర్; ఎస్పీ, రోహిత్‌వర్మ, జైపూర్ అధికారులు అంకిత్‌వర్మ, నరేంద్రమహంతి, కిషన్‌రాథోడ్ స్థానికులు పెద్దలు పాల్గొన్నారు.

## జీవనోపాధికల్పించాలని కోరుతూ డిబ్బపాలెం మత్స్యకార మహిళల కలెక్టర్‌కు వినతి



జగదాంబ,అక్టోబర్ 14, ప్రభాతవార్త

డిబ్బపాలెం మత్స్యకార కుటుంబా లకు చెందిన తాము గంగవరం పోర్టుకోసం భూములు దారాదత్తం చేసామని, వేటలేక చేసుకును జీవనోపాధి కూడా కోల్పోయామని ఇప్పటివరకు మాకు పోర్టుయాజమా న్యం తుది ప్రయోజనాలు కల్పించలేదని జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. డిబ్బపాలెంకు చెందిన కదిరి దసం, తెడ్డ ఎల్లమ్మ, కదిరి ఎల్లమ్మ, కంటుముచ్చు ముత్యమ్మ అనే మహిళలు మాకు 15 సం.గా తాము గంగవరంపోర్టు యాజమాన్యం నుంచి ఎటువంటి ప్రయోజనాలు పొంద లేదన్నారు. భర్తను కోల్పోయి జీవనోపాధి లేక కూలిపనులు చేసుకుని బతుకుతున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గంగవరం పోర్టుకోసం భూములు సేకరించిందని, అప్పట్లో తాము భూములు ఇచ్చినప్పటికీ, ఇక్కడున్న ఉపాధిగాని పొందలేకపోయా మన్నారు. ఇళ్లకేటాయింపుల్లో అనేక అవకతవకలు జరిగాయని ఆరోపించారు. మాకు జీవనాధారమైన వేటవేట చేసుకుని బతికేవారమని, ప్రస్తుతం అది కూడా లేక అనేక సమస్యలతో సతమతమవుతున్నామని తెలిపారు. జిల్లా కలెక్టర్ తమకు న్యాయంచేసి తమను ఆదుకోవాలని కన్నీటిపర్యంతమయ్యారు.

## ఏకాదశి సందర్భంగా సింహాద్రిప్పన్న తిరువీధి మహోత్సవం

సింహాచలం, అక్టోబర్ 14, ప్రభాతవార్త

సింహాచలంలో వేంచేసిన సింహాద్రిప్పన్నకు ఏకాదశి సందర్భంగా అప్పన్నకు, అమ్మవార్లకు ఘనంగా తిరువీధి మహోత్సవం నిర్వహించారు. మంగళవాయిద్యాలతో స్వామి వారిని ఊరేగించి శ్రీస్వామి వారికి విశేష పూజలు నిర్వహించారు. ఆలయ సిబ్బంది, అర్చకులు, ప్రధాన అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

## గ్రామీణ అభివృద్ధికి పెద్దపీట

భీమిలి, అక్టోబర్ 14, ప్రభాతవార్త

గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. పల్లె పండుగలో భాగంగా భీమిలి మండలం గొల్లల తాళ్లవలసలో రూ.30లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్లకు సోమవారం ఆయన శంకుస్థాపన చేశారు. భీమిలి ఆనందపురం పద్మనాభం మండలాల్లో 72కోట్ల నిర్మాణాల కోసం రూ.16.73కోట్లు ఖర్చు చేస్తున్నామని వివరించారు. భీమిలి మండలానికి రూ.6.68 కోట్లు ఆనందపురం మండలానికి రూ.5.77 కోట్లు చొప్పున కేటాయించినట్లు తెలిపారు. గ్రామీణ ఉపాధి హామీ పథకానికి రూ.30.14 కోట్లు ఖర్చు చేస్తున్నామన్నారు. 102ఎకరాల్లో ఉద్యాన పంటలు 119ఎకరాల్లో మొక్కలు నాటుతున్నారని చెప్పారు. కూటమి ప్రభుత్వం సంక్షేమంతో పాటు అభివృద్ధికి సమప్రాధాన్యమిస్తున్నామని పేర్కొన్నారు. వారంరోజుల పాటు జరిగే పల్లె పండుగ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు కోరాడ రాజబాబు, పంచకర్ల సందీప్, కె.రామనాయుడు, జెడ్పీటీసీ గాడు వెంకటప్పుడు, భీమిలి టిడిపి అధ్యక్షుడు డిఎవన్ రాజు ఎంపిటీసీ కోరాడ రమణ తదితరులు పాల్గొన్నారు.

## విశాఖలో మరిన్ని ఐటి కంపెనీల స్థాపనకు..

విశాఖపట్నం, అక్టోబర్ 14, ప్రభాతవార్త

గత పది సంవత్సరాలుగా ఐటీ సేవలు అందిస్తున్న టెక్ సొల్యూషన్స్ సంస్థ మారికవలస లో కొత్త ఆఫీసును ఎంపీ శ్రీభరత్ ప్రారంభించారు. ప్రభుత్వం ప్రోత్సాహం , పాలసీ అభివృద్ధి ఈసందర్భంగా శ్రీభరత్ మాట్లాడుతూ టెక్ వంటి కంపెనీలు విశాఖలో మరింతగా రావాలి అని అన్నారు. ప్రభుత్వాలు కంపెనీలకు ఊతం అందించే విధంగా పాలసీలను రూపొందిస్తున్నాయని ఆయన వెల్లడించారు.

### ఉద్యోగ అవకాశాల సృష్టి..

ఎంపీ శ్రీభరత్ మాట్లాడుతూ టిసిఎస్ వంటి సంస్థలు రానున్న రోజుల్లో 10వేల వరకు ఉద్యోగ అవకాశాలను కల్పించనున్నాయని వెల్లడించారు. ఇన్ఫోసిస్ సంస్థకు సంబంధించి మరిన్ని ఉద్యోగాలు కల్పించేందుకు ప్రభుత్వం వారితో చర్చలు జరుపుతోందని ఆయన వివరించారు. యువతకు ఉద్యోగాల సృష్టికి సూచనలు శ్రీటెక్ వంటి కంపెనీలు యువతకు ఉద్యోగాల కల్పనకు తీసుకోవలసిన సూచించారు. ప్రభుత్వ , ప్రైవేట్ రంగాల సహకారం ద్వారా ప్రాంతీయ అభివృద్ధి సాధించేందుకు ఈ చర్యలు అవసరమని ఆయన తెలిపారు. ఈకార్యక్రమానికి పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయరాజు , జనసేన ఇన్చార్జి పంచకర్ల సందీప్ పాల్గొన్నారు.

## మీషోతో మామార్ట్ భాగస్వాములు

ఆరిలోవ, అక్టోబర్ 14, ప్రభాతవార్త

వ్యక్తిగత సంరక్షణ బ్రాండ్‌లో ఒకటైన మామార్ట్ మీషోతో భాగస్వామ్యం కలిగి ఉందని ఈ సహకారం అధిక-నాణ్యత గల వ్యక్తిగత సంరక్షణ ఉత్పత్తులను లోతైన చొచ్చుకుపోయే ప్రాంతాలకు మరింత అందుబాటులోకి తీసుకురావడానికి, అభివృద్ధి చెందుతున్న ప్రాంతాలలో వృద్ధిని పెంచడానికి సెట్ చేయబడిందని మామార్ట్ ప్రతినిధి తెలిపారు. టైర్ 3, అంతకు మించిన మార్కెట్లలో ఇ-కామర్స్‌కు కీలకమైన డ్రైవర్‌గా ఉద్భవించిందని, మీషో యొక్క విస్తారమైన నెట్‌వర్క్ ద్వారా ముఖ్యంగా చిన్న పట్టణాలు, సెమీ-అర్బన్ ప్రాంతాలలో ప్రీమియం, సహజమైన, టాక్సిన్-రహిత వ్యక్తిగత సంరక్షణ ఉత్పత్తులకు పెరుగుతున్న డిమాండ్‌ను ఉపయోగించుకోవాలని మామార్ట్ లక్ష్యంగా పెట్టుకుందన్నారు.

## అపోలో చెస్ట్ పెయిన్ క్లినిక్ ప్రారంభించిన హోంమంత్రి అనిత



ఆరిలోవ, అక్టోబర్ 14, ప్రభాతవార్త

యువత పెరుగుతున్న ఆకస్మిక గుండె మరణాలను ఎదుర్కొనేందుకు ఆరిలోవ హెల్త్‌సిటీ ప్రాంగంలో ఉన్న అపోలో హాస్పటల్స్ అపోలో చెస్ట్ పెయిన్ క్లినిక్ ను హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత చేతులు మీదుగా జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కష్ట సమయాలలో రోగులకు సహాయం చేసి వైద్యుల సేవలు ప్రశంసనీయమన్నారు. గుండె జబ్బులు వంటి తీవ్రమైన అనారోగ్య సమస్యలు వచ్చినప్పుడు ... మనకు మొదట గుర్తుకు వచ్చే పేరు అపోలో అన్నారు. రోగులకు సులభంగా స్నేహ పూర్వకంగా వైద్యం అందించడంలో తన కర్తవ్యాన్ని కొనసాగిస్తూ.. ఇప్పుడు చెస్ట్ పెయిన్ క్లినిక్ ప్రారంభించిందని తెలిపారు. ఛాతి నొప్పి తో బాధపడే ఎవరికైనా ఇది తక్షణ సహాయం అందిస్తుందని,ఆ నొప్పి గుండెకు సంబంధించినది కాకపోతే, ఇతర కారణాల వల్ల కలిగే నొప్పి మధ్య తేడాను తెలుసుకోవడం కష్టమేనన్నారు. ఒకప్పుడు గుండె సమస్యలు వృద్ధుల సమస్యగా ఉండేదని, జీవనశైలిలో మార్పులు, కోవిడ్-19 తర్వాత యువతలో ఆధికంగా కనిపిస్తున్నాయని, ఈ సమస్యనను ప్రారంభ దశలో గుర్తించడం, చికిత్స అవసరమని తెలిపారు. నొప్పిపై సందేహం ఉన్నవారికి ఈ క్లినిక్ తక్షణ వైద్య పరీక్షు అందించే అవకాశాన్ని కల్పిస్తుందన్నారు. గుండె జబ్బులు విస్తృతంగా పెరుగుతున్నాయని, గ్రామీణ ప్రాంతాల వారి కోసం అపోలో హాస్పటల్స్ గుండె ఆరోగ్యంపై వీడియోలు, ఇతర సమాచారాన్ని రూపొందించాలని కోరారు. గుండె జబ్బు లక్షణాలు, నివారణ చిట్కాలు, వ్యాయామాలు, జీవనశైలిలో మార్పులపై ప్రజలు అవగాహన కల్పించాలని తెలిపారు. అపోలో రీజినల్ సీఈఓ వై. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ చాతి నొప్పి క్లినిక్ సేవలు అపోలో హాస్పటల్స్ రామనగర్, హెల్త్ సిటీలో గల అపోలోలో అందుబాటులో ఉన్నాయని, చాతి నొప్పి లక్షణాలు కనిపిస్తే సమీప క్లినిక్‌ను సంప్రదించవచ్చునన్నారు. ఈ ప్రత్యేకమైన క్లినిక్‌లు ఛాతీ నొప్పికి సంబంధించిన సమస్యలను పరిష్కరించడానికి ఏర్పాటు చేశామన్నారు.

## ఇండియా డెవలప్‌మెంట్ ఫౌండేషన్ డేటా ఆదార పద్ధతి ఆవిష్కరణ

విశాఖపట్నం, అక్టోబర్ 14, ప్రభాతవార్త

ఇండియా డెవలప్‌మెంట్ ఫౌండేషన్ ఒక ప్రైవేట్, లాభాపేక్ష లేని పరిశోధనా సంస్థ, అన్ని ఆన్‌లైన్ గేమింగ్ ఫార్మాట్‌లలో నైపుణ్యం ప్రాముఖ్యాన్ని గణాంకపరంగా నిర్ణయించగల పరిమాణాత్మక ఫ్రేమ్ వర్క్ ను అందించే ఆన్‌లైన్‌గేమ్‌లలో నైపణ్యం పా త్ర నమూనా పై ఒక నివేదికను ప్రచరించింది. అనుభవం ద్వారా నైపుణ్యం ఎలా సంపాదించబడుతుందో చివరికి ఆన్‌లైన్ గేమింగ్‌లో గెలుపును నిర్ణయిస్తుందో అర్ధం చేసుకోవడానికి సైద్ధాంతిక ఫ్రేమ్‌వర్క్‌ను అందించడానికి ఇది మొదటి అధ్యయనం భారతీయ గేమింగ్ వన్వెన్షన్ 2024లో పాలసీ రూపకర్తలు పరిశ్రమ వాటాదారులచే నివేదిక ప్రారంభించబడింది. ఫౌండేషన్ రీసెర్చ్ డైరెక్టర్ ప్రో.శుభాషిస్ గంగోపాధ్యాయ మాట్లాడుతూ చట్టపరమైన ఆన్‌లైన్ గేమింగ్ రక్షించడానికి బెట్టింగ్ గ్యాంబ్లింగ్‌ఫ్లాట్‌పారమ్ విస్తరణ నుంచి ఉత్పన్నమయ్యే నష్టాలను తగ్గించడానికి నైపుణ్య అదృష ఆటల మధ్య వ్యత్యాసం అదృష్ట ఆటలను వేరు చేయడానికి ఆబ్జెక్టివ్ గేమ్ టెస్టింగ్ ఫ్రేమ్‌వర్ క్‌ను ఏర్పాటు చేయడం చాలా ముఖ్యం.ఈపేపర్ ఒక సాధారణమైన స్కోరింగ్ ఫ్రేమ్‌వర్క్‌ను అభివృద్ధి చేస్తుంది. ఏడు గణాంక పరీక్షలను ఉపయోగించి నైపుణ్యాల ఆధిపత్యాన్ని పరీక్షించడానికి దీనిని ఉపయోగిస్తుంది. ఏదైనా ఆన్‌లైన్ గేమ్‌లో నైపుణ్యం యొక్క ప్రాముఖ్యాన్ని పరీక్షించడానికి సమగ్ర ఫ్రేమ్‌వర్క్‌ను అందిస్తుంది అన్నారు.

## గద్దర్ సాహిత్యం ఎప్పటికి నిలిచే ఉంటుంది

### భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు



విశాఖపట్నం, అక్టోబర్ 14, ప్రభాతవార్త

ద్వారకానగర్ పౌరగ్రంథాలయంలో సాయంత్రం ఈనెల 20న గద్దరన్న యాదిలో కార్యక్రమం నిర్వహించడం ఎంతో శుభ పరిణామం అని గంటా శ్రీనివాసరావు అన్నారు. ఈసందర్భంగా తన స్వగృహంలో పోస్టర్ ఆవిష్కరించారు అనంతరం గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ గద్దర్ తన జీవిత కాలం పేద, సామాన్య, మధ్యతరగతి ప్రజల కోసం సాహిత్యాన్ని రాస్తూ తన పాటల ద్వారా చైతన్యం తీసుకొచ్చారని అన్నారు. అనేక ఉద్యమాలకు తన పాట శక్తివంతంగా ఉంటుందని ఎప్పటికి గద్దర్ పాట ఈ తెలుగు రాష్ట్రాలలో ఏదో ఒక మూల వినిపిస్తూనే ఉంటుందని గంటా అన్నారు. తన జీవించినంత కాలం పాటతోటే ప్రశ్నించాడని గద్దర్నీ గుర్తు చేసుకున్నారు. అనేక కళా సంస్థలు కళాకారులు రచయితలు మేధావులు, విద్యార్థులు అంతమంది కలిసి గద్దర్ నువ్వు గుర్తు చేసుకోవడంలో గద్దర్ సాహిత్యాన్ని స్మరించుకోవడంలో గద్దర్ సాహిత్యాన్ని స్మరించుకోవడంలో కళా సమస్యలు చేస్తున్న కృషిని బట్టి తెలుస్తుందని అన్నారు. ఈకార్యక్రమంలో కోరాడ రాజబాబు, డాక్టర్ పంచికర్ల సందీప్ ప్రజాగాయకుడు మజ్జి దేవిశ్రీ, పర్యావరణ కళామండలి రాష్ట్ర సహాయ కార్యదర్శి కొయ్య రామకృష్ణ యాదవ్ పాల్గొన్నారు.

## ముగిసిన శరన్నవరాత్రి ఉత్సవాలు



జగదాంబ,అక్టోబర్ 14, ప్రభాతవార్త

సుబ్బలక్ష్మి నగర్ చింతామణి గణపతి దేవాలయం కమిటి ఆద్వర్యంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపంలో మహిషాషురమర్ధినిగా కొలువుదీరి ఉన్న శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్స వాలు అర్చనలు కుంకు మార్చునలు 108 మంది ముత్తైదువులకు తాంబూ లాలు, ప్రత్యేక పూజలతో ఘనంగా ముగిశాయి. అమ్మవారికి ఏర్పాటుచేసిన వాహనంలో స్థానికంగా తిరువీధి నిర్వహించిన అనంతరం సాగరంలో నిమజ్జనం చేసారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు సివిఎస్ఎల్ రాజు, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవిరాజశేఖర్, ఎం.శ్రీను, యుగంధర్,నానాజీ, చరణ్‌కుమార్, హరీష్ స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరాజరాజేశ్వరిగా ఉమాదేవి



జగదాంబ,అక్టోబర్ 14, ప్రభాతవార్త

టూటౌన్ పోలీస్‌స్టేషన్ దరి దేవాదాయ ధర్మాదాయశాఖ శ్రీశివరామ కృష్ణదేవాలయంలో శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్స వాల సందర్భంగా ఉమాదేవి శ్రీరాజరాజేశ్వరిగా భక్తులకు దర్శనం ఇచ్చారు. ఆలయ అర్చకులు భార్గవర్మ సాంప్రదాయరీతిలో ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయప్రాంగణంలో మహిళలు సామూహికంగా శ్రీలలితా సహస్రనామం పారాయణం చేసారు. అమ్మవారికి ప నైవేద్యం మంత్రపుష్పములు సమర్పించి దివ్యమంగళ హారతులు ఇచ్చారు. విచ్చేసిన భక్తులందశ్రీరాజరాజేశ్వరి అవతారంతో శ్రీదేవి శ్రీశరన్నవరాత్రి ఉతసవాలు ఘనంగా ముగిసాయి. విచ్చేసిన భక్తులందరికి తీర్థప్రసాదాలు అందచేసారు. ఈకార్యక్రమంలో ఆలయ ఇఒ జివి రమాభాయి,ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త ఎంవిరాజశేఖర్, మన్మధరెడ్డి, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సాంస్కృతిక విప్లవానికి భౌద్ద ధర్మం ప్రతీక



జగదాంబ,అక్టోబర్ 14, ప్రభాతవార్త

సాంస్కృతిక విప్లవానికి ప్రతీకగా భౌద్ద ధర్మ నిలుస్తుందని పల సంగాల నేతలు స్పష్టం చేసారు. నగరంలోని రామా టాకీస్ సమీపంలో గల అంబేడ్కర్ భవన్‌లోగల బౌద్ధ విహార్‌లో అశోకుని భైద్ద విజయదశమి కార్య క్రమాన్ని సోమ వారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బిఆర్ అంబేడ్కర్, రమాబాయి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. బుద్ద విహార్‌లో బుద్దిని విగ్రహం వద్ద కొవ్వొత్తులు వెలిగించి బుద్ద వందనం చేసారు. ఈ సందర్భంగా ఉండాజవరం బౌద్ద దర్మ పీఠంనకు చెందిన పూజ్యభంతే అలాలయో బౌద్ద సందేశాన్ని ఇచ్చారు. ప్రపంచ మానవాళి శాంతి, సామరస్యం, సౌభాగ్యాలకు బౌద్ద ధమ్మమే శరణ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంబేడ్కర్ బుద్ద విహ్వార కన్వీనర్ బత్తుల గౌతంబాబు, అంబేడ్కర్ మెమోరియల్ సొసైటీ అధ్యక్షుడు బొడ్డు కళ్యాణరావు,ప్రధానకార్యదర్శి జె.వి.ప్రభాకర్, డా.మూటూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొని ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో అంబేడ్కర్ మెమోరియల్ సొసైటీ కోశాధికారి గారసత్యనారాయణ, కర్రిసత్యనారాయణ, గొందినవీన్, డాక్టంర్ వసంత, రాజేంద్రప్రసాద్, ఎం.మల్లయ్యరాజు, బీరరత్నకుమరి, దర్మారావు, సిద్దార్త, యువిరావు తదితరులు పాల్గొన్నారు.

## స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోస్టు కార్డు ఉద్యమం

7వ పేజీ తరువాయి..

మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అంతేకాకుండా ప్రతి ఇంటి నుంచి మొదలై 10లక్షల పోస్టుకార్డుల్ని కేంద్రానికి పంపిస్తామని తద్వారా తమ గళం దేశవ్యాప్తంగా వినిపించేలా చేస్తాన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ కేంద్ర ప్రభుత్వం తక్షణమే రూ.10వేల కోట్ల సాయాన్ని ప్రకటించాలని డిమాండ్ చేశారు.

### చంద్రబాబు ఢీల్లీ వెళ్లి ఏం లాభం

ఏపీ సీఎం చంద్రబాబు ఢీల్లీ వెళ్లి కేంద్ర పెద్దలతో మాట్లాడుతఆనని ప్రగల్భాలు పలికారని కానీ విశాఖ స్టీల్‌ప్లాంట్ విషయమై ఆయన ఎలాంటి తీపికబురూ చెప్పలేదని వీవీ రమణమూర్తి మండిపడ్డారు. మోడీ ప్రభుత్వం దొంకదారిలో ప్రైవేట్‌పరం చేయాలని చూస్తోందనిఆదానీ జిందాలల్ తదితర కార్పొరేట్ గ్రూపులకు లబ్ది చేకూరేలా కేంద్రం సహకరిస్తోందని ఆరోపించారు. గతంలో గంగవరం పోర్టు కూడా అదే మాదిరి ప్రైవేట్‌పరం చేసేశారని సుమారు 10లక్షల మంది విశాఖ స్టీల్‌ప్లాంట్ పై ఆధారపడి బతుకుతున్నారని గుర్తు చేశారు. ఉత్తరాంధ్ర ప్రజల్ని బానిసలుగా వాడుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విశాఖ ఉక్కుపై పెద్ద ఎత్తు న పోస్ట్ కార్డు ఉద్యమం చేపడతామని రెండు తెలుగు రాష్ట్రాల ప్రజల సహకారంతో ఈ ఉద్యమాన్ని మరింతగా ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం వెంకటేశ్వర్లు భారత నాస్తిక సమాజం రాష్ట్ర అధ్యక్షుడు శ్రీరామమూర్తి జాతీయ కమిటీ సభ్యుడు రవి, పీఓడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు ఎస్ వి లక్ష్మి, మురికివాడల నివాసుల సంక్షేమ సంఘం నగర కన్వీనర్ ఇ లక్ష్మీ పూర్వ అధ్యక్షుడు రవి, స్టీల్‌ప్లాంట్ యువ కార్మికుడు అచ్చిబాబు అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా ఉపాధ్యక్షురాలు కె బాలనాగమ్మ సీనియర్ నాయకులు వై కొండయ్య, కె మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## విజయవాడలో ఏపీ భారతీయ ప్రమాణాల బ్యూరో ఆధ్వర్యంలో..

విశాఖపట్నం, అక్టోబర్ 14, ప్రభాతవార్త

వినియోగదారులకు అత్యుత్తమ నాణ్యత ప్రమాణాలు గల వస్తువులను అందుబాటులోకి తీసికురావడమే భారతీయ ప్రమాణాల బ్యూరో ఉద్దేశం అని భారతీయ ప్రమాణాల విజయవాడ హెడ్ సీనియర్ డైరెక్టర్ అండ్ సైంటిస్ట్ ఎంఏజే వినోద్ తెలిపారు. ప్రపంచ ప్రమాణాల దినోత్సవం సందర్భంగా బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ విజయవాడ ఆధ్వర్యంలో సోమవారం నగరంలోని హయత్ హోటల్లో నిర్వహించిన ప్రపంచ ప్రమాణాల దినోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రతి వస్తువు కోనుగోలులో బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ ప్రకారం నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నాయో లేదా అన్న విషయం విని యోగదారుడు బిస్ కేర్ యాప్‌ని విధిగా డౌన్‌లో లోడ్ చేసుకోవాలని సూచించారు. నాణ్యతలో లోపాలు కనిపిస్తే ఆయా వస్తువులపై ఫిర్యాదు చేయాలని ఫిర్యాదు చేసిన వినియోగదారులకు తగు నష్టపరి హారం పొందడమే కాకుండా నాణ్యతలేని వస్తువులు విక్రయాలను నిరోధించవచ్చునని పేర్కొన్నారు. వినియోగదారుల భద్రత కోసం నాణ్యమైన మెరుగైన జీవన ప్రమాణాల కోసం తాము నిరంతరం కృషి చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు.బిఐ ఎస్ రాష్ట్ర డిప్యూటీ డైరెక్టర్ డి వివేక్‌వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో ప్రతి పౌరుడు తాను కొనుగోలు చేసిన వస్తువు నాణ్యత ప్రమాణాలు తెలుసుకునేందుకు బిఐఎస్ యొక్క కేర్ యాప్ ద్వారా తెలుసుకోవచ్చని అన్నారు. అదేవిధంగా అక్టోబర్ 20వ తారీఖు బందర్ రోడ్‌లోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం వద్ద ప్రపంచ ప్రమాణాల దినోత్సవాన్ని పురస్కరించుకొని క్వాలిటీ వాక్ అనే నినాదంతో ఉదయం 6గంటలకు నిర్వహిస్తున్నట్లు ప్రజలందరూ పాల్గొనాలని ఈసందర్భంగా పిలుపు నిచ్చారు. రాష్ట్రంలో ఉత్తమ నాణ్యత ప్రామాణాలు పాటించిన తయారీదారులు అనేకమందిని సన్మానించి బహుమతులు ప్రధానం చేశారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిధిగా శర్మ సిలిండరీస్ అండ్ గ్రూప్ ఆఫ్ కింపెనీస్ చైర్మన్ జీవీఎస్ శర్మ ఎలక్ట్రికల్ సేఫ్టీ వై ప్రసాద్ ప్రొఫెసర్ అండ్ హెడ్ ఆఫ్ ది డిపార్మెంట్ ఆఫ్ సివిల్ ఇంజనీరింగ్ పివిపి సిద్ధార్ధ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ విజయవాడ డాక్టర్ జగదీష్, వెంగళ, బిఐఎస్ డిప్యూటీ డైరెక్టర్ విజయవాడ వివేకవర్ధన్ రెడ్డి, ఇతర అధికారులు సాయి కౌశిక్, డి అఖిల్, ఎస్వీఎస్ భవన్, నారాయణ, ఎస్ పద్మలత, కృష్ణవీర్ పలువురు పారిశ్రామిక వేత్తలు ఇతర వినియోగ దారుల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## బ్యాంక్ ఆఫ్ బరోడా సింధియా జంక్షన్ బ్రాంచి ప్రారంభం

విశాఖపట్నం, అక్టోబర్ 14, ప్రభాతవార్త

బ్యాంక్ ఆఫ్ బరోడా విశాఖపట్నం రీజియన్ పరిధిలో సోమవారం తమ 44వ శాఖను సింధియా జంక్షన్ నందు ప్రారంబించింది. ఈ శాఖను నావల్ డాక్ యార్డ్ అడ్మిరల్ సూపరిండెంట్ కె శ్రీనివాస్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఇండియన్ నేవీ ఐఎన్‌సి ఎస్ రీజనల్ మేనేజర్ రఘురామన్ చక్రవర్తి, బ్యాంక్ రీజనల్ మేనేజర్ పిఎం పదాన్, డిఆర్ఎం సతీష్ సాలుంకే, బ్రాంచ్ మేనేజర్ సాయిబాబా, నగరం లోని ఇతర బ్రాంచ్‌ల మేనేజర్లు రీజనల్ ఆఫీస్ సిబ్బంది ఖాతాదారులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్ల పనులకు ..

అనకాపల్లి, అక్టోబర్ 14, ప్రభాతవార్త

కశింకోట గ్రామంలో అగ్రహారం వీధిలో పల్లెపండుగ పంచాయతీ వారోత్సవాల్లో భాగంగా అనకాపల్లి పార్లమెంటు సభ్యులు సిఎం రమేష్ రెండుకోట్ల 24 లక్షల రూపాయలు సిసిరోడ్లు పనులకు కూటమి నాయకులు, ప్రభుత్వ అధికారులతో కలిసి భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎం రమేష్ మాట్లాడుతూ కశింకోట గ్రామంలో మూడుకోట్ల 88 లక్షల రూపాయల వరకు అభివృద్ధి కార్యక్రమాల కోసం కేటాయించడం జరిగిందన్నారు. దానిలో బాగంగా అగ్రహారం వీధిలో రెండుకోట్ల రూపాయల పైచిలుకు సిసి రోడ్లపనులకు ముందుగా శ్రీకారం చుట్టడం శుభ సూచకం అన్నారు. కూటమిప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టబోతున్న పల్లెపండుగ పంచాయతీ వారోత్సవాలు అక్టోబర్ 14వ తేదీ నుంచి 20వ తేదీ వరకు జరుగుతాయని, రాష్ట్ర వ్యాప్తం గా 4,500కోట్ల నిధులతో చేపట్టబోతున్న 30,000 పనులకు శ్రీకారం చుట్టడం కూటమి విజయమని, వచ్చే 5ఏళ్ళు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడమే ప్రామాణిక అని తెలిపారు. ఆగస్టు 23న తీసుకున్న నిర్ణయాలను ఈ రోజు శంకుస్థాపన చేసి సంక్రాంతి లోపు పూర్తిచేయడానికి అధికార యంత్రాంగం సహకారానికి, ముఖ్యంగా ఉప ముఖ్య మంత్రి పవన్‌కళ్యాణ్‌కు ప్రత్యేక ధన్యవాదాలని తెలిపారు. కశింకోట గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధిపథంలో నడిపించే భాధ్యత కూటమి ప్రభుత్వానిదేనన్నారు. కశింకోట గ్రామం ఎన్నికల సమయంలో 4,500 పైచిలుకు మెజార్టీ ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియచేస్తూ గ్రామానికి కావాల్సి న అన్ని అభివృద్ధి కార్యక్రమాలను పూర్తిచేసే భాద్యత తీసుకుంటానన్నారు. గ్రామానికి సురక్షిత మంచినీటి ప్లాంట్లను ఎన్ని అవసరం ఐతే అన్నీ పూర్తి స్థాయిలో ఏర్పాటు చేస్తామని హామి ఇచ్చారు. అధేవిధంగా గ్రామానికి కళ్యాణమండపం కావాలని వినతిపత్రం అందచేసారని తప్పకుండా పూర్తిచేసేందుకు కృసిచేస్తామని ప్రభుత్వ నిధులు సమకూరకపోయిన పరిశ్రమల సిఎస్ఆర్ నిధుల సహకారంతో అయిన పూర్తిచేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. అనంతరం గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకు స్థాపన చేసారు. కార్యక్రమంలో అర్బన్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ పీలగోవింద్, హౌసింగ్ కార్పోరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్యబాబు, మాజీ ఎమ్మెల్సీ బుద్ద జగదీష్, గ్రామసర్పంచ్ జయరంజని, కూటమి నాయకులు, ప్రభుత్వ అధికారులు డ్వామా పిడి పూర్ణిమదేవి, మండల రపత్యేక అధికారి రోజారాణి, ఎంపిడివో రవికుమార్, ఎమ్మార్వో శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం

విశాఖపట్నం, అక్టోబర్ 14 ప్రభాతవార్త

ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడిందని ఇది రాగల 48 గంటల్లో బలపడి పశ్చిమ వాయువ్య దిశగా ఉత్తర తమిళనాడు, దక్షిణ కోస్తాతీరాల వైపు కదిలే అవకాశం ఉందని మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్ళరాదని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండి.రోణంకి కూర్మనాథ్ తెలిపారు. విశాఖపట్నం, అనకాపల్లి కాకినాడ, కోనసీమ జిల్లాలలోని కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. బుధ, గురు వారాల్లో అక్కడక్కడ భారీ నుంచి అతి భారీ వర్షాలు పడతాయన్నారు. భారీవర్షాలతో పొంగి పొర్లే వాగులు, కాలువలు, రోడ్లు, కల్వర్టులు, మాన్‌హోల్స్‌కు దూరంగా ఉండాలని సూచించారు. బయట ఉన్నట్లుయితే ఒరిగిన విద్యుత్ స్థంబాలు, తీగలు, చెట్లు, హోర్డింగ్స్ క్రింద ఉండరాదని హెచ్చరించారు. పాత బిల్డింగ్ వదిలి సురక్షిత భవనాల్లో ఉండాలని, వర్షాలతో పాటు పిడుగులు పడే అవకాశం ఉందన్నారు. పొలాల్లో పనిచేసే రైతులు, కూలీలు, పశువులు, గొర్రెల కాపరులు చెట్లు క్రింద, పోల్స్, టవర్స్‌క్రింద, బహిరంగ ప్రదేశాల్లో ఉండరాదని రోణంకి కూర్మనాథ్ సూచించారు.

## ఏపీఈపీడీసీఎల్ కంట్రోల్ రూమ్ నెంబర్లు

7వ పేజీ తరువాయి..

తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాల్లో ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ముందుస్తు ఏర్పాట్లు చేసింది. విద్యుత్ సరఫ రాల ఎలాంటి అంతరాయాలు లేకుండా చూడాలని అవసరమైన యంత్రాంగం పరికరాలు, సిబ్బం దిని అందుబాటులో ఉంచాలని ఎస ఈ, ఈఈలను ఆధేశించారు. తుఫాన్ వల్ల ఏర్పడే విద్యుత్ అంతరాయాలకు సంబందించిన సమాచారాన్ని అందించేందుకు ఏపీఈపీడీసీఎల్ కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేసింది భారీ వర్షాల ప్రభావానికి తెగపడిన విద్యుత్ స్తంబాలు విద్యుత్ లైన్లపై పడి పోయిన చెట్లు కొమ్మల పట్ల ప్రజలు అప్రమత్తంగా వ్యవహరిచారాన్ని కార్పొరేట్ కార్యాల యంలోని టోల్ ఫ్రీ నెంబర్ 1912లేదా కంట్రోల్ రూమ్ నంబర్లకు ఫోన్ చేసి చెప్పాలని విజ్ఞప్తి చేశారు. విశాఖ కార్పొరేట్ కార్యాలయం 8331018762, శ్రీకాకుళం 9490612633, విజయ నగరం 94906 10102, పార్వతీపురం మన్యం 8332046778, విశాఖపట్నం, 738224 9881, అనకాపల్లి 9490610022 అల్లూరి సీతరామరాజు 9490610026, కోనసీమ 94409044778, ఏలూరు 9440902926, తూర్పుగోదావరి 738229960, పశ్చిమగోదావరి 9490610143 అని వివరించారు.

వార్త VAARTHA CLASSIFIEDS CLASSIFIEDS వార్త VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, PENUMATSA YOGA ARAVIND VARMA S/O PENUMATSA APPALA RAJU, previously called PENUMETSA YOGA ARAVIND VARMA R/O MIG-2A-96, VINAYAKA NAGAR, PEDA-GANTYADA, VIZAG now changed my name from PENUMETSA YOGA ARAVIND VARMA to PENUMATSA YOGA ARAVIND VARMA Henceforth I will be called as PENUMATSA YOGA ARAVIND VARMA for all purposes.
(Ro.No.27459)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

# విజయనగర్ కవితో త్సవంలో కవి సత్కారం పొందిన దాన మాస్టర్

**రామభద్రపురంఅ్టోబరు 14 ప్రభాతవార్త**

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు ప్రముఖ కవి, రచయిత శ్రీ కిలపర్తి దాలినాయుడు విజయనగర్ ఉత్సవాలు- 2024 కార్యక్రమంలో నిర్వహించిన కవితా సమ్మేళనంలో పాల్గొకవి సత్కారం పొందారు." అద్దం నా ఎడిటర్" అన్న వీరి వచన కవిత సాటి కవి మిత్రులను, నిర్వాహకులను ఆకట్టుకుంది. విజయనగర్ ఉత్సవ్, పైడితల్లమ్మ వారి పండుగ సందర్భంగా నిర్వహించిన శతాధిక కవి సమ్మేళనంలో పాల్గొన్న "దానా మాస్టర్" నకు కలెక్టర్ వారి అందజేసిన ప్రశంసాపత్రం , అభినందన జ్ఞాపకను అందజేస్తూ దుశ్శాలువాతోనిర్వాహకులు కవిని సత్కరించారు.ప్రభుత్వ అధికారులు శ్రీ ఎన్. తిరుపతి నాయుడు (డైట్ ప్రిన్సిపల్), శ్రీ జనార్ధన నాయుడు (సంస్కృత కళాశాల ప్రిన్సిపాల్), మరియు ఇతర శాఖ అధికారులు, సభా నిర్వాహకులు డాక్టర్ జక్కు రామకృష్ణ, శ్రీ చీకటి దివాకర్, శ్రీమతి చంద్రికా రాణి, శ్రీమతి భోగారాజు ,శ్రీ రతనాల బాలకృష్ణ, శ్రీమతిమానా ప్రగ్గడ సాహితి మున్నగువారిచే ఈ సత్కారంజరిగిందని కవి దాన మాస్టర్ అన్నారు. సభలో ప్రముఖ అవధానులుశ్రీ మరడాన శ్రీనివాసరావు, శ్రీ కట్టమూరు చంద్రశేఖర శాస్త్రి గార్ల వంటి పండితుల ప్రశంసలు దక్కడం తనకు ఆనంద దాయకమని కవి దాలినాయుడు ఒక ప్రకటనలోతెలిపారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ కె. కామేశ్వర రావు, శ్రీ ప్రభాకర్ , ఉపాధ్యాయ కార్యదర్శి శ్రీ మురళిమాస్టారు,మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలియజేశారు.



## నిరుపేదలను ఆదుకున్న హెల్పింగ్ హాండ్స్.

**చీపురుపల్లి ప్రభాతవార్త అక్టోబర్ 13...**

హెల్పింగ్ హాండ్స్ పేరుతో మూడు నిరుపేద కుటుంబాలకు ఆదివారం నాడు యువత చేయూతనందించారు. విజయనగరం జిల్లా, చీపురుపల్లి మండలం, ఇటికర్లపల్లి గ్రామానికి చెందిన 40 మంది గవర్నమెంట్ మరియు ప్రైవేట్ ఉద్యోగస్తులు కలిసి తన సొంత గ్రామంలో ఎటువంటి ఆడ,మగ దిక్కు లేకున్నా మంచం మీద పడుకొని వుంటూ ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న మూడు కుటుంబాలుకు యువత ఆర్థికంగా ఆదుకొని పండగ సందర్భంగా వారికి ఆసరా కల్పించారు. గ్రామానికి చెందిన మాధేటి కృష్ణ కుటుంబానికి 10000/- మరియు ఒక స్వీట్ బాక్స్ , అదేవిధంగా. మీసాల పున్నమ్మ వారి కుటుంబానికి 10000/- మరియు ఒక స్వీట్ బాక్స్ అదే గ్రామానికి చెందిన గాడి నారాయణ వారి కుటుంబానికి 10000/- మరియు ఒక స్వీట్ బాక్స్ తో హెల్పింగ్ హాండ్స్ పేరు మీదుగా చేయూత నివ్వడం జరిగింది. ఇటకర్లపల్లి గ్రామంలో ఇలాంటి కార్యక్రమం చేయడం ఇదే మొదటిసారి కావడంతో సహాయం అందుకున్న కుటుంబాల్లో ఆనందాలు వ్యక్తం అయ్యాయి. ఈ కార్యక్రమంలో లె%శీ%క రాము, శనపతి సూర్యనారాయణ, దన్నాన పైడిరాజు, కొంచాడ రమణయ్య, షేక్ పీరు సాహెబ్, దన్నాన చిన్న శ్రీను, అలిగి సురేష్ మొదలగు మిగతా ఉద్యోగస్తులు అందరూ

## అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసిన పి ఓ రాజ్యలక్ష్మి

**తెర్లాం అక్టోబర్ 14 (ప్రభాత వార్త )**

మండలం పేరుమాలి గ్రామంలో ఉన్న అంగన్వాడి కేంద్రాలను ఈరోజు ఐసిడిఎస్ పిఓ కె రాజ్యలక్ష్మి సోమవారం తనిఖీ చేశారు సాధారణ తనిఖీల్లో భాగంగా అంగన్వాడీ కేంద్రాల పనితీరును లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు గర్భిణీలు బాలింతలు మరియు ప్రీ స్కూల్ పిల్లలకు ప్రభుత్వ అందిస్తున్న పౌష్టికాహార వివరాలను మరియు స్టాకును రికార్డులను పరిశీలించారు అంగన్వాడీ కేంద్రాల పరిశుభ్రత పిల్లల విద్యా ప్రమాణాలను క్షుణ్ణంగా పరిశీలించారు అంగన్వాడీ -1 సెంటర్లో ప్రీ స్కూల్ పిల్లలు ఆటపాటలను చూసి అభినందించారు ఈ సందర్భంగా అంగన్వాడీ కార్యకర్తలకు పరిసరాలు పరిశుభ్రత మరియు కేంద్రాల నిర్వహణ సక్రమంగా చేయాలని సూచించారు పిల్లలకు గర్భిణీలకు బాలింతలకు అందవలసిన పౌష్టిక ఆహారాన్ని సకాలంలో అందించాలన్నారు బరువు తక్కువ పిల్లలు ఉంటే ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు

## ఆర్టీసీ బస్సును లారీ ఢీకొని ఇద్దరికి గాయాలు



**దత్తిరాజేరు అక్టోబర్ 14 (ప్రభాత వార్త )**

మండలంలోని షికారుగంజి జంక్షన్ వద్ద ఆర్టీసీ బస్సును లారీ డీ కోడ్డంతో తండ్రి కూతురికి తీవ్ర గాయాలు అయ్యాయి వైజాగ్ నుండి ఒరిస్సా కోరాపుట్ వెళ్తుండగా రామభద్రపురం నుండి విజయనగరం వెళ్తున్న లారీ షికారుగంజి జంక్షన్ వద్ద సోమవారం మధ్యాహ్నం ఈ ప్రమాదం సంభవించింది ఒరిస్సా చెందిన వ్యక్తులుగా పోలీసులు గుర్తించారు వారు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి విశాఖపట్నం నుండిబస్సులో ప్రయాణిస్తున్న మజ్జి గుండు బుగ్గపై భుజం మీద గాయాలు తగిలాయి కొడుకు బల్లేష్ కు కుడిచెయ్య మధ్యకి విరిగిపోవడంతో సీరియస్ గా ఉండడంతో వెంటనే 108 ఫోన్ చేసి విజయనగరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడినుండి మెరుగైన వైద్యం కోసం విశాఖపట్నం కేజీహెచ్ తరలించారన్నారు బూర్జువలస పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు

# పల్లెల అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయం:ఎమ్మెల్యే విజయ్ చంద్ర

**పార్వతిపురం, అక్టోబర్14, ప్రభాస్ వార్త:**

పల్లెల అభివృద్ధి ప్రభుత్వం ధ్యేయం అని ఎమ్మెల్యే విజయ్ చంద్ర అన్నారు. పల్లె పండుగ కార్యక్రమానికి సంబంధించి మండలంలోని అడ్డాంపుశిల గ్రామంనుండి పిన్నింటి రామినాయడువలస గ్రామంవరకు రెండు కిలోమీటర్ల పొడవున 75 లక్షలు రూపాయలతో నిర్మించనున్న బిటిరోడ్డు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రజలు ఎన్నో ఆశలతో కూటమి ప్రభుత్వాన్ని గద్దినెక్కించారని వారి ఆశలకు అనుగుణంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పనిచేస్తున్నారని ఆయన అన్నారు.

ప్రజలు తమ పైన ఉంచుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా పల్లె ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చూపుతున్నారని ఎమ్మెల్యే వివరించారు. ఏ గ్రామంలో ఏ పనులు అవసరమో గుర్తించి వాటిని పూర్తి చేసేందుకు అందుకు తగ్గ నిధులు విడుదల చేయడం కూడా జరిగిందని ఎమ్మెల్యే వివరించారు. మంచి పాలన అందించడమే తమ లక్ష్యమని అందుకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్య లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు అందించిన వాకాడ

గరివిడి, అక్టోబర్ 14 ప్రభాతవార్త

పదవ తరగతి లో అత్యధిక మార్కులు సాధించి, నూజివీడు ట్రిపుల్ ఐటి లో ప్రవేశాలు పొందిన గరివిడి ఉన్నత పాఠశాల కు చెందిన ముగ్గురు విద్యార్థుల కు నగదు ప్రోత్సాహకాలను గరివిడి మండల జెడ్పిటిసి సభ్యులు వాకాడ శ్రీనివాసరావు అందించి తన ఉదారత ను చాటుకున్నారు. విద్యార్థుల కు దుస్సాలువ తో సత్కరించి వారి ప్రతిభను కొనియాడారు. విద్యార్థుల ను మెరికల్లా తీర్చిదిద్దిన అరుణశ్రీ, లావణ్య లత ,హెచ్.ఎం.లలిత కుమారి తదితరులకు ఆయన అభినందించారు. గరివిడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివిన తుమ్మగంటి అమృత వర్షిణి,గుసిని రేణుక లు పదవ తరగతి లో అత్యధిక మార్కులు సాధించారు. అలాగే నూజివీడు త్రిబుల్ ఐటీ లో ప్రవేశాలు పొందారు. అమృత కు ఐదు వేలు, రేణుక కు మూడు వేలు, దుక్క రమేష్ కు రెండు వేలు నగదు అందించి, సత్కరించారు. పాఠశాల ప్రాంగణంలో జరిగిన అభినందన సత్కార కార్యక్రమం లో వాకాడ మాట్లాడుతూ విద్యార్థులు ప్రాథమిక దశ లోనే ప్రణాళిక బద్ధంగా చదవాలని సూచించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయిని లీలాకుమారి , మండల విద్యా శాఖాధికారులు పి.రామారావు, దుర్గాసి అప్పన్న, కొండపాలెం సర్పంచ్ ప్రతినిధి పి. కుమార్, ఉపసర్పంచ్ బమ్మిడి కార్తీక్ వ్యాయామ ఉపాధ్యాయులు గట్టు అప్పారావు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



# పైడిమాంబకు మొక్కు చెల్లించిన హోంమంత్రి
# అనిత సిరిమానోత్సవ భద్రతా ఏర్పాట్లపై సమీక్ష

**విజయనగరం, అక్టోబర్ 14 ప్రభాతవార్త**

శ్రీ పైడితల్లి అమ్మవారిని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత సోమవారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. అమ్మవారికి ఘటాన్ని సమర్పించి మొక్కు చెల్లించుకున్నారు. ఆమెకు ఆలయ పూజారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆశీర్వచనం అనంతరం అమ్మవారి చిత్రపటాన్ని, ప్రసాదాన్ని అందజేశారు. అనంతరం హోంమంత్రి పైడితల్లి అమ్మవారి ఆలయ ఎదురుగా ఉన్న కంట్రోల్ రూమ్ సందర్శించారు. సినిమానోత్సవం సందర్భంగా చేసిన పద్ధతి ఏర్పాట్లను సమీక్షించారు. సీసీ కెమెరాలను పరిశీలించారు. భక్తులు ఎటువంటి ఇబ్బంది పడకుండా అన్ని రకాల ముందు జాగ్రత్త చర్యలను తీసుకోవాలని పోలీస్ అధికారులను మంత్రి ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ, పైడితల్లి అమ్మవారఉత్తరాంధ్ర ఇలవేల్పుగా పేర్కొన్నారుఉత్తరాంధ్రా ప్రజలకు పైడితల్లి అమ్మవారి జాతర శుభాకాంక్షలు తెలిపారు. పండగలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. అధికారులంతా సమన్వయంతో పనిచేస్తున్నారని అన్నారు. గత సంవత్సరం కన్నా, ఈ ఏడాది భక్తులు సంఖ్య పెరిగే అవకాశం ఉందన్నారుసిరిమానోత్సవాన్ని మధ్యాహ్నం 3 గంటలకే ప్రారంభించేందుకు చర్యలు తీసుకున్నామని తెలిపారు. ప్రతీ సంవత్సరం పైడితల్లి అమ్మవారిని దర్శించుకోవడం తనకు అలవాటుగా మారిందని చెప్పారు. గత సంవత్సరం అమ్మవారిని దర్శించుకోవడానికి వచ్చినప్పుడు తనను ఇబ్బంది పెట్టారుని చెప్పారు. ఇప్పుడు ప్రోటోకాల్ తో అమ్మవారిని దర్శించికొనే అవకాశాన్ని అమ్మవారు కల్పించారని అన్నారు. పైడిమాంబాను కోరుకున్నానని మంత్రిఎంపి కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు, టీడీపి జిల్లా అధ్యక్షులు కిమిడి నాగార్జున, దేవాదాయశాఖ అదనపు కమిషనర్ రామచంద్ర మోహన్, సిఎఫ్ఓ త్రినాధరావు తదితరులు ఉన్నారు.

## కళలకు పుట్టినిల్లు విజయనగరం

విజయనగరం, అక్టోబర్ 14 : విజయనగరం కళలకు పుట్టినిల్లు అని రాష్ట్ర హోమ్ శాఖామంత్రి వంగలపూడి అనిత కొనియాడారు. రెండురోజులపాటు ఘనంగా నిర్వహించిన విజయనగరం ఉత్సవాలు సోమవారం రాత్రి ముగిశాయి. అయోధ్యా మైదానంలో జరిగిన ముగింపు కార్యక్రమానికి హోమ్ శాఖామంత్రి అనిత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, విజయనగరం సాంస్కృతిక వైభవం ఎంతో గొప్పదని కొనియాడారు. ఎక్కడా చిన్న అవినీతి మరక అంటని గొప్ప వ్యక్తి అశోక్ గజపతి రాజు అని, ఆయన సరసన కూర్చోవడమే అదృష్టమని పేర్కొన్నారు. పూసపాటి వంశం విద్య, కళలకు వందల ఎకరాలను దానమిచ్చిందని కొనియాడారు. మాన్సాస్ ఛైర్మెన్, కేంద్ర మాజీ మంత్రి పూసపాటి అశోక్ గజపతి రాజు మాట్లాడుతూ, ప్రజలు బాధ్యతాయుతంగా వ్యవహరించడంతో బాధ్యత కల్గిన ప్రభుత్వం ఏర్పాటయ్యిందని అన్నారు. విజయనగరం ఉత్సవాలను జిల్లా అధికార బృందం విజయవంతంగా నిర్వహించిందని అభినందించారు. రాష్ట్రాన్ని దేశంలో అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలబెట్టడానికి కృషి జరుగుతోందని చెప్పారు. దేశం అభివృద్ధి, సంక్షేమ బాటలో నడుస్తోందని అన్నారు. గత ప్రభుత్వహాయాంలో జరిగిన నిర్వాకాలపై విమర్శించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ మాట్లాడుతూ, విజయనగరం ఉత్సవాలను అత్యంత ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు. మొత్తం 12 వేదికల్లో వివిధ సాహిత్య, సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించామని చెప్పారు. ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు మాట్లాడుతూ, పైడిమాంబ దయతో రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని అన్నారు. రాష్ట్ర ప్రజలంతా సంతోషంగా ఉన్నారని చెప్పారు.సభకు అధ్యక్షత వహించిన ఎంఎల్ఏ పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు మాట్లాడుతూ, విజయనగరం ఉత్సవాలను రాష్ట్ర పండుగగా ప్రభుత్వం 2019 లో ప్రకటించిందని, అధికారికంగా తొలిసారి నిర్వహిస్తున్నామని చెప్పారు. మన పెద్దల వారసత్వాన్ని నిలబెట్టేందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని కోరారు. విజయనగరం ఉత్సవాలతో విజయనగరం వెలిగిపోతోందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఉత్సవ కమిటీ శాశ్వత సభ్యులు, వేదిక ఇన్చార్జిలు పి.బాలాజి, పిఎన్వి లక్ష్మీనారాయణ, పెంటోజీరావు, జిల్లా అధికారులు పాలొన్నారుఉర్రూతలూగించిన కార్తీక్ షి విజయనగరం ఉత్సవాల్లో భాగంగా చివరి రోజు నిర్వహించిన మెగా మ్యూజికల్ ఈవెంట్ కార్తీక్ షో ఆద్యంతమూ ఉర్రూతలూగించింది. కార్తీక్, ఇతర గాయకులు పాడిన పాటలు, ఆర్కెస్ట్రా కు యువత కేరింతలు కొట్టి, నృత్యాలు చేశారు.

# జీగిరాం సచివాలయంలో పల్లెపండుగ : ప్రెసిడెంట్

**సాలూరు ప్రభాతవార్త :**

ప్రభుత్వం ఆదేశాల ప్రకారం ప్రతి పంచాయతీల్లో ఉన్న గ్రామాల అభివృద్ధి కోసం సచివాలయంలో పల్లె పండగ నిర్వహిస్తున్నారు.అందులో భాగంగా సోమవారం ఉద యం సాలూరు మండలం జీగిరం గ్రామంలో పంచాయ తీ ప్రెసిడెంట్ అల్లు.సుభాషిని, ఎంపీటీసీ సూరప్పలనా యుడు ఆధ్వర్యంలో పల్లె పండుగ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఉన్న సిసి రోడ్డు అభివృద్ధి పను లకు వారిచేతుల మీదుగా భూమిపూజ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడురు ఈనెల 14 తేదీ నుండి 20 వరకు ఈ పల్లె పండుగ ఉంటుంద ని అలాగే అభి వృద్ధి పనులుపై దృష్టి పెడతామన్నారు.అలాగే జీగిరం కోలనీలో ఉపాధి హామీ నిధులతో బీ.టి, సీసీ రహదారు లు,కాలువలు, ప్రభుత్వ స్కూల్ కాంపౌండ్ వాల్స్ అలా గే చెరువులు అభివృద్ధి పనులు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. మాజీ సర్పంచ్ బలగ.లక్ష్మణ, ఎస్ రవికుమార్ సచివాలయం సెక్రటరీ ఎం.మల్లేశ్వర రావు,సుభాష్,ఫణి తేజ తదితరులు పాల్గొన్నారు.

## పల్లె పండుగ - ప్రగతికి అండగా కార్యక్రమంలో పాల్గొన్న కురుపాం ఎమ్మెల్యే

**, కురుపాంప్రభాతవార్త :**

నియోజకవర్గంలో శాసన సభ్యురాలు తోయక జగదీశ్వరి గారు పల్లె పండుగ కార్యక్రమంలో భాగముగా గుమ్మలక్ష్మీపురం, కురుపాం మండలాల్లో పలు గ్రామాల్లో రహదారుల శంకుస్థాపన కార్యక్రమాల్లో సోమవారం పాల్గొన్నారు. ముందుగా గుమ్మలక్ష్మీపురం మండలంలో సవర కోటపాడు గ్రామంలో ఉన్న ఐటీడీఏ పార్కులో %వీ+చీ=జు+టా% నిధులతో నిర్మించనున్న సి.సి రోడ్డు, అలాగే కురుపాం మండలంలో మరిపల్లి, దురుబిల్లి గ్రామాల రహదారుల శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖ మంత్రివర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాలతో ప్రతి పల్లెలో మౌలిక వసతులు, అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామన్నారు. మంచి పాలన అందించడమే పాలకుల లక్ష్యమని అందుకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే గారు వివరించారు. ఈ కార్యక్రమంలో గుమ్మలక్ష్మీపురం, కురుపాం ఎంపీడీవోలు సాల్మన్ రాజ్, ఉమామహేశ్వరి, మండల పార్టీ అధ్యక్షులు పాడి సుదర్శన్ రావు, కలిసేటి కొండయ్య, మాజీ ఏఎంసి చైర్మన్ కోల రంజిత్ కుమార్, వెంపటపు భారతి



విజయనగరం పార్వతీపురం మన్యం 25 వార్త

శ్రీశ్రీశ్రీ పైడితల్లి అమ్మవారి జాతర శుభాకాంక్షలు
Dr. K.N.మూర్తి
కంటి వైద్యనిపుణులు M.S.,D.O
Specialisation - IOL Surgery
సంప్రదించు వేళలు :
ఉ॥ 9గం॥ల నుండి మ॥ 1గం॥ వరకు RTC Complex ఎదురుగా, విజయనగరం.
సా॥ 5గం॥ల నుండి రా॥ 9గం॥ల వరకు తిరుమల కంటి ఆసుపత్రి, మూడులాంతర్ల దరి, విజయనగరం.
© 08922 229664, Cell: 8499951664

శ్రీశ్రీశ్రీ పైడితల్లి అమ్మవారి జాతర శుభాకాంక్షలు
శ్రీ సాయి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్
ఆర్.టి.సి.కాంప్లెక్స్ దరి, ఎల్.టి.బి.రోడ్, విజయనగరం.
ఫోన్: 08922 - 221234, 225723
డా॥ ఎ.శ్రీరామమూర్తి
M.S (Ortho)
ఎముకలు, కీళ్ళనరములు & పోలియో వ్యాధి నిపుణులు
ఎన్టీఆర్ వైద్యసేవ ద్వారా ఆపరేషన్లు చేయబడును

జిల్లా ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, నాయకులకు, న్యాయవాదులకు, బంధుమిత్రులకు శ్రీశ్రీశ్రీ పైడితల్లి అమ్మవారి జాతర శుభాకాంక్షలు.
శ్రీమతి కరణం విజయకుమారి మాజీ కౌన్సిలర్, తోటపాలెం,విజయనగరం
కరణం సూర్యతేజ్ B.Com., LLM
సూర్య డెంటల్ క్లీనిక్
100 Ft. రింగ్ రోడ్, షిర్డిసాయి బాబా గుడి దగ్గర, విజయనగరం.
సెల్ : 98886 99914
డా॥ సాయి శిరీషా, MDS దంత వైద్యురాలు

శ్రీశ్రీశ్రీ పైడితల్లి అమ్మవారి జాతర శుభాకాంక్షలు
MANSAS EDUCATIONAL INSTITUTE
MVGR COLLEGE OF ENGINEERING (A)
"AN EPICENTRE OF ACADEMIC EXCELLENCE"
Birth Centenary year MANSAS Founder Dr. PVG Raju
Programs Offered:
B.Tech (Under Graduate)
PG (Post Graduate)
Why MVGR?
Longstanding service to Education
Top-notch Infrastructure 60 Acres, 7 lakh sft built up, 83 labs, etc.
Best in class Faculty 227 permanent Faculty, 106 PhDs
Top class placements (IT & Core)
Awards & Govt Recognitions
2013 MBA Program Accredited by NBA
2015 Autonomous Granted by UGC
2009 NAAC & NBA NBA accredited UG
1997 MVGR Established
All eligible UG programs accredited since 2009. NAAC accredited (3rd cycle)
Forever grateful to our founders at MANSAS & are inspired by their VISION

## శ్రీ పైడితల్లి అమ్మవారి దేవస్థానం, విజయనగరం

### శ్రీ పైడితల్లి అమ్మవారి జాతర మహోత్సవములలో ముఖ్యమైన తేదీలు

| | |
|---|---|
| తే॥ 14-10-2024 దీ | తొలేళ్ళు ఉత్సవము |
| తే॥ 15-10-2024 దీ | సిరిమాను ఉత్సవము |
| తే॥ 22-10-2024 దీ | తెప్పోత్సవము |
| తే॥ 29-10-2024 దీ | ఉయ్యాలకంబాల ఉత్సవము |
| తే॥ 30-10-2024 దీ | చండీహోమం, పూర్ణాహుతి, దీక్ష విరమణ (వనంగుడి వద్ద) |

### శ్రీ పైడితల్లి అమ్మవారి నిత్య అన్నదాన పథకం

| | |
|---|---|
| 1. రూ. 5,116/- లు సమర్పించినచో దానిపైన వచ్చు వడ్డీతో సం॥లో ఒక రోజున | 25 మందికి అన్నదానం |
| 2. రూ. 2,116/- లు సమర్పించినచో దానిపైన వచ్చు వడ్డీతో సం॥లో ఒక రోజున | 10 మందికి అన్నదానం |
| 3. రూ. 1,116/- లు సమర్పించినచో దానిపైన వచ్చు వడ్డీతో సం॥లో ఒక రోజున | 5 మందికి అన్నదానం |
| 4. రూ. 200/- లు చెల్లించి వారములో ఒక రోజున | 4 మందికి అన్నదానం |
| 5. రూ. 100/- లు చెల్లించి వారములో ఒక రోజున | 2 మందికి అన్నదానం |

విరాళములు స్వయముగా గాని, మనియార్డరు / బ్యాంకు డి.డి. ద్వారా శ్రీ కార్యనిర్వహణాధికారి, శ్రీ పైడితల్లి అమ్మవారి దేవస్థానం విజయనగరం వారి పేరునగానీ ఆన్‌లైన్ (కెనరా బ్యాంకు అకౌంట్ నెం. 3581220002986, IFSC Code - CNRB 0013581, ద్వారా కానీచెల్లించి రశీదు పొందవచ్చును.

**గమనిక :** రూ॥ 5,116/- లు లేదా అంతకంటే ఎక్కువ విరాళము చెల్లించినవారికి 10 సం॥ల వరకు మాత్రమే అన్నదానం ఇంటిమేషన్లు పంపబడును.

**గమనిక :** ఆన్‌లైన్ ద్వారా పై పూజలు చేయించుకొనుటకు గాను భక్తులు aptemples.ap.gov.in అను వెబ్‌సైట్ ద్వారా గానీ లేదా HDFC A/c No.50100431529656, IFSC Code: HDFC0000744 కు పై రుసుము చెల్లించి, శ్రీ పైడితల్లి అమ్మవారి కృపకు పాత్రులు కావలసినదిగా కోరడమైనది.

**ఈ-హుండీ చెల్లింపు కొరకు :** aptemples.ap.gov.in అను వెబ్‌సైట్ ద్వారా గానీ లేదా Union Bank A/cNo. 060910100027235 IFSC Code: UBIN 0806099 కు చెల్లించవలసినదిగా కోరడమైనది.

**ఈ-డొనేషన్ చెల్లింపు కొరకు :** aptemples.ap.gov.in అను వెబ్‌సైట్ ద్వారా గానీ HDFC A/c No.50100431529656, IFSC Code: HDFC0000744కు చెల్లించవలసినదిగా కోరడమైనది.

గౌ॥ శ్రీ పూసపాటి అశోక్ గజపతిరాజు గారు అనువంశిక ధర్మకర్త మరియు చైర్మన్

సహాయ కమీషనరు మరియు కార్యనిర్వహణాధికారి

శ్రీశ్రీశ్రీ పైడితల్లి అమ్మవారి జాతర శుభాకాంక్షలు
ఎన్టీఆర్ వైద్యసేవ ద్వారా ఉచితంగా ఆపరేషన్ చేయబడును
శంకర్ ఆర్థోపెడిక్ & ఫిజియోథెరపి క్లినిక్
డా॥ ఎం.శంకరరావు M.S.(Ortho)
జిడ్డువారి వీధి, విజయనగరం
ఫోన్: 08922 232227, 94401 92848

శ్రీశ్రీశ్రీ పైడితల్లి అమ్మవారి జాతర శుభాకాంక్షలు
మా కస్టమర్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, విజయనగరం జిల్లా భక్త జనకోటికి, తోటి సిబ్బందికి శ్రీశ్రీశ్రీ పైడితల్లి అమ్మవారి జాతర శుభాకాంక్షలు.
రాజేష్ SBS సెంటర్
(కిరాణా, ఫ్యాన్సీ & స్టోర్స్)
షాపు నెం. 77, మున్సిపల్ కాంప్లెక్స్, విజయనగరం. ఫోన్: 233751(S)

శ్రీశ్రీశ్రీ పైడితల్లి అమ్మవారి సిరిమానోత్సవ శుభాకాంక్షలు
ద్వారపూడి గ్రామ పురప్రజలకు, ప్రజాప్రతినిధులకు, కార్యకర్తలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు శ్రీశ్రీశ్రీ పైడితల్లి అమ్మవారి జాతర శుభాకాంక్షలు.
వెన్ను శ్రీనివాసరావు
ఉప సర్పంచ్, ద్వారపూడి గ్రామం, విజయనగరం.

## ప్రజా పిర్యాదులు పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలి.



శ్రీకాకుళం అక్టోబర్, 14.ప్రజా ఫిర్యాదులు స్వీకరణ మరియు పరిష్కారం కార్యక్రమంలో వచ్చే ప్రజా పిర్యాదులకు ప్రాధాన్యత ఇస్తూ త్వరితగతిన పరిష్కరించాలన్నారు.చట్ట పరిధిలో చర్యలు చేపట్టి బాధితులకు న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ శ్రీ కెవి మహేశ్వర రెడ్డి ఐపీఎస్ పోలీసు అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శ్రీ కె.వి.మహేశ్వర రెడ్డి, ఐపీఎస్ గారు ప్రజల నుంచి పిర్యాదులు స్వీకరించి,వారితో ముఖాముఖి మాట్లాడి, ఫిర్యాదు దారుల సమస్యలను తెలుసుకొని పూర్తి స్థాయిలో పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. ఫిర్యాదు దారుల అర్జీలు,వారి వివరాలు సంబంధిత పోలీసు అధికారులకు జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా తక్షణమే సంబధిత పోలీసు అధికారులకు తెలియ పరిచి చట్ట ప్రకారం చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని అదేశించారు.ప్రజా పిర్యాదులు పట్ల అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, నిర్లక్ష్యం వహించకుండా త్వరితగతిన పరిష్కారం చూపాలని సూచించారు.ఈ క్రమంలో జిల్లా ఎస్పీ గారు స్వయంగా అర్జీ దారులు తో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు.ఆయా ఫిర్యాదులపై తీసుకున్న చర్యలను నిర్ణీత సమయంలో జిల్లా పోలీస్ కార్యాలయానికి నివేదిక రూపంలో పంపించాలని ఎస్పి గారు అధికారులు ఆదేశించారు. ఈ క్రమంలో నడవలేని వృద్ధులు, వికలాంగుల వద్దకు జిల్లా ఎస్పీ వెళ్లి వారి సమస్యలు తీసుకొని సమస్యలు పట్ల సానుకూలంగా స్పందించి పరిష్కారం చూపిస్తాను అని భరోసా కల్పించారు.మొత్తం ఫిర్యాదులు వివరాలు,50. కుటుంబ తగాదాలపై 8 ఫిర్యాదులు,మోసపూరితమైన అంశాలపై 2, సివిల్ మరియు ఆస్తి తగాదాలపై 14 ఫిర్యాదులు, ఇతరత్ర అంశాలపై 12, పాత ఫిర్యాదులు 14 ఆందినాయి

#### తోటపల్లి కుడికాల్వ సాగునీరందించి
## ఎండిన వరి పంటలు కాపాడాలని రైతు



వంగర మండల పరిదిలో వరి పంటలకు తోటపల్లి కుడికాల్వ సాగునీరందించి పంటలను కాపాడాలని రైతులు విజయనగరం జిల్లా కలెక్టర్ గారికి విజ్ఞప్తి చేస్తున్నారు కె కొత్తవల్స గ్రామం రామాలయం వద్ద సోమవారం సమావేశం మై ఈమేరకు విజ్ఞప్తి చేసారుగతపదిహేను రోజు లుగాకాల్వ ద్వారా ఒకచుక్కనీ రు రాక పొట్టదశలోనున్న చేలు ఎండి చనిపోతున్నాయి భూములు ఎండి బీటలు వారాయ ని రైతులు పెంకిగౌరీశ్వరరావు గుడివాడ గోవిందరావు అన్నారు వ్యవసాయమే ఆదారంగా పిల్లా పాపలతో ఆరుగాలం కష్టించి పంటచేతికొచ్చేదశ లో కళ్లముందే పంటలు చనిపోతే దిక్కు తోచనస్థితి లో ఉన్నామన్నారు జిల్లా కలక్టర్ అది కార్లను పంపించి వాస్తవాలు తెల్సుకుని కొత్తవల్స బంగారు వల్స కొప్పరవల్స బంగారువల్స రుషింగి మద్దివల్స కొట్టిశ గ్రామాలకు నీరందేలా చర్యలు చేపట్టాలని కోరారు

## మాట నిల బెట్టు కున్న కూటమి ప్రభుత్వం....



ప్రభాతవార్త కంచిలి..

ఆంధ్ర రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం నెలరోజుల కిందట గ్రామ సభలు నిర్వహించి ప్రజాభిప్రాయం సేకరణ చేసి ఇచ్చిన మాట ప్రకారం నెల రోజుల్లోనే అభివృద్ధి పనులకు శంకుస్థాపన జరగడం ఎంతో హర్షదాయమని కంచిలి జడ్పిటిసి ఇప్పిలి లోలక్ష్మి కృష్ణారావు అన్నారు. సోమవారం కంచిలి మండలం అంపురం చిన్న ఖోజ్జిరియా పెద్ద కొజ్జరియా, మకరాంపురం జాడపూడి గ్రామపంచాయతీలో పల్లె పండగ వారోత్సవాల్లో భాగంగా భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అభివృద్ధి బాట చేపట్టారని అన్నారు. సూపర్ సిక్స్ ప్రకటించిన కూటమి ప్రభుత్వం ఎప్పటికే చాలావరకు పథకాలు అమలు చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు సర్పంచులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

## ఘనంగా ఆనంద్ పుట్టినరోజు వేడుకలు...



ప్రభాతవార్త కంచిలి..

తెలుగుదేశం పార్టీ జడ్పిటిసి ప్రతినిధి మద్దిల ఆనంద్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. కంచిలి కార్యాలయంలో ఆనంద్ కేక్ కట్ చేయగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు మాదిరిన రామారావు ఆనంద్ కు కేక్ తినిపించారు. ఈ కార్యక్రమంలో మద్దిల కేశవరావు, బోడ్డ హరిబాబు, బొడ్డ రాంకుమార్, దుబ్బ రామయ్య, గరిబుడ్డి మన్మథరావు ,టివి రమణ, ముద్దపు రమణ, గుమ్మడి వెంకట్రావు, పపున్ మహంతి , బి పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## కమబద్ధీకరణ లక్ష్యంగా కాంట్రాక్టు లెక్చరర్ల వినూత్న ప్రదర్శనలు



ఆముదాలవలస, అక్టోబర్ 14,ప్రభాతవార్త

ఎన్నికల కోడ్ వల్ల ఆగిపోయిన క్రమబద్ధీకరణ ప్రక్రియ వెంటనే ప్రారంభించాలని కోరుతూ కాంట్రాక్టు లెక్చరర్లు వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. కూటమి ప్రభుత్వ పెద్దల దృష్టికి తమ సమస్యల్ని తీసుకుని వెళ్లేందుకు రాష్ట్ర వ్యాప్తంగా పలురకాల ప్రదర్శనలు చేపడుతున్నామని తెలిపారు. 24 ఏళ్లుగా పనిచేస్తోన్న తమ సర్వీసులను రెగ్యులర్ చేసేందుకు ఉద్దేశించిన ఏక్ట్ 30, జీవో నెంబర్ 114లను తక్షణమే అమలు చేయాలని కోరుతున్నారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందించేలా పసుపు రంగు రిబ్బన్లు ధరించి కళాశాల విధులకు హాజరు కావడం, కుప్పం, మంగళగిరి, పిఠాపురం నియోజకవర్గ కేంద్రాల్లో ప్రత్యేక హెూమాలు యజ్ఞాలు నిర్వహించడం చేస్తామని కాంట్రాక్టు లెక్చరర్ల సంఘం రాష్ట్ర ప్రతినిధులు బీఎస్సార్ శర్మ, బీజే గాంధీ, దయాకర్, విజయభేరి, రమేష్ బాబు, ముద్దుబాబు, జె.రవిబాబు రాష్ట్రవ్యాప్త ప్రదర్శనలకు పిలుపునిచ్చారు. ఉద్యోగుల సంక్షేమానికి పెద్దపీట వేస్తామని గౌరవ ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి వర్యులు హామీ ఇచ్చారని గుర్తుచేశారు. క్రమబద్ధీకరణ ప్రక్రియ దాదాపు పూర్తి కావచ్చిందనీ, చిన్న చిన్న సాంకేతిక కారణాలు, ఎలక్షన్ కోడ్ అడ్డంకులు వల్ల ఆగిపోయిన ఫైల్ పై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. అయినప్పటికీ ఎలాంటి స్పందన రాకపోతే సత్యాగ్రహ దీక్షకు సైతం కార్యాచరణ రూపొందించినట్లు రాష్ట్ర నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఆనందరావు, లక్ష్మీనారాయణ, జ్యోతుల హరిప్రసాద్, దుగ్గిరాల రాంప్రసాద్, రమేష్ సాహు,కింతిలీ లావణ్య,కూన హరి ప్రసాద్, కృష్ణవేణి, వెంకట్రావు, సరస్వతి, శ్రీనివాసరావు, ఎం. ఈశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## గణిత శాస్త్రంలో జగన్నాధం కు డాక్టరేట్:



సంతబొమ్మాళి, అక్టోబర్ 13,ప్రభాత వార్త. సంతబొమ్మాళి మండలంలోని వడ్డివాడ గ్రామానికి చెందిన ఎన్. జగన్నాధం కు గుణుపూర్ లోని జి ఐ ఇ టి (గ్రైట్ ) యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టరేట్ ను ప్రదానం చేశారు. ఈయన గణిత శాస్త్రం లో డా. బిప్లబ కుమార్ రథ్ గారి పర్యవేక్షణలో మరియు ప్రొఫెసర్, డా. దిల్లిప్ కుమార్ గారి సహ పర్యవేక్షణలో "డస్టీ ఫ్లూయిడ్‌లో మాగ్నెటిక్ ఫీల్డ్ మరియు ఎలక్ట్రిక్ ఫీల్డ్ యొక్క ప్రభావాలపై అధ్యయనం" అనే అంశంపై పరిశోధన గ్రంథాన్ని సమర్పించగా డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ డిగ్రీ ను ప్రదానం చేసినట్లు యూనివర్సిటీ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈయన రాసిన పరిశోధనా వ్యాసాలు అంతర్జాతీయ జర్నల్స్‌లో ప్రచురితమయ్యాయి. ఈ సందర్భంగా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్, రిజిస్ట్రార్, మరియు ఇతర అధ్యాపకులు అభినందనలు తెలిపారు. ఈయన ప్రస్తుతం సహాయ ఆచార్యులు గా అదే యూనివర్సిటీ లో పని చేస్తున్నారు. డాక్టరేట్ వచ్చిన సందర్భంగా కుటుంబ సభ్యులు, గ్రామస్థులు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

## సోలార్ రూఫ్ టాప్ తో విద్యుత్ బిల్లు ఆదా



ఆమదాలవలస, అక్టోబర్14,,ప్రభాత వార్త.

ప్రధాన మంత్రి సూర్య ఘర్ యోజన పథకములో సోలార్ రూఫ్ టాప్ నిర్మించుకొను సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎలక్ట్రికల్ డీఈఈ బి. రవికుమార్ అన్నారు. ఆమదాలవలస రూరల్ సెక్షన్ కార్యాలయంలో పీఎం సూర్య ఘర్ యువజన పథకముపై సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సొంత ఇల్లు కలిగినవారు సోలార్ సిస్టమ్ ఏర్పాటు చేసుకొనుట వలన కలిగే లాభాలను ప్రజలకు అవగాహన కల్పించాలని సిబ్బందికి ఆదేశించారు. సోలార్ రూఫ్ టాప్ తో విద్యుత్ బిల్లును ఆధా చేసుకోవచ్చునని తెలిపారు. ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకం గురించి గ్రామాల్లో పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. ప్రభుత్వం ఇచ్చే రాయితీతో సోలార్ రూఫ్ టాప్ ను ఏర్పాటు చేసుకోవాలని ప్రజలకు తెలియజేయాలన్నారు. ఈ పథకం వలన గృహ వినియోగ దారులకు అతి తక్కువ విద్యుత్ బిల్లు వస్తుందని తెలిపారు. ఈ పథకానికి తక్కువ వడ్డీకి బ్యాంకు రుణాలు లభిస్తాయి అని వెల్లడించారు. మూడు కిలోవాట్లకు ప్రాజెక్టు విలువ 206400 రూపాయలు ఉండగా ప్రభుత్వం నుంచి సబ్సిడీ 78 వేల రూపాయలువస్తుందని వివరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిపి ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ పథకాన్ని వినియోగదారులు వినియోగించుకొని విద్యుత్ చార్జీలను తగ్గించుకోగలరని తెలిపారు. ఈ పథకం గృహ వినియోగదారులకు మాత్రమే వర్తిస్తుందని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ అవగాహన కార్యక్రమంలో రూరల్ ఏఈ బి. రవికుమార్ , జెఈ రఘు, సబ్ ఇంజనీర్ మహేష్, లైన్ ఇన్స్పెక్టర్ రామారావు, లైన్ మాన్ లు రామస్వామి, గోవిందరావు, కృష్ణారావు, ఎనర్జీ అసిస్టెంట్లు, వినియోగదారులు పాల్గొన్నారు

## కూటమి ప్రభుత్వం హయాంలో గ్రామాల అభివృద్ధి



ఇచ్ఛాపురం, అక్టోబర్14 ప్రభాత వార్త

కూటమి ప్రభుత్వం హయాంలో గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని ఎమ్మెల్యే బెందళం అశోక్ అన్నారు.మండలం కేశు పురం, డొంకూరు గ్రామాలలో పల్లె పండగకార్యక్రమంలో పాల్గొన్నారు. ఇందులో భాగంగా ఉపాధిహామీ నిధుల ద్వారా కేశుపురం గ్రామ పంచాయతీలకి 38 లక్షలు,బూర్జపాడు పంచాయితి 35లక్షలు రూపాయలతో సిమెంట్ రోడ్లకు శంకుస్థాపన చేసారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ డిల్లీరావు, సహదేవు, కామేశ్వర రావు,నరేంద్ర రెడ్డి,ప్రసాద్,రెయ్యి సోమేష్,దుర్యోధన, భీమరాజు, నీలాద్రి,సూర్యనారాయణ, లోకనాధం,ఎంపీడీవో రామారావు,ఎపిఓ శ్రీనివాస్ రావు ,అధికారులు ఎన్డీఏకూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

### ఇచ్ఛాపురం 8 మద్యం షాపులు లాటరీ ద్వారా కేటాయింపు



ఇచ్ఛాపురం, అక్టోబర్ 14, ప్రభాత వార్త

ఇచ్ఛాపురం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో 8 మద్యం షాపులు లాటరీ ద్వారా కేటాయించారు.మున్సిపాలిటీ లో మొగిలిపురి రాజేశ్, జె.మౌనిక, మండలం లో నర్తు వరప్రసాద్ రావు, కృష్ణ చంద్ర సాహు,బొంతుల ఈశ్వరి,కవిటి మండలం లో ఆరంగి రామారావు, మనోరంజన్ బిసాయి, శ్రీనివాస్ రౌలో లు లాటరీ లో షాప్ లు దక్కించుకున్నట్లు సి ఐ పి. డి.ప్రసాద్ చెప్పారు.

## క్విజ్ పోటీ విజేత బరంపురం



ఇచ్ఛాపురం, అక్టోబర్ 14, ప్రభాత వార్త

మండలం తెలుకుంచి శారదా దేవి సప్త రాత్రి ఉత్సవాలు లో భాగంగా క్విజ్ పోటీలు నిర్వహించారు. విజేత గా బరంపురం జట్టు గెలుపొందింది.విజేతలకు సర్పంచ్ పాతిర్ల రాజశేఖర్ రెడ్డి, ఎంపీటీసీ మెరుగు సూర్యనారాయణ రెడ్డి బహుమతులు అందజేశారు.

## బ్రహమోత్సవాలలో అలరించిన నృత్యాలు



ఇచ్ఛాపురం, అక్టోబర్ 14, ప్రభాత వార్త

తిరుమల తిరుపతి దేవస్థానంలో వెంకటేశ్వర స్వామి సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం రాత్రి 7 గంటల నుండి 9 గంటల వరకు ప్రసిద్ధి చెందిన మహతి కళాక్షేత్రంలో వెంకటేశ్వర మ్యూజిక్ అండ్ డాన్స్ అకాడమీకి చెందిన చిన్నారుల కూచిపూడి భరతనాట్యాలలో అలరించారు. 11న రాత్రి 7 గంటల నుండి స్వామివారి అశ్వవాహన సేవలో కూడా మరో చక్కటి అవకాశాన్ని టీటీడీ యాజమాన్యం అందించారు. శ్రీవారి మాడ వీధులలో చిన్నారుల మువ్వల సవ్వడులు ఎంతగానో భక్తులకు ఆకట్టుకున్నాయి చిన్నారులు చేసిన మహాగణపతిమ్ అదివో అల్లదివో బాలగోపాల తరంగం వినరో భాగ్యం చందన చర్చిత అష్టలక్ష్మి వైభవం ముద్దుగారే యశోద లలితా హారతి జయ జనార్ధన పాటలను చిన్నారులు ప్రదర్శించారు. మా కళాకారులకు ఇంత మంచి సువర్ణ అవకాశాన్ని అందించిన టీటీడీ దేవస్థానం యాజమాన్యానికి నాట్యాచార్య ఏలేశ్వరపు శ్రీనివాసులు ( అసిస్టెంట్ ప్రొఫెసర్ తెలుగు యూనివర్సిటీ కూచిపూడి గ్రామం) చిన్నారులు చిన్నారుల తల్లిదండ్రులు కళాభివందనములు తెలియజేశారు. శిష్యులు శృతి పట్నాయక్, దట్టి కావ్య, నీలాపు శైలు ,సిల్లా పూజశ్రీ ,చాట్ల జయలక్ష్మి, ఆసీపు శ్వేతా రాణి, నీలాపు ప్రీతి ,కొరివి జాగృతి ,లిఖిత, దీపిక ,బల్లెడ శ్రీ దీక్షిత ,రమ్యశ్రీ ,మధు శ్రీ, జై త్రి, కాత్యాయని,ప్రణవి,స్రవంతి, స్నేహగౌడో, అలేఖ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అకాడమీ అధ్యక్షులు వెంకటేశ్వర పట్నాయక్ (చిన్నా గురు స్వామి ) జయలక్ష్మి దంపతులు చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## స్వేచ్ఛవతి ఆలయంలో అలరించిన భక్తి గీతాలు



ఇచ్ఛాపురం, అక్టోబర్ 13, ప్రభాత వార్త

గ్రామ దేవత స్వేచ్ఛ వతి అమ్మవారి ఆలయంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు లో భాగంగా నవమి రోజు భక్తి గీతాలు ,భజన అలరించారు.ప్రముఖ కళాకారులు ముత్యాల శ్రీనివాస్ రాజు గీతాలు ఆలపించారు. ఆలయ కమిటీ ఘనంగా సత్కరించారు.గత 30 ఏళ్ళు గా భజన గీతాలు ఆలపిస్తూ ఉచితంగా సేవలు అందిస్తున్నారు.

## ఈ పంట ముసాయిదా విడుదల



ఇచ్ఛాపురం, అక్టోబర్ 14, ప్రభాత వార్త

ఖరీఫ్ సీజన్ కి సంబంధించి 14 నుంచి 16వరకు ఈ పంట డ్రాఫ్ట్ లిస్ట్ ప్రతి రైతూ సేవా కేంద్రాల యందు ప్రదర్శన చేస్తునట్లు వ్యవసాయ అధికారి భార్గవి చెప్పారు. రైతు సేవా కేంద్రంలోఅందుబాటు లో ఉంచడం జరిగిందని, ఆయా గ్రమం లో గల రైతులూ తమ పేర్లు మరియు పంట వివరములు చూసి తప్పు, ఒప్పులు ఏమైన ఉంటే అగ్రికల్చర్ అసిస్టెంట్ కి తెలియజేయలని చెప్పారు. తెలుకుంచి కేంద్రంలో ప్రవీణ్ జాబితా ప్రదర్శించారు

## మండలంలో ప్రారంభమైన పల్లె పండుగ



వీరఘట్టం అక్టోబర్ 14 ప్రభాతవార్త

మండలంలోని ప్రభుత్వ ఆదేశాల మేరకు సోమవారం పల్లె పండుగ కార్యక్రమం ప్రారంభమైంది . చిదిమి పంచాయతీతో పాటు యు.వెంకంపేట పంచాయతీ పరిధిలోని సిఎస్ఆర్ పేటలో పల్లె పండుగ కార్యక్రమాన్ని అధికారులు ప్రారంభించారు. ఈ రెండు పంచాయతీల్లో ఒక్కొక్కటి నలభై ఎనిమిది వేల రూపాయలు అంచనా వ్యయంతో కమ్యూనిటీ సోక్ పిట్స్ ను నిర్మించేందుకు శంకుస్థాపనలు చేశారు ఈ కార్యక్రమంలో ఏపిడి జి శ్రీహరి రావు మండల ఇంజనీరింగ్ అధికారి డి కళ్యాణదుర్గ ఏ పీ ఓ జి సత్యమునాయుడు, సర్పంచ్ ధమలపాటి ఉమామహేశ్వరరావు గ్రామ పెద్ద బౌరోతు నీలకంఠం నాయుడు తోపాటు టెక్నికల్ అసిస్టెంట్లు ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు

# శ్రీకాకుళం వార్త

## వృత్తి విద్య ఎంతో అవసరం



రణస్థలం, అక్టోబరు 14 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో రణస్థలం మండలం ఆదర్శ కళాశాల ఇంటర్ విద్యార్థులకు కుట్టు మిషన్ మరియు ఎంబ్రాయిడరి పై దసరా సెలవులలో ఇచ్చిన శిక్షణ ద్వారా ఈ నూతన విద్యావిధానం ప్రకారం జనరల్ సబ్జక్ట్స్ తోపాటు నేడు విద్యార్థులకు వృత్తి విద్య కూడా నేర్చుకోవాల్సిన అవసరం ఉందని కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ పి. కృష్ణ చక్కని శిక్షణ ఇచ్చా రన్నారు. శ్రీకాకుళం జి. సి. డి. వో శ్రీమతి నీరజాక్షి సందర్శించి విద్యార్థులకు వృత్తి విద్య ఉపయోగాలు గురించి వివరిస్తూ తగుసూచనలు ఇచ్చి అభినందించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వృత్తి విద్యా ఉపాధ్యాయురాలు కె. సూర్యకుమారి ని అభినందనలు తెలిపారు

#### బుద్ధుని విగ్రహం వద్ద
## అంబేద్కర్ దమ్మ దీక్షా కార్యక్రమం



కొత్తూరు, జ్యోతిన్యూస్:కొత్తూరు మండలం ప్రభుత్వ జూనియర్ కళాశాల బుద్ధుని విగ్రహం వద్ద సోమవారం అశోక విజయదశమి బోదిసత్వ అంబేద్కర్ దమ్మదీక్షా దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమంలో ది బుద్ధిష్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా శ్రీకాకుళం జిల్లా అధ్యక్షుడు బొడ్డేపల్లి కృష్ణా రావు బోదిసత్వ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి బాబాసాహెబ్ అంబేద్కర్ నాగపూర్ లో బౌద్ద దీక్ష సందర్భంగా చేసిన 22 ప్రతిజ్ఞ లు చదివి వినిపించారు.కార్యక్రమంలో కొత్తూరు దళిత మహాసభ నాయకులు వడమ శ్రీనివాసరావు,టొంపల తిరుపతిరావు, బొడ్డేపల్లి రామక్రిష్ణ, మారెళ్ల రాజారావు, జయకృష్ణ అంబేద్కర్, తలచంద్ర రాంబాబు, కల్లేపల్లి ఆనందరావు మాస్టర్ ,జొన్న నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

### తెనిగిపెంట లో వివాహిత అనుమానస్పద మృతి.

సంతబొమ్మాళి, అక్టోబర్ 14,ప్రభాత వార్త.

మండల కేంద్రం సంతబొమ్మాళి గ్రామ పంచాయతీ పరిధిలో ని తెనిగిపెంట గ్రామానికి చెందిన వివాహిత పెంట రేవతి(19) అనుమానాస్పద స్థితిలో చెందింది. వివాహిత మృతి పై సంతబొమ్మాళి ఇంచార్జి ఎస్ ఐ నారాయణ స్వామి కేసు నమోదు చేసినట్లు సోమవారం తెలిపారు. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం రేవతి అదే గ్రామానికి చెందిన పెంట లక్ష్మయ్యతో గత ఏడాది వివాహం జరిగింది. ఈనెల నాలుగో తేదీన రేవతి వేకువ జామునుంచి కనిపించడం లేదని మరుసటి రోజు భర్త లక్ష్మయ్య పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడంతో అదృశ్యం కేసుగా నమోదు చేశామని ఎస్ ఐ తెలిపారు . ఈనెల ఆరవ తేదీన గ్రామంలోని పాఠశాల సమీపంలో బావిలో ఆమె మృతదేహం బయటపడింది.దీనిపై రెవిన్యూ అధికారులు సమక్షంలో పంచనామా జరిపి పోస్టు మార్టం తరలించమన్నారు.అయితే మృతి పై మృతు రాలు తల్లి జయమ్మ, కుటుంబ సభ్యులకు అనుమానాలు రావడంతో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మృతురాలు తల్లి జయమ్మ ఫిర్యాదు మేరకు పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. అయితే మృతురాలు ఆత్మహత్య చేసుకుందా లేక హత్య చేశారా అన్నది తేలవలసి ఉంది. పోస్టుమార్టం రిపోర్ట్ ప్రకారం ఏం జరిగిందో నిర్ధారిస్తామని ఎసెతెలిపారు. దీనిపై అనుమానస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై నారాయణస్వామి తెలిపారు.

## పల్లె పండుగ గ్రామాల ప్రగతికి సోపానం



రణస్థలం, అక్టోబర్ 14 ప్రభాతవార్తగ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపట్టే పనులను పల్లె పండుగ %-% పంచాయతీ వారోత్సవాలు పేరిట సోమవారం మండలంలోని మహంతి పాలెం లో ప్రారంభించిన ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావపారదర్శకత, జవాబుదారీతనం పెంచేందుకు మంజూరైన పనులకు పండుగ వాతావరణంలో భూమిపూజ చేస్తున్నామని ఉపాధి, ఆర్థిక సంఘం నిధులతో నిర్మాణాలు, సంక్రాంతి కల్లా పూర్తి చేయడమే లక్ష్యమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు మండల అధికారులు , ప్రజలు పాల్గొన్నారు

## టీకేఎం అర్బన్ క్రూయిజర్ హైరైడర్ 'ఫెస్టివల్ లిమిటెడ్ ఎడిషన్ ప్రారంభం

గార: టొయోటా కిర్లోస్కర్ మోటార్ (టికెఎం) ఈ రోజు అర్బన్ క్రూయిజర్ హైరైడర్ 'ఫెస్టివల్ లిమిటెడ్ ఎడిషన్'ని పరిచయం చేసింది. ఈ సందర్భంగా టికేయంసేల్స్ సర్వీస్ యూజ్డ్ కార్ విభాగ ప్రతినిధి శబరి మనోహర్ మాట్లాడుతూ ఇందులో ప్రత్యేకమైన టొయోటా జెన్యూన్ యాక్సెసరీస్ (టిజిఏ) ప్యాకేజ్‌లు ఉన్నాయన్నారు. 2022లో విడుదల అయినప్పటి నుండి, అర్బన్ క్రూయిజర్ హైరైడర్ దాని అత్యాధునిక సాంకేతికత, డైనమిక్ పనితీరు అత్యుత్తమ ఇంధన సామర్థ్యంతో దేశవ్యాప్తంగా వినియోగదారుల హృదయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుందన్నారు.టొయోటా కిర్లోస్కర్ మోటార్ 2022లో విడుదల చేసినప్పటి నుండి , అర్బన్ క్రూయిజర్ హైరైడర్ స్థిరమైన మొబిలిటీని అందించడంలో టికెఎం యొక్క నిబద్ధతకు చిహ్నంగా ఉందన్నారు. అధిక కస్టమర్ సంతృప్తితో అపూర్వమైన ప్రజాదరణను పొందిందని, పెరుగుతున్న డిమాండ్ సానుకూల ఆదరణ తమ ఆఫర్‌లను నిరంతరం మెరుగుపరచడానికి ప్రోత్సహించాయన్నారు.




## టేబుల్ టెన్నిస్ ఛాంపియన్‌లో భారత్‌కు మూడు కాంస్యాలు

**ఢిల్లీ:** ఆసియా టేబుల్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ ప్యాడ్లర్లు మూడు కాంస్యాలతో మెరిశారు. కజకిస్థాన్ వేదికగా జరుగుతున్న ఈ టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్‌లో మహిళల డబుల్స్ సెమీస్ పోరులో భారత్ ప్యాడ్లర్లు ఐహిక ముఖర్జీ, సుదీర్థ ముఖర్జీ ద్వయం 4-11, 9-11, 8-11తో జపాన్‌కు చెందిన మివా హరిమొటో, మియు కిహారాచేతిలో ఓడి కాంస్యంతోసరిపెట్టుకుంది. ఈ టోర్నీలో ఇది వరకే భారత్ మహిళల జట్టు మనికా బత్రా, ఐహిక మఖర్జీ, సుతీర్థ ముఖర్జీ చారిత్రాత్మక కాంస్యం నెగ్గగా, ఆచంట శరత్ కమాల్, మానవ్ ఠక్కర్, హర్మీత్ దేశాయ్‌తో కూడిన పురుషుల జట్టు సైతం కాంస్యం గెలిచిన విషం తెలిసిందే. కాగా 1972 నుండి ఈ టేబుల్ టెన్నిస్‌టోర్నమెంట్ జరుగుతుండగా, మహిళలటీమ్ ఈవెంట్‌లో భారత్ పతకం గెలవడం ఇదే తొలిసారి కావడం విశేషం.

# బోర్డర్ గవాస్కర్ ట్రోఫీపై భారత్ స్కెచ్

## భారత్-ఎ కెప్టెన్‌గా రుతురాజ్ గైక్వాడ్

## నవంబరు 22 నుండి పెర్త్‌లో మ్యాచ్ ప్రారంభం



**ఢిల్లీ:** త్వరలో జరగబోయే బోర్డర్ గవాస్కర్ ట్రోఫీపై టీమిండియా దృష్టిసారించింది. ఈ ట్రోఫీని కైవసం చేసుకునేకునేందుకు భారత్ సేన సిద్ధమవుతోంది. గవాస్కర్ ట్రోఫీలో టీమిండియాకు ఆతిథ్యం ఇవ్వడానికి ఆస్ట్రేలియా జట్టు పూర్తి స్థాయిలో సన్నాహాలు చేసింది. వరుసగా రెండు సార్లు భారత్ చేతితో స్వదేశంలో ఓటమిని చవిచూసిన నేపథ్యంలో కంగారూ జట్టు ఇప్పటికే ఒత్తిడితో ఉంది. ఇదే సమయంలో నవంబరు 22 నుండి పెర్త్‌లో జరిగే మ్యాచ్‌తో బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ ప్రారంభం కానుంది. ఈ సిరీస్ ప్రారంభానికి ముందు మెన్ ఇన్ బ్లూ ప్రత్యేక మ్యాచ్ ఆడనుంది. ఇది ఆస్ట్రేలియా గడ్డపై మాత్రమే నిర్వహించనున్నారు. నిజానికి సిరీస్‌కు సన్నద్ధం కావడానికి భారత్ జట్టు ప్రక్టీస్ మ్యాచ్ ఆడనుంది. ఈ మ్యాచ్‌లో రోహిత్ శర్మ సేన భారత్-ఎ తో తలపడనుంది. సీనియర్ భారత్ జట్టు ఆస్ట్రేలియా చేరుకోవడానికి కొద్ది రోజుల ముందు ఇండియా-ఎ జట్టు కూడా అక్కకు వెళ్ల నుంది. ఈ జట్టుకు రుతురాజ్ గైక్వాడ్ నాయకత్వం వహించనున్నాడు. టీమిండియాతో మూడు రోజుల ప్రాక్టీస్ మ్యాచ్ ఆడేందుకు భారత్-ఎ జట్టు ఏర్పాట్లు చేసింది. ఈ సిరీస్ ఆడిన తర్వాత కొన్ని రోజులు అక్కడే ఉంటుంది. ఇరు జట్ల మధ్య ఈ మ్యాచ్ నవంబరు 15 నుండి 17 మధ్య జరుగుతుంది. ఇక ఈ నెల 31 నుండి నవంబరు 3 వరకూ గ్రేట్ బారియర్ రీఫ్ ఎరీనాలో ఇండియా-ఎ కు, ఆస్ట్రేలియా-ఎ కు మధ్య మొదటి మ్యాచ్ జరగనుంది. ఆ తర్వాత నవంబరు 7 నుండి 10వ తేదీ మధ్య మెల్బోర్న్ క్రికెట్ గ్రౌండ్‌లో రెండవ మ్యాచ్‌ను నిర్వహించనున్నారు. ఇక బోర్డర్ గవాస్కర్ ట్రోఫీకి భారత జట్టును ప్రకటించేందుకు ఇప్పటికే భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు కసరత్తు చేస్తోంది. కాగా బాంగ్లాదేశ్‌తో జరిగిన టెస్ట్ సిరీస్‌ను 2-0 తేడాతో గెలుచుకోవడంలో భాతర్ జట్టు విజయవంతం అయింది. ఆ తర్వాత ఆతిధ్య జట్టు టీ20 సిరీస్‌లో కూడా 3-0 తేడాతో గెలుపు సాధించింది. ఇప్పుడు రోహిత్ శర్మ నేతృత్వంలోని టీమిండియా న్యూజిలాండ్‌తో జరిగే మూడు మ్యాచ్‌ల టెస్టు సిరీస్ కోసం సన్నద్ధమవుతోంది. ఈ నెల 16వ తేదీ నుండి బెంగుళూరులోని చిన్న స్వామి స్టేడియంలో జరిగే మ్యాచ్‌తో ఈ టెస్టు సిరీస్ ప్రారంభమవుతుంది. ఆ తర్వాత రెండో ఖ్యచ్ ఈ నెల 24 నుండి 28 మధ్య పూణెలో జరగనుంది. కాగా మూడో, చివరి టెస్టు నవంబరు 1 నుండి 5వ తేదీ వరకూ ముంబైలోని వాంఖడే స్టేడియంలో జరగనుంది. దీని తర్వాత టీమిండియా దక్షిణాఫ్రికాలో పర్యటించి 4 టీ20 మ్యాచ్‌లు ఆడి, అక్కడి నుండి ఆస్ట్రేలియాకు బయలు దేరుతుంది.



## 5 వికెట్ల తేడాతో లంకపై వెస్టిండీస్ ఘన విజయం

**ఢిల్లీ:** శ్రీలంకతో మూడు టీ20ల సిరీస్‌లో వెస్టిండీస్ శుభారంభం చేసింది. దంబుల్లా వేదికగా జరిగిన తొలి వన్డేలో 5 వికెట్ల తేడాతో వెస్టిండీస్ ఘన విజయం సాధించింది. 180 పరుగుల లక్ష్యాన్ని కరేబియన్ జట్టు 5 వికెట్లు కోల్పోయి 19.1 ఓవర్‌లో ఛేదించింది. లక్ష్య ఛేదనలో విండీస్ ఓపెనర్ల బ్రాండెన్ కింగ్, ఈవెన్ లూయిస్ హాఫ్ సెంచరీలతో మెరిశారు. 22 బంతులు ఎదుర్కొన్న కింగ్ 11 ఫోర్లు, 1 సిక్స్‌లతో 63 పరుగులు చేయగా, లూయిస్ 28 బంతుల్లో 5 ఫోర్లు, 4 సిక్స్‌లతో 50 పరుగులు చేశాడు. శ్రీలంక బౌలర్లలో మతీషా పతిరానా 2 వికెట్లు పడగొట్టగా, హసరంగా, మెండిస్, ధీక్షణ చెరో వికెట్ సాధించారు. ఇక తొలుత బ్యాటింగ్ చేసిన శ్రీలంక నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 179 పరుగులు చేసింది. లంక బ్యాటర్లలో కెప్టెన్ అసలంక 59 పరుగులు, 9 ఫోర్లుతో టాప్ స్కోరర్‌గా నిలువగా, కమిందు మెండిస్ 51 పరుగులతో రాణించాడు. వెస్టిండీస్ బౌలర్లలో షెఫర్డ్ 2 వికెట్లు,అల్జారీజోషఫ్, షెమర్ జోషఫ్, మోటీ, స్ప్రింగర్ తలా ఒక వికెట్ సాధించారు. ఇక ఇరు జట్ల మధ్య రెండో టీ20 టెస్టు ఈ నెల 15వ తేదీన దంబుల్లా వేదికగానే జరగనుంది.



## పవర్ లిఫ్టింగ్‌లో హైదరాబాదీ అమ్మాయికి స్వర్ణం

**ఢిల్లీ:** దక్షిణాఫ్రికాలో జరిగిన పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో భారత్‌కు స్వర్ణం లభించింది. హైదరాబాదీ అమ్మాయి చాంప్ వైష్ణవి ఈ స్వర్ణ పతకాన్ని సాధించింది. దక్షిణాఫ్రికాలోని సన్ సిటీలో జరిగిన కామన్వెల్త్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్ టోర్నమెంట్‌లో భాగంగా 84 కిలోల విభాగంలో (స్కాట్, బెంచ్ ప్రెస్)లో ఈ పసిడి పతకాన్ని దక్కించుకుంది. సికింద్రాబాద్‌కు చెందిన వైష్టవి 2021లో జరిగిన జాతీయ సబ్ జూనిర్ పవర్ లిఫ్టింగ్ పోటీలో కాంస్య పతకాన్ని గెలుచుకుంది. 2022లో కేరళలోని సబ్ జూనియర్ క్లాసిక్స్‌లో బంగారు పతకాన్ని, ఆసియా పవర్ లిఫ్టింగ్ పోటీలో కాంస్య పతకాన్ని కైవసం చేసుకుంది.



## 5జితో భారత ఆర్థికవ్యవస్థకు భారీగా ఆదాయం


**న్యూఢిల్లీ, అక్టోబరు 14:** 5జి సాంకేతికత 2040 నాటికి భారత ఆర్థిక వ్యవస్థలోకి అదనంగా 450 బిలియన్ డాలర్ల సొమ్మును తీసుకొస్తుందని కేంద్ర టెలికం మంత్రి జ్యోతిరాదిత్య సింధియా పేర్కొన్నారు. ఢిల్లీలోని భారత్ మండపంలో ఏర్పాటు చేసిన గ్లోబల్ స్టాండర్డ్స్ సింఫోజియంలో ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రపంచంలో అతిపెద్ద టెలికం ఈవెంట్లలో ఇదొకటి. ఒక్క భారత్‌లోనే 2024 నాటికి 5జి ద్వారా 450 బిలియన్లు సమకూరతా యని అంచనాలున్నాయి. ఇది కేవలం వేగవంతమైన ఇంట ర్నెట్ లేదా లో లేటెన్సీ ఉన్నది కాదు, స్మార్ట్‌సిటీలకు అవసరమైన క్షేత్రస్థాయి పని దీనిలోనే సాధ్యం. అత్యా ధునిక మౌలిక వసతులు, అటానమస్ ఆవిష్కరణలకు ఇది చాలాముఖ్యం. ఇప్పటికే దేశంలోని 36 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో 5జి అందుబాటులోకి వచ్చింది. కేవలం 22 నెలల్లోనే 98 శాతం జిల్లాలు, 80శాతం జనాభా దీని పరిధిలోకి వచ్చాయి. భారత్ లోని మార్పునకు ఇదే చిహ్నం. హెల్త్‌కేర్, విద్య, వ్యవసాయంలో అత్యాధునిక అవ కాశాలు అందుబాటులోకి వస్తాయి. అంత ర్జాతీయ సహకారంతో 5జి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఐవోటి పూర్తి శక్తుల్ని వాడుకలోకి తెచ్చుకోవచ్చు అని సింధియా పేర్కొన్నారు. ఇప్పుడిప్పుడే విస్తరిస్తున్న కృత్రిమ మేధ, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ విషయంలో బలమైన నిబంధనలు అవసరమని కేంద్ర మంత్రి అభిప్రాయపడ్డారు. ఈ క్రమంలో వ్యక్తిగత గోప్యతను కాపాడేందుకు నైతిక అంశాలు, రెగ్యులేటరీ ఫ్రేమ్ వర్క్ అవసరమని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఆవిష్కరించనున్న 6జిని దృష్టిలో పెట్టుకొని ఇవి సమగ్రంగా ఉండాలన్నారు. 5జి విషయంలో అంతర్జాతీయ ప్రమాణాలు, భాగస్వామ్యాల ఏర్పాటులో ప్రపంచదేశాలు కృషి చేయాలని కోరారు.

## నేడే హ్యూండాయ్ ఐపిఓ

**ముంబై, అక్టోబరు 14:** ప్రముఖ ఆటోమొబైల్ కంపెనీ హ్యూండాయ్ మోటార్ పబ్లిక్ ఇష్యూ అక్టోబరు 15న ప్రారంభం కాబోతోంది. రూ.27 వేల కోట్లను మార్కెట్ నుంచి సమీకరిం చబోతోంది. అంతేకాకుండా ఐపిఒల చరిత్రలో అతిపెద్ద ఐపిఒగానూ నిలవనుంది. ఇప్పటి వరకు ఎల్ఐసి పేరిట ఉన్న రికార్డు




చెరిపేయబోతోంది. అయితే ఎన్నో అంచనాల మధ్య వచ్చిన పెద్ద ఐపిఒలు కొన్ని ఇన్వెస్టర్లకు నిరాశ మిగి ల్చాయి. ఇష్యూ ధరకు చాలా దూరంలో నిలిచాయి. కొన్ని మాత్రమే లాభాలు ఇచ్చాయి. దీంతో హ్యూండాయ్ ఆ మచ్చను తొలగిస్తుందా? లేదా? అనేది ఆసక్తికరంగా మారింది. పేటిఎం, రిలయన్స్ పవర్, జనరల్ ఇన్సూరెన్స్ ఆఫ్ ఇండియా, న్యూ ఇండియా అస్యూరెన్స్ వంటి కంపెనీల ఐపిఒలు ఇన్వెస్టర్లకు పెద్దమొత్తంలో నష్టాన్ని మిగల్చగా, కోల్ ఇండియా, జొమాటో, హెచ్‌డిఎఫ్‌సి లైఫ్ ఇన్సూరెన్స్ వంటి కంపెనీలు మాత్రమే ఇన్వెస్టర్లకు మంచి రిటర్నులు ఇచ్చాయి. దీంతో పెద్ద ఐపిఒల పట్ల ఇన్వెస్టర్లలో ఒకింత ఆందోళన వ్యక్తమవుతోంది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.